P-6662

XI
1

25th September, 1978.
(Monday)
3 Asvin, 1900 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT
CONTENTS

	PAGES
)ral Answers to Questions.	.. 1
hort Notice Questions and Answers.	.. 31
Vritten Answers to Questions. (Unstarred).	.. 38
alling Attention to Matters of Urgent Public Importance :	
re: (1) Hardships of Tobacco Growers in Prakasam District	.. 50
re: (2) Pest Control Measures in West Godavari District.	.. 53
re: (3) Prohibition of Felling down of Tamarind Trees in the Forest.	.. 56
re: (4) Rectifying the Situation Arising out of Collection of Cess in Adoni Market.	.. 56
apers Laid on the Table.	.. 57
overnment Bills :	
re: (1) Andhra Pradesh Excise (Amendment) Bill, 1978 (Introduced.)	..
re: (2) Andhra Pradesh Tenants and Ryots' Protection (Amendment) Bill, 1978. (Introduced)	.. 57
isiness of the House.	.. 58
oint of Information :	
re: Implementation of G.O. regarding Reduction of Rates in Hotels.	.. 59

[Contd. on 3rd Cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATE

PRINCIPAL OFFICERS

Speaker :	..	Sri D. Kondiah Chowdary.
Deputy Speaker :	..	Sri K. Prabhakar Reddy.
Panel of Chairmen :	..	1. Sri A. Eswara Reddy. 2. Smt. M. N. Vijayalakshmi Devi 3. Sri S. Alwar Das. 4. Sri K. B. Siddayya. 5. Sri S. Sambiah. 6. Sri K. Govinda Rao.
Secretary:	..	Sri K. Sriramachari.
Joint Secretary :	..	Sri E. Sadasiva Reddy.
Deputy Secretary :	..	Sri D. L. Narasimham.
Assistant Secretaries :	..	1. Sri M. Ramanadha Sast 2. Sri S. Purnananda Sast 3. Sri R. N. Sharma. 4. Sri Md. Ghouse Ki..... 5. Sri T.L. Balaram. 6. Sri M. Viswanatham. 7. Sri P. Bashaiah. 8. Sri A.V.G. Krishna Murthy. 9. Sri V.S.R. Sarma.
Chief Reporter :	..	Sri Habeeb Abdur Rehman.

CONTENTS—(Contd.)

PAGES

Annual Financial Statement (Budget) for 1978-79 :

Voting of Demands for Grants :

District Administration;
Land Revenue Department;
Stamps and Registration;
Political and other Pensions;
Relief on account of Natural Calamities;
Excise Administration;
Commercial Taxes Administration;
Administration of Religious Endowments. .. 59

Statement by the Minister for Excise:

re: Extension of Time for Receipt of Applications for Toddy Societies. .. 100

Annual Financial Statement (Budget) for 1978-79 :

Voting of Demands for Grants:

District Administration etc. .. 103

Annual Financial Statement (Budget) for 1978–79 :

Voting of Demands for Grants:

Housing;
Urban Development;
Relief and Rehabilitation;
Labour and Employment;
Community Development. .. 134

Government Bill :

Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1978. .. 163

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Thirty-Sixth Day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 25th September, 1978.

The House met at Half past Eight of the Clock

(Mr. Deputy Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Filling up of Assistant Engineers Posts in P.R. Engineering Department in Telangana Region.

558—

*2283-(Z)-Q.-Sri C. Janga Reddy (Shyampet):-Will the Minister for Panchayati Raj be pleased to state.

(a) whether it is a fact that 30 posts of Assistant Engineers in Panchayat Raj Engineering Department in Telangana Region are kept vacant since four years;

(b) whether it is a fact that promotions have not been given to supervisors who are working since 10 years, to the vacant posts; and

(c) if so, the reasons therefor?

పంచాయతీరాజ్ శాఖా మంత్రి (శ్రీ యమ్. జగ్గారెడ్డి):—(ఎ) కాదండి.

(బి) కాదండి.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సి హేచ్. జంగారెడ్డి:— మంత్రిగారు అన్నిటికి కాదు అని చెప్పి తప్పించుకున్నారు. అసలు ఖాళీలు ఉన్నాయి. 30 కాకపోయినా 20 అయినా ఉండవచ్చు. పది సంవత్సరాలుగా పనిచేస్తున్న సూపర్ వైజర్లను రెగ్యులరైజ్ చేయడం లేదు. వారికి ప్రమోషన్సు లేవు. ఈ విషయంలో మంత్రిగారు వెంటనే ఏమయినా చర్యలు తీసుకుంటారా?

శ్రీ యమ్. జగ్గారెడ్డి:— నాకు వచ్చిన సమాచారం బట్టి ఖాళీలు లేవని తెలిసింది. గతములో రెండు సంవత్సరాలలో 50 మంది సూపర్ వైజర్లకు, ఇద్దరు జూనియర్ ఇంజనీర్లకు, ఇద్దరు డ్రాఫ్ట్సుమెన్‌కు ప్రమోషన్సు దొరికాయి. ఇప్పుడు ఖాళీలు మాత్రము ఏమీ లేవు. జోన్స్ 1—4నుంచి 7 మంది ఈజోన్‌లో పని చేస్తున్నారు.

*An asterisk before the name indicates Confirmation by the Member.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి:— గత పది సంవత్సరాలుగా పని చేస్తున్న సూపర్ వైజర్లయొక్క పదనీకాలాన్ని క్రమబద్ధము చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ యమ్. భాగారెడ్డి:— రెగ్యులరైజు చేయడానికి ఆలోచిస్తాము.

Sinking of Community Irrigation Wells

559--

*2221 Q.-Sri M. Jaya Ramulu(Wanaparthy) -Will the Minister for Panchayat Raj be pleased to state :

(a) the aim of sinking of Community Irrigation Wells :

(b) the amount spent on each well; and

(c) the minimum acreage proposed by the Government to be brought into cultivation under a well?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ యమ్. భాగారెడ్డి):—(ఎ) బలహీన వర్గాలవారికి జీవనోపాధి కల్పించడంకోసం వారి భూములకు నీటిపారుదల సౌకర్యం కలిగించడానికిగాను భూగర్భజలాలను వెలుపలకు తీసికొని రావడమే ఈ బావులను త్రవ్వడంలోగల ఉద్దేశం.

(బి) సామాజిక నీటిపారుదల బావులమీద అయ్యేఖర్చు భూమి స్వభావం ప్రాప్యవలసిన బావిలోతులపై ఆధారపడి ఉంటుంది. ఈ బావికయ్యే ఖర్చు 20,000 నుండి రూ. 40,000 వరకూ ఉంటుంది.

(సి) లభించే జలాలనుబట్టి సామాజిక నీటిపారుదల బావి ద్వారా 5 నుండి 7 ఎకరాల భూమికి నీటిపారుదల సౌకర్యం కలిగించాల్సి వుంటుంది.

శ్రీయం. జయరాములు:— ఈ సామాజిక బావులకు రు. 20 వేల నుంచి రు. 40 వేల వరకు ఖర్చు పెడుతున్నారు. ఇది 7 నుండి 10 ఎకరాల వరకు నీరు పారాలి అన్నది ప్రభుత్వ సంకల్పము. కాని ఒట్టి బావులో నీరు అర్ధ ఎకరం, ఎకరంకు తప్ప పారడం లేదు. ఇది ప్రభుత్వ ఉద్దేశానికి ఎంత భిన్నముగా వుంది?

శ్రీ యం. భాగారెడ్డి:— కొన్ని చోట్ల ఈ త్రవ్విన బావులు సక్సస్ అవుతున్నాయి. కొన్ని చోట్ల ఫెయిల్ అవుతున్నాయి. మరి ఎక్కడయినా ఒకచోట ఫేయిలయితే ఎక్స్‌కూజ్ చేయవచ్చు. చాలా చోట్ల పడయినా ఉంటే చెబితే ఎంక్వయిరీ చేస్తాము.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్):— ఈ సామాజిక బావులకు ఈ మధ్యన రు. 5 వేలకు తగ్గించారు. పూర్వం రు. 10 వేలు ఇచ్చేవారు. ఈ పది వేలు అన్నది కనీసపు ఎస్టిమేటు. ఈ రు. 5 వేలకు తగ్గించడం వల్ల బావులు మధ్యలో ఆగిపోతున్నాయి. రు. 10 వేలు ఎస్టిమేటు ప్రకారం చేసే దానికి ప్రభుత్వం వారు ఆలోచిస్తారా ?

శ్రీ యం. భాగారెడ్డి:— ఇంతకు ముందు విఠల్ రెడ్డిగారు అన్నట్లు ఒక్కొక్క బావికి రు. 10 వేలు, రు. 20 వేలు, రు. 40 వేలు కూడా ఇచ్చేవారు.

It is a discretion of the Collector. తక్కువమొత్తముతో ఎక్కువ చోట్ల బావులు త్రవ్వాలనే ఉద్దేశముతో చేసి ఉండవచ్చు. కొంత గవర్నమెంటు ఇచ్చి కొంత వారు కూడా ఇచ్చి చేస్తే లిమిటెడ్ మొత్తము అవదు. ఎక్కువ బావులు తీసుకోవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశము.

(శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :– ఇక్కడ రెండు అంశాలు ఉన్నాయి. ఒకటి ఇర్రేషనల్ డిగ్గింగ్ ఆఫ్ వెల్స్, ఇష్టము వచ్చినట్లుగా దగ్గర దగ్గర త్రవ్వడం జరిగింది. మనం బావికి రు. 20 వేలు, రు. 40 వేలు ఖర్చు పెడుతూ హైడ్రోలాజికల్ సర్వే జరిపి రైతుకు నీరు పడుతుందా లేదా అనేది చెప్పడం జరిగిందా ? లేకపోతే వేస్టు కదా ! అందువల్ల ప్రభుత్వ హైడ్రోలాజికల్ సర్వే జరిపి రైతుకు ఈ విషయంలో సచ్చచెప్పారా లేదా !

(శ్రీ యం. బాగారెడ్డి :– జియలాజికల్ సర్వే కూడా 100 శాతం ఇంత వరకు ముజువు కాలేదు. జియాలజిస్టు చెప్పిన చోట్ల కూడా కొంత శాతము ఫెయిల్ అవుతోంది. ఈ బావులు ఎక్కువ అయినందు వల్ల, మోటార్లు ఎక్కువ పెట్టడం వల్ల అర ఎకరం, ఎకరంలోనూ కూడా ఇప్పుడు దగ్గర దగ్గరగా పంపు పెడుతూ ఉండడం వల్ల వాటర్ ఈ సబ్ సాయిల్‌లో తగ్గిపోతోంది. దాని కొరకు పెర్కొలేషన్ టాంకు కట్టి వాటర్ లెవిల్ పెంచాలనే నిర్ణయం జరిగింది.

(శ్రీ యమ్. ఓంకార్ (నర్సంపేట) :—ఏమయినప్పటికి హరిజనులు, వేగ పర్జిలు వారు 50 శాతము ఇస్తే మంజూరు చేస్తాము అంటున్నారు. అలా కాకుండా ఇదివరకు ఏ విధంగా ప్రభుత్వం వారు అంతా భరించి చేశారో ఆ విధంగా ఇప్పుడు కూడా చేస్తారా ?

(శ్రీ యమ్. బాగారెడ్డి :–చాలావరకు సిక్స్–పాయింటు ఫార్ములా క్రింద తీసుకున్నారు. తెలంగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్ర ప్లానింగు అండ్ డెవలప్‌మెంట్ కమిటీలు జిల్లాలలో వీటికోసం ఎక్కువడబ్బు కేటాయించాయి. ఆ ప్రాంతాలలో ఎక్కువ సంఖ్యలో బావులు వచ్చాయి. ఇందులో కొంత మటుకు ఫెయిల్ అయి ఉండవచ్చు. హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన వర్గాల వారికి లాభము చేకూర్చాలనే చేయడం జరిగింది. ఓమ్‌కార్‌గారు చెప్పిన సూచన దృష్టిలో ఉంచుకుంటాము.

(శ్రీ యం. జయరాములు :—ఎక్కడయితే అర ఎకరం, ఎకరం భూమికి మాత్రమే నీరు వస్తోందో, అటువంటి చోట్ల ఉన్న బావులలో నీరు ఎక్కువగా పారడానికి ప్రభుత్వం మరల డబ్బు ఖర్చుపెట్టి ఆ బావులను తీసుకోవానికి అవకాశం కల్పిస్తారా ?

(శ్రీ యమ్. బాగారెడ్డి :– ఇప్పుడు రు. 10 వేలు ఖర్చుచేసి బావి తవ్వినా తరువాత లాభం ఉండాలి లేపోతే అంతా వ్యర్థమయిపోతుంది. నేను మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి డబ్బు ఉంటే దానికి ఇచ్చిచేయించి లాభము ఏరీతిగా ఉన్నట్లు చూడడానికి ఆర్డర్లు ఇస్తాను

శ్రీ యన్. రాఘవరెడ్డి (నక్రెకల్) :—బావులు తవ్వించిన తరువాత వాటికి ఆయిల్ ఇంజన్లు ఇవ్వని సందర్భాలు చాలా ఉన్నవి. ఈ బావుల కింద ఎంత సేద్యము అవుతున్నదీ, ఆయిల్ ఇంజను పెట్టబడ్డాయా అన్న విషయాల మీద రిపోర్టు తెప్పించి మంత్రిగారు సభకు సమర్పిస్తారా ?

శ్రీ యమ్. భాగారెడ్డి :—ఈ ప్రశ్న వచ్చిన తరువాత కన్సర్వేటర్ ఆఫీసర్లను పిలిచి రాఘవరెడ్డిగారు అడిగినట్లుగా ఈ బావులు త్రవ్వించిన చోట్ల కరెంటు సప్లయి ఉందా, ఎలక్ట్రిక్ మోటార్లు పర్చాట్లు చేస్తున్నారా అని అడిగాను. ఇప్పుడు కొన్ని స్థలాలలో పంచాయతీ రాజ్ తీసుకొన్న చోట్ల కరెంటు వెంటనే వచ్చే పరిస్థితి లేదు, కొంతకాలము పడుతుంది అవి అన్నీ వెంటనే పరిశీలిస్తాము. రాఘవరెడ్డి గారు చేసిన సూచన ప్రకారంగా ఆ రిపోర్టు కూడా నేను పెప్పిస్తాను.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—ఇది మొత్తం రాష్ట్రానికి సంబంధించిన ఇస్యూ. నిర్మల్‌పూర్ తాలూకాలో సుమారు 150 బావులు ఇచ్చారు. రు. 10 వేల మొత్తమును రు. 5 వేలకు తగ్గించడం వల్ల ఆ బావులలో వరి ఆగిపోయి నీళ్లు ఊరిపోతున్నాయి. అందువల్ల వాటికి ఎస్టిమేట్ ప్రకారంగా అనుకున్న మొత్తము ఇచ్చేదాని గురించి చెప్పగలరా ?

9-40 a. m.

శ్రీ ఎమ్. భాగారెడ్డి :—ఒక్క నిర్మల్‌పూర్ తాలూకాయే కాదు. మొత్తం జిల్లాలలో ఆ విధంగా నిర్ణయం తీసుకొన్నారు డబ్బు సరిపోయేంత పరిస్థితి లేకపోతే బావులకు కొంత తగ్గించుకోవలసి వస్తుంది.

Starting of Part-Time Degree Coures in Electronics

560—

*2285-Q—Sarvasri N. Raghava Reddy and A. Lakshminarayana (Miryalaguda):—Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state:

(a) the steps taken by the Govt. on the representation given by the Diploma holders in electronics, who are working in various industries located around twin cities to start a part time degree course;

(b) the reason why opportunities provided to those working in electrical, mechanical etc. fields have not been extended to poor Diploma holders working in Electronics;

(c) whether immediate steps will be taken to start the said course atleast now; and

(d) whether JNT University has given its approval for this?

సాంకేతిక విద్యాశాఖమంత్రి (శ్రీ టి. వాసుదేవాచారి): —

(ఎ) 1978 డిసెంబరు నుండి ఈ కోర్సును ప్రారంభించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

(బి) ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈ కోర్సును 1970 లో ప్రారంభించింది, అయితే జనప్రదం కాకపోవటం చేత ఈ కోర్సును 1972లో విరమించింది.

(సి) అవునండి.

(డి) సమాధానం రావలసి వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—టెక్నికల్ డిప్లమా హోల్డర్స్ ఎరోనాటిక్స్ మొదలైన ఫ్యాక్టరీలలో పనిచేసేవారు. వీరవారు చదువుకోవాలని రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం చుట్టూ తిరుగుతున్నారు. ఆరు మాసాల క్రితం మంత్రిగారికి మెమొరాండం యిచ్చారు. డిశంబరులో ప్రారంభించేదానికి మంత్రి గారు ఆలోచిస్తున్నాము అంటున్నారు. ప్రారంభిస్తారా ఆలోచిస్తారా ? వేల మందికి ఉపయోగపడేది.

శ్రీ టి. హయగ్రీవాచారి :—ఇది పార్టుటైమ్. దీనిని గురించి రిప్రజెంటేషన్ వచ్చింది. డిస్కస్ చేశాము. దానికి వ్యయం ఎక్కువ అవుతుంది. స్థలం బాగా ఉండాలి. అందుకొరకు డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, వైస్ ఛాన్సెలర్, అందరము కూర్చుని మాట్లాడినాము. దానికి రిప్లయి రావలసి వున్నది. కమిట్ చేశాము. తప్పకుండా డిసెంబరులో ప్రారంభిస్తాము.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె) :—ప్రారంభించారు. విఫలం అయింది. కారణం ఏమిటి ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—ఉస్మానియా యూనివర్శిటి ప్రారంభించారు. 1970–72 వరకు నడచిన తరువాత సరైన రెస్పాన్స్ లేకపోయింది, తరువాత ఆరంభిస్తాము అంటే వ్యయం ఎక్కువ అయింది.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—విజయవంతం కాలేదు అన్నారు. కారణం ఏమిటి ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—కారణాలు నాదగ్గర లేవు.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—ప్రారంభించారు. విఫలం అయింది. విఫలం అయినదానికి కారణాలు తెలుసుకోకుంటే ఎలా ?

శ్రీ టి హయగ్రీవాచారి :—ఉస్మానియా యూనివర్శిటీలో ఆరంభించారు. ఆరంభించిన తరువాత ఏ కారణంవల్లనో జయప్రదం కాలేదు. మళ్ళీ ఈ మధ్యనే నేను టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రి అయిన తరువాత....

శ్రీ పూల సుబ్బయ్య :—విఫలం అవడానికి ఎవరి లోపం ? అది కావాలి. ఏ కారణం చేతనో అంటే It is too vague.

శ్రీ టి. హయగ్రీవాచారి :—పార్టుటైమ్ డిగ్రి కోర్స్ ఏర్పాటు చేయటం జరిగి ది.

శ్రీ పూల సుబ్బయ్య :—అధ్యక్షా, విఫలం కావడానికి కారణం ఏమిటి ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—దీనికి వివరంగా కావాలంటే ప్రత్యేక ప్రశ్న వేయాలి.

(శ్రీ ఎమ్. ఓంకార్ :—ఎక్స్‌పర్టును కేటాయించడం, వారికి కావలసిన డబ్బు కేటాయింపులు లేకుండా చేసిన ఫలితంగా జరిగిన నష్టం అది. దయచేసి యిప్పటికైనా వాటికి కావలసిన స్టాఫ్ డబ్బు అదంతా కేటాయింపు చేస్తే సక్రమంగా జయప్రదం అవుతుంది. మెకానికల్ ఇంజనీరింగ్ అంతా జయప్రదం అవుతున్నది. బి కి సమాధానం చెపుతూ విఫలం కావడానికి కారణాలు చెప్పలేదు. వాటిని తొలగించుకొని యిప్పటికైనా సరిగా జరిగేట్లు డిశంబరులో ప్రారంభించబోయే కోర్సును జయప్రదం చేస్తారా ? డి. కి సమాధానం చెపుతూ యింకా అమోదం రాలేదు అన్నారు. డై. ఎన్. టి. నుంచి రాకపోవడానికి కారణం ఏమిటి ? త్వరగా తెప్పించుకొనే ఏర్పాటు చేస్తారా ?

(శ్రీ టి. హయగ్రీవాచారి :—గతంలో ఎందుకు విఫలం అయిందనే సంగతి వేరే అడగమని చెప్పాను. ఇప్పుడు ఆరంభించబోతున్నారు. డై ఎన్. టి. యూనివర్శిటి వైస్‌ఛాన్సెలర్, రిజిస్ట్రార్, టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, ఆ కాలేజి ప్రిన్సిపాల్ అందరూ కూర్చుని మాట్లాడి దానికి కావలసిన ఫండ్స్ ఏర్పాటుచేసి డిశంబరులో ఏర్పాటు చేస్తామని నిర్ణయం తీసుకుంటాము. నాగార్జున ఇంజనీరింగ్ కాలేజీలో స్థలం తక్కువ వున్నది. ప్రిన్సిపాల్‌ను, డైరక్టరును పిలిచి మాట్లాడాము. ఫార్మల్ లెటర్ కావలసి వున్నది. గడచిన అనుభవాలు ఏమి ఉన్నాయో నాకు తెలిపితే దానిలో అవి రాకుండా చూద్దాము. ఎవరూ ఆటంకం చెప్పలేదు. డిశంబరులో తప్పకుండా ఆరంభిస్తామని గట్టిగా హామీ యిస్తున్నాను.

Transfer of Polytechnic Teachers to the District In the Middle of their Studies

561-

*2499 Q.-Sarvasri Ch. Yerraiah (Yellandu), M. Jagannadham (Waradannapeta) and C. Janga Reddy:— Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state :

(a) whether it is a fact that 11 teachers who were working in polytechnics in the entire Telangana region have in order to improve their academic qualifications, joined and are studying in Nagarjuna Enigneering College, Hyderabad which is the only one of its kind in Telangana;

(b) whether it is not fact that they had joined this college for studies before the Six Point Formula came into force and already completed 2 1/2 years in a 4 year course;

(c) whether the Goverement who permitted them to go for higher studies, had trasferred them suddenly to their respective district in the middle of their studies under Six Point Formula with the result that they have been subjected to severe inconvenience and loss; and

(d) the action taken by the Government on the memorandum submitted by those 11 teachers to the Chief Minister towards the end of July, 1978?

సాంకేతిక విద్యా శాఖ మంత్రి (శ్రీ టి. హయగ్రీవాచారి):—

(ఎ) అవునండీ.

(బి) లోకల్ కేడర్లను ఏర్పాటుచేయడానికి సంబధించి రాష్ట్రపతి ఉత్తరువు జారీ కాకముందే 8 మంది వ్యక్తులు చేరిన విషయం వాస్తవమే. మిగిలిన ముగ్గురు తరువాత చేరారు.

(సి) ఉపాధ్యాయులు, ప్రభుత్వ సర్వీసులో మామూలు పని అంతరాయం లేకుండా ఉన్నత చదువులు చదువడానికి అనుమతింపబడ్డారు. అయితే రాష్ట్రపతి ఉత్తరువు జారీ అయిన కారణంగా, అన్ని ప్రమోషన్లు 18-10-1975 నుండి 27 నెలలలోగా అమలుజరుపాల్సి వచ్చింది కాబట్టి, రాష్ట్రపతి ఉత్తరువులో నిర్ణయించిన మార్గదర్శక సూత్రాల క్రింద ఉత్తరువు చేయబడిన కేటాయింపుల ప్రకారం ఆ ఉపాధ్యాయులు హైదరాబాదు నగరం నుండి ఇతర మండలాలకు బదిలీ చేయబడ్డారు.

(డి) పైన పేర్కొన్న విజ్ఞాపన పత్రం అందలేదు.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి : —వారు ఒప్పుకొన్నారు. రాష్ట్రపతి అనుమతి యిచ్చారు. కాబట్టి చేరారు. వాళ్ళ అర్హతల కాకుండా వ్యక్తిగత విషయాల గురించి 20 మందికి వేరే జోన్స్‌కు పంపించడం, 11 మందికి రెండున్నర సంవత్సరాలుగా అనుమతి యివ్వకపోవడానికి కారణాలు ఏమిటి ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—అనుమతి యివ్వకపోవడం కాదు. చదువుకోడానికి అనుమతి కోరినారు. ప్రభుత్వం తప్పకుండా యిక్కడే హైదరాబాద్‌లో ఉంచుతామని అనలేదు. సర్వీస్ కండిషన్స్ వామి యిస్తామని చెప్పలేదు. ఇష్టాళ చదువుతున్నారు. చదువుకోడానికి ఎవరికీ అభ్యంతరం లేదు. వీరు లీవ్ తీసుకొని చదువుకోవచ్చు. నిజామాబాద్ పోవాలి, వరంగల్ పోవాలి అంటే అడిషనల్ సూపర్ న్యూమరి పోస్టు క్రియేట్ చేయమంటున్నారు. దానికి లక్షా యాభై వేల రూపాయలు ఖర్చు అవుతుంది. ఫండ్స్ లేవు. ఇప్పుడు వారు లీవ్ తీసుకుంటే వద్దని అనలేదు. ఎడిషనల్ ఎక్స్‌పెండిచర్ అవుతుంది. అది కష్టం. వారంతా ఉద్యోగాలలో ఉన్నారు. ఉద్యోగం లేకుండా విద్యార్థులు కాదు. ఎమ్.బి. చదువుతున్నారు యూనివర్సిటిలో పి.హెచ్.డి. చేస్తున్నారు. లీవ్ తీసుకొని చదువుతున్నారు. లీవ్ తీసుకొని చదవవచ్చు. చదవడానికి అభ్యంతరం లేదు. సభ్యులు కూడ ఈ విషయం ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి :—రాష్ట్రపతి ఉత్తరువు రాకముందే వారికి అనుమతి యిచ్చారు. చదువుకుంటున్నారు, విద్యార్హతలు యింప్రూవ్ చేసుకుంటున్నారు. 10 మందిని వేరే జోన్స్ నుంచి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. లిస్ట్ వున్నది. 6వ జోన్, 7వ జోన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. తెలంగాణ

ప్రాంతంలో నాగార్జున ఇంజనీరింగ్ కాలేజిలో పార్ట్‌టైమ్ వున్నది. అందరికీ ఒకే జోన్ పెట్టి వారందరినీ యిక్కడే పెట్టడానికి ఎందుకు ప్రయత్నం చేయకూడదు ?

(శ్రీ టి. హయగ్రీవాచారి :—మహబూబ్‌నగర్ జోన్ వేరు, వరంగల్ జోన్ వేరు. హైదరాబాద్ జోన్ వేరు. జోన్స్ సిస్టమ్ యింప్లిమెంట్ చేస్తున్న ప్పుడు చిక్కుగా ఉంటుంది. వారిని సానుభూతితో ఎందుకు చెయ్యకూడదు అంటే ఫండ్స్ క్వశ్చన్ ఉన్నది. లక్ష యాభై వేల రూపాయలు అవుతుంది. ఇటు వంటివి అనేక సమస్యలు వస్తున్నాయి. అనేక కోర్సెస్ చదువుకొనేవారు వస్తున్నారు, వారంతా పరీక్షలు రాసి పాసయిపోతారు. ఉద్యోగం లేకుండా తిరుగుతున్నవారు కాదు. లీవ్ తీసుకోవడంలో నష్టం లేదు. 9 నెలలు, 12 నెలలు లీవ్ తీసుకోవచ్చు.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి):—మంత్రిగారు సమస్యను అర్థం చేసుకున్నట్లుగా కనబడడం లేదు. Employees can apply for leave if a course they are going in for is a full-time course. It is a part-time course. They want to improve their qualification. Before they sought to improve their qualification they have to obtain permission of the Government. In the meantime Six Point Formula and zones came into force. These are some of the anomalies resulting from the implementation of the Six Point Formula. So, the Government has to devise some special measures to meet this anamoly. If necessary it must incur expenditure. ఆంధ్రప్రాంతానికి సంబంధించి, యిటువంటి కోర్సులుండే స్థలాలు మూడు వున్నాయి. తెలంగాణాకు సంబంధించి—హైదరాబాద్ సిటీలోనే వుంది, వరంగల్లులో వుందో లేదో తెలియదు. హైదరాబాద్ సిటీ వెహిచ్ జోన్ అయింది. ఈ హైదరాబాద్ రూరల్ జోన్—మహబూబ్‌నగర్, నల్గొండ మెదక్, హైదరాబాద్ డిస్ట్రిక్—యీ జోన్‌లో వున్న ఉద్యోగులు వారి ఎకడమిక్ క్వాలిఫికేషన్ ఇంప్రూవ్ చేసుకోవడానికి అవకాశమే లేదు. అటువంటి అవకాశం ఏదయినా కల్పిస్తారా ? ఆ అవకాశం వరంగల్లు జోన్ వారికి వుంది. ఆంధ్ర ప్రాంతంలో జోన్ లోని వారికి వుంది. హైదరాబాద్ జోన్ వారికి లేదు. కాబట్టి, యీ రెండూ సెపరేట్ కొశ్చన్స్, మంత్రిగారు వీటికి సమాధానము చెప్పాలి.

(శ్రీ టి. హయగ్రీవాచారి:—అధ్యక్షా, ఈ విషయం అనేకసార్లు చర్చించాము. కేవలం ధనాభావం తప్ప వేరే సమస్య లేదు. ధనాభావంలేని వెసులుబాటుందా అలోచిస్తున్నాం. గౌరవ సభ్యులు జైపాల్ రెడ్డి, చాలామంది యితర సభ్యులు నాతోకలిసి మాట్లాడారు. మరొకసారి హైకాన్స్ మినిస్టరుతో మాట్లాడుతున్నాం. లక్ష యాభై వేలు ప్రొవైడ్ చేయాలనుకుంటున్నాం. I have been representing this problem personally to the Minister for nearly two months.

(శ్రీ) యస్. జైపాల్ రెడ్డి:—సెషన్ జరుగుతున్నప్పటినుండి, రెండునెలల 8-50 a.m.
నుండి యీ విధంగా చెబుతున్నప్పుడు—When only four days to go he says 'I will still consult the finance department'. As you know, they will never agree. It is for the Minister to take a political decision. It is not for the finance to guide him and advise him in the matter.

(శ్రీ) కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్):—అధ్యక్షా, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ సర్వీసుతో సంబంధం వున్న స్టాఫ్ అడ్వాన్స్‌డ్ కోర్సెస్ చదువుకోడానికి వారికి ఎగ్జంప్షన్ యిచ్చింది పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్, వారు నాగార్జున ఇంజనీరింగ్ కాలేజీలో విద్యాభ్యాసం చేస్తున్నారు సేమ్ కైండ్ ఆఫ్ ఎగ్జంప్షన్ యీ టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో సంబంధం వున్న మంత్రిగారు, వీరికి కూడా, యిప్పించడానికి అవకాశం లేదా? రెండవ ఇప్పుడు సేమ్ జోన్‌లో పనిచేస్తున్న కొందరు దీర్ఘకాలంగా వారు యిక్కడ హయ్యర్ కోర్సెస్ పట్టి చెయ్యడం లేదు, చేయకపోయినప్పటికి వారిని యిక్కడనే వుంచారు, వారిని ట్రాన్స్‌ఫర్ చేసి, వీరిని ఎడ్జస్ట్ చెయ్యడానికి వీలు లేదా—చదువుతున్నవారిని?

(శ్రీ) టి. వాయగిరివాచారి:—ఈ జోనల్ సిస్టమ్‌తో చదువుకున్నా, చదువుకోకపోయినా, ట్రాన్స్‌ఫర్ చేసే అవకాశాలు లేవు, కొంతమందిని మ్యూచువల్‌గా ఇప్పించి చేద్దాం అనుకున్నాం, అట్లా కూడా ఎవరూ సిద్ధం కాలేదు. అనంతపురం నుంచి మహబూబ్‌నగర్ కొరకు ఒకరు మ్యూచువల్‌గా ట్రాన్స్‌ఫర్ చేయకున్నారు. ట్రాన్స్‌ఫర్ చేసే అవకాశం లేదు. అది ప్రెసిడెంట్ ఆర్డర్ కు వ్యతిరేకంగా చేసినట్లుఅవుతుంది. అదేగాక, ఆతను మాపై ఆక్షేపించే అవకాశం కూడా వుంటుంది. దీనికి ఫైనాన్స్ పరిశీలించవలసి చెయ్యాలి. అట్లా ఆ సమస్య పరిష్కారమవుతుంది. దీనిపై యింకా ఆలోచన చేస్తున్నాం, పూర్తిగా తోసిపెయ్యలేదు, వీలయినంతవరకూ అనుకూలంగానే చెయ్యాలని ప్రయత్నం.

(శ్రీ) సి. హెచ్. జంగారెడ్డి:—నేను స్పష్టంగా అడిగాను, నా వద్ద పేర్లు వున్నాయి. మొత్తం తొమ్మిది మంది. ప్రెసిడెన్షియల్ ఆర్డరుకు వ్యతిరేకంగా వేరే జోన్‌లో ఎందుకు నడుపుతున్నారు? ఎగ్జంప్షన్ యివ్వడానికి వీల్లేదన్నప్పుడు, వీరందరికి మీరెట్లా ఎగ్జంప్షన్ యిచ్చారు?

(శ్రీ) టి. వాయగిరివాచారి:—వీటికి సమాధానం యిదివరకే చెప్పాను, కొత్త విషయాలు కాదు, ప్రయత్నం చేద్దాం.

(శ్రీ) సి.హెచ్. జంగారెడ్డి:—వదువుకుంటామనే వారికి మీరు అవకాశం యివ్వడం లేదు. ఒప్పుకోవడం లేదు. ఇండివిడ్యువల్‌గా రిక్వెస్టు చేస్తే వారికి ఎందుకు యిచ్చారు? జోన్ 6కు ఎలాట్ అయిన వారు 6లో పనిచెయ్యడం, 7లో పనిచెయ్యడం యీ విధంగా జరుగుతున్నది. వీరందరూ అట్లాగున్నప్పుడు, చదువుకునే వారికి ఎందుకు ఎగ్జంప్షన్ యివ్వడంలేదు? వీరందరికి ఎట్లా యిచ్చారు?

(శ్రీ) టి. వాయగిరివాచారి:—అది సరి కాదు. వారు మ్యూచువల్‌గా వెళ్ళుతున్నారు తప్ప యింకోరకంగా కాదు.

(శ్రీ సిహెచ్. జంగారెడ్డి:—మ్యూచ్యువల్ కాదు. అది తప్పు. ఇది ట్రాన్స్‌ఫర్ అయినటువంటివి. ఈ లిస్టు మీకు అందజేస్తాను.

(శ్రీ టి. హయగ్రీవాచారి:—అటువంటి లోపం ఏదయినా వుంటే తప్ప కుండా పరిశీలన చేస్తాను.

(శ్రీ సిహెచ్. జంగారెడ్డి:—తెలంగాణా ప్రాంతంలో వున్నది ఒకటే కాలేజి, నైట్ కాలేజి, పార్టుటైమ్ కోర్సు. ఇటీవల మంత్రిగారు వచ్చిన తరువాత వరంగల్లులో స్టార్టు చేశారు, సంతోషం. అది వరంగల్లులోవున్న రీవ జోన్ వారికి పని చేస్తుంది. ఇక్కడ వున్నవారికి ఇక్కడే. కాబట్టి, వీరి కోరిక, మీకు తెలుసు యీ ప్రెసిడెన్షియల్ ఆర్డరు ప్రకారం ఒక క్రమ పద్ధతిలో లేదు యీ జోనల్ సిస్టమ్. మీకు తెలుసు ఇటీవల హోటల్ హరిద్వార్ నుంచి ఒకతను దూకి చచ్చిపోయాడు కూడా; అంత జోన్ సిస్టమ్‌వల్ల. మొత్తం తెలంగాణాను ఒకే జోన్‌గా చేస్తే సరిపోతుందిగదా. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో యీ జోనల్ సిస్టమ్ గురించి ఏమీ లేదు. ఇది వీరు కల్పించిందే, కాబట్టి, మొత్తం తెలంగాణానంతా ఒక జోన్‌గాచేస్తారా? అలాగే, వీరికి ఎగ్జంప్షన్ యిస్తారా, ఇందులో ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఏమీ లేదు.

(శ్రీ టి. హయగ్రీవాచారి:—ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను మార్పు చేసే అధికారం మాకు లేదు.

(శ్రీ సిహెచ్. జంగారెడ్డి:—ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో జోన్స్ అన్నారే తప్ప, యీ విధంగా చెయ్యమని చెప్పలేదు.

(శ్రీ పూల సుబ్బయ్య:—ప్రొవిజన్ యివ్వమని ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో వున్నది. అంశేగాని, ఇన్ని జోన్స్ చెయ్యమని ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో లేదు గదా. ఎందుకు యిన్ని జోన్స్ చేశారు? ఎందుకు యిట్లా యిబ్బందులు కల్గజేశారు. అనే పాయింట్‌కు సమాధానం యివ్వాలి. దీనిపై ఒక పొలిటికల్ డెసిషన్ తీసుకోవాలి.

(శ్రీ టి. హయగ్రీవాచారి:—జోన్స్ డిపార్టుమెంటు చేసింది కాదు.

(శ్రీ పూల సుబ్బయ్య:—వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కడయితే న్యాయం జరగలేదో, అక్కడ ప్రొవిజన్ యివ్వాలనేది సిక్స్‌పాయింట్ ఫార్ములాలో ప్రధానమైన విషయం. ఏదు జోన్స్ చెయ్యమని సిక్స్‌పాయింట్ ఫార్ములాలో వుందా, ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో వుందా? చెప్పండి.

(శ్రీ టి. హయగ్రీవాచారి:—గౌరవసభ్యులు చేసిన సూచనలను పరిశీలన చేస్తాం. ఒకటే జోన్ చేసే విషయం కూడా పరిశీలనచేస్తాం.

(శ్రీ సిహెచ్. జంగారెడ్డి:—ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ లేకపోతే ఎగ్జంప్షన్ యివ్వండి. నాలుగు రోజుల్లో మనం వెళ్ళిపోతున్నాం. మొన్న హోటల్ హరిద్వార్ పై నుండి దూకి చనిపోయినతను అచ్చన్నగారికి, ముఖ్యమంత్రిగారికి లెటర్సు వ్రాసి చనిపోయారు. వీరు కూడా చనిపోవాలా? ఈ జోనల్ సిస్టమ్

క్రియేట్ చేసింది మన ప్రభుత్వం, ప్రెసిడెన్షియల్ ఆర్డరు కాదు. రెండు మాసాల నుంచీ కన్సిడర్ చేస్తూనే వున్నారు. అధ్యక్షా, వారికి ఎగ్జంప్షన్ యివ్వమనండి. యిందులో ఏమి వుంది.

(శ్రీ) టి. హయగ్రీవాచారి: - వారికి సూపర్ న్యూమరీ పోస్టును క్రియేట్ చెయ్యాలి. వారిని యిక్కడ వుంచి జీతాలు యివ్వాలి. వారికి తెలుసు. పదకొండు పోస్టును క్రియేట్ చేయ్యాలి. ఒకటిన్నర లక్షలు ఖర్చు అవుతుంది. అది ఎగ్జంప్షన్ సమస్య కాదు. వారికి ఇప్పుడు ఎగ్జంప్షన్ వుంది. వారు ఇక్కడ చదువుకోడానికి అవకాశం వుంది. వారిని క్లాసులనుంచి తీసివెయ్యలేదు. ఈ విషయం నేను తప్పకుండా పరిశీలన చేస్తానని చెప్పాను.

(శ్రీ) యస్. జైపాల్ రెడ్డి: —అధ్యక్షా, దీనిని పరిష్కరించడానికి మూడు మార్గాలున్నాయి. ఒకటి-నిక్స్‌పాయింట్ ఫార్ములా, జోనల్ సిస్టమ్ ప్రకారం కొన్ని సందర్భాలలో గవర్నమెంటుకు ఎగ్జంప్షన్ యిచ్చే అధికారం వుంది. అదొక మార్గం. రెండవది-ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో యిన్ని జోన్స్ చెయ్యాలని లేదు కాబట్టి, డిపార్టుమెంట్ వైజ్ కన్సిడరేషన్స్ ప్రకారం చేస్తున్నారు కాబట్టి, మొత్తం తెలంగాణాను ఒకే జోన్‌గా చెయ్యడంవలన కూడా ఈ ప్రాబ్లెం సాల్వ్ అవుతుంది. మూడవది—సూపర్ న్యూమరీ పోస్టును క్రియేట్ చేసి, దీనికి ఫైనాన్స్ ఏర్పాటుచేసి, దీనిని పరిష్కరించడం. ఈ మూడు ఆ సొల్యూషన్స్‌లో ఫస్టు, సెకెండ్ యీజీ సొల్యూషన్స్, ఫస్టుది మరీ యీజీ. అటువంటి కేసులున్నాయి. నాలుగు సంవత్సరాల కోర్సులో రెండున్నర 9-00 a. m. సంవత్సరాలు పూర్తిచేసిన వారున్నారు. No body goes on leave to do part-time course.

(శ్రీ) టి. హయగ్రీవాచారి: తెలంగాణాను ఒకే జోను చేసే విషయం పరిశీలిస్తాను. లా డిపార్టుమెంటు వారిని అడుగుతాను. ఇది మేము చేసింది కాదు. మాకు కాంపిటెన్సు వుంటే తెలంగాణాను మొత్తం ఒకే జోను చేయడానికి ఆలోచించవచ్చును.

Special Increments to Govt. Employees who Undergone Family Planning Operation prior to 1976.

562—

*2281-(P).Q—Sri M. Venkaiah Naidu (Udayagiri) :—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether the Government have decided to give special increments to such Government emplyoees who have undergone family planning operation after the year 1976;

(b) if so, the number of employees to whom increments are given, till now ; and

(c) whether this will apply to those Government employees who had Voluntarly undergone family planning operation prior to 1976?

వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి (శ్రీ ఎ. మదనమోహన్):—

(ఎ) అవునండి. 1976 ఆగస్టు 20వ తేదీ నుండి ప్రభుత్వ ఉద్యోగులకు కొన్ని ప్రోత్సాహకాలు సమకూర్చటానికి ఉత్తరువులు ఇచ్చింది.

(బి) వివరణలో తెలిపిన ప్రకారం 5,488 మంది ఉద్యోగులు ఇంక్రిమెంట్లు పొందారు.

(సి) లేదండి.

సచివాలయశాఖలు

వరుస నెం. (1)	శాఖ పేరు. (2)		పొందినవారి సంఖ్య (3)
1.	ఆహార, వ్యవసాయశాఖ	...	14
2.	రవాణా, రోడ్లు, భవనాలశాఖ	...	15
3.	ఆర్థిక, ప్రణాళిక (ఆర్థిక భాగం ఒవి. I) శాఖ	...	18
4.	పంచాయతీరాజ్ శాఖ.	...	30
5.	పరిశ్రమలు, వాణిజ్యంశాఖ.	...	19
6.	ఆర్థిక (ప్రణాళిక విభాగం. 4) శాఖ	...	24
7.	విద్యాశాఖ	...	21
8.	రెవిన్యూ శాఖ	...	11
9.	న్యాయశాఖ	...	5
10.	గృహవసతి, మునిసిపల్ పరిపాలన. పట్టణ అభివృద్ధి శాఖ	...	7
11.	నీటిపారుదల, విద్యుచ్ఛక్తి (ప్రాజెక్టులు) శాఖ	...	14
12.	నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ	...	7
13.	కార్మిక, ఉద్యోగవసతి. సాంకేతిక విద్యాశాఖ	...	7
14.	హోమ్ శాఖ	...	11
15.	అడవులు, గ్రామీణాభివృద్ధి శాఖ	...	5
16.	సాధారణ పరిపాలన శాఖ	...	76
17.	నీటి పారుదల ప్రాంత శాఖ	...	5
18.	ఆరోగ్య, వైద్య శాఖ.	...	12
		మొత్తం	312

(1)	(2)		(3)
	వైద్యశాఖలు		
1.	డైరెక్టరేటు	..	22
2.	ఆసుపత్రుల సూపరింటెండెంటు	..	994
3.	జిల్లా ఆరోగ్య, వైద్యాధికారి కార్యాలయాలు		2516
4.	వైద్య సంస్థల ప్రిన్సిపాళ్ళు	..	187
5.	ఇతర వైద్య సంస్థలు	..	19
6.	వ్యాధి నిరోధక సంస్థ	..	34
		మొత్తం,	8775
	శాఖాధిపతులు		
1.	వ్యవసాయశాఖ	డైరెక్టరేటు	39
2.	యువజన సర్వీసుల	,, ..	1
3.	విద్యాశాఖ	,, ..	11
4.	సమాచార, ప్రజా సంబంధాలశాఖ	,, ..	20
5.	వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ	,, ..	2
6.	డ్రగ్సు కంట్రోలర్	,, ..	8
7.	పట్టణ ప్రణాళిక	,, ..	27
8.	సెటిల్‌మెంటు మరియు భూమి శిస్తుల	,, ..	5
9.	పాఠ్యపుస్తక ముద్రణాలయం	,, ..	62
10.	అవినీతి నిరోధకశాఖ	,, ..	7
11.	సాంఘిక సంక్షేమశాఖ	..	3
12.	హైదరాబాదులోని చీఫ్ ఇంజనీరు (రోడ్లు, భవనాలు)	,, ..	44
13.	ఆర్థిక, గణాంకశాఖ	డైరెక్టరేటు ..	29
14.	ప్రభుత్వ ఉద్యానవనాల	,, ..	15
15.	పశుసంవర్ధనశాఖ	,, ..	18
16.	మత్స్యశాఖ	,, ..	14
17.	అగ్నిమాపక సర్వీసు	,, ..	21
18.	పురావస్తు, మ్యూజియముల	,, ..	20
19.	కారాగారాల	,, ..	7
20.	గనులు, భూగర్భ సర్వే	,, ..	14
21.	మునిసిపల్ పరిపాలనశాఖ	,, ..	9
22.	పాఠశాలల	,, ..	28
23.	చేత మగ్గాలు, జౌళిశాఖ	,, ..	7
24.	సాంకేతిక విద్య	,, ..	7
25.	ప్రభుత్వ అభిలేఖల	,, ..	29
26.	పరిశ్రమల	,, ..	11

(1)	(2)	(3)
27.	భూగర్భశాఖ డైరెక్టరేటు ..	39
28.	మార్కెటింగుశాఖ ,, ..	15
29.	స్త్రీ సంక్షేమ శాఖ ,, ..	7
30.	రాజ్య సైనిక బోర్డు ,, ..	3
31.	లేబరు కమీషనరు ,, ..	6
32.	ఫ్యాక్టరీలు, బాయిలర్ల చీఫ్ ఇన్‌స్పెక్టరు. ..	15
33.	అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ..	15
34.	ప్రభుత్వ పరీక్షల కమిషనరు ..	16
35.	డిస్టలరీసు, బ్రీజరీసు డైరెక్టరు ..	6
36.	ఇన్‌స్పూయరున్సు డైరెక్టరేటు ..	13
37.	గిరిజన సంక్షేమశాఖ (హైదరాబాదు) ..	50
38.	చీఫ్ రేషనింగు అధికారి. ..	4
39.	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు(రోడ్లు, భవనాలు) మెకానికల్ డివిజను, రాజమండ్రి. ..	16
40.	పశుగణ సహాయ డైరెక్టరు, గుంటూరు ..	3
41.	,, కొవ్వూరు. ..	3
42.	ఐ.ఎస్.డి. ప్రాజెక్టు సహాయ డైరెక్టరు, కనిగిరి ..	7
43.	ప్రాంతీయ సంయుక్త డైరెక్టరు పశుసంవర్ధన శాఖ, నెల్లూరు. ..	6
44.	గిరిజన సంక్షేమ డైరెక్టరు (జిల్లా) ..	57
45.	ఉద్యోగవసతి మరియు శిక్షణ డైరెక్టరు. ..	23
46.	చైర్మెను, పరిశ్రమల ట్రిబ్యునలు, హైదరాబాదు. ..	1
47.	పోచంపాడు నీటిపారుదల ప్రాంతీయ అభివృద్ధి అధికార వర్గం. ..	56
48.	నాగార్జునసాగరు కుడికాలువ నీటి పారుదల పాక్షితం అభివృద్ధి అధికార వర్గం. ..	8
		1401
	సంక్షిప్తి.	
1.	సచివాలయ శాఖలు ..	312
2.	వైద్యశాఖలు ..	37
3.	డైరెక్టరేట్లు ..	1401
	మొత్తం	6488

(శ్రీ ఇ. సుబ్బారాపు (కూచినపూడి):—ఈ శస్త్ర చికిత్స చేయడానికి పర్మినెంటు డాక్టర్లకు కూడా అనుమతి ఇచ్చారు. కాని వారిచ్చిన సర్టిఫికేట్లు ఇందుకు పనికి రావని ఉద్యోగులు అంటున్నారు. ఎందువల్ల ?

(శ్రీ ఎ. మదనమోహన్ :—ఎందువల్ల పనికి రాదంటున్నారో పున: పరిశీలన చేయాలని డిపార్టుమెంటు వారికి చెబుతాను.

(శ్రీ పూల సుబ్బయ్య :—వాలంటీరీగా చేసుకున్న వారికి ఇంక్రిమెంట్లు లేవు. 1976 తరువాత చేయించుకుంటే వారికి ఇంక్రిమెంట్లు ఇచ్చారు. ప్రభుత్వం ఆలోచించి వారికి వీరికి డిస్క్రిమినేషను లేకుండా వాలంటరీగా చేయించుకున్న వారికి కూడ ఇంక్రిమెంట్లు ఇస్తారా ?

(శ్రీ ఎ. మదన మోహన్ :—1976 లో ఒక స్పెషల్ స్కీము ప్రకారం భారత ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒక ఇంసెంటీవ్ కార్యక్రమం చేపట్టబడింది. 1976 కు పూర్వమే వాలంటిరీ చేయించుకున్నవారున్నారు. సంతోషం This is not reward చేయించుకోని వారిని ఎట్లా ఇండ్యూస్ చేయాలనే ఉద్దేశముతో పోత్సాహక కార్యక్రమం క్రింద చేపట్టబడింది. 1976 కు ముందు చేయించుకున్న వారి విషయమై మాకు సింపతి ఉంది. Under special directive of the Central Government, the State Government is doing.

(శ్రీ సిహెచ్. వరకురామనాయుడు (పార్వతీపురం):—ఫామిలీ ప్లానింగు అనేది ప్రభుత్వ పాలసీ. ఒక లాభం వస్తుందని చేయించుకున్న వారికి ప్రయోజనం చేకూరింది. వాలంటరీగా ప్రభుత్వ పాలసీని అమలుచేసిన వారికి ప్రయోజనం లేకుండా అన్యాయం చేయడం బాగా లేదు కనుక అందరికి సమానంగా చేస్తారా ?

(శ్రీ ఎ. మదనమోహన్ :—వారు కూడా ప్రభుత్వ పాలసీని దృష్టిలో పెట్టుకని చేసుకున్నది కాదు. They are more enlightened citizens. I congratulate them. అట్లా చేయించుకున్న వారిలో నేమా ఉన్నాను. వరకురామ నాయుడుగారు చేయించుకున్నారో లేదో తెలియదు కాని ఇన్ సెంటీవ్స్ కోసం చేయించుకున్నది కాదు. ఒక స్పెషల్ రిలీఫ్ ఇవ్వాలని భారత ప్రభుత్వం నిర్ణయించినప్పుడు 1976 లో ఈ ఇన్ సెంటీవ్స్‌ను ఇచ్చారు. We are also waiting for the Sixth Finance Commission's Report. అప్పుడేమైనా వీలుంటే 1976 కంటె ముందు చేయించుకున్న వారి విషయం ఆలోచించ నికిడా ప్రయత్నం చేద్దాం.

(శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రాపూర్):—ఇది ఉద్యోగుల జీత భత్యాలకు సంబంధించినది. కొంత డబ్బు లంప్‌సంగా ఇస్తే సరిపోయేది. ఇంక్రిమెంట్లు అవడం వల్ల సీనియరు కంటె జూనియరు ఎక్కువ డ్రా చేసే పరిస్థితి వచ్చింది. అందుకే వారితో పాటు అంతకు ముందు చేయించుకున్న వారికి కూడా ఇంక్రిమెంట్లు ఇస్తే సరిపోతుంది.

(శ్రీ ఎ. మదనమోహన్:—నేమ ఇప్పుడే మనవిచేసాను కదా. ఆ నాడుండే పరిస్థితినిబట్టి నిర్ణయం తీసుకోబడింది. It is depending upon

our financial resources. We are awaiting for the Sixth Finance Commission's Report,. We will see, then, what we can do.

(శ్రీ సి హెచ్. కాశయ్య (కోతగూడెం):—సంజయ గాంధీ గారి కార్యక్రమం క్రింద వచ్చిన వారికి ఇన్ సెంటివ్స్ ఇస్తున్నారు. ఇప్పుడు కూడా వాటిని కంటిన్యూ చేస్తున్నారా?

(శ్రీ ఎ. మదనమోహన్:—దేశంలో అప్పటి సిట్యుయేషన్ బట్టి, అవసరాలను బట్టి ప్రయారిటీలు నిర్ణయిస్తారు కాని వ్యక్తిగతంగా చెప్పిన వాటికి కాదు. కాశయ్య గారికి తెలియని విషయం కాదు. ఈ నాడు కూడా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆ ఇన్ సెంటివ్స్ కంటిన్యూ చేస్తున్నాయి.

(శ్రీ కె. వెంకటరామయ్య (గుంటూరు):—ఆపరేషను చేయించుకోకుండా ఉన్న వైద్యుత్వ ఉద్యోగులకు డిమోషన్ లేకుండా చేస్తారా? అటువంటివి ఉత్తరువులు ఏమైనా ఉంటే రద్దు చేస్తారా? If they do not get them operated, they will be depromoted. Are there such orders? If such orders are there, such a distinction should not be there.

(శ్రీ ఎ. మదనమోహన్:—నాకు తెలిసినంత వరకు అటువంటివేమీ లేవు.

(శ్రీ సి హెచ్. జంగారెడ్డి:—సంజయగాంధీ కార్యక్రమం ఇంకా అమలు చేస్తున్నారా?

(శ్రీ ఎ. మదనమోహన్:—సంతోషం ఏమిటంటే—సంజయగాంధీ ఆలోచించిన విషయాన్నే జనతా ప్రభుత్వం కూడా కేంద్రంలో ఆలోచిస్తున్నారు. ఆదేశాలు కూడా ఇచ్చారు. ఫామిలీ వెల్ఫేరు అనడం మరచిపోయి ఫామిలీ ప్లానింగ్ అనడం మొదలు పెట్టారు.

Increase in the Strength of Doctors & Medical Staff in Maternity Hospitals in Twin Cities

593—

*2281—(W)Q.—Sri K. Venkata Ramaiah and Smt. K.Prabhavathamma (Rajampet) and Sri V. Sivaramakrishna Rao (Badvel) :—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that the Doctors and other Medical staff pattern in the Maternity Hospitals in Twin cities are less than the actual demand;

(b) whether it is a fact that the Doctors and other Medical staff now available in the above Hospitals are finding very much difficulty in attending the urgent and other regular Meternity cases coming therein;

(c) if so, whether there are any proposals before the Government to increase the strength of Doctors and other Medical staff to meet the increasing demand from the above Hospitals; and if so

(d) the stage at which the proposals stand now?

ఆరోగ్య వైద్యశాఖ మంత్రి (శ్రీ ఎ. మదన మోహన్):—(ఎ) అవునండి.

(బి) కొంత వరకు.

(సి) అవునండి.

(డి) పరిశీలనలో వున్నాయి.

శ్రీ కె. వెంకటరామయ్య:—మెటర్నిటీ హాస్పటల్సులో తగినంతమంది సిబ్బంది లేకపోవడంచల్ల చాలా ఇబ్బందిగా ఉంది. తక్కువగా ఉన్న విషయం మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. చర్య తీసుకుంటున్నాం అన్నారు. ఎంత మంది ఉన్నారు? ఇంకా ఎంతమంది మనకు కావలసి ఉన్నారు?

శ్రీ ఎ. మదనమోహన్:—ఆ సమాచారం నా వద్ద లేదు. నేను ఇప్పుడే మనవిచేసినట్లు కొంత ఇన్‌క్వినియన్స్ ఏర్పడింది. సమాచారం అందగానే డి. ఎమ్. ఎస్‌కు వ్రాసాను. త్వరగా పోస్టులు పంపాలని చెప్పడం జరిగింది. అవి రాగానే ఫిక్‌అప్ చేస్తాం.

శ్రీ ఎం. ఓంకార్:—అన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్—ఏదైనా ప్రశ్నను గౌరవ సభ్యులు వేసినప్పుడు మంత్రివర్యులు అన్ని వివరాలతోను సమాధానం చెప్పడానికి సిద్ధపడి ఉండాలి. నా వద్ద సమాచారం లేదంటే ఎట్లా? అది సరైన సమాధానం అవుతుందా? భవిష్యత్తులోనైనా ప్రశ్నలకు సమాధానం చెప్పేటప్పుడు పూర్తి సమాధానంతో మంత్రులు రావాలని రూలింగ్ ఇస్తారా?

Mr. Deputy Speaker: No ruling is required.

శ్రీ ఎమ్. ఓంకార్:—సమాచారం లేకుండా ఎందుకు వచ్చారు? ఒక్క మంత్రి కాదు, అందరు మంత్రులూ అదే పరిస్థితి.

శ్రీ ఎ. మదన్ మోహన్:—ఆ ప్రశ్న అడగలేదు The question put by him is: "Whether it is a fact that the Doctors and other medical staff pattern in the Maternity Hospitals in Twin cities are less than the actual demands". 9-10 a. m.

శ్రీ పూల సుబ్బయ్య:—ఇందాక టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిష్టరుగారు అసలు కారణము ఏమిటంటే వారు చెప్పలేకపోయారు. డాక్టర్లు ఎంతమంది కొరత పడ్డారు అని అడిగితే.....

Mr. Deputy Speaker:—He never asked that question. The question is: "whether there are any proposals before the Government to increase the strength of Doctors and other medical staff to meet the increasing demand from the above hospitals. I appreciate the spirit behind this question. But he must be able to tell the answer.

శ్రీమతి కె. ప్రభావతమ్మ:— పరిశీలనలో వుందన్నారు. ఎంత కాలము పరిశీలనలో వుంటుంది. ఎప్పుడు అప్పాయింట్ చేయబోతున్నారో చెబుతారా?

శ్రీ ఎ. మదన్‌మోహన్ :—అక్కడ కొంత ఇన్‌కన్వీనియెన్స్ జరుగుతోందని ప్రభుత్వ దృష్టికి రాగానే ప్రభుత్వం వెంటనే డి. యమ్. యస్. కి వ్రాసి ఏ మేరకు ఇన్‌కన్వీనియన్స్ జరుగుతోంది, ఎంత మంది అవసరము అని అడిగాము. Whenever a particular situation has arisen, Government will act on the given situation. ప్రొపోజల్స్‌ని పంపించాలని వ్రాయడం జరిగింది వారు ప్రొపోజల్స్ పంపించగానే ప్రభుత్వం పరిశీలన చేస్తుంది.

Smt. K. Prabhavatamma :—When are you going to fill up those posts ?

శ్రీ వి. శివరామకృష్ణారావు :—ట్విన్ సిటీస్‌లోని హాస్పిటల్స్‌లో బెడ్ స్ట్రెంత్ డాక్టర్ల రేషియో ఎట్లా వుంది? ఇన్ పేషెంట్స్‌గా వచ్చేవారు ఎంతమంది, ఔట్ పేషెంట్స్ ఎంతమంది అని ప్రశ్నలో వుంది. కొంత ఇన్‌కన్వీనియెన్స్ జరుగుతోంది. వెంటనే డి. యమ్. యస్. కి వ్రాశాము అన్నారు. అసలు పొజిషన్ చెప్పకుండా పరిశీలనలోవుంది అంటే ఏమీ బాగాలేదు. వివరాలు చెప్పాలి.

Sri A. Madan Mohan :—No yardstick was provided so far. That is the difficulty. So like other specialities, we are not in a position to find out the actual requirements. The moment the inconvenience came to the notice of the Government, we asked the Director of Medical Services to fix the yardstick. The moment they send us the proposals, we will certainly consider them.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:— ఖాళీలను పూర్తి చేయకపోవడానికి కారణమేమిటంటే సర్వీస్ కమీషన్ కాండిడేట్స్‌ని అప్పాయింట్ చేస్తున్నారని అన్నారు. డాక్టర్లు కాలేజీ నుంచి బయటకు రాగానే అప్పాయింట్ చేస్తే అసలు ఖాళీలు వుండనే వుండవు కదా.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):— ఇన్‌కన్వీనియెన్స్ వుందనే కారణము వల్ల డాక్టర్లు కావాలని ఎప్పుడు అడిగారు? ఎప్పుడు సమాధానము వస్తుంది? ఎప్పుడు ఫైనలైజ్ చేస్తారు?

శ్రీ ఎ. మదనమోహన్:— ఇదివరకే వ్రాయడం జరిగింది. ఎంత త్వరగా యార్డ్‌స్టిక్స్ ఆసెస్ చేసి, in consultation with the Finance Department, we will take our own decision. ట్విన్ సిటీస్ విషయములో అసెస్‌మెంట్ చేసి వారి రిక్వైర్‌మెంట్స్ పంపిస్తే ఫైనాన్స్ డిపార్టుమెంటు కన్సల్టేషనుతో మేము నిర్ణయాన్ని తీసుకొంటాము.

(శ్రీ) యన్. నరసింహారెడ్డి (ముషీరాబాదు) :— వేగంగా సమాధానాలు ఇవ్వడం మంచి పద్ధతి కాదు. జంటనగరాల సమస్య చాల తీవ్రమైన సమస్య. రాష్ట్ర రాజధాని నగరములో ఇన్‌కన్వీనియెన్స్ అవుతూ వుంటే డైరక్టరు నుంచి ప్రపోజల్స్ తెప్పిస్తున్నాము, వస్తాయి అంటే మంత్రిగారికి చీమకుట్టినట్లు కూడ లేకపోతే ఎట్లా? వివరాలు ఎందుకు తెచ్చుకొనలేదు? ఒక్కొక్క ప్రశ్న వేసినపుడు ఎంత ఖర్చు అవుతుందో దృష్టిలో పెట్టుకోవాలి. మంత్రిగారు ఈ విధంగా అసంపూర్తిగా సమాధానము చెప్పడం మంచిది కాదు. ఇక ముందు అయినా మంత్రిగారు పూర్తి సమాచారము తీసుకురావాలని తమరు చెప్పాలని కోరుతున్నాను.

Sri S. Alwar Das (Visakhapatnam-I):—The moment the Government comes to realise. అని మంత్రిగారు చెప్పారు. రియలైజేషన్ ఎప్పుడు వస్తుంది? దానికి యాజిటేషన్ కావాలా?

(శ్రీ) ఎ. మదనమోహన్ :— గౌరవ సభ్యులు చెప్పినట్లు చీమ కుట్టినట్లు కాదు, తేలు కుట్టినట్లు వుంది. నిర్లక్ష్యము చేసే ముచ్చట లేదు. గౌరవ సభ్యులకు ఎంత ఆవేదన వుందో మాకు కూడ అంత ఆవేదన వుంది. స్పెసాలిటీస్ కి యార్డ్‌స్టిక్స్ ఫిక్స్ అయినాయి. ఈ పర్టిక్యులర్ ఫేకల్టీ కి ఫిక్స్ కాలేదు. ఇన్‌కన్వీనియెన్స్ వుందని ప్రభుత్వానికి తెలియగానే ప్రపోజల్స్ పంపించాలని అన్నాము. అని రాగానే ఫైనాన్స్ మంత్రిగారితో మాట్లాడి చేస్తాను అని మనవి చేశాను.

Adverse Reaction of Triple Antigen Injections

564—

*1946-Q.—Sri M. Omkar :—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that adverse reaction prevailed when trible antigen injections were given to 105 students of the S.R.M.O. School at Guntur on 30th June 1978;

(b) if so, the reasons therefor; and

(c) the losses occured in this incident?

ఆరోగ్య వైద్యశాఖ మంత్రి (శ్రీ ఎ. మదనమోహన్) :—(ఎ) లేదండీ. గుంటూరులోని ఎస్.ఆర్.ఎం.ఓ. పాఠశాలకు చెందిన 105 మంది పిల్లలకు 1-7-1978 తేదీన డి.టి. ఇంజక్షను (ట్రిపిల్ యాంటిజెన్ కాదు) ఇవ్వడం జరిగింది. వారిలో 81 మంది పిల్లలకు ఆలస్యంగా కొద్దిగా రియాక్షన్ వచ్చింది.

(సి) ఈ సంఘటనలో ఎట్టి నష్టాలు సంభవించ లేదు.

(బి) న్యూఢిల్లీలోని అంటువ్యాధుల జాతీయ సంస్థ నుండి కసౌలిలోని కేంద్ర పరిశోధనా సంస్థ నుండి పరిశీలన నివేదిక, ఇంకా తుది అభిప్రాయం రావలసి వున్నాయి.

(శ్రీ యం. ఓంకార్ :—పరిశోధనకు పంపించి రెండు నెలలు కావస్తున్నది ఇప్పటికి సమాధానం లేదు. ఇక్కడ ప్రిలిమినరీగా జరిపిన ఎంక్వయిరీవల్ల తేలిన కారణాలు ఏమిటి? ఈ రకమైన మందులు యితర చోట్ల వాడితే దుష్ఫలితాలు వచ్చినవా?

(శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఆలస్యము ఏమీ జరగలేదు. సెంట్రల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్, కణితికి పంపించాము. వారు నిర్ధారణ చేసి చెప్పాలి. ఇక్కడ మన నివుణులు చెప్పినదానిని బట్టి మాన్యుఫ్యాక్చరింగ్ లెవెల్‌లో జరిగిన ఇంపూ్యరిటీస్‌వల్ల అయి వుండవచ్చు అని తెలుస్తున్నది. అందువల్ల సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ నుంచి రిపోర్టు వచ్చేవరకు చెప్పే పరిస్థితిలో లేము. ఆ రెండూ నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ కనుక వారికి వ్రాశాము. అక్కడనుంచి రాగానే కారణము చెప్పగలుగుతాము. ఈ లోపల ఈ బ్యాచ్ మందును సీజ్ చేయడం జరిగింది. వెంటనే సమాచారము పీడియాట్రిక్‌కి పంపించాము. హాస్పిటల్‌లో అడ్మిట్ చేసిన పిల్లలలో 35 మందిని ఆరోజు సాయంత్రము 6 గంటలకు డిస్చార్జి చేశారు. ఇద్దరిని మరునాడు డిస్చార్జి చేశారు. ఎక్కడా నష్టము జరగలేదు.

Misapropriation of Devasthanam Funds by the Chairman of New Committee of Yedapayala Devasthanam

565—

.2283 (T)-Q.—Sarvasri Ch. Vittal Reddy, D. Chinna Mallaiah (Indurthi), A. Laxminarayana (Miryalguda) and Bhattam Sreeramamurthy (Paravada):—Will the Minister for Planing and Endowment's be pleased to state:

(a) the action taken or to be taken againsts the Chairman of new Committee of Yedapayala Devasthanam, Nanusanipalli Village, Andol taluk, Medak district and others who are responsible for embezzlement and misappropriation of Devasthanam funds ; and

(b) whether steps will be taken to supersede the said committee immediately

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ వి. వెంకటనారాయణ):-(ఎ) (బి) మెదక్ జిల్లా, అందోలు తాలూకా, నాగసానిపల్లెలోని ఏడుపాయల దుర్గాభవాని గుడికి వంశపారం పర్యంగా వుండని ధర్మకర్తల మండలి అధ్యక్షుడు రూ. 48100 ఖర్చు పెట్టాడు. కార్యాలయ భవనం, గుడి దగ్గర కల్వర్టు నిర్మాణానికిగాను అవసర మయ్యే రాళ్ళు, ఇటుకలు, ఇసుక, గులకరాళ్ళు కొనుగోలు గురించి ఎస్టిమేటు మంజూరు కాకముందే ఈ పైకాన్ని ఖర్చుచేశారు. సిమెంటు సరఫరా చేసేటందుకు డబ్బులడ్వాన్సుగా ఇవ్వడమే కాకుండా గర్భాలయం రిపేర్లుకుగాను కొంత పైకాన్ని వ్యయం చేసాడు. ఎస్టిమేట్లు మంజూరు కాకముందే అధ్యక్షుడు డబ్బు ఖర్చుచేయడం అక్రమం. అందువల్ల ఈశాఖ డిప్యూటీ కమీషనరు ఆ అధ్యక్షునికి 1966లో 17వ చట్టపు 28వ విభాగం క్రింద అతనిమీద ఎందుకుచర్య తీసుకోరాదో సంజాయిషీ నోటీసు ఇచ్చారు.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—వారు ఏమీ చేయలేదు. రోడ్ వేశారు. సిమెంట్ తెప్పించారు. అంతా బాగానే వుంది అని సమాధానము చెప్పారు. ఎందుకు రద్దు చేయకూడదని నోటీసు యిచ్చారు అని అన్నారు. పూర్తిగా మిస్ అప్రాప్రియేషన్ కన్పిస్తున్నది. శిక్షించకుండా నోటీసు యిచ్చారు. ఎంత కాలము అయింది? ఎంత కాలము చేస్తారు?

శ్రీ వి. వెంకటనారాయణ:— నోటీసు ఇచ్చారు, ఇంజనీరింగ్ సెల్ వారు మెటీరియల్ చెక్ మెజర్ మెంట్ చేస్తున్నారు. దానిలో లోటు వస్తే డబ్బు దుర్వినియోగం అయినదని ప్రైమఫేసి కేసుగా చర్య తీసుకోవడం జరుగుతుంది. సంజాయిషి నోటీసుకు సమాధానం రాగానే సస్పెండ్ చేయడం జరుగుతుంది. 9-20 a.m.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మెటీరియల్‌కు ముందు మట్టి వుండాలి కదా. మట్టి లేకుండానే మెటీరియల్ ఎందుకు కొంటారు?

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:— ఎస్టిమేషన్స్ లేకుండా 40 వేలు తీసుకున్నారు. రోడ్డుకూడా వేయలేదు. అందువల్ల ఆడబ్బు దుర్వినియోగం అయినట్లు తెలుస్తోంది. అటువంటప్పుడు వెంటనే వారిని తొలగించటానికి ఎందుకు చర్య తీసుకోలేదు?

శ్రీ వి. వెంకటనారాయణ :— అక్కడ మెటీరియల్ వుండటం వల్ల ఆమెటీరియల్ ఖర్చుపెట్టిన డబ్బుకు సరిపడా వుంటే అధికారం లేకుండా ముందుగా కొన్నట్లు అవుతుంది. మెటీరియల్ కొరత వుంటే డబ్బు దుర్వినియోగం అయినట్లు అవుతుంది, దుర్వినియోగం అయితే ఉద్యోగం నుండి తొలగించాలి. మెటీరియల్ ఉంటే అధికారం లేకుండా కొన్నందుకు సస్పెండ్ అవుతాడు. పనిష్ మెంట్ నిర్ణయించడం కోసం ఇంజనీరింగ్ సెల్ వారి రిపోర్టు కోసం వేచివుండటం జరుగుతున్నది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:— అసలు ఎస్టిమేట్స్ లేకుండా డబ్బు తీసుకున్నారు.....

మిష్టర్ డెప్యూటి స్పీకర్ :—ప్రాపర్ ఎస్టిమేషన్ లేదు కనుకనే సంజాయిషి నోటీసు ఇచ్చారు.

శ్రీ వి. వెంకటనారాయణ:— ఎస్టిమేట్స్ లేకుండా పరికరాలు కొనడం తప్పు. దానికి వారు శిక్ష పొందాలి, పరికరాలు లేకపోతే అది పూర్తి తప్పిదం అవుతుంది.

శ్రీ కె. గోవిందరావు:—ఏ ఎస్టిమేషన్ లేకుండా డబ్బు డ్రా చేయడంలో ప్రైమఫేసి వున్నదా, లేదా? దానిపై ఎందుకు సస్పెండ్ చేయకూడదు?

శ్రీ వి. వెంకటనారాయణ:— రిపోర్టు ఒకటి రెండు రోజుల్లో వస్తుంది. అది రాగానే తప్పక వారి మీద చర్య తీసుకుంటాము,

Conversion of Govt. Queen Mary's High School or Girls into Junior College

566—

*1754—Q.-Sri N. S. N. Reddy (Visakhapatnam-II):—Will the Minister for Education be pleased to state:

(a) whether the Government have any proposal to convert the Government Queen Marry's High School for Girls Visakhapatnam into a Junior College; and

(b) if so, when?

విద్యాశాఖ మంత్రి (శ్రీ బి. వెంకటాంరెడ్డి):—

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి:— విశాఖపట్టణంలో ఫస్టుక్లాసులో పాస్ అయిన విద్యార్థులకు సీటు దొరకడం లేదు, మంత్రిగారు ఇప్పటికైనా ఆలోచించి జూనియర్ కాలేజిగా మారుస్తామని హామీ ఇస్తారా?

(శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— ఫస్టుక్లాసులో పాసైన వారికి సీటు రాలేదన్నారు. 600 సీట్లు వున్నాయి. ఫలానాచోటనే సీటు కావాలంటే అక్కడ రాకపోవచ్చు. క్వీన్ మేరిన్ హైస్కూలు వారు క్యాష్ డిపాజిట్‌తో ఇట్టి ప్రపోజల్‌తో మేము కాలేజి పెట్టుకుంటాము అని ముందుకు రాకపోవడం వల్ల అది కన్సిడర్ చేయలేదు. అక్కడ స్థానికంగావున్న ఇంకో కాలేజివారు కామర్స్ ఇంటర్‌మీడియట్ పెట్టుకుంటామని వస్తే వారికి పర్మిషన్ ఇచ్చాము. క్వీన్ మేరి వారు కమిటి ఫారమ్ అయి, క్యాష్ డిపాజిట్ కట్టడానికి వున్న నార్మ్స్ ప్రకారం ముందుకు రాలేదు.

(శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి:— మంత్రిగారు సీట్లు వున్నాయంటున్నారు కాని ఎవరూ ఎడిషనల్ సెక్షన్స్ పెట్టటానికి ఒప్పుకోకపోవడం వల్ల చాలామందికి సీట్స్ దొరకడం లేదు. గవర్నమెంటు కాలేజికి ఫండ్ కట్టమంటున్నారు. అది గవర్నమెంటు స్కూలు అయినప్పుడు దానికి ఎందుకుకట్టాలి? ఆ భాద్యత గవర్నమెంటు మీద వుంటుంది కదా. ఇప్పటికైనా పట్టుదలకు పోకుండా మంత్రిగారు దానిని జూనియర్ కాలేజిగా మారుస్తామని హామీ ఇస్తారా?

(శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— పట్టుదల అనే ప్రశ్నలేదు. అక్కడివారు నిర్దుష్టమైన ప్రపోజల్స్ పంపకపోవడంవల్ల చర్య తీసుకోవడం జరగలేదు. ఖచ్చితంగా చర్యతీసుకోము అని కాదు, రెడ్డిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ముందుకు వస్తే తప్పకుండా పరిశీలిస్తాము.

Produce of Text-Books or Post-Graduate Courses

567—

*28-Q.-Sri Bhattam Srirama Murthy :—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that a scheme has been finalised to produce Text-Books and other reading material for Post-Graduate courses at the cost of Rs. 3.00 crores over a period of 10 years; and

(b) the amounts expected from the State and Central Governments for the above purpose?

విద్యాశాఖ మంత్రి (శ్రీ బి. వెంకటాంరెడ్డి) :—

(ఎ) అవునండీ.

(బి) రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏడాదికి రూ. 10.6 లక్షలు చొప్పున, మొత్తం రూ. 106 లక్షలు, కేంద్ర ప్రభుత్వం నుండి ఏడాదికి రూ. 15.9 లక్షలు చొప్పున, మొత్తం రూ. 159 లక్షలు అందగలదని ఆశించబడింది.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి : —ఏ ఏ టెక్స్ట్ బుక్స్ తయారు చేయాలనుకుంటున్నారు? పోస్ట్ గ్రాడ్యుయేటు లెవలులో తెలుగు మీడియం ఆఫ్ యిన్స్ట్రక్షను పెట్టడానికి మైసూరు లిమిటు పెట్టారా? ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ బి. వెంకటాంరెడ్డి:—పోస్టుగ్రాడ్యుయేటు కోర్సుకు సంబంధించినంతవరకు తెలుగుమీడియం ఆఫ్ యినస్ట్రక్షను పెట్టడానికిముందు కావలసినటువంటి పుస్తకాలు తెలుగులో చేయించిన తరువాత ఆయా సబ్జెక్టు యింటర్డ్యూస్ చేయడం మంచిది అనే వుద్దేశముతో 26-11-77 నాడు ఒక సబ్‌కమిటీ ఏర్పాటు అయి ఆ సబ్‌కమిటీ తీర్మానం చేయడం జరిగింది. రెండు దశలుగా టార్గెట్ సెట్ చేయాలనే వుద్దేశం వుంది. అందుకుగాను అయ్యే మూడు కోట్లు పది సంవత్సరాలలో పూర్తి కావాలని మంజూరు చేయడం జరిగింది. ఫస్టు ఫేజ్‌లో కెమిస్ట్రీ, జూలాజీ, బాటనీ, ఎక్నామిక్స్, కామర్స్, సోషియాలాజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషను తీసుకోవాలని నిర్ణయం చేయబడింది. సెకండు ఫేజ్‌లో తీసుకునే సబ్జెక్ట్స్ :జీయాలాజీ, సైకాలాజీ, ఫిలాసఫీ, సోషల్ వర్కు, ఎడ్యుకేషను లింగ్విస్టిక్ స్టాటిస్టిక్స్, యాంత్రోపాలజీ, జాగ్రఫీ, మాస్టరు ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషను, లా, కెమిస్ట్రీ, అప్లయిడ్ ఎక్నామిక్స్ అప్లయిడ్ మేథమెటిక్స్ హోంసైన్సు ఆన్ని తీసుకోవాలని నిర్ణయం చేయబడింది.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— ఇవి అన్ని తెలుగులో చేయడానికి పది సంవత్సరాలు పథకం వేసుకున్నారు. అంటే పది సంవత్సరాల వరకు తెలుగు మీడియంలో యినస్ట్రక్షను ఇవ్వడం జరగదు. అందుచేత అంతవరకు అగేకన్నా యీ మధ్య కాలములో కొన్ని సబ్జెక్ట్సును పోస్టు గ్రాడ్యుయేటు లెవలులో తెలుగులో పాఠాలు చెప్పడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ బి. వెంకటాంరెడ్డి :— అవి అన్ని పూర్తి అయ్యేవరకు తెలుగు మీడియం ఆఫ్ ఇనస్ట్రక్షన్ ఆపాలనే వుద్దేశం కాదు. ఫస్ట్ ఫేజ్‌లో యీ పుస్తకాలు టార్గెట్ సెట్ చేయాలని వుంది ఈ పుస్తకాలు ఎవైలబుల్ కావడముతోనే తెలుగు మీడియం ఆఫ్ యినస్ట్రక్షన్ పెట్టాలనే వుద్దేశముతో వాటిని అన్నిటిని జూలై నెలలో ఒక సర్వేశములోఎంటర్‌స్ట్ చేయాలని నిర్ణయం

చేయడం జరిగింది. టార్గెన్స్‌లేషను మొదలు అయింది. పుస్తకాలు టార్గెన్స్ లేషను అయిన తరువాత ఏవ ఆ సబ్జెక్ట్స్ అయితే ఆ సబ్జెక్ట్స్ యింటర్ డ్యూస్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— ప్రభుత్వం పోస్ట్ గ్రాడ్యుయేటు కోర్సు స్థాయిలో తెలుగు మీడియమ్‌ను యింటర్ డ్యూస్ చేయాలని ఒక పాలసీ డిసిషను తీసుకున్నదా ?

(శ్రీ బి. వెంకటాగ్ రెడ్డి :—పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలో యిందాక వుదహరించిన సబ్జెక్టెన్సిలో పోగ్రెసివ్‌గా తెలుగు మీడియం ఆఫ్ యినస్ట్రక్షను చేయాలనే వుద్దేశముతో నిర్ణయం తీసుకోవడం జరిగింది.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—గ్రాడ్యుయేషను లెవలు వరకు వుండాలి, పోస్ట్ గ్రాడ్యుయేట్ లెవలులో యింగ్లీషు వుండాలని మొదట అనుకున్నాం. పర్సనల్‌గా చెప్పాలంటే నాట్ ఫెవరబుల్ డిసిషన్. ప్రభుత్వం పునరాలోచన చేస్తుందా ? ఎందుకంటే స్టాండర్డ్సు దెబ్బ తింటవి.

(శ్రీ బి. వెంకట్రాంరెడ్డి :—ఒపీనియన్స్ రెండు వైపుల వున్నవి. పోస్టు గ్రాడ్యుయేషను కోర్సు తెలుగులో యినస్ట్రక్షను యిస్తే బాగుంటుందనే కొందరు ధృఢ అభిప్రాయం వెలిబుచ్చారు. వద్దు అని కొందరు అన్నారు. ప్రాక్టికల్ డిఫికల్టీస్ మనస్సులో వుంచుకొని సరైన పాఠ్య పుస్తకాలు ఏర్పడేవరకు, సిలబస్ చెప్పగలిగే పరిస్థితి వచ్చేవరకు చూడడం జరుగుతుంది. హేస్టీగా ఏదీ చేయడం లేదు. దానిలో వుండే తర్కవితర్కాలు చెప్పాలంటే కష్టం. ఇరువైపుల అభిప్రాయం వుంది. ఆయన సజేషన్సు మనస్సులో వుంచుకోవడం జరుగుతుంది.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—ఒపీనియన్ చెప్పిన తరువాత ఒక విషయం స్పష్టం అయింది. ప్రభుత్వం యీ విషయం యితమిద్ధంగా తేల్చుకోలేదని, సందిగ్ధావస్థలో వుందని. ఒక వైటల్ పాలసి డిసిషను విషయములో యింత అన్‌సర్టెనిటీ ప్రభుత్వములో వుంటె మంచిది కాదు. There is a need for taking a firm decision and if possible a right decision.

Sri B. Venkatram Reddy :—Sir, there is a firm decision that already given. When he has expressed his opinion, I will give value for his opinion but it does not mean that we will vary his opinion.

Shifting of Govt. V.S. Krishna College, Vizag to Dutch Building, Waltair

568—

*1408-Q.-Sri S. Alwar Das:—Will the Minister for Education be pleased to state:

(a) the reasons for not shifting the Govt. V.S. Krishna College Vizag to Dutch building, Waltair uplands from the present sheds which are in a dilapidated condition ;

(b) whether it is a fact that the Town Planning Trust, Vizag has already agreed to hand over the Dutch Building to the said college ;

(c) if so, the reasons for the delay in the matter; and

(d) when the Government will construct adequate buildings to the college?

విద్యాశాఖమంత్రి (శ్రీ బి. వెంకట్రాంరెడ్డి):-(ఎ) డాక్టరు. వి.ఎస్. కృష్ణ ప్రభుత్వ కాలేజీని వెంటనే డచ్ బిల్డింగులోనికి మార్చడానికి అది పనికిరాదు.

(బి) అవునండీ, సరు అవరణలో కాలేజి నెలకొల్పడానికిగాను ఆ బిల్డింగును విద్యాశాఖకు బదిలీ చేయటానికి అనుమతిస్తూ ప్రభుత్వం 20-7-78 తేదీగల మునిసిపల్ పరిపాలనశాఖ జి.ఓ.ఎం ఎస్. నెం 570లో ఉత్తరువులు కూడా జారీచేసింది.

(సి) కాలేజి గురించి ఇదివరకే ఆ భవనం తీసుకోబడింది కావున ప్రశ్నరాదు.

(డి) కాలేజి శాశ్వత పెద్ద నిర్మాణాన్ని తొందరగా చేపట్టడం జరుగుతుంది.

-30a.m.

శ్రీ ఎస్. ఆల్వార్ దాసు :—అధ్యక్షా, 12 సంవత్సరాల క్రితం స్థాపించబడిన యీ కాలేజీని మంత్రిగారు స్వయంగా చూచి యింత పెద్ద సిటీలో వుండే యీ ప్రభుత్వ కాలేజీ యీ దుస్థితిలో వుందా అని వాపోయారు. దానితో స్థాపించబడిన 12 కాలేజీలకు మంచి భవనాలు వున్నవి. పరికరాలు వున్నవి. ఈ కాలేజీకి భవనాలు, పరికరాలు సమకూర్చడానికి ప్రభుత్వం ఎందుకు ఆదుర్దా చూపించడం లేదు? వెంటనే చర్యలు తీసుకుంటారా? స్థలం అప్పజెప్పారని చెప్పారు గదా, వెంటనే డబ్బు సాంక్షన్ చేసి భవనాలు కట్టిస్తారా? ఈ మధ్య ఆఫీసర్లు ఆ యిచ్చిన స్థలములో వారు యిండ్లు కట్టుకోడానికి, మరి దానిని వేరే చోటికి మార్చడానికి చూస్తున్నారని విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. అందుకని మినిస్టరుగారు ఫర్మ్ ఎస్యూరెన్సు యివ్వాలి.

శ్రీ బి.వెంకట్రాంరెడ్డి :—12 సంవత్సరాల నుండి ప్రయత్నం చేస్తూవుంటే రెండు నెలలు తిరుగకముందే గౌరవసభ్యులు అడగడముతో ప్రభుత్వ కాలేజీని అక్కడకు మార్చడం జరిగింది. అయితే డచ్ బంగ్లాలో కాలేజి పెట్టవచ్చునని చెప్పిన తరువాత తీరా అక్కడకు పోయి చూస్తే అది ఏనాడు పడిపోతుందో అర్థం కాని పరిస్థితిలో వుంది. కాని మౌలికంగా ఆ కాలేజీని అక్కడినుండి షిఫ్ట్ చేయడం అవసరమని గుర్తించి ప్రభుత్వం ఎక్వయిర్ చేసిన 5 ఎకరాల స్థలం వుంటే-డిస్ప్యూట్‌లో వున్నా కూడా—ఆ స్థలానికి మార్చడం జరిగింది. అయితే వారికి కావలసిన బిల్డింగ్సు, ప్రిన్సిపాల్ యిచ్చిన ప్రపోజల్సు ప్రకారం 2.04 లక్షలతో పక్కా షెడ్స్ వేయాలని చీఫ్ యింజనీరు, రోడ్స్ అండ్ బిల్డింగ్సు, హైదరాబాదు వారికి తెలియజేసి వెంటనే తగిన చర్య తీసుకోవాలని చెప్పాను. కాబట్టి ఆ కాలేజి అవసరాల గురించి అశ్రద్ధ చేసే ప్రసక్తి వుండదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. ఆల్వార్ దాసు :—2.5 లక్షలు గాక 5 లక్షలు కావాలని అడుగుతున్నారు. ఇంతకు ముందు సాంక్షన్ చేసిన 8 లక్షలు ఏమైంది?

(శ్రీ బి. వెంకట్రాంరెడ్డి :—వారు కోరిన పనులు ముందు వెంటనే షెడ్స్ ఏర్పాటు చేయడానికి రూ. 2.04 లక్షలు అని చేయడం జరిగింది.

(శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి :—ఈ కాలేజీని డచ్ బిల్డింగుకు మార్చారని మంత్రిగారు అన్నారు. అది సత్యదూరమైన విషయం. మంత్రిగారు స్వయంగా యీ కాలేజీని చూశారు. ఏరిగిపోయిన రేకులు వున్నవి. బాగు చేయలేదు. కాలేజి మార్చలేదు, దీనిలో చిదంబర రహస్యం వుంది. ప్రభుత్వం వారు బిల్డింగు అప్పజెప్పామని చెప్పాగన్నారు. ఇది చౌడేశ్వరరావుగారి బిల్డింగు. దానిని టి. పి. టి వారు ఎంక్వయిరు చేశారు, కాని డబ్బు చెల్లించలేదు నేను వైస్ చైర్మన్‌తో మాట్లాడాను. డబ్బు ప్రభుత్వం చెల్లిస్తుంటా, ముఖ్యమంత్రిగారు వచ్చి ఆర్డరు పాసు చేశారు, బిల్డింగు స్వాధీనం చేసుకోవడం జరుగలేదు. ప్రభుత్వం గాంటు యిచ్చి ఆ బిల్డింగు కొంచే తప్ప స్వాధీనం చేసుకునే పరిస్థితి లేదు.

Sri B. Venkatram Reddy :—Sir, I have already submitted that five acres of land for which the Government has already paid compensation and acquired was first given for this college and the rest of the land is in litigation; and yet we are pursuing the matter. We are certain that we have hand d over the 5 acres of land to this people and we have ordered for pucca sheds. It must be constructed there but that takes some time. The Hon'ble Member must appreciate that and what all he has said is not correct.

Misappropriation of Funds by the then Regional Officer, Ground Water Dept., Cuddapah

569—

*2234 Q.–Sri B. T. L. N. Chowdary (Ananthapur):—Will the Minister for Agriculture be pleased to state:

(a) whether there was misappropriation of funds, falsification of accounts and fabrication of documents during 1976-77 by the then Regional Officer, Ground Water Department, Cuddapah in the purchase of equipment;

(b) whether the same Officer has drawn Rs. 50,000 in March 1976 and misappropriated the same in contravention of para 39 of the A.P. Financial Code Volume I;

(c) if so, the details thereon and the action taken or proposed to be taken against the officer concerned; and

(d) whether the Government will reconsider the extension given to these contract officers?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ వై. వెంకటాద్రి):—

(ఎ) లేదండీ,

(బి), (సి): కడపలోని భూగర్భ జలశాఖలో పనిచేసిన అప్పటి ప్రాంతీయ అధికారి 9-8-1976న రూ. 50,000 మొత్తం డ్రా చేశారు. అందులో 30-8-1976 తేదీన రూ. 19,622.69లను కేసింగు పైపులకు ఖర్చు చేశారు. అంతేకాక 30-4-1976 తేదీన రూ. 29,600 లు అం. పా. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషనుకు చెల్లించారు. మిగితా పైకం రూ. 777.81 ప్రభుత్వం ఖాతాకు చెల్లించారు.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ వి. టి. ఎల్. ఎన్. చౌదరి :—అధ్యక్షా, మంత్రిగారి దగ్గర సమగ్రమైన సమాధానం ఉన్నట్లు లేదు. వారికి సమగ్రమైన సమాధానం అందించినట్లు లేదు. తమరు అనుమతి ఇస్తే నా దగ్గర ఉన్న ఇన్ఫర్మేషనును మంత్రిగారికి అందజేస్తాను.

Mr. Deputy Speaker:— You can pass it on to the Minister You can pass it on to the Assembly.

Sri P. Sundaraiah (Gannavaram):—Sir, why it should be done. It can as well as be placed on the Table of the House.

Mr. Deputy Speaker:—I am sorry Mr. Sundaraiah garu. He is not supposed to furnish with the information, if you are satisfied with the information.

Sri Y. Venkat Rao:—Sir, I have got the latest and full information.

శ్రీ వి. టి. ఎల్. ఎన్. చౌదరి :—29-8-1977వ తేదీన డ్రా చేసిన మొత్తం 30-4-77వ తేదీన జమకట్టబడిందని మంత్రిగారు చెబుతున్నారు. ఈ మధ్య కాలంలో ఆ మొత్తం ఎవరి దగ్గర ఉంది, ఎక్కడ ఉంది?

శ్రీ వై. వెంకట్రావు :—ఇది ఎ సి. విక్రింద 9-8-1976 తేదీన 50 వేల రూపాయలు డ్రా చేసారు. సికిందరాబాదులో ఉన్న ఒక కంపెనీకి కేసింగు పైపులకు 30-8-76వ తేదీన 19,622.69 పైసలు చెల్లించడం జరిగింది. ఆగ్రో ఇండస్ట్రీస్‌వారు వారికి చెల్లించమంటే చెల్లించారు. కాని తిరిగి 30-4-1976వ తేదీన 29,600 రూపాయలు ఆగ్రో ఇండస్ట్రీస్‌కు చెల్లించాలంటే చెల్లించారు. కాని ఈ నెల రోజులు ఆలస్యం కావడానికి ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషనువారు-మేము చేయాలా, వారు చేయాలా అనే కరస్పాన్‌డెన్సులో ఆలస్యం అయింది. రూ. 777.81 పైసలు దాదాపు రెండు సంవత్సరాలు రిటెయిన్ చేసినట్లు కనిపిస్తున్నది. అది ఆగష్టు 78లో చెల్లించారు. అది కూడా గవర్నమెంటు మెమో ఇచ్చి మీ దగ్గర ఎందుకు ఇంతకాలం ఉంది అంటే చెల్లించారు. దానికి కూడా ఎందుకు ఆలస్యం అయిందని మేము చర్య తీసుకోవాలని అనుకొంటున్నాము.

Mr. Deputy Speaker :—Apart from Rs. 777 there is other amount also, which he has spent. And he has also kept some amount with him. Where is the point for him to keep the cash with him?

శ్రీ వై. వెంకట్రావు :—ఫైనాన్షియల్ కోడ్ ప్రకారం 31-3-76 నాటి మొత్తం రెమిట్‌చేసి మరల డ్రా చేయవలసింది. That is an irregularity and he has also retained cash balance of Rs. 777 for more than two years and we want to take a stern action against him

9-40 a.m.

శ్రీ సిహెచ్ జంగారెడ్డి :—మంత్రిగారి సమాధానంలో ఫైనాన్షియల్ కొరకు వ్యతిరేకంగా వారు తీసుకున్నారని అంగీకరించారు. నా దగ్గర రెండు ఓచర్లు ఫొటోస్టేట్ కాపీలు ఉన్నాయి. 28-3-77 న డబ్బు డ్రా చేశారు.

శ్రీ వై. వెంకట్రావు :—29-3-77న కారు 9-3-1976వ తేదీన 50వేలు డ్రా చేసారు. 30-3-76న రూ. 19,622-69 పైసలు కేసింగు పైపులకు ఇచ్చారు. మిగిలిన డబ్బు అంతా 30-3-1976వ తేదీన రెమిట్ చేసి ఉండవలసింది,అది వారు చేయలేదు.

శ్రీ సిహెచ్ జంగారెడ్డి :—ఇది వేరు. దొంగ ఓచర్సు పెట్టి డబ్బు తీసుకున్నారు. ఇందులో స్పష్టంగా కనిపిస్తున్నది. ఒక కంపెనీవారు ఒకటే ఓచరు ఇస్తాడు, రెండు ఇవ్వడు. ఒక ఓచరు 36 వేల రూపాయలకు మార్చిలో ఇచ్చినట్లు ప్రొడ్యూస్ చేసారు. మళ్లీ దానికే ఏప్రిల్‌లో ఇచ్చినట్లు బుక్ చేసారు. ఈ రెండు ఓచర్లకు ఉన్నటువంటి తారతమ్యం ఏమిటి? అందులో ఏ ఓచరు రైటు, ఏ ఓచరు తప్పు?

శ్రీ వై వెంకట్రావు :—9-3-1976న డ్రా చేసారు. సికింద్రాబాదులో కేసింగ్ పైపులు సప్లయి చేసిన కంపెనీకి 30-3-76వ రూ. 19,622.69 పైసలు చెల్లించారు. వెంటనే మిగిలింది రెమిట్ చేసి ండాలి that he did not do... అందుచేత కరస్పాన్‌డెన్సు జరిగి 30-4-76 న 29,600 రూపాయలు ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషనుకు పే చేసినట్లు ఉంది. అక్కడ అలస్యం అయింది ఒక నెల. అసలు రెమిట్ చేసి డ్రా చేయవలసి ఉంది. తరువాత రూ. 777.31 పైసలు దాదాపు రెండు సంవత్సరాలు తమదగ్గర ఉన్నట్లు కనిపిస్తున్నది. గవర్న మెంటు నుంచి మెమో వెళ్లిన తరువాత డిపోజిట్ చేసారు.

శ్రీ ఎన్. జైపాల్ రెడ్డి :—హోమర్ కొనడానికి 25-3-77 న 85 వేల రూపాయలు ఇచ్చినట్లు ఇన్‌వాయిస్ ఉంది. పంచాయతీరాజ్ సమగ్రమైన సమాధానం డిపార్టుమెంటువారు అందజేయలేదని మిత్రులు చెప్పారు. అది నిజం. హోమర్ పర్చేజ్ చేసిన విషయంలో జరిగిన ఇరెగ్యులారిటీసును మంత్రిగారికి డిపార్టుమెంటు వారు సరైన సమాచారం అందజేయలేదు. 25-3-1977 న ఇన్‌వాయిస్ డేట్ మాత్రం 16-4-77 ఉంది అప్పటినుంచి ఇప్పటివరకు ఆ డబ్బు ఎవరి దగ్గరఉంది?

శ్రీ వై. వెంకట్రావు :—అది వేరే అయి ఉంటుంది.

Mr Deputy Speaker :—Kindly pass it on to the Minister and it will be useful for him to further exploit the information and enquire into that . . .

శ్రీ సిహెచ్, కాశయ్య — ఇతను ఈ డిపార్టుమెంటు ఎంప్లాయి కాదు. ఇతను ఫాల్సు ఇంప్లికేషన్ ఆఫ్ అకౌంట్సు చేశాడు అని ఎస్టాబ్లిష్ అయింది.

మిసెపోర్పిపిడేషన్ ఉందా, లేదా అని వారు చూడవలసి ఉంటుంది. ఇతను ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను నుంచి తన పలుకుబడిని ఉపయోగించుకొని డెప్యూటేషను మీద వచ్చి ఇక్కడ ఆరెగ్యులారిటీసు చేస్తున్నాడు. కాబట్టి ఇప్పటికైనా అతనిని ఇక్కడినుంచి పేరెంటు డిపార్టుమెంటుకు పంపించి ఒక మంచి ఆఫీసరును వేస్తారా ?

(శ్రీ బి.టి.ఎల్.ఎన్. చౌదరి : ఇక్కడ ఘోరమైన వ్యవహారం జరిగింది. 29-3-1977 వ తేదీన ఆర్డరు వచ్చిన వస్తువులు ఇచ్చినట్లు ఆయన సర్టిఫికేట్ ఇచ్చాడు. కాని ఆ వస్తువులు వచ్చింది 16-4-1977 వ తేదీన. ఇక్కడ ఫోర్జరీ కూడా ఉంది. కాబట్టి మంత్రి గారు ఆ అధికారిమీద ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ వై. వెంకటరావు :—గౌరవ సభ్యులు చాలా ఆవేదనతో చెబుతున్నారు. 1977 వ సంవత్సరంలో ఏమైనా జరిగితే, అది నా దృష్టికి తీసుకొనివస్తే కఠిన చర్యలు తీసుకుంటాము. అందులో అనుమానం లేదు. (శ్రీ కాళయ్యగారు చెప్పినట్లు వారు వేరే డిపార్టుమెంటునుంచి డెప్యూటేషనులో వచ్చారు. అతనిని రిపాట్రియేట్ చేయాలని గత సంవత్సరం పంపితే ఈ డిశంబరువరకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. అయినా గౌరవ సభ్యులు చెప్పినది ఆలోచించి దానిలో చర్య తీసుకోవలసి వుంటే తప్పకుండా తీసుకుంటాము, సంపించడానికి ప్రయత్నాలు చేస్తాము, దానిలో అనుమానం ఏమి వుంది.

(శ్రీ పూల సుబ్బయ్య:—గవర్నమెంటు మెమో పంపించేవరకు రూ. 777.81 పైసలు కట్టలేదని మంత్రిగారు చెప్పారు. ఆయన 0 వేల రూపాయలు డ్రా చేశాడు. వెంటనే ఖర్చు పెట్టలేదు. ఆ తరువాత వారికి 29 వేల చిల్లర ఇచ్చారు. మిగిలినది తరువాత ఖర్చు పెట్టారు. అప్పటికి 777 రూపాయల చిల్లర మిగిలి పోయింది. దాదాపు రెండు సంవత్సరాలు అయింది. దానిని జమకట్టకపోతే మిసెప్రోప్రియేషను కాదా ? మిసెప్రోప్రియేషను అవుతుంది. మీకు ప్రశ్న యెప్పుడు వచ్చింది? వచ్చిన తరువాత—మిసెప్రోప్రియేషను ఉందని తెలిసిన తరువాత ఆ ఆఫీసరుమీద ఎందుకు చర్య తీసుకోలేదు ? తీసుకుంటాము అంటే లాభం లేదు.

(శ్రీ వై. వెంకట్రావు :—ఈ ప్రశ్న ఆగస్టులో వచ్చింది. వచ్చిన తరువాత ఇవన్నీ సమగ్రంగా తెప్పించి చూశాము. చర్య తీసుకోవడంలో మీకన్నా మాకు ఆవేదన వుంది.

(శ్రీ పూల సుబ్బయ్య :—ప్రయిమాఫేసీ కేసు ఉందా లేదా? రెండు సంవత్సరాలు గవర్నమెంటు డబ్బు ఉంచుకున్నాడు. Sir, let him reply for it.

(శ్రీ వై. వెంకట్రావు :—గౌరవ సభ్యులు సుబ్బయ్యగారు చెప్పింది చర్విత చరణం. నేను ముందే చెప్పాను. ఇందులో ఆరెగ్యులారిటీ జరిగింది. వారి దగ్గర ఉన్న డబ్బు రెమిట్ చేయలేదు. అది తప్పు. మిగిలిన రూ. 777.81 పైసలు దగ్గర ఉంచుకొనడం ఇంకొక తప్పు. ఈ రెండు తప్పులు కనిపిస్తున్నాయికనుక యాక్షను తీసుకోవలసిందని చెబుతున్నాను. కొద్ది రోజులలో యాక్షను తీసుకొని దానిమీద

ఏమి చేయాలో అది చేయడానికి సిద్ధంగా ఉన్నాము. అధ్యక్షా, ఎక్స్‌కెన్‌షన్ అనేది లోగడ యిచ్చారు. అది డిసెంబరుదాకా ఉన్నది. ఏదయినా అటువంటి తప్పులు ఉన్నప్పుడు ఏమి చర్య తీసుకోవాలో ఆ చర్య తీసుకుంటాము.

శ్రీ వి. రంగారావు :—ఎప్పుడైతే డబ్బు కాజేసినాడో, అతనిని పట్టుకున్న రోజునే చర్య తీసుకోవాలి.

శ్రీ వై. వెంకటరావు :—తప్పు వుందని నేను చెప్పాను. చర్య తీసుకో బోతున్నాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వచ్చినప్పుడే చర్య తీసుకుంటే బాగుండేది.

శ్రీ వై. వెంకటరావు :—ప్రశ్న వచ్చిన తరువాతనే మాకు తెలిసింది. రూ. 771 లు కేష్ బాలెన్సు వారివద్దర ఉండాలి. అది తప్పు అని మాకు ఇటీవలే తెలిసింది. మేము నోటీసు యిచ్చాము.

Mr. Deputy Speaker :—Inspite of these the Government should have taken action against that fellow and kept him under suspension and mere suspension is not a punishment. You should have still enquired into the matter and taken action.

శ్రీ వై. వెంకటరావు :—తప్పకుండా మేము ఏక్షన్ తీసుకుంటాము. ఆగస్టు 14 న ప్రభుత్వం డిపోజిట్ చేయమని అన్న తరువాత అతను చేశాడు. We will certainly take action.

Postponed Question from 7-9-78 to 25-9-78

Non-payment of Salaries to the Hindi Pandits in Velugonda Samithi

413—

9.50 a.m. *70 Q.—Sarvasri M. Omkar, A. Lakshminarayana and M. Yarraiah Reddy:—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that three Hindi Pandits in Velugonda Samithi, Prakasam District were not paid their salaries for the last four years; and

(b) if so, the reasons therefor?

విద్యాశాఖ మంత్రి శ్రీ (వి. వెంకటాద్రి రెడ్డి) :—

(ఎ) ఆ ఉపాధ్యాయులకు 1978 ఆగస్టువరకు జీతాలు చెల్లించబడ్డాయి. అయితే మధ్య మధ్య అంతరాయాలు ఉన్నాయి.

(బి) ఈ ఉద్యోగాలు 4వ పంచవర్ష ప్రణాళికలో మంజూరు అయి, ప్రణాళికేతర బడ్జెటులో కొనసాగింపబడినందున, శాఖ 1977 వరకు గ్రాంట్లు ఆపివేసింది. 1-4-77 నుండి పంచాయితీ సమితి సాధారణ నిధులనుండి వారికి జీతాలు చెల్లించబడుతున్నాయి. ఆడిటు శాఖ గ్రాంట్లు విడుదల చేస్తున్నది. జీతాలు యథారీతిగా చెల్లించటం జరుగుతున్నది.

(శ్రీ ఎం. ఓంకార్ :— పోని ఇప్పటికైనా దయచేసి లీగలుగా ఉన్న చిక్కులు ఏమిటో వాటిని తొలగించి వెనువెంటనే వారికి అందేటట్లు ఏర్పాటు చేస్తారా ? ఎంత కాలంలో వారికి అందేటట్లుగా ఏర్పాటు చేస్తారు ?

(శ్రీ బి. వెంకట్రాంరెడ్డి :—1-4-1977న ఆడిట్ వారు ఇచ్చినటువంటి గ్రాంట్లు ప్రకారం వారి అందరికీ కూడా రెగ్యులర్‌గా ఇవ్వడం జరుగుతూ ఉన్నది. ఇప్పుడు నా దగ్గర ఉన్న సమాచారాన్ని బట్టి ఈ టీచర్స్‌కి ఏ ఎరియర్స్ లేవు. రెగ్యులర్‌గా ఇవ్వడానికి ఆదేశాలు ఇవ్వబడినవి.

Mr. Deputy Speaker ;— The postponed question is again being postponed. The Minister for Forests is not well.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

Regularisation of Services of Junior Lecturers.

569—A

S.N.Q. No. (2290)—A:—Sri B. Machendra Rao (Secunderabad Cantonment) :—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the services of Junior Lecturers appointed by direct recruitment since 1969 have not been regularised;

(b) whether interviews were conducted in respect of 250 Junior Lecturers appointed before 1—1—1971; and.

(c) if so, what happened to the releasing of the list?

విద్యాశాఖమంత్రి (శ్రీ బి. వెంకట్రాంరెడ్డి) :—(ఏ) అవునండీ. నిజమే.

(బి) అవునండీ. ఇంటర్వ్యూ జరిపారు.

(సి) రెగ్యులరైజేషను ఉత్తర్వులు జారీ చేసే విషయమై, ఉన్నత విద్యా శాఖ డైరెక్టరు చర్య తీసుకుంటున్నారు.

Short Notice Question Postponed from 12-9-1978 to 25-9-1978.

Drinking water for Pedastrian Pilgrims of Tirumala Hills :

461—B

S.N.Q. No. 2284—(M): Sri N. P. Venkateswara Choudary (Chittoor) : —Will the Minister for Planning and Endowments be pleased to state:

(a) whether it is a fact that there is no drinking water supply for the pedastrian pilgrims of Tirumala Hills (from Chadragiri side) even though the water supply pipes were there; and

(b) if so, the reasons for not making any arrangements for drinking water to pilgrims?

పరిణాళిక, దేవాదాయ శాఖమంత్రి (శ్రీ వి. వెంకటనారాయణ) :— (ఏ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎన్.పి. వెంకటేశ్వరచౌదరి:—మంత్రిగారు చాల సులభముగా చెప్పేశారు. తిరుపతి కాలిబాటను వెళ్లే యాత్రికులకు త్రాగడానికి నీరు సప్లయి లేదని ఆడిగాను. వారు. నీళ్లు సప్లయి ఉన్నది అన్నారు. కాని మూడు మాసాల క్రితం నేను స్వయంగా వెళ్ళి చూసాను. ఒట్టి పైపులు మాత్రము ఉన్నాయి. నీళ్లు లేవు. మరి మంత్రిగారికి సమాధానము ఎలా అందిందో ఎలా చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదు. మంత్రిగారు మళ్లీ సరి అయిన సమాధానము తెప్పించునేందుకు ఈ ప్రశ్నను వాయిదా వేయమని కోరుతున్నాను.

శ్రీ వి. వెంకటనారాయణ :—వేసవి కాలంలో టూర్స్ హెడ్స్ యాత్రికులు మిస్‌ప్లేస్ చేయడంవల్ల నీరు ఎక్కువ పోవడంవల్ల ఒక రోజు పంపులు కట్టివేసి హెడ్స్ అన్నీ రీప్లేసు చేసి మరల ఎడిషనల్ ట్యాప్స్ కూడా వేయడం జరిగింది. ఆ రోజున వారు చూచి వుండవచ్చు. ఈ నాడు పరిస్థితి పూత పంపులేగాక అదనంగా పంపులు వేయబడి ఉన్నాయి. ఆ ఇబ్బంది ఇప్పుడు లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.పి. వెంకటేశ్వరచౌదరి :— నేను వెళ్లిన రోజున కనుక్కుంటే అంతకు ముందరనుంచే దగ్గర ఆరు మాసాలనుంచి లేవు అన్నారు. వీరికి తప్పుడు సమాచారం అందింది. అది నిజమైన సమాచారం కాదు.

Mr. Deputey Speaker :— Yes, he will see to that.

Short Notice Question Postpond from 12–9–1978 to 25–9–1978 for further Supplementaries

Allegations against Sri Thota Bharatudu, Chairman, Agricultural Market Committee

461–D

S.N.Q.No. 2283–(L) Sri M Venkaiah Naidu. - Will the Minister for Marketing be pleased to state:

(a) whether the Government received any allegations against Sri Thota Bharatudu, Chairman, Agricultural Market Committee (Narasaraopet) Guntur District ;

(b) if so, whether there was an enquiry ;

(c) the report of the enquiry; and

(d) the action taken thereon ?

మార్కెటింగ్ శాఖా మంత్రి (శ్రీ ఎం.ఎస్.వి. ప్రసాదరావు):— అధ్యక్షా, ఈ నర్సారావుపేట చైర్మన్‌గారు ఇచ్చిన సమాధానాలలో ఆయనకు ఈ డిపార్టుమెంటు వారికి కొన్ని వివాదమైనటువంటి సమాధానాలు ఉన్నాయి. అందుచేత సంపూర్ణమైనటువంటి వివరాలను తెలియజేయడానికి డైరక్టరు ఆఫ్ మార్కెటింగుకి

పంపించారు. ఇంకా సంపూర్ణంగా జరగకుండా, లేక సమగ్రంగా నివేదిక రాకుండాగాని ఏ చర్య తీసుకోడానికి వీలు లేకుండా ఉంది. అదీగాక ఏ వ్యక్తిమీద అయినా చర్య తీసుకున్నప్పుడు ఆ తీసుకున్న చర్యవల్ల ఆ వ్యక్తి ఏ విధమైన బాధ పడకూడదు అని ప్రభుత్వ ఉద్దేశము. దాని నిమిత్తం ఎంతవరకు చట్టరీత్యా చర్య తీసుకోవాలో అది తప్పనిసరిగా తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ కొరటాల సత్యనారాయణ:— ఇది చాల కాలంగా ఉన్న ప్రశ్న. చాల సీరియస్‌గా ఇర్రిగ్యులారిటీస్, ఫ్రాడు ఇక్కడ జరిగింది అనే కంప్లయింట్సు వచ్చినాయి. కొన్ని విచారణ చేశారు. వారిని అడిగారు. అధికారులను అడిగారు. మీ అధికార్లు చెప్పుతున్న వెర్షన్ ఏమిటి? దానిమీద విచారణ వేశారా లేదా? విచారణ వేస్తే ఆ రిపోర్టు ఏమిటి అన్నది నిర్దుష్టమైన ప్రశ్నలు. ఇంతకాలం అయిన తరువాత కూడా అసందిగ్ధమైన సమాధానం చెబితే ఎలాగ? విచారణ వేశారా? వేస్తే వచ్చిన సమాచారం మన అధికారుల వెర్షన్ ఏమిటి? వారి వెర్షన్ ఏమిటి? రెండు వైపులా రెండు వెర్షన్స్ ఉన్నాయి అంటున్నారు. కొంత వివరిస్తారా?

(శ్రీ ఎం. ఎస్. వి. ప్రసాదరావు:— ఎంక్వయిరీ చేయడం జరిగింది. చేసిన తరువాత షోకాజు నోటీసు ఇచ్చారు. ఇచ్చిన తరువాత సమాధానాలు వచ్చాయి. ఆ రెండింటికి మధ్య తేడా ఉందని మరల తిరిగి పంపించడం జరిగింది. అంతే తప్ప ఇందులో ఆలస్యము చేయడము ఏమీ కాదు.

(శ్రీ కొరటాల సత్యనారాయణ:— షోకాజు నోటీసు ఏమని ఇచ్చాము?

(శ్రీ ఎం. ఎస్. వి. ప్రసాదరావు:— అది మొన్న సభలో చెప్పాను.

(శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి:— మంత్రిగారు సమాధానంలో ప్రభుత్వం తీసుకునే చర్యమీద ఎవరూ బాధ పడకూడదు అన్నారు. అది చాల హాస్యాస్పదం. తప్పు చేసినట్లు రుజువు అయినట్లయితే తప్పకుండా వారి మీద చర్య తీసుకోవాలి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:— చర్య తీసుకుంటామని వారు చెప్పారు.

(శ్రీ సిహెచ్. పరశురామనాయుడు:—మంత్రిగారు ఏదో పొరబాటు అనేశారు. ఈ ప్రశ్న ఒకసారి పోస్టుపోను అయింది. పోస్టుపోను అయిన తరువాత కూడా ఇన్‌ఫర్‌మేషను తీసుకోలేని స్థితిలో ఉందా ఈ శాఖ. ఏలిగేషన్స్ ఏమిటి? ఎందుచేత అలస్యము అవుతున్నది? ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తారా?

(శ్రీ ఎం. ఎస్. వి. ప్రసాదరావు:—ఇది నేను గతసారి సభలో చెప్పాను. 47 ఆరోపణలు ఉంటే 5 మాత్రమే రుజువు అయినాయి. అది ఆ వేళ నేను చదివి వినిపించడం కూడా జరిగింది. ఆ 5 కి వచ్చిన సమాధానమే రెంటికి మధ్య వివాదముగా ఉందని మరల తిప్పి పంపడం జరిగింది.

10-00 a.m.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు(వుయ్యూరు):— అతులాది రూపాయలు వారు స్వాహా చేసినందుకు మంత్రిగారికి బాధ అనిపించడం లేదు. వాళ్ల మీద

తొందరపడి ఏమన్నా చర్య తీసుకుంటే వారు బాధపడతారేమోనని వీరు బాధ పడుతున్నారు. ఇది పోస్టుపోన్ చేసుకొని కూడా సరైన సమాచారం చెప్పలేని పరిస్థితిలో ఉంటే ఇక్కడ ఎసంబ్లీ జరగడం ఎందుకు? మేము అందరం ఇక్కడ కూర్చోడం ఎందుకు? అర్థం కావడం లేదు.

(శ్రీ ఎమ్. ఎస్. వి. ప్రసాదరావు:— అయిదు ఆరోపణలలో ధనం దుర్వినియోగం జరిగిందని ఎక్కడా లేదు. వేరే ఎడ్మినిస్ట్రేషన్‌లో ఇరెగ్యులారిటీస్ జరిగాయని మాత్రమే ఉంది.

(శ్రీ పూల సుబ్బయ్య :—అయిదు ఆరోపణలు ప్రూవ్ అయ్యాయి అన్నారు. అయిదు ఆరోపణలు ప్రూవ్ అయితే వాటి మీద మళ్ళీ సంజాయిషి తీసుకోవడం ఏమిటి ? ఆ ప్రూవ్ అయినవాటి మీద ప్రభుత్వం చర్య తీసుకో వాలి కదా ?

Mr. Deputy Speaker :—Not proved. Prima facie, charges have been farmed.

(శ్రీ పూల సుబ్బయ్య :—ఆ అయిదు చార్జెసు ఏమిటి ? వాటిపైన ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

(శ్రీ ఎమ్. ఎస్.వి. ప్రసాదరావు :—నేను మొన్న సభలో చెప్పాను.

Mr. Deputy Speaker :—Their anxiety is that having been proved మీకు ఎంక్వయిరీ రిపోర్టు వచ్చింది కదా, దాని మీద చర్య ఏమన్నా తీసుకున్నారా ?

(శ్రీ ఎమ్. ఎస్. వి. ప్రసాదరావు :—మో కాజ్ నోటీసు ఇచ్చిన తరువాత సమాధానాలు వచ్చాయి. అయిన ఇచ్చిన సమాధానాలకు ఇక్కడ డిపార్టుమెంటు వారికి మధ్య కొన్ని వివాదంగా ఉన్నాయి ఆ సమాధానాలు. ఇవి తేల్చుకో వాలని మళ్ళీ డైరెక్టరుకు పంపించాము.

(శ్రీ పూల సుబ్బయ్య :—అయిదు ఆరోపణలు ఏమిటి ? వాటి పైన మీరు తీసుకున్న చర్య ఏమిటి?

Mr. Deputy Speaker :—I am sorry, you have not heard the Minister. ఆ అయిదు చార్జెస్ పైన డిపార్టుమెంట్ ఎంక్వయిరీ చెప్పించారు. There is a discrepancy between the Enquiry Officer and the Chairman. In that case, how the Minister direct for further enquiry?

(శ్రీ పూల సుబ్బయ్య :—ఎంక్వయిరీ ఆఫీసరు ఆఫీసర్లను ఇద్దర్ని ఎంక్వయిరీ చేస్తాడు కదా. అయిదు ఆరోపణలు ఎంక్వయిరీ జరిగి వాటి పైన కొంత భోగట్టా తేలింది. ఆ భోగట్టా తేలినప్పుడు అంతకు ముందే ఆఫీసర్లను అంచనాని విచారించి ఉండాలి. ఆ తరువాత మళ్ళీ కొంత ఇన్‌ఫర్‌మేషన్ ఎక్కడ నుంచి వచ్చింది? ఇది ఎవరు ఇచ్చారు? ఈ రుజువు అయినటువంటి అయిదు ఆరోపణలు ఏమిటి వాటి పైన అంతవరకు ఏమి చర్య తీసుకున్నారు?

(శ్రీ ఎమ్.ఎన్.వి. ప్రసాదరావు :—అవి ఏమిటి అనేది గతసారి సభలో చదివి వినిపించడం జరిగింది.

Mr. Deputy Speaker :—In the last Session, he has read out all the charges. The question is postponed only to elicit further information.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—పోస్టుపోన్ చేసిన ఉద్దేశ్యం ఏమిటి? ఫర్దర్ గా లేటెస్టు ఇన్ఫర్ మేషన్ చెప్పాలని కదా?

(శ్రీ పూల సుబ్బయ్య :—ఫార్మ్ అయినా ఫరవాలేదు అంటే ఇక మేము చేసేది ఏమి ఉంటుంది?

Mr. Deputy Speaker :—That is not the question. He has yet to get the report from the Director.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—పోస్టుపోన్ అయిన తరువాత కూడా ఆ తారీకు ఇన్ఫర్ మేషన్ తెప్పించుకోకపోతే ఎట్లా?

Sri Ch. Parasurama Naidu : — Some answer was given. The Enquiry Officer has maintained a certain group. The Chairman, whoever he is, may have a few. But we are concerned with these few that are with Enquiry Officer. What is that That is what we want to know.

(శ్రీ ఎమ్.ఎన్.వి. ప్రసాదరావు:— ఎంక్వయిరీ మీద షోకాజ్ నోటీసు ఇచ్చాము. దానికి వచ్చిన సమాధానాల గురించి రెండింటికి తేడా ఉందని అవి సమగ్రమైన పరిశీలన చేయాలని డైరక్టరుకు పంపించడం జరిగింది.

(శ్రీ పి. సుందరయ్య — మంత్రిగారు ఇలాంటి సమాధానాలు చెప్పడం శాసనసభకు అగౌరవం, ఎంక్వయిరీ ఆఫీసరు చేసిన రిపోర్టు స్పష్టంగా చెప్పమంటే చెప్పనైనా చెప్పాలి, లేక పోతే టేబిల్ మీద పెట్టాలి. డొంక తిరుగుడు సమాధానాలు చెపితే బాగాలేదు.

(శ్రీ ఎమ్. ఎన్. వి. ప్రసాదరావు:— ఇందులో డొంక తిరుగుడు సమాధానం ఏమీ లేదు. ఎంక్వయిరీ రిపోర్టు మొన్న చదివి వినిపించాను. అందులో ఆరోపణలు మాత్రమే రుజువు అయ్యాయని. మళ్ళీ చదవమంటే చదువుతాను.

1. మార్కెటింగ్ కమిటీ కార్యాలయ స్థలం పట్టాలకు వాడడం.

2. చెక్ పోస్టులు తీసివేయమని ఉత్తర్వులు జారీ చేసినా చెక్ పోస్టులు తీయకపోవడం.

3. స్టాండింగ్ కౌన్సిల్ నియామకంలో ప్రభుత్వ ఉత్తర్వులు పాటించక పోవడం.

4. సాతు ఇండియన్ లీఫ్ కంపెనీ నుంచి గిడ్డంగి కిరాయి వసూలు విషయంలో స్టాండింగ్ కౌన్సిల్ సలహాలను పాటించకుండా కాలయాపన చేయడం.

5. 15 లక్షల రూపాయల మేరకు మార్కెటు ఫీజు బకాయిలు రాబట్టకుండా ఉండడం.

ఈ అయిదు రుజువు అయ్యాయి. వాటి మీద షోకాజ్ నోటీసు ఇచ్చాము. దానికి సమాధానాలు ఆయన పంపించాడు; ఆయన సమాధానాలు ఆయన పంపించాడు. ఆయితే ఆయన సమాధానాలు పంపించండలో డిపార్టుమెంట్ దే తప్పు అన్నట్లు పలపించాడు. తిరిగి డైరక్టరు ఆఫ్ మార్కెటింగ్‌కు అది ఎంతవరకు నిజము అని నిజము అని పంపించడం జరిగింది.

(శ్రీ పి. సుందరయ్య :— ఈ అయిదు అంశాల మీద ఎంక్వయిరీ ఆఫీసరు రిపోర్టు ఏమిటి? ఆయన ఒపీనియన్ ఏమిటి? ఆ రిపోర్టు టేబిల్ పెడతారా?

(శ్రీ ఎమ్.ఎస్.వి. పర్శిసాదరావు:—అధ్యక్షా, ఆ ఎంక్వయిరీ రిపోర్టు టేబిల్ మీద పెట్టమంటే పెడతాను.

(శ్రీ పి. సుందరయ్య:—అది టేబిల్ మీద పెడితే మేము చూస్తాము. ఆ ఎంక్వయిరీ ఆఫీసరు ఇవన్నీ చేశాడు అని చెప్పి అయన కన్విన్స్ అయి ఆవిధంగా రిపోర్టు పంపించాడా? ఎంక్వయిరీ చేశాడు ఏదో రిపోర్టు పంపించాడు అని కాదు. ఈ అయిదు అంశాల మీద ఎంక్వయిరీ ఆఫీసరు ఒపీనియన్ ఏమిటి? ఈ నేరాలు చేశాడు అని రిపోర్టు ఇచ్చాడా లేక నేరాలు చేయలేదు అని రిపోర్టు ఇచ్చిందా?

Mr. Deputy Speaker : —I will ask him to place. They have asked the enquiry officer's report only on 5 charges. That report he will place on the Table.

Sri P. Sundarayya : —That is one thing. What is the conclusion of the Officer? Is the Minister in a position to say or not? If Minister says that officer held those persons guilty of these charges, let him say that.

Mr. Deputy Speaker:—That is for the Government to take action. To enable the Government to take action, he wanted the director to further verify.

Sri P. Sundarayya :—What is that enquiry report; what are the conclusions. What are the recommendations made by it.

Mr. Deputy Speaker:—That is what he wants to place it on the Table. You (Minister) place even the report of the Enquiry Officier and also the remarks.

Sri Ch. Parasurama Naidu:—This question may be then postponed to tomorrow.

Mr. Deputy Speaker:—Yes.

Short Notice Question Postponed from 7-9-1978 To 25-9-1978 for further Supplementaries.

Non-Payment of Salaries to Teachers Working under Plan Posts in Cuddapah District.

416-B—

S.N.Q.No. 2283-Q:-- Dr. V. Sivaramakrishna Rao:—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that many tenchers working under plan posts in Cuddapah district are not paid salaries for the last 6 months;

(b) if so, the steps taken by the Government in this regard; and

(c) whether it is also a fact that every year these teachers are not paid salaries regularly, and if so, the reasons therefor?

విద్యాశాఖ మంత్రి (శ్రీ బి. వెంకట్రాంరెడ్డి) :—

(ఎ) అవునండి.

(బి) పాఠశాల విద్యాశాఖ డైరక్టరు తమకు ఈయబడిన అధికారాల 31-5-78 వరకు చెల్లింపుకు అనుమతించారు. 31-5-78 తరువాత ఈ ఉద్యోగాలు కొనసాగించేందుకు తదుపరి ఉత్తర్వులు జారీ చేయడానికి చర్య తీసుకొనబడుతున్నది.

(సి) కాదండి.

శ్రీ వి. శివరామకృష్ణారావు:—ఇది ఈనాటి సమస్య కాదు. ప్రతి సంవ 10-10 a.m.
త్సరం ఇది ఒక ఆనవాయితీ అయిపోయింది. ఈ ప్లాన్ టీచర్సుకు సంవత్సరంలో ఆరునెలలు మాత్రమే జీతాలు ఇవ్వడం, మిగతా ఆరు నెలలు ప్రభుత్వ ఉత్తర్వులు లేవనడం వల్ల వారు జీతాలు లేకుండాపని చేయడం జరుగుతోంది. మీరు చెప్తేనమ్మ రేమో కాని, ఈనాడు నా సమితిలో వారు మంగళ మూత్రాలు అమ్ముకొనే పరిస్థితి ఉంది. వారు 28-2-1978 వరకే జీతాలు తీసుకున్నారు. తరువాత జీతాలు తీసుకోలేదు. మంత్రిగారికి జిల్లా పరిషత్తు సమావేశంలో విన్నవిస్తే వారి ఇమ్మన్నారు. వారి పంపించాము. ఆ తరువాత అంచె ఈనాటి వరకు టీచర్సుకి జీతాలు అందలేదు. మంత్రిగారు వారికి జీతాలు ఇప్పిస్తారా, లేక లేవని చెపుతారా!

శ్రీ బి. వెంకట్రాంరెడ్డి:— గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి రిప్రజెంటేషన్ మీద వారందరికీ జీతాలు సక్రమంగా ఇవ్వడానికి, వారి పోస్టులను కంటిన్యూ చేయడానికి ఫైనాన్సు అండ్ ప్లానింగు డిపార్టుమెంటుకు పంపించాము. అక్కడి నుంచి సమాధానం రావాలి. 30-9-1978 వరకు జీతాలు ఇవ్వడానికి ఉత్తర్వులు వేయబడ్డాయి. వారి జీతాల విషయంలో ఇబ్బంది ఉండదు. ఫైనాన్సు

అండ్ ప్లానింగు డిపార్టుమెంటు నుంచి సమాధానం రాగానే వారి పోస్టులు రెగ్యులరైజు చేయడానికి ఉత్తర్వులు ఇవ్వబడతాయి.

(శ్రీ వి. శివరామకృష్ణారావు :— భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తారా ?

(శ్రీ బి. వెంకట్రాంరెడ్డి:— భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు లేకుండా ఉండడం కోసమే, ఫైనాన్సు ఆండ్ ప్లానింగు డిపార్టుమెంటు వారికి వ్రాశాము. అక్కడి నుంచి సమాధానం రాగానే ఉత్తర్వులు ఇవ్వబడతాయి,

(శ్రీ సిహెచ్. వరకురామ నాయుడు:— ఈ ప్లాన్ స్కూల్సుకి బిల్డింగులు లేవు, కనీసం షెడ్సు అయినా లేవు.

(శ్రీ పి. సుందరయ్య:—ఫైనాన్సు వారికి వ్రాశాము అన్నారు. ఫైనాన్సు మీ చెప్పుచేతల్లో ఉందా ? అది మీరు చేయించగలరా ?

(శ్రీ బి. వెంకట్రాంరెడ్డి:— కొన్ని ఫైనాన్సియల్ ఇంప్లికేషన్స్ ఉండడం వల్ల వారి క్లియరెన్సు కూడా కావాలి. వారికి వ్రాయడం జరిగింది. అక్కడి నుంచి జవాబు రాగానే పోస్టులు కంటిన్యూ చేయడానికి చర్య తీసుకోబడుతుంది. టీచర్లు ఇవ్వడానికి ఉత్తరువులు జారీ చేయడం జరిగింది. టీచర్సుకి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

WRITTEN ANSWERS TO QUESTIONS (UNSTARRED)

Reservation in the Andhra Pradesh Industrial Infrastructure Corporation.

296—

1448-T—Q. *Sarvasri G. Eswar* (Mydaram), *C.N. Reddy and P. Rajam* (Naralla):—Will the Chief Minister be pleased to state :

(*a*) whether the Rule of Reservation is being followed in the appointments made in the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited ; and

(*b*) the community-wise number of the persons appointed for different posts since the formation of Corporation together with the scales of pay ?

A.—(*a*) Yes, Sir. Government have issued instructions on 23rd February, 1976 directing them to follow the Rule of reservation. Since then the Rule of reservation is being followed bythem in respect of appointments made by direct recruitments, from the date of reciept of the siad orders.

(*b*) A statement is placed on the Table of the House.

STATEMENT SHOWING THE COMMUNITY-WISE NUMBER OF PERSONS APPOINTED IN DIFFERENT POSTS SINCE ITS FORMATION.

Sl. No.	Post.	Scale of Pay.	No. of persons recruited prior to issue of instructions from Government.	No. of persons recruited after instructions from Government.	Total No. of persons recruited	S. C.	S. T.	B. C.	O. C.	Remarks.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
		Rs.								
1.	Financial Controller.	1,400-2,025	..	1	1	..	..	..	1	
2.	Dy. Financial Controllers.	950-1,500	2	..	2	..	..	..	2	
3.	Secretary ..	950-1,500	..	1	1	..	..	..	1	
4.	Dy. Zonal Engineers.	700-40-1,180 50-1,200.	6	..	6	..	..	1	5	
5.	Accounts Officers	700-40-1,180-50-1,200.	2	..	2	..	..	..	2	
6.	Supervisors ..	530-1,050	21	12	33	..	..	4	29	
7.	Architectural Assistants.	530-1,050	..	2	2	..	..	1	1	
8.	Asst. Development Officers.	530-1,050	..	23	23	3	..	5	15	

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
9.	Accountants ..	430-800	15	5	20	..	..	4	16	
10.	Stenographers	430-800	6	..	6	..	..	..	6	
11.	Assistants ..	430-800	5	..	5	..	..	1	4	
12.	Draughtsman ..	410-750	4	2	6		..	..	6	
13.	Clerk-*cum*-Typists	310-560	48	74	122	3	..	16	103	
14.	Telephone Operator-*cum*-Receptionist.	310-560	2	..	2	..	..	..	2	
15.	Accounts Clerks	310-560	..	37	37	3	..	10	24	
16.	Tracers	310-560	..	4	4	1	..	3	..	
17.	Electrician-*cum*-Mechanics.	275-475	..	23	23	3	..	5	15	
18.	Lit. Attenders ..	250-8-370	3	..	3	..	..	2	1	
19.	Blue Print Operators.	do.	..	1	1	..	..	..	1	
20.	Drivers	250-8-370	4	2	6	..	..		5	
21.	Messengers ..	175-300	5	16	21	3	1		14	
			123	203	326	16	1	56	253	

Note : It has been reported that certain posts reserved for Scheduled Castes/Scheduled Tribes could not be filled up for want of suitable candidates. The Employment Exchange for Scheduled Castes/Scheduled Tribes cell has been requested to sponsor the names of Scheduled Castes/Scheduled Tribes candidates to fill up the vacancies reserved for them and action will be taken to fill up the reserved vacancies as and when the candidates are available.

RESTORATION OF MUSALLAGUNTA TANK AT RAMAPURAM.

297—

550-Q.—*Sri Nallapareddi Sreenivasulu Reddi* (Venkatagiri) :—Will the Minister for Panchayati Raj be pleased to state :

(*a*) whether there is any proposal to fix up standards and restore the abandoned Musallagunta tank at Ramapuram (Kothapalli) in Balayapalli Panchayat of Venkatagiri Panchayat Samithi in Nellore District;

(*b*) the estimated cost of the work and the expected ayacut ;

(*c*) when will the work be started and completed;

(*d*) whether the Revenue Department has failed to transfer this irrigation source to the Panchayati Raj Department at the time of implementation of the States' Abolition Act;

(*e*) whether the Collector, Nellore and the Minister for Panchayati Raj have received representations from Sri N. Sreenivasul Reddi, M.L.A. in 1978 to restore the said tank ; and

(*f*) if so, the action taken in the matter ?

A.—

(*a*) There is no such proposal.

(*b*) It is to be investigated.

(*c*) Does not arise.

(*d*) It is classified as grazing poramboke and not a Minor Irrigation source as per records.

(*e*) Yes, Sir.

(*f*) The Collector, has been addressed and action is being taken by him. His report is awaited.

PROVISION OF SURPLUS WEIR TO THE TANK AT JABALAPURAM.

298—

1091 Q.—*Sri Nallapareddi Sreenivasul Reddi*:—Will the Minister for Panchayati Raj be pleased to state.

(*a*) whether it is a fact that there is no surplus weir to the tank at Jabalapuram (Jagipalli Panchayat) in Rapur Panchayat Samithi of Nellore District.

(*b*) whether the Collector Nellore has received a representation from Mr. N. Sreenivasul Reddi, M.L.A. in 1978 to provide surplus weir and strengthen the bunds of Jabalapuram tank;

(*c*) if so, the action taken in this matter ;

(*d*) when the surplus weir will be constructed and the bunds strengthened ; and

(*e*) the estimated cost of the same ?

A.—

(*a*) There is an existing paved-bye-wash which is acting as a surplus weir ;

(*b*) Yes, Sir.

(*c*) The matter has been referred to the Block Development Officer Panchayat Samithi, Rapur for necessary action.

(*d*) As there is an existing paved-bye-wash, surplus weir is not necessary. Strengthening of bunds is also not necessary as the tank bund is intact.

(*e*) Does not arise.

IRRIGATION OF LANDS IN S.NO. 2 OF LINGASAMUDRAM.

299—

1191 Q.—*Sri Nallapureddi Sreenivasil Reddi* :—Will the Minister for Panchayati Raj be pleased to state:

(*a*) whether there is any proposal to provide irrigation wells and pumpsets to irrigate the lands of Girijans in S.No. 2 of Lingasamudram in Venkatagiri Panchayat Samithi of Nellore District.

(*b*) if so, when the proposal will materialise ;

(*c*) whether the Collector, Nellore has been in receipt of a representation from Mr. N. Sreenivasul Reddi, M.L.A. in 1978 to provide irrigation wells and pumpsets for the benefit of the Girijans ; and

(*d*) if so, the action taken in this matter ?

A.—

(a) No, Sir

(*b*) Does not arise.

(*c*) Yes, Sir. Received on 14th June 1978.

(*d*) The matter is being looked into by the Collector, Nellore.

SUPPLY CHANNEL FROM VENDODU TANK.

300—

352-Q.—*Sri Nallapureddi Sreenivasul Reddi* :—Will the Minister for Minor Irrigation be pleased to state .

(*a*) whether there is any proposal to excavate a new supply channel from the surplus weir of Vendodu tank to feed Jayampu tank in Nellore District.

(*b*) the cost of this scheme ;

(*c*) when will the scheme be implemented;

(*d*) whether the Executive Engineer, Irrigation and Power Department, Nellore South Division has received a representation in 1977 regarding the same ; and

(*e*) whether it has been referred to the Executive Engineer, Investigation Division, Nellore and if so, the action taken thereon ?

A.—

(*a*) There is no yield available to divert to Jayampu tank from Vendodu tank. Hence the question of excavating a supply channel from the surplus weir of Vendodu tank to feed Jayampu tank does not arise.

(*b*) Does not arise.

(*c*) Does not arise.

(*d*) Yes.

(*e*) Does not arise in view of (*a*) above.

INTEGRATED SENIORITY OF HEALTH ASSISTANTS.

301.—

880-Q.—*Sri V. Sivaramakrishna Rao*:—Will the Minister for Health and Medical be pleased to state:

(*a*) whether it is a fact that the provincialisation of the services of Health Assistants in Service from Ist November, 1956 has been ordered ;

(*b*) whether any integrated seniority list is prepared on those lines by the Director of Medical and Health Services ; and

(*c*) if so, why the Health Assistants under previous District Boards who are approved probationers are not included in the integrated seniority list of Health Inspector

A.—

(*a*) No. Sir, Order provincialising the Servi ces of the Health Assistants were however issued in 1960 in G. O. Ms. No. 1899. Health dated 16th July, 1960, which is effective only from the date of issue of the order *i.e.*, 16th July, 1960.

(*b*) and (*c*) No integrated seniority list of Health Assistants has been prepared as the posts of Health Assistants and Health Inspectors under Public Health Subordinate Services belong to different categories. The former category being a feeder post for promotion as Health Inspector.

LADY DOCTOR IN GOVERNMENT HOSPITAL, NANDIGAMA.

302—

1811-Q.—*Sri Poola Subbaiah* :—Will the Minister for Health and Medical be pleased to state :

(*a*) whether is it a fact that there is no Lady Doctor for the last one year in the Government Hospital at Nandigama, Nandigama taluk, Krishna District : and

(*b*) the reasons for not posting the doctor so far ?

A.—

(*a*) No. Sir, It is not a fact that there is no Lady Doctor at Government Hospital Nandigama for the last one year. Dr. B. Uma Devi, while working at Government Hospital Nandigama, has applied for study leave for joining Post Graduate Course and she was relieved of

the post in the month of December, 1977. Now Dr. K. Jayapardha Devi, M. D., D. G. O., has been posted and she is working at Government Hospital Nandigama. Krishna district since 26th June, 1978.

(*b*) Does not arise.

P. H. C. BUILDINGS IN VEMULAKONDA VILLAGE.

303—

1762--Q.—*Sri K. Papaiah* :--Will the Minister for Health and Medical be pleased to state

(*a*) whether it is a fact that the villagers of Vemulakond avillage in Nalgonda District had given the Government contributions to the tune of Rs. 10,000 during 1965 for the construction of a building for Primary Health Centre.

(*b*) whether it is also a fact that the construction of a building has been discontinued ;

(*c*) the reasons there for ; and

(*d*) where the Primary Health Centre is functioning at present ?

A.—

(*a*) Yes.

(*b*) and (*c*) The Panchayat Samithi, Mothukur, Nalgonda District which took up construction of the building work for the Primary Health Centre at Vemulakonda with the public donations of Rs. 10,000 discontinued the work for want of funds.

(*d*) The Primary Health Centre is functioning in a private building, at present.

AMOUNT DUE TO VISAKHAPATNAM MUNICIPALITY BY PORT TRUST, VISAKHAPATNAM.

304—

607—Q.— *Sri Bhattam Srirama Mulrthy* :—Will the Minister for Municipal Administration be pleased to state :

(*a*) the amount due to Visakhapatnam Municipality from the Port Trust, Visakhapatnam ;

(*b*) whether an agreement is reached with them for payment of such taxes ;

(*c*) the details of such arrangement or agreement ; and

(d) the amounts similarly due from other industries Municipality

(Unstarred)

A.—

(*a*) An amount of Rs. 18,75,595 is due to Visakhapatnam Municipality by the Port Trust, Visakhapatnam.

(*b*) and (*c*) There is no written agreement as such between the Port Trust, Visakhapatnam and the Municipality, Visakhapatnam. But in pursuance of discussions of the representatives of Government. Municipality and Port Trust it was mutually agreed that :—

(*i*) Subject to approval of the Government of India and the Government of Andhra Pradesh the Visakhapatnam Port Trust should pay 65% of the assessment of property tax for the years 1966-67 to 1971-72 and 70% from Ist April, 1972 the amount being paid in four equal half-yearly instalments ending 31st March, 1976.

(*ii*) In view of the difficulty in assessing the property tax on the properties belonging to the Port Trust having regard to their special nature and functions, Government would consider undertaking legislation so as to determine the property tax at a percentage not exceeding 2% of the gross income of the Port Trust with effect from 1974-75.

(*iii*) A substantial amount would be spent by the Visakhapatnam Municipality for purposes and objects which would benefit the Port Trust area.

(*iv*) The Visakhapatnam Port Trust agreed to withdraw W. P. No. 2206/71 filed by them in the Andhra Pradesh High Court.

(*d*) 1. Caltex.	..	Rs. 4,09,041.
2. Hindustan Shipyard.	..	Rs. 34,40,385.
3. F.C.I.	..	Rs. 3,52,026.
4. I.O.C.	..	Rs. 56,681.

REVISION OF PROPERTY TAXES BY THE MANGALAGIRI MUNICIPALITY.

305—

728—Q.—*Sri G. V. Rathaiah*(Mangalagiri):—Will the Minister for Municipal Administration be pleased to state :

(*a*) whether it is a fact that the Special Officer of Mangalagiri Municipality has revised property taxes;

(*b*) whether a representation has been made on behalf of rate-payers that the revision has been arbitrary and excessive; and

(*c*) if so, the steps taken by the Government to redress the grievances of the rate-payers ?

A.—

(*a*) Yes, Sir.

(*b*) Yes, Sir.

(*c*) Under Rule 12 of the Taxation and Finance Rules in Schedule II of the Andhra Pradesh Municipalities Act, 1965, any person may at any

time not being less than 30 days before the end of a year, move the Commissioner by revision petition to reduce the tax to which he is liable for the fourth-coming year.U nder Rule 22 of the said Rules as appeal lies to the Appellate Commissioner against the order of the Commissioner on the revision petition under Rule 12 referred to above. There is no provision in the Andhra Pradesh Municipalities Act, 1965, enabling the Government to entertain and dispose off petitions for reduction of property tax.

AIR POLLUTION DUE TO RAMAKRISHNA CEMENTS AT MACHERLA.

306—

1244- Q.-*Sri Ch. Rajeshwara Rao (Sircilla)* :-Will the Minister for Municipal Administration be pleased to state:

(*a*) whether the Government are aware of the fact that the cement-dust coming out of the Ramakrishna Cements at Macherla, Guntur District is polluting the air throughout the year;

(*b*) whether the Government are also aware of the fact that the residents of the concerned localities are not in a position to open the doors and windows of their houses due to this dust;

(*c*) whether the Government are also aware of the fact that the cement dust coming out of the factory is most dangerous to the health of the public as they are liable for the attack of a disease called 'Silicosis' in the beginning and which later leads to Tuberculosis; and

(*d*) the steps taken by the Government to prevent the dust ?

A:—

(*a*) Cement dust is not coming out of the Chemney. The exhaust gas smoke and burnt-out combustiable particular matter are found to escape from the Chimney.

(*b*) Occasionally whenever the materiological conditions show alteration in the atmosphere, there may be dust fall in and around neighbour hood.

(*c*) Cement dust does not cause 'silicosis' but it may result in respiratory morbidity.

(*d*) On the advise of Chief Inspector of Factories, a Pilot Filter Unit has been provided for one of the two kilns. For both the kilns the Chief Inspector of Factories has advised installation of an Electro Static precipitator with conditioning towers. The Management are expected to comply with this suggestion.

LIFT IRRIGATION SCHEME FOR THE LANDS OF GIRIJANS OF KADAGUNTA.

307—

556.—Q.—*Sri Nallapareddi Sreenivasul Reddi*:—Will the Minister for Medium Irrigation be pleased to state:

(*a*) whether there is any proposal with the Andhra Pradesh State Irrigation Developments Corporation to execute a lift irrigations scheme from Kaivalya river (Venkatagiri river)to Iirrigate the Lands of the Girijans of Kalaguntа in VenkatagiriTaluk of Nellore District;

(*b*) the estimated cost of the scheme and when will it be executed;

(*c*) whether the said corporation has received a repersentation from Mr. N. Srinivasul Reddi, M.L.A. in 1978 for the expedition of the said scheme; and

(*d*) if so, the action taken in the matter ?

A—

(*a*) There is no such proposal with the Andhra Pradesh State Irrigation Development Corporation Limited at present.

(*b*) Does not arise.

(*c*) Yes, Sir.

(*d*) Based on the representation, the proposed site was inspected by the field officers. It is under the consideration of Andhra Pradesh State Irrigation Development Corporation. They are making further investigations regarding availability of water.

VARADARAJASWAMY PROJECT IN ATMAKUR TALUK

308—

655 Q.--*Sarvasri Bhattam Srirama Murthy and Poola Subbaiah:*- Will the Minister for Medium Irrigation be pleased to state:

(*a*) whether it is a fact that foundation laying functions were celebrated thrice for Varadarajawsamy Project in Atmakur Taluk, Kurnool District;

(*b*) whether it is also a fact that the Project has not recorded any worth-while progress so far; and

(*c*) the details of the above Project?

A.—

(*a*) No, Sir.

(*i*) Laying of foundation stone for the pick-up anicut by Sri M. Sanjeeva Reddy, the then Chief Minister, scheduled on 25th April, 1958 and not take place.

(*ii*) Foundation stone was laid by the then Hon'ble Chief Minister late D. Sanjeevayya for the Reservoir of the Varadarajaswamygudi Project on 22nd November, 1961.

(*iii*) On 14th June, 1977 Sri J. Vengal Rao, the then Chief Minister inaugurated the commence ment of the work on the Project.

(*b*) Necessary jungle clearance, excavation of trial pits along the alignment of fund testing of soils etc., and also the construction of Anicut have been taken up and they are in progress.

(*c*) The scheme comprices construction of a dam across Munimadugulavagu a hill stream and a tributary to river Bhavanasi, which in turn is a tributary to the river Krishna. The dam is proposed at Bandamadugu site 3 k.m. upstream of Varadarajaswamy Temple where good foundation rock is available. This site is at a distance of 18 k.m. north of Atmakur town in Kurnool District.

It is proposed to take water from the Reservoir through a river sluice and pickup along the same stream at a distance of 3.9 K.M. downstream, by means of pickup- anicut and supplies taken by means of two channels on either side of the pickup anicut.

The scheme is intended to benefit 8,700 acres of new irrigated dry ayacut in addition to the stablisation of 5,050 acres of precarious wet ayacut under the existing system of tank ayacut in Khariff in 9 villages of drought affected Atmakur Taluk. The estimated cost of the scheme is Rs. 585.70 lakhs for works and Rs. 650.00 lakhs including Direct and Indirect Charges.

E.S.I. DISPENSARY AT MACHERLA.

309—

1242-Q.—*Sri Ch. Rajeshwara Rao*:-Will the Minister for Labour and Employment be pleased to state:

(*a*) whether an E.S.I. Dispensary was established at Macherla, Guntur District in the year 1967;

(*b*) whether it was closed in the year 1969;

(*c*) if so, the reasons therefore;

(*d*) whether the Government are in receipt of Lr. No. 333/76 dated 12th September, 1976 of Sri M.Nagi Reddy, Ex. M.L.A., along with the petition of the Secretary, R.K.C. Factory Workers' Union, Macherla to re-establish the dispensary as there are sufficient number of workers in various Departments in Macherla Town; and

(*e*) if so, the action taken thereon ?

A.—

(*a*) One single Doctor E.S.I. Dispensary was established at Macherla with effect from 30th October, 1966.

(*b*) Yes, Sir.

(*c*) As the number of insured persons fell to 367 in the year 1969 it was decided to close down the dispensary from 30th September, 1969 and appoint panel doctor at this place.

(*d*) Yes, Sir.

(*e*) Even before receipt of representations, the Additional Director took action to revive E.S.I. dispensary there and a single Doctor E.S.I. dispensary was opened at Macherla with effect from 1st August, 1977.

APPOINTMENTS IN THE GIRIJAN CO-OPERATIVE CORPORATION, KOTHAGUDEM.

310—

1662 Q.—*Sri M. Yerriah Reddy* (*Bhadrachalam*):—Will the Minister for Social Welfare be pleased to state:

(*a*) the number of persons appointed for the clerical godown, salesmen jobs in the Girijan Co-operative Corporation, in Kothagudem Division in 1976-77, 1975-76 1974-75 and 1977-78 respectively; and

(*b*) the number of them belonging to Scheduled Tribes and Scheduled Castes and the others ?

A.—

(*a*) The number of persons appointed as Clerks, Godown Clerks and Salesmen in the Girijan Co-operative Corporation in Kothagudem Division during 1974 to the end of 31st July, 1978 are as follows:

Category of Posts	No. appointed in					
	1974	1975	1976	1977	1978	Total
Clerks ..	3	..	..	..	..	3
Godown Clerks	..	..	..	..	..	..
Salesmen ..	9	1	5	11	13	39

(*b*) The number of them belonging to Schedued Tribes, Scheduled Castes, Backward Classes and others are as follows:—

Scheduled Tribes—22 (Salesmen).

Scheduled Castes—3 (Salesmen).

Backward Classes—3 (Clerks).

Backward Classes—9 (Salesmen).

Others—5 (Salesmen).

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re: (1) Hardships of Tobacco Growers in Prakasam District

శ్రీ వై. వెంకట్రావు:—ఉప్పు తేలిపోయి, పొగాకు పండించడానికి పనికిరావని గుర్తించిన భూములున్న గ్రామాలలో ఎఫ్.సి.వి. పొగాకు పండించటాన్ని నిరుత్సాహపరచాలని పొగాకు బోర్డు, వరుసగా జరిపిన సమావేశాలలో నిర్ణయించింది. అట్టి పొగాకు నాసిరకం కావటం చేత దీనికి మార్కెట్లో తగిన గిరాకీ లేకపోయిన విషయాన్ని, ఇంతకుముందు అట్టి పొగాకును పండించిన వారు తమ నరుకు అమ్ముకోవడానికి పడిన భాధలను దృష్టిలో ఉంచుకొని బోర్డు పై నిర్ణయం తైకొనింది. పొగాకు పండించటానికి యోగ్యం కావని గుర్తించిన గ్రామాలలో ఈ పొగాకు పండించాలనుకొనేవారిని రిజిస్టరు చేసుకోరాదని కూడ బోర్డు నిర్ణయించింది. అయితే యోగ్యం కానివిగా గుర్తించిన గ్రామాలు కాకుండా ఇతర గ్రామాలలో వర్జీనియా పొగాకు పండించే వారిని రిజిస్టరు చేసుకోవడానికి బోర్డు అనుమతించింది.

వైటుబర్లీ వంటి నాటు పొగాకు రకాలను పండించేవారికి బాండ్లు ఇవ్వటానికి కంపెనీలు నిరాకరిస్తున్నాయన్న విషయానికి సంబంధించి, కర్నూలు జిల్లాలో పొగాకు పండించే వారికి వచ్చే సీజనులో తమకు కావలసినంత పొగాకు కోసం కంపెనీలు, బ్లాండ్లు ఇచ్చాయి. కాని ప్రస్తుతం చీరాల తాలూకాలో ఈ కంపెనీలు వైట్ బర్లీ వంటి నాటు పొగాకు రకాలను పండించే వారికి బాండ్లు జారీచేయటం లేదు. అయితే తమకు మరికొంత పొగాకు కావలసివస్తే చీరాల తాలూకాలోని పరిమిత ప్రాంతంలో ఆ పొగాకు పండించే వారికి మాత్రమే బాండ్లు జారీచేస్తామని ఆ కంపెనీలు తెలియజేశాయి.

శ్రీ యమ్ నారాయణరావు(పరుచూరు):-అధ్యక్షా, ఐ.యల్.టి.డి వారు రైతుల దగ్గర పొగాకు కొనుగోలు చేయడము లేదనేది మీ దృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా పరచూరు ఏరియా, అద్దంకి తాలూకాలో ఈవేళ దాదాపు మూడు లక్షల కిలోల నాటు పొగాకు నిల్వ ఉంది. కొడవలివారిపాలెం, కేశనపల్లి, దగ్గుపాడు, ఇంకొల్లు, అద్దంకి తాలూకా దుద్దుకూరు వగైరా గ్రామాలలో మూడు లక్షల కిలోల నాటుపొగాకు ఈరోజు నిల్వ ఉంది. ఐ.యల్.టి.డి. వారు చెప్పేది యదార్థము కాదు. ఎందుకంటే టొబాకో బోర్డు రాకముందు కూడా ఐయల్టిడి వారు ఏమి చెప్పారు అంటే ఇది సెలైన్ ఏరియా ఈ ఏరియాలో పొగాకు కొనుగోలు చేయకూడదన్నారు. మీకు ఉదాహరణకు చెపుతున్నాను. ఐయిల్ టిడి వారు ఈ ఏరియాలో పొగాకు పండించకూడదు ఇది చవిటి నేల అని చెపుతున్నారు. అది యదార్థము కాదు. ఈ ఏరియాలో పండించే పొగాకును నవభారత్ కంపెనీ, ఇతర కంపెనీలు మా దగ్గర కొంటూ ఉంటే ఐయల్టిడి వారు ఈ కంపెనీల నుండి గ్రేడ్ 1,2 పొగాకు తీసుకుంటున్నారు. మరి రైతుల దగ్గర నుండి కొనుగోలు చేయడానికి మాత్రం వ్యతిరేకిస్తున్నారు. డీలర్స్ దగ్గర మాత్రం కొంటున్నారు. ఈ దేశానికి ఇతర దేశాల నుండి పొగాకు అమ్ముకంవల్ల వంద కోట్ల రూపాయలు ఫారిన్ ఎక్స్చేంజి రూపంలో వస్తోంది.

కేవలం సెంట్రల్ ఎక్సయిజ్ డ్యూటీ కిందనే దాదాపు రు. 400 కోట్లు వస్తోంది. కాని ఐయల్ టిడి వారు మోసముతో ఈ ఏరియాలో పొగాకు పండించ కూడదని చెప్పడమువల్ల రైతుకు వచ్చే ఆదాయము పోతుంది. అంతే కాకుండా దేశానికి వచ్చే ఆదాయము పోతూ ఎక్కువ నష్టం కలుగుతుంది. అందుచేత ఈ రోజు ఉన్న మూడు లక్షల కిలోల నాటు పొగాకును ఐయల్ టిడి వారి చేత కొని పించాలి. అంతేకాకుండా వారు చెప్పినది పాటించకుండా, టొబాకో బోర్డు వారు చెప్పినది పాటించకుండా ఉండాలి. ఎందుకంటే ఈవేళ వారు కోర్టులలో దావాలు వేసి కొన్ని గ్రామాలు తీసుకొంటున్నారు, అందరు కోర్టులకు పోవడం ధర్మం కాదు. కాబట్టి ప్రభుత్వమువారు ఆ ఏరియాలోని పొగాకును కొనుగోలు చేయించమని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ప్రభుత్వం వారు సబ్సిడీ క్రింద సైక్లోన్ ఏరియాలో రు. 400 కోట్లు సబ్సిడీ ఇస్తే టొబాకో బోర్డు వారు వీరన్నపాలెం, పరచూరు, నాగులపాలెం, మొదలైన గ్రామాలకు ఆ సబ్సిడీ ఇవ్వలేదు. ప్రభుత్వం వారు వెంటనే జోక్యము చేసుకొని సబ్సిడీ ఇప్పించమని కూడా కోరుతున్నాను.

శ్రీ వై. వెంకటాద్రి:— ఐయల్ టిడికి సంబంధించినంతవరకు వారు నాటు పొగాకు కొంటున్నారు. టొబాకో బోర్డుకు సంబంధము లేదు. నాటు పొగాకును కూడా టొబాకో బోర్డు పరిధిలోకి తీసుకురావడానికి ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశారు. వారు తమ రిపోర్టు సబ్మిట్ చేస్తారు. ఎది ఏమయినప్పటికి ఐ. యల్. టి. డి. కర్నూలులో దాదాపు 30 మిలియన్ కిలోల పొగాకు కొన్నారు. మొదట్లో వారు తక్కువ కొంటే రైతులు డిస్ట్రెస్‌లో ఉన్నారని, కష్టకాలములో ఉన్నారని చెపితే వారు ముందుకువచ్చి కొనుగోలు చేయడం జరిగింది. నారాయణరావుగారు చెప్పినట్లుగా ఒంగోలులో కూడా టొబాకో ఉంది. ప్రభుత్వం గ్యారంటీ ఉండి, కలక్టర్లకు డబ్బు ఇచ్చి పొగాకు కొనుగోలు చేయించమని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం టొబాకో బోర్డువారు రెండు లక్షల ఎకరాలలో వర్జీనియా టొబాకో వేస్తే ఈ సంవత్సరం, ఈనెల రెండవ తేదీన ఒక నిర్ణయం తీసుకొని ఒక లక్షా నలభై వేల ఎకరాలలో రెగ్యులేట్ చేసే ఉద్దేశముతో పొగాకు వేయాలనే నిర్ణయం తీసుకున్నారు. ఒకే సారి ఇలా డ్రాస్టిక్‌గా చేయడం సరికాదని చెపితే కొంచెము కొంచెము తగ్గిస్తున్నారు. దీనివల్ల రైతులు ఇబ్బంది పడతారని కూడా చెప్పాము. సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాలలో సబ్సిడీ ఇవ్వలేదని కూడా గౌరవ సభ్యులు చెప్పుతున్నారు. మేము ఐ.యల్.టి.డి. వారికి చెప్పి సబ్సిడీ అందేటట్లు చేస్తాము. కర్నూలులో వారి రిక్వయిర్ మెంట్స్ మీట్ అయిన తరువాత అవసరం అయితే వదులుతారు, చీరాల ప్రాంతాలలో సెలినిట్ ఉన్నవాటిని వదిలేసి కొంటారు. రైతుల దగ్గర ఐ.యల్.టి.డి. వారు కొనకుండా ప్రైవేటు కంపెనీల దగ్గరనుంచి కొంటున్నారని కూడా గౌరవ సభ్యులు చెపుతున్నారు వారి దగ్గర కొంటున్నప్పుడు గ్రామాలలో పండే పొగాకు రైతుల దగ్గరనుంచి కొనడానికి వారికున్న ఇబ్బంది ఏమిటో మాకు

తెలియదు. ఇదికూడా దృష్టిలో పెట్టుకొని వారితో మాట్లా తగుచర్యలు తీసుకుంటాము.

(శ్రీ యం. ఓంకార్ :—నేను రెండు ముఖ్యమైన ఉప ప్రశ్నలు వేయదలచుకొన్నాను. (1) ఇప్పుడు బోర్డు వారు ఒక రకంగా వైర్‌జీనియా కంపెనీల పరిధానికి లోనై చేసిన తలతిక్క నిర్ణయం ఇది. వైర్‌లైన్ వాటరు భూమిలో పండే పొగాకు వనికి రాకుండా పోతుందనే కారణం చెపుతూ ఉన్నప్పుడు ప్రభుత్వం వారు డిపార్టుమెంటు వారిచేత దాని గురించి పరీక్ష చేయించారా? రైతులు ఎకరానికి రు. 800 నుంచి రు. 500 వరకు ఖర్చుచేసి పొగాకు సాగుకు సిద్ధంగా ఉంటే ఆఖరి తరుణంలో మీరు 50 శాతం తగ్గించడని, కొన్ని చోట్ల మొత్తం గ్రామాలలోనే 100 శాతం పండించకూడదని చెప్పడంవల్ల రైతులకు అపార రూపాయలు నష్టం కలుగుతోంది. కాబట్టి వారు కోర్టుకెళ్ళి ఆర్డర్సు తీసుకోకుండా వెనువెంటనే గత సంవత్సరం పండించినట్లుగానే ఈ సంవత్సరం కూడా పొగాకు వేసేలా చూడాలి. టొబాకో బోర్డువారు చెప్పుతున్న ఆజ్ఞాపన గురించి డిపార్టుమెంటు వారిచేత పరీక్ష చేయించాలి. (2) తెలంగాణా ప్రాంతములో పొగాకుకు సంబంధించి వజీర్ సుల్తాన్ కంపెనీ వారు గ్రామములో ఒక ఎకరం పండే భూమిలో పండే పొగాకు తీసుకొనేదానికి గ్యారంటీ ఉండేవారు. వారు ఇప్పుడు అట్లా కాకుండా ఒక ఎకరంలో రెండు క్వింటాల్సు మాత్రమే తీసుకుంటామని మిగతాది మేము కొనమనే భావములో చెప్పుతున్నారు. రైతులు గత సంవత్సరము అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంతవరకు మాదిరిగానే అంత ఎరియాలో ఈసారికూడా పండించడానికి పూనుకొని ఎకరానికి రు. 800 నుంచి రు. 500 వరకు
10-20 a.m. ఖర్చు పెట్టుకొని భూమిని సమంగా చేసుకొని సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు యిలా అనేటప్పటికి వారు చేసిన పెట్టుబడి మునుగుతున్నది. 10 ఎకరాలు వేసిన రైతు అర ఎకరం, పావు ఎకరం వేసుకోవలసిన దుస్థితి ఏర్పడుతున్నది. తెలంగాణ ప్రాంతంలో కూడా యిబ్బంది లేకుండా హామీ యివ్వాలి. మొత్తం పాగు అయ్యేటట్లు చూడాలి.

(శ్రీ వై. వెంకటరావు:— గత సంవత్సరం తీసుకొన్నది యిస్తే బాండ్స్ యివ్వడం లేదు. 80 మిలియన్స్ వాటు పొగాకు వున్నది, ఇది ఎట్లాగా అని ఆలోచిస్తే రైతాంగం యిబ్బంది పడతారని కొనడానికి మార్కెట్‌లోకి వచ్చారు. మేము యింత క్వాంటిటీ కొంటాము అనేది తప్పు. రెండు ఎకరాలు పండించినా, నాలుగు ఎకరాలు పండించినా తీసుకోవాలి అనే విషయం మాట్లాడాము. ఒప్పుకొనేటట్లు ఉన్నారు. లైట్ సాయిల్స్‌లో మంచి క్వాలిటి వస్తుందని కందుకూరు, కనిగిరి ఆ ప్రాంతానికి వెడుతున్నారు. వారి రిక్వయిర్ మెంట్స్ మీట్ అయిన తరువాత బయపు అయినా పరే ఈ ప్రాంతంలో ఉండే పొగాకు రైతుల దగ్గర బాండ్స్ తీసుకొని వేయమని చెప్పడం జరిగింది. రైతాంగానికి ఏవిధంగా ఉపయోగపడుతుందో ఆ విధంగా వారిని ఒప్పించడానికి ప్రయత్నం చేస్తాము.

(శ్రీ పూల సుబ్బయ్య:— టొబాకో బోర్డు వారు ఆర్బిట్రరీగా విస్తీర్ణం తగ్గిస్తున్నారు. కొన్ని స్థలాలలో టొబాకో తప్ప రైతు వేరే వేయడానికి వీలు లేదు. అక్కడ బారన్స్ కట్టుకొని ఉన్నారు. గుత్తకు తీసుకుని ఉన్నారు. ఆర్బిట్రరీగా టొబాకో బోర్డు నిర్ణయం తీసుకుంటే ఆ రైతాంగం నష్టపోతారు. తప్పకుండా చర్యలు తీసుకోవాలి. ప్రకాశం జిల్లాలోనే కాదు. రాష్ట్రం మొత్తంగా నాటు పొగాకు యింతవరకు కొనుగోలు చేయలేదు. మంత్రి మండలికి చెప్పినా జరగలేదు. వెంటనే కొనుగోలు జరగడానికి చర్యలు తీసుకొని తెలియజేస్తారా?

(శ్రీ వై. వెంకటరావు:— గత సంవత్సరానికి సరిపడ పొగాకు మా దగ్గర ఉన్నది, కొనమేము అంటున్నారు రైతులు బారన్స్ కట్టుకొని ఉన్నారు. సఫర్ కాకుండా ఉండే ధోరణిలో విస్తీర్ణంలో వేయమని చెపుతే వారు కూడ ఒప్పుకొనేటట్లు ఉన్నారు. కాని మొత్తం మనకు కావలసిన విస్తీర్ణం వారు తీసుకొనడానికి సిద్ధంగా లేరు.

re: (2) Pest Control Measures in West Godavari District.

(శ్రీ వై. వెంకటరావు: — అధ్యక్షా, పశ్చిమగోదావరి జిల్లాలో వరదకు గురి అయిన ప్రాంతాలలో వరి పంటకు గోధుమరంగు మిడతల తెగులు,ఆకు పురుగు సోకిన విషయం వాస్తవమే. పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం, నర్సాపూరు, తణుకు, తాడేపల్లిగూడెం లో గోదావరి వరదల మూలంగాను, మురుగు కాలవల కయ్యల మూలకంగాను, వరినాట్లు ముందుగా వేయబడిన దాదాపు 22,165 ఎకరాలలో ఆకు పురుగు తెగులు, 4,29,515 ఎకరాల వరి పంటకు గోధుమరంగు మిడతల తెగులు సోకినట్లుగా గమనుగొనబడినది. వైన తెలియజేసిన ప్రాంతాలలో చీడల వ్యాప్తిని అరికట్టడానికి వ్యవసాయశాఖ తగిన్ని చర్యలు గైకొన్నది. అంతే కాకుండా ఈ క్రింద తెలిపిన రీతిలో చీడల నిరోధక చర్యలు కూడ తీసుకొన్నది:

(ఎ) తెగుళ్ళకు గురి అయిన అన్ని గ్రామాలలో గ్రామసంఘాలు నిఘా బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి.

(బి) అవసరమయ్యే తెగుళ్ళ నివారణ సామగ్రితో పాటు శిక్షణ సిబ్బందిని నియమించడం జరిగింది.

(సి) తెగుళ్లుసోకడం అరికట్టడానికిగాను అవసరమయ్యే క్రిమి సంహారక మందులను పరికరాలను, కీలక గ్రామాలలో అందుబాటులో ఉంచడం జరిగింది.

(డి) రేడియో, వాల్ పోస్టర్స్, కరపత్రాలు మున్నగు వాటి ద్వారా తెగుళ్ళను అరికట్టే చర్యల గురించి విస్తారంగా ప్రచారం చేయ బడింది.

(శ్రీ) సహాయ వ్యవసాయాధికారుల అధ్వర్యంలో ప్రత్యేక సస్య రక్షణ దళాలు తెగుళ్ళకు గురి అయిన ప్రాంతాలలో పర్యటిస్తూ తెగుళ్ళ నివారణ చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

ప్రస్తుతం పరిస్థితి అదుపులో వున్నది. ప్రధాన ఉప పథకాల క్రింద కేంద్ర ప్రాయోజిక పథకం అయిన సబ్సిడి పొందే స్థానిక ప్రాంత కార్యక్రమాన్ని అనుసరించి వరి పంట వేసిన 8,500 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట, భూమి మీద నుండి మందులు జల్లే కార్యకలాపాలు చేపట్టడానికి కల్పించబడింది. ప్రధాన పథకం క్రింద నిర్వహణ చార్జీలపై ఎకరాకు మూడు రూపాయల చొప్పున 25 ఎకరాలకు సబ్సిడి ఇవ్వబడుతుంది. దీనికి తోడు ఉప పథకము క్రింద ఎకరా మూడు రూపాయల చొప్పున సబ్సిడి, ఎకరాకు 18 రూపాయలకు మించకుండా సస్యరక్షణ మందులపై 51 శాతం చొప్పున సబ్సిడి కూడ 1000 ఎకరాల విస్తీర్ణానికి సమకూర్చబడుతుంది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సంప్రదించి ప్రతిజిల్లాలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడము జరుగుతూ ఉన్నది. ఈ బృందాలలో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిపుణులు, సంబంధించిన జిల్లా అసిస్టెంట్ డైరెక్టరు, వ్యవసాయ సస్యరక్షణ విషయములో వీరు సత్వరంగా సర్వే జరిపి గోధుమరంగు మిడతల తెగులు, తదితర తెగుళ్ళను అదుపుచేయడానికి సకాలంలో చర్య తీసుకోడానికి ఏర్పాటు చేస్తారు ఈ బృందాలు ఈ వారంలోను, 1978 అక్టోబరు మొదటి, చివరి వారాలలో కూడ ఈ జిల్లాలలో పర్యటిస్తాయి. యుద్ధ ప్రాతిపదికపై సమగ్ర సమన్వయ నియంత్రణ చర్యలు తీసుకోవడం ద్వారా గోధుమ రంగు మిడతల తెగులునే కాకుండా యితర స్థానిక తెగుళ్లను అదుపులో పెట్టడం ద్వారా ఆయా జిల్లాల సిబ్బందికి ఈ జిల్లా బృందాలు తోడ్పడుతాయి.

(శ్రీ) ఐ. రామకృష్ణరాజు (అత్తిలి) :— మంత్రిగారు చెప్పిన దానిలో పూర్తి సమాచారము రాలేదు. పంటల యొక్క తెగుళ్లు కంట్రోల్ ఉన్నాయని చెప్పారు. ఈ తెగుళ్లు విపరీతంగా విజృంభించి పాడు చేస్తున్నాయి. దాని కొరకు యిచ్చిన స్టాఫ్ గాని డస్టర్స్ గాని రైతులకు అందడం లేదు స్టాఫ్‌ను ఎక్కువ చేయాలి. పురుగుల మందులను ఎక్కువ సప్లయి చేయవలసిన అవసరం వున్నది. వి ఎల్ డబ్ల్యూ నాలుగు గ్రామాలు చేస్తున్నారు. నాలుగు గ్రామాలకు సబ్సిడి రేట్ వచ్చేది, ఆరు ఎకరాల నుంచి 10 ఎకరాలకు వస్తున్నది. ఈ సబ్సిడిని ఎక్కువ చేసి రైతులందరికి డిపోలు పెట్టి క్రిమి సంహారక మందులకు లోన్స్ మీద కూడ సప్లయి చేయవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ) వై. వెంకటరావు :— సిబ్బందివి స్ట్రెంథెన్ చేయమని, సబ్సిడీ కొంత అదనంగా యివ్వమని గౌరవ సభ్యులు అడిగారు. అదనంగా సిబ్బందిని పంపించడానికి అబ్జక్షన్ లేదు. అన్ సర్వీసులు స్ప్రేయర్స్ అన్నీ రికండిషన్ చేసి పెట్టాము. అవసరం అయితే ప్రక్క ప్రాంతాల నుంచి తీసుకు వచ్చి స్ప్రేయర్స్ తీసుకువచ్చి పెడతాము. సబ్సిడి పెంచే విషయము. ఆలోచించి

అవసరం ఉన్నచోట పంపే ఏర్పాటు చేస్తాము. కంట్రోల్ లోకి వచ్చినది. క్రొత్త ప్రాంతాలకు వస్తే అమలులో పెట్టడానికి ప్రయత్నము చేస్తాము.

(శ్రీ ఐ. రామకృష్ణరాజు :— కంట్రోల్ లోకి రాలేదు. ఈ సెషన్ అయిన తరువాత ఆ ప్రాంతాలను మంత్రిగారు స్వయముగా చూసి నివారణ చర్యలు చేయవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ వై. వెంకట రావు :— తప్పనిసరిగా వస్తాను.

(శ్రీ ఎన్. సూర్యప్రకాశరావు (ఏలూరు) :— ఏలూరు తాలూకా లోని మెట్ట ప్రాంతాలను కూడ అందులో చేర్చుకోవలసినదిగా కోరుతున్నాను.

(శ్రీ వై. వెంకటరావు :— అలాగేనండి.

re: (3) Prohibition of Felling down of Tamarind Trees in the Forests.

అటవీశాఖ మంత్రి తరఫున సాంకేతిక విద్యాశాఖ మంత్రి (శ్రీ టి. హయగ్రీవాచారి) :— అధ్యక్షా, అటవీ ప్రాంతాల నుంచి వెళ్ళే అటవీ ఉత్పత్తుల పైన, అటవీ ప్రాంతాలలోకి వచ్చే అటవీ ఉత్పత్తుల పైన నియంత్రణ కలిగించడానికి వీలుగా ప్రభుత్వం 1970 ఆంధ్రప్రదేశ్ అటవీ ఉత్పత్తుల రవాణా నియమావళిని జారీ చేసినది. అయితే, వరంగల్లు, నిజామాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, హైదరాబాద్, కరీంనగర్, శ్రీకాకుళం జిల్లాల విషయంలో ప్రైవేటు భూములలో మామూలుగా వెరిగే చింతచెట్లతో బాటుగా కొన్ని రకాలకు చెందిన చెట్లు యీ నియమావళి పరిధి నుండి మినహాయించబడ్డాయి. కాని, మిగతా జిల్లాలలో చింతపండును రవాణా చేయడానికి అనుమతి అవసరమై వున్నది. 10-30 a m

2. అడవులలో చెట్లను ఎక్కువగా పడగొట్టి, అని పట్టా భూములలోని చెట్లు అనే నెపంతో రవాణా చేస్తున్నట్లుగా తెలియవచ్చింది. వెనువెంటనే హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, నల్గొండ, జిల్లాల విషయంలో లోగడ యిచ్చిన యీ రవాణామినహాయింపులు తిరిగి ఉపసంహరింప బడ్డాయి. అయితే చింతపండుతో సహా కొన్ని అటవీ రకాలకు చెందిన ఉత్పత్తులపై ఆంక్షలు విధించినందున క్రింది స్థాయిలో వున్న అధికారులు ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్నట్లుగా విజ్ఞప్తులు అందినవి. అందుమీదట ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ మెదక్, నల్గొండ నిజామాబాద్, ల్లాల విషయంలో సదరు నియమావళి పరిధి నుంచి అట్టి రకాల చెట్లను తిరిగి మినహాయించడానికి నిర్ణయించినది. తదనుగుణంగా 28-8-78వ తేదీగల అటవీ గ్రామీణాభివృద్ధి శాఖ వారి ఎం.ఎస్. నెం. 257 జి.ఒ. ఉత్తర్వు జారీ అయింది. పట్టాదారులు తమ స్వంత భూముల నుంచి పంటచెరకును, ఎండిపోయిన కలపను రవాణా చేసుకొనుటకు ప్రభుత్వం నుంచి పర్మిట్ పొందుటలో ప్రజలు చాలా యిబ్బందులపాలు అవుతున్నట్లుగా ప్రభుత్వ దృష్టికి వచ్చింది. భూమందు వ్యవసాయం లేదా యితర కార్యాల నిమిత్తం తన స్వంత భూమి నుంచి చెట్లను కొట్టుకొనకుండా అతన్ని ఆటంకపరచే నియమం ఏమీ లేదు.

అందుచేత, ప్రైవేటు భూములలోని చింతచెట్లతో సహా కొన్ని రకాల కలప రవాణా చేయుటకై నియమావళి పరిధినుంచి తిరిగి సాధారణ మినహాయింపులు యివ్వడం జరిగింది. పైన ఉదహరించిన మినహాయింపులు రక్షిత ప్రాంతాలయి నట్టి రిజర్వు అడవులలోగాని, ప్రభుత్వ భూములలో గాని, వున్న అన్ని రకాల చెట్లకు వర్తించదు. చింతచెట్ల వల్ల ప్రభుత్వానికి రాబడి రావడమేగాకుండా, దీనివల్ల ఫలసాయము వస్తుంది కాబట్టి అది కొట్టివేయదగిన చెట్టు కాదు.

(శ్రీ సిపెచ్. పరశురామనాయుడు :— అధ్యక్షా, పళ్ళ చెట్లను అడవులలో కొట్టగూడదని ఆర్డరు యిచ్చామన్నారు. మంచిదే చింతచెట్లను కొట్టవచ్చునని 75 లో మార్పు చేశారు. అసలు చింతచెట్టు ఎవరూ పెంచరు. అడవులలోనే పెరగాలి. అది లేట్‌గా పెరుగుతుంది, చాలా ఉపయోగకరమైనది, చింతపండు ఆంధ్రులకు ఎంతో అవసరమైనది. అది కొట్టి వేయడానికి పర్మిషన్ యివ్వడం పొరపాటు. అందుచేత ఆ పొరబాటును దిద్దుబాటు చేసే ఏర్పాటు చేస్తారా ?

(శ్రీ టి. హయగ్రీవాచారి: — పరిశీలిస్తాం.

re: (4) Rectifying the Situation Arising out of Collection of Cess in Adoni Market.

(శ్రీ ఎం. ఎస్. వి. ప్రసాద్ రావు :—అధ్యక్షా, ఆదోని మార్కెట్టు యార్డులో కమిషను ఏజెంట్ల మార్కెట్టు రుసుము (సెస్సు) వసూలు చేయుట వివాదాస్పదమైనందున 1-9-78 నుండి వ్యాపారులు కొనుగోలు చేయటం నిలిపివేశారు.

ఆదోని మార్కెట్టు కమిటీ వారి నియమావళిలోని 25వ ఉపనియమం ప్రకటింపబడి, 1971 నుండి అమలులోనికి వచ్చింది. దాని ప్రకారం, కమీషను ఏజెంట్లు కొనుగోలుదార్ల నుండి మార్కెట్టు రుసుమును వసూలుచేసి, వాటిని మార్కెట్టు కమిటీకి చెల్లించాల్సి వుంటుంది. కొనుగోలుదార్లు అమ్మకం జరిగిన రోజునే ఆ అమ్మకపు పైకాలను సకాలంగా చెల్లించడం లేదని, అందువలన తాము చెక్కు కష్టనిష్టూరాలకు గురి అవుతున్నామని కమీషను ఏజెంట్లు విజ్ఞప్తి చేశారు. అయితే 1969, మార్కెట్టు నియమావళిలోని 64 వ నియమం ప్రకారం, మార్కెట్టు యార్డులో, ప్రకటిత సరుకు అమ్మబడిన రోజునే కమీషను ఏజెంట్లు అమ్మకపు పైకాలను అమ్మకందార్లకు చెల్లించవలసి వున్నది. అయితే, 1-9-79 న ఆదోనిలోని జిల్లా మున్సిఫ్ కోర్టులో, కమీషను ఏజెంట్లు దావావేసి ఇంజెక్షను ఉత్తరువును పొందారు. దానివల్ల కమీషను ఏజెంట్ల ద్వారా మార్కెట్టు రుసుములను వసూలు చేయటం ఆపివేయబడింది. 2-9-1978 తేదీన ఆదోని మార్కెట్టు కమిటీ ఒక కౌంటరు అఫిడవిట్టును దాఖలుచేసి ఆ ఉత్తరువులను సవాలుచేసింది. 11-9-1978 తేదీన కోర్టు ఇంజక్షను ఉత్తర్వులను ఉపసంహరించి పూర్వపు యథాస్థితిలో వ్యవహరించవలసిందిగా సూచిస్తూ స్టేను తీసివేసింది. 17-9-1978 తేదీ నుండి మార్కెట్టు పని చేయటం ప్రారంభించింది అయితే మార్కెట్టు 1-9-1978 తేదీనుండి 16-9-178 తేదీ వరకు పనిచేయలేదు

17-9-1978 తేదీ నుండి మామూలుగా పని చేస్తున్నది అయితే మరల 19, 20 తేదీలలో ఇదే అంశంపై పేచీ ఏర్పడింది. కాని మార్కెట్టు కమిటి దీనిని పరిష్కరించింది. 21-9-1978 తేదీ నుండి మార్కెట్టు సాఫీగా పనిచేస్తున్నది.

ఆదోని పట్టి, వేరుశనగకు ముఖ్య మార్కెట్టగా వున్నది. అయిన ప్పటికి ఇది గిరాకి తక్కువ కాలం ఉండటంవలన, మార్కెట్టు యార్డులోనికి ఉత్పత్తులు తక్కువగా వచ్చాయి అయినప్పటికి మార్కెట్టును మూసివేయటం వలన ఆ కాలంలో కొంతమంది రైతులు తమ పంటలను అమ్ముకోడానికి వీలులేక, కష్టాలకు లోనయ్యారు. ఇపుడు 21-9-1978 తేదీనుండి మార్కెట్టు యార్డు పనిచేయడం ప్రారంభించింది. అన్ని మార్కెటు పనులు యథావిధిగా కొనసాగు మున్నాయి

PAPER LAID ON THE TABLE

Andhra Pradesh Medical Council (Conduct of Elections) Rule, 1978.

Sri A. Madan Mohan;— Sir, I beg to lay on the table a copy of the Andhra Pradesh Medical Council (Conduct of Elections) Rules. 1978, issued in G.O. Ms. No. 137, M.&H., dated 1.2.1978 as required under sub-section (1) of section 31 of the Andhra Pradesh Medical Practitioners Registration Act, 1968.

Mr Deputy Speaker :—Paper laid.

Government Bills

(1) The Andhra Pradesh Excise (Amendment) Bill, 1978.

Minister for Excise (Sri P. Ganga Reddy): Sri, I beg to move for leave to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 1978.

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is :

That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 1978.

The motion was adopted and the Bill was introduced.

(2) The Andhra Pradesh Tenants and Ryots Protection (Amendment) Bill, 1978.

Sri P. Ganga Reddy :—Sir, on behalf of the Minister for Revenue, I beg to move for leave to introduce the Andhra Pradesh Tenants and Ryots Protection (Amendment) Bill, 1978.

Mr. Deputy Speakee :—Motion moved.

The question is:

"That leave be granted to intronuce the Andra Pradesh Tenants and Ryots Protection (Amendment Bill, 1978. "

The Motion was adopted and the Bill was introduced.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, ఈ బిల్లుకు మాకు ఆక్షేపణ లేదు. కాని, యీ సందర్భంలో ఒక మాట చెప్పవలసి వుంది. రెవెన్యూ పిటిషన్స్ కొన్ని వేలు అట్లా పోగుపడి, విచారణ లేకుండా చాలాకాలంగా పడివుండడం విచారకరం, తహసిల్దార్సువద్ద అవి చాలాకాలంగా వాయిదాలమీద వాయిదాలు పడి రైతులు తిరిగి తిరిగి విసిగి వేసారిపోతున్నారు. దానిని ఎక్స్పిడైట్ చేయమని తహసిల్దార్సుకు స్పష్టమైన డైరెక్షన్ యివ్వాలని నేను కోరుతున్నాను.

శ్రీ వూల సుబ్బయ్య :—అధ్యక్షా, ఈ రెవెన్యూ పిటిషన్స్ తూర్పు గోదావరి జిల్లాలో వందలు వేలు అలా పడివున్నాయి. తహసిల్దార్లు రోజువారీ కార్యక్రమాలలో మునిగి వాయిదాలు వేస్తున్నారు. పరిష్కారంలేదు, రైతులు పోమా రానూ యిబ్బందులు పడుతున్నారు. కాబట్టి, వాటిని త్వరగా పరిష్కారం చేయిడం కోసం తహసిల్దార్లకు నెలలో యిన్నిరోజులు యి దే పని చూడాలి అనిగాని, లేక జ్యూడిషియరీకి దీనిని ట్రాన్స్ఫర్ చేయడంగాని చేయాలి. ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటుకు ఆ విధంగా జ్యూడిషియరీకి ట్రాన్స్ఫర్ చేసి, పని త్వరగా జరిగేట్లు చూడాలి.

శ్రీ పి. గంగారెడ్డి :—దీనిపై డిస్కస్ చేస్తున్నప్పుడు యీ విషయాలన్నీ చర్చించవచ్చును.

Business of the House

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—క్రితం సారి రివెన్యూ డిమాండుపై చర్చ జరిగినప్పుడు తమ పర్మిషను తీసుకుని యాబ్సెంట్ ఐనాను మా సిస్టర్ ఆరోగ్యం సరిగా లేనందున. చర్చలో ముఖ్యమంత్రిగారి గురించి రిఫర్ చేయవద్దు వారు ఇక్కడ లేరు కనుక అన్నారు. మంచిది. నేను లేనప్పుడు, తమ పర్మిషను తీసుకుని యాబ్సెంట్ ఐనప్పుడు, మొత్తం రిప్లయి అంతా నా ఉపన్యాసం మీదకే పోతే ఎట్లా? దీని గురించి తమరు ఏదైనా పద్ధతి ఏర్పాటు చేయాలి?

Mr. Deputy Speaker :—He has replied to whatever points you have raised in the House.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—మనం ఒక స్టాండర్డు మెయింటేన్ చేయాలని తమ దృష్టికి తెస్తున్నాను.

POINT OF INFORMATION

re: Implementation of G.O. redarging Reduction of Rates in Hotels.

(శ్రీ పూల సుబ్బయ్య:—ఇప్పుడే మన పెర్మిసెస్‌లో చిన్న ఘటన జరిగింది. ప్రభుత్వం హోటలు రేట్లను తగ్గిస్తూ ఒక ఉత్తరువు చేసింది. ఆ రేట్లను బైట సంగతి ఎట్లా ఉండగా ఇక్కడ ఉన్న కాంటీనులోనే అమలు జరపడం లేదు. కొంత మంది విద్యార్థులు ఆ రేట్లను అమలు చేయాలని శాంతియుతంగా చెబితే పోలీసు వారు వారిని అరెస్టు చేసి తీసుక పోయారు. ఇక్కడ మూడు పాయింట్సు ఎరైజ్ అవుతాయి. ఒకటి-తమ పర్మిషను లేకుండా ప్రిమెసెస్‌లో అరెస్టు చేయడము తప్పు రెండు-ప్రభుత్వం జి.వో. లో ఏ రేట్లు ఉండాలని విడుదల చేసింది* వాటిని ఇక్కడనే అమలు జరపకపోతే శాంతియుతంగా అమలుచేయాలని చెప్పటం తప్పు అంటారా? మూడు-ఇక్కడనే ఇట్లా జరిగిగే దీనికి మార్గం ఏమైనా ఉందా?

Mr. Deputy Speaker:—Whoever have entered the premises of the Assembly, as you are aware, they should take the permission of the Speaker.

Sri P. Subbaiah:—Can they be arrested?

Mr. Deputy Speaker:—I do not think they were arrested. I will find out.

పూల సుబ్బయ్య:—ప్రభుత్వ జి.వో. విడుదల చేసింది. ఇక్కడనే అమలు జరపకపోతే ఇంకెక్కడ అమలు చేస్తారు? ప్రజానీకానికందరికి సంబంధించిన సమస్య. వారు శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తుంటే తమ పర్మిషను లేకుండా అరెస్టు చేయడమా?

Mr. Deputy Speaker:—Because they have entered the premises without permission, they might have been removed. Anyway, I will enquire into it. If there is anything, I will see that proper action is taken.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1975-79

Voting of Demands for Grants.

District Administration; Land Revenue Department;
Stamps and Registration; Political and Otheor pensions;
Relief on account of Natural Calamities;
Excise Administration; Commercial Taxes Administration;
Administration of Religious Endowments;

(శ్రీ పి. గంగారెడ్డి:—అధ్యక్షా, ఎక్సైజ్ డిమాండు మీద మాట్లాడిన గౌరవ సభ్యులందరికి నా కృతజ్ఞత. డిమాండును బలపరచిన వారికి నా పై

మంచి భావనలు చెప్పిన వారికి విమర్శించిన వారికి అందరికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఎక్సైజ్ శాఖ పై ఇంతమంది శ్రద్ధ చూపినందుకు గర్వించే విషయమని మనవిచేస్తున్నాను. రివెన్యూ డిపార్టుమెంటులో ఎక్సైజ్ శాఖ ఒక చిన్న అంశం దీనికి వేరే సెక్రటేరియట్ లేదు, వేరే డిపార్టుమెంటల్ హెడ్
10-40 a.m. లేదు. దీనికి ప్రత్యేకమైన వేరు లేదు. ఒక చెడ్డ పేరు కూడా ఉందని నేను వింటున్నాను. ఉర్దూలో ఒక పొయెట్రీ ఉంది. اس شراب کو اچھا چلو اچھا شراب ایکسائజ్ శాఖకు ఈ పేరు ఎట్లా వచ్చిందో, ఎందుకు వచ్చిందో, కారణాలు ఏమిటో తెలుసుకుని అటువంటి భావం రాకుండా ప్రయత్నం చేస్తానని చెబుతున్నాను. జయపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ "Old wine selling in new bottles" అన్నారు. సారాయి ఎంత పాతది అతే అంత ప్రాముఖ్యత ఉందని, అంత మంచిది అవుతుందని అంటారు. వారికి అనుభవం ఉందో లేదో మరి. ఉర్దూలో ఒక సామెత ఉంది—

مئے انگور کو دیکھتے تو کمالی
جب پرانی ہوئی تو جوان ہوگئی

స్కాచ్ విస్కీకి ఎందుకు ఆ ప్రాధాన్యత అంటే 60 సంవత్సరాల, 100 సంవత్సరాల పాతది కనుక దానికి ప్రాముఖ్యత వస్తుంది. పాత సారాయినే మేము అమ్ముతున్నామంటే అది మంచివిషయమని చెడ్డ విషయం కాదని మనవిచేస్తున్నాను. ప్రొహిబిషను విషయం చాలామంది మాట్లాడారు, కొందరు అనుకూలంగా కొందరు వ్యతిరేకంగా. దీనిని గురించి చాలా చర్చలు జరిగాయి. నేను ఎక్కువ సమయం తీసుకోను కాని ఒకటి చెబుతాను. ఈ సమస్య అంత సులభమైన సమస్య కాదు. లక్షల మందికి ఉద్యోగం, కోట్ల రూపాయిల ఆదాయం, అనేక ఇంప్లీకేషన్స్ కాంప్లికేషన్స్‌తో కూడిన సమస్య. కనుక చాలా దీర్ఘంగా ఆలోచించి అమలు చేయవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. నాకు తెలిసినది కాదు. సారాయి త్యాగితే వచ్చే నష్టాలు తెలియక కాదు. మిల్టన్ ఏమి చెప్పారంటే ప్రపంచంలో ఉన్న శక్తిని అంతా బాంబులనన్నీ కలిపి ఉపయోగించినా కలుగనినష్టం సారాయి వల్ల కలుగుతుంది అన్నారు. మరొకవైపున కొందరు ఏమంటారంటే—

مئے سے غم ہوتا ہے کتنے لوگ کہتے ہیں ظفر

అంటే బాధలను మరచిపోవడానికి, అలసటను పోగొట్టడానికి సారాయి త్యాగితే లాభం అవుతుంది అంటున్నారు. రెండు తీరుల వాదాలున్నాయి. ఎవరు ఏ ధోరణిలో ఆలోచిస్తే ఆ ధోరణిలో అర్థం చేసుకుంటారు

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— మేము మిమ్ములను బాధ పెట్టడంలేదు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—ప్రొహిబిషను రాజ్యాంగంలో ఆదేశక సూత్రాలకు సంబంధించినది. మంత్రిగారు బాధలను పోగొడుతుందని సమర్థిస్తూ మాట్లాడడం అన్యాయం.

శ్రీ పి. గంగారెడ్డి :—వినండి.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—నేను ఇటీవలనే మనవి చేసాను మంత్రిగారు మంచి సేల్స్‌మన్ అని. ఈకంపెయింట్స్ అన్ని, they can only be used for selling ; but not for regulating.

శ్రీ పి. గంగారెడ్డి :—నేను సమాధానంలో చెప్పాను He is my best customer అని. ఎన్‌ఫోర్స్‌మెంటులో జరిగే అపరాధాల మీద, అన్యాయాల మీద చాలామంది వివరంగా చెప్పారు. ఇందులో రెండవ భావన లేదు. ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి టాడీలో క్లోరో-హైడ్రేడ్ కలిపి డెల్లీ పాయిజన్ చేసి అమ్ముకునే దానిని ఖచ్చితంగా అరికట్టాలని ఆదేశాలు ఇచ్చి ఖచ్చితంగా అమలు చేయడం వల్లనే టాడీ సేల్సు మీద డబ్బు ఎంతో పడిపోయింది. డబ్బు వచ్చినా రాకపోయినా, ఆదాయం సమస్యగా కాక ఆరోగ్య సమస్యగా తీసుకుని, దీనిని ఖచ్చితంగా అమలుచేయడానికి నిర్ణయం చేస్తాము. ఎన్‌ఫోర్స్‌మెంటు వింగ్ వచ్చింది. ఎక్కడైనా అవకతవకలు వస్తే వాటిని సరిదిద్దుకుంటామని చెబుతున్నాను ఇక ఐ.డి. కేసుల విషయం. ఇంత పేరు పరిష్కలున్న హైదరాబాదు పట్టణంలోనే ధూల్‌పేట వాసలో ఇటువంటివి జరుగుతున్నాయంటే ఏమి చెప్పాలి ? పైగా బల్ పరియాలలో కూడా జరుగుతోంది. ఎక్సైజు డిపార్టుమెంటు ఏ విధంగా ఆదాయానికి తగిన సోర్సుగా ఉందో ఐ.డి. వ్యాపారం కూడా ఆదాయానికి ఈజీ సోర్సుగా ఉంది. అందువల్ల మరిపి తొందరగా పెంపు అయి ఐ.డి. చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడు. నందికొట్కూరు ప్రాంతంలోను ఐ.డి. చేసుకుంటున్న వారున్నారు. వీటిపై తప్పక చర్య తీసుకుంటాం. సూర్యాపేట ఘటన తరువాత కృష్ణస్వామి రిపోర్టు వచ్చింది. దీనిని అరికట్టడానికి వారు కొన్ని సూచనలు ఇచ్చారు. వాటిని ఎప్రోప్రియేటు పైలో చెబుతాను. చెట్లను కట్టకుండా గీసే సమస్య ఉంది. కొన్ని వేల చెట్లకు వన్ను చెల్లించకుండా టాడీ గీసుకునే వారున్నారు. దీనిపై చర్య తీసుకుంటున్నాము. స్మగ్లర్సు, బూట్‌లెగర్స్, టాక్స్ కట్టకుండా ఫారిన్ లిక్కర్ అమ్ముకుంటున్న వారు ఉన్నారు. వారిని మేము ఖచ్చితంగా అరికట్టాలని ప్రయత్నం చేస్తున్నాము.

పరిశ్రమలకు యిచ్చే మెంథల్ ఆల్కహాలును దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. నీరు కలిపితే సారా అవుతుంది కాబట్టి ఇండస్ట్రీ వేరుమీద తక్కువధరకు తీసుకుని కొన్ని చోట్ల ఆరక్‌గా కన్వర్టు చేసి పెద్దఎత్తున అమ్మడము జరుగుతున్నది. దీని విషయములో గట్టి చర్య తీసుకుంటున్నాము. కృష్ణస్వామిగారి రిపోర్టులో— "The first charge on the alcohol produced in the State should be for potable purpose. It is not prudent to impose a cut on the alcohol available for potable purposes. Adequate steps must be taken to distill alcohol whatever be the cost, or atleast import it from outside the State". ఏదైతే రిక్వైర్‌మెంటు వుందో అంతా యివ్వ' పోతే అక్రమ సారాయి తెచ్చో, ఆల్కహాలు తెచ్చో, సారాయి తెచ్చో ఉపయోగించడం జరుగుతున్నది. అవసరమైనంత ఇవ్వాలని ఆ రిపోర్టులో చెప్పారు. వారు ఇండస్ట్రీస్ విషయం చెప్పారు. పేజి 62 లో అన్నారు. "Most of the industries are

misusing the alcohol for illicit liquor. They sell the alcohol to the illicit trade. They do not genuinely convert the alcohol into what they claim. Many have been obtaining lakhs of litres of alcohol at very cheaper rates and it should be checked." అన్నారు. చర్య తీసుకొనబోతున్నాము. కమీషనరుగారికి ఆదేశాలు ఇచ్చాము. గట్టి చర్యలు తీసుకోవాలని చెప్పాము. సూర్యాపేట కేసుతో ఇంకొక కారణము ఏమి చెప్పారు అంటే అవసరమైనంత అరక్ దొరకదు కాబట్టి వేరే చోటు నుంచి ఐ. డి. సరుకు తెచ్చి అమ్ముతారు అన్నారు. అందువల్ల కావలసిన చర్యలు తీసుకుని సమయానికి అవసరమున్నంత అరక్ సప్లయి చేసి పెట్టాలని ఆదేశాలిచ్చాము. దానికి చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైతే ఐ. డి. సరుకు వస్తుందో, ప్రభుత్వ సారాయి రాదో అప్పుడే ఈ సమస్యలు అన్నీ ఉత్పన్నమవుతున్నాయి. మాకు తల నొప్పి అవుతున్నది. అందువల్ల దీని విషయములో చర్యలు తీసుకుంటున్నాం. ఈ సంవత్సరం మేము దాదాపు 5 కోట్ల 80 లక్షల లీటర్ల అరక్ సప్లయి చేశాము. ఇప్పుడు అవసరాలను బట్టి వచ్చే సంవత్సరానికి 6 కోట్ల 5 లక్షల లీటర్ల అరక్ అవసరము వుంటుందని అంచనా వేస్తున్నాం. వచ్చే సంవత్సరానికి 48 పైసల యు. పి. అరక్ 28 పైసల 60 యు. పి. అరక్ యింకా పెంచాము. యు.పి., ఒ.పి., డి పి, అంటే ఏమిటని శ్రీ లచ్చన్నగారు అడిగారు. ఒ.పి. హోల్ పవర్ అని, యు.పి. అంటే అండర్ పవర్ అని దాని తెల్సుకోవాలజి. దీనితో దాదాపు 6 కోట్ల రూపాయలు ఆదాయము పెరుగుతుందని ఆశిస్తున్నాము. మన స్టేటులో 71 డిపోలు తెలంగాణాలోను, 101 ఆంధ్రాలోను వున్నాయి. ఇవి ప్రభుత్వము ద్వారా సప్లయి చేయబడుతున్న డిపోలు, సంపూర్ణ కరముగా డిస్టిలరీస్‌తో ఎందుకు చేయకూడదు అని రిపోర్టులో వుంది. షుగర్ ఫ్యాక్టరీలు వున్నాయి. మొలాసిస్ వుంది. ఆల్కహాలు ఎందుకు ఉత్పత్తి చేయకూడదు, 81 లక్షల లీటర్లు 1978-79లోను తమిళనాడు నుంచి, మహారాష్ట్ర నుంచి తెప్పించుకున్నాము, సిగ్గుచేటు అయిన విషయమని శ్రీ రాఘవరెడ్డిగారు అన్నారు. ఎంతో ఎక్కువగా మొలాసిస్ వుంది. రైతులు బాధ పడుతున్నారు. కాని మన దగ్గర కెపాసిటీ లేదు. కామారెడ్డి ఫ్యాక్టరీ ఎక్స్‌పేన్షన్‌కి శాంక్షన్ చేశాము. కొత్త ఫ్యాక్టరీల అవసరం వుంది. ఒకటి జహీరాబాదులో, ఇంకొకటి కరీంనగర్‌లో అక్కడ షుగర్ ఫ్యాక్టరీ పెట్టబోతున్నాము. ఇంకొకటి కోస్తాలో ప్రశాంతములో సూటబుల్ సైట్ దగ్గర ఫ్యాక్టరీలు పెట్టాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. ఆల్కహాలు ఇండస్ట్రీ చాల ప్రాఫిటబుల్ ఇండస్ట్రీ.

ఎక్సైజు డిపార్టుమెంటులో అవినీతి పనులు ఎక్కువగా వున్నారు. పని సరిగా చేయరు, చాలఅవకతవకలు వున్నాయి అనేభావన వుంది డిపార్టుమెంటులో హైయస్ట్ పోస్టు డెప్యూటీ కమిషనర్. కృష్ణలీలలు మాదిరి వారు వది అవతారాలు ఎత్తినా ఈ డ్యూటీస్ చేయడం వారివల్ల కాదు. "The Regional Deputy Commissioner has to tour for 120 days annually; inspect (i) all offices of Excise Superintendents, (ii) 50 per cent of the Circle Inspectors' Offices; (iii) the remaining 50 per cent

in a summary way: (iv) 25 per cent of the range offices; (v) 50 per cent of the arrack depots and as many excise shops as possible annually. Under Section 47 he can compound certain offences; inspect places of manufacture and sale and make searches, seize articles and arrest without warrant under Section 53. The Deputy Commissioner is also responsible for the detection work, collection of excise revenue and auction of shops. He has a Flying Squad under his control consisting of one Circle Inspector, 3 Sub-Inspectors and 20 constables for conducting raids."

Then, the Circles Inspector of Excise is in charge of a Circle consisting of 3 to 8 ranges or one or two revenue taluks. He is responsible for detection, investigation, enquiry and prosecution of offences under the Act. He has to inspect topes and shops, toddy depots, marking of trees and exmine arrack consignment in transist. Apart from this, he has to tour for a minimum of 18 day a month.

పని ఎట్లా సాధ్యమవుతుంది. కాని పనివారికి యిచ్చి, ఏమీ సౌకర్యాలు ఇవ్వకుండా, కావలసిన వేతనాలు యివ్వకుండా, పని చేయడంలేదు, అవినీతికి గురి అవుతున్నారు అనడము న్యాయముకాదు. ఎక్సైజు సబ్ ఇన్స్పెక్టరును పోలీసు యస్. ఐ. తో పోలిస్తే శాలరీస్‌లోను, అన్నింటిలోను భేదమే. వీరికి శాలరీవ్, ఇతర ఫెసిలిటీస్ యివ్వకుండా వారి నుంచి పని ఎక్స్‌పెక్టు చేయడం పొరబాటు. కానిస్టేబుల్స్ కాని, వేరే ఆఫీసర్సు కాని వున్నారు. మనము మద్రాసు సిస్టమ్ ఫాలో అవుతున్నాము. మద్రాస్ సిస్టమ్‌ని 1982 లో అడాప్టు చేశాము. నేను అప్పుడు పుట్టాను. అంటే నేను పుట్టక పూర్వం నుంచి వున్న సిస్టమ్ యిప్పటికీ అమలులో పెట్టి పని చేయడంలేదు, కరప్టుగా వున్నారు, పనికిరాదు అంటే ఎంతవరకు న్యాయమో, చెప్పండి. వీరికి కూడా వేరే డిపార్టుమెంటుకు వున్న అవకాశాలు ఇవ్వాలి. రీజనబుల్ జీతాలు ఇవ్వాలి. అప్పుడు వారి నుంచి పని ఎక్స్‌పెక్టు చేస్తే బాగుంటుంది.

శ్రీ పి. సుందరయ్య :—ఈ ఉద్యోగులకు సరిఅయిన జీతభత్యాలు ఇతర సౌకర్యాలు యివ్వడంలేదు కాబట్టి లంచాలు తీసుకుంటున్నారని సమాధానము మంత్రిగారు చెప్పడం న్యాయముకాదు. వారు 1982 లో పుట్టారని అన్నారు. ఆనాడున్న పద్ధతి ప్రకారమే ఇంకా ఉద్యోగులు ఉంటే ఎట్లా పని చేస్తారు అంటున్నారు? ఎవరు అడ్డు పెట్టారు? సౌకర్యాలు చేయడానికి మంత్రిగారు బిల్లు తెస్తే మేము దానిని వ్యతిరేకిస్తే అప్పుడు మంత్రిగారు మా మీద నేరము మోపవచ్చు కాని మంత్రిగారు ఎందుకు చేయలేదని అడుగుతున్నాము. సరిఅయిన జీతభత్యాలు యిచ్చి సరిగా పని చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో.

అంటే వీరికి సరిఅయిన జీతభత్యాలులేవు. ప్రక్కదారులు త్రొక్కరా అంటే అది ఏమి సమాధానము అని అడుగుతున్నాము.

శ్రీ పి. గంగారెడ్డి :—దీని మీద కట్ మోషన్ వచ్చింది. అందువల్ల బ్యాక్ గ్రౌండ్ మనవి చేస్తున్నాను ప్రభుత్వమే ఇవ్వాలి. ప్రభుత్వానికే ఆ అధికారం వుంది. అవసరము వున్న ప్రపోజల్స్ పెట్టి విన్నయము తీసుకొనబోతున్నాము. బ్యాక్ గ్రౌండ్ చెబుతున్నాను తప్ప వారు ఎందుకు చేయలేదని అడగలేదు. మినిమం వేజెస్ గురించి చెప్పారు. మినిమం వేజెస్‌కు సంబంధించి జి.ఓ.పాస్ చేశాము. అమలు చేస్తున్నాము. ఎక్కడైనా అమలు జరగకపోతే లేబరు మినిష్టరుగారు, నేను చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను. ఎక్స్‌గేషియా పేమెంట్ విషయంలో ఎక్కడైనా అలస్యం అయితే తొందరగా ఇవ్వాలని ఆదేశాలిచ్చాము. ఇంకా ఏవైనా లోపాలు వుంటే సవరిస్తాము. ఎక్స్‌గేషియా ఎమౌంట్ ఎక్కువ చేయాలని గౌరవసభ్యులు చెప్పినమాట సబబైనదే, దాని గురించి ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను, వెల్ ఫేర్ ఫండ్ గురించి శ్రీరామమూర్తిగారు చెప్పారు. పోయిన ప్రభుత్వంలో ఈ ప్రపోజల్ వస్తే వారు దీనిని కొట్టేశారు. ఎందుకు కొట్టేశారో నాకు తెలియదు. నా దృష్టికి రాగానే 22-7-78 క్యాబినెట్ శాంక్షన్ తీసుకొన్నాము. అవసరమైతే సెస్ వేయాలని, సెస్‌ను ఎట్లా అమలు చేయాలనేది ఆ డిపార్ట్‌మెంట్ వర్క్ అవుట్ చేస్తున్నాము. సొసైటీలకు బ్యాంకుల ద్వారా కాని, ఇతర ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా కాని సహాయం చేయాలని ఆలోచిస్తున్నాము ఆక్షన్స్ రద్దు చేయాలి. ఆక్షన్స్ విధానం మార్చాలని చెప్పారు. అది ప్రొసీజరల్ మేటర్, అది ఆలోచిస్తాము, కస్టమర్ పైన్ అరక్కు 7 రూపాయల కంటే ఎక్కువ వుండకూడదు. ఆ విధంగా రిపోర్టు వుంది. కొన్నచోట్ల 22 రూపాయలు వుంది. ఎక్కువగా వుందని చెప్పారు. అది నిజమే. అదర్ పైన ఎక్సైజ్ డ్యూటి వుంది కాబట్టి తక్కువకు అమ్మటానికి వీలులేదు. ఎక్సైజ్ డ్యూటి తీసివేసినా ఐ, డి. తక్కువకు అమ్మటానికి వీలుంది. ధర తగ్గించినంత మాత్రాన ఐ.డి. కేసులు తగ్గుతాయనడం సబబుకాదు అన్నిటికంటే కాంటింజెన్సియల్ ఇస్యూస్ టీ ఓనర్ రెంట్, హక్కుమాలిఖానా. చెట్టును అద్దెకు ఇచ్చే విషయం గురించి అదుర్దాగా మాట్లాడారు. కొన్ని వందల చెట్లు కొట్టేశారు. ఇలాగా కొన్ని సంవత్సరాలు పోతే మందుకు కూడా చెట్టు మిగలదు. ఈ చెట్టు 160 రోజులు ఉపయోగపడుతుంది. 80 గీతలు ఇస్తుంది. బాగా సదావలనే, చిన్నవారికి లాభం కలగాలనే ఈ పద్ధతి పెట్టాము. ప్రొహిబిషన్ గురించి చెప్పాలంటే ఇది ఎక్కడైనా జయప్రదంగా ఇంప్లిమెంట్ అయిందా అంటే ఇదిమానవస్వభావం మీద ఆధారపడివుంది. ఒక చట్టం మానవ బలహీనతను మార్చలేదు. కనుక దాని ఆల్టర్నేటివ్ చూడాలి. ఒక చెడ్డ ఈవిల్ కంటే అంతకంటే తక్కువ ఈవిల్ వైపు డైవర్ట్ చేయాలి, ఆలా చేయాలంటే దానిని ప్రోత్సహించాలి. వాటిలో ఎడల్టరేషన్ లేకపోతే

అందులో న్యూట్రిషన్ వుంది. మెడికల్ వాల్యూ వుంది. దానివల్ల నష్టం లేదు. అరక్ లో వున్నంత నష్టం ఇందులో లేదు. అందువల్ల చెట్లను పెంచడం, వున్నవాటిని పోషించడం చాలా అవసరమని మనవిచేస్తున్నాను. అందువల్ల రెండు మూడు రూపాయలు చెట్టు ఓనర్ కు ఇస్తే లాభం వుంటుంది. రెంట్ తక్కువ చేయండి అని చెప్పండి కాని ఏదు పదు ఏని చెపితే నష్టం వస్తుంది. రాబోయే కాలంలో మీరు వున్నా లేకపోయినా, నేను వున్నా లేకపోయినా ఒక మంచి పని చేస్తే ప్రజలు మనల్ని జ్ఞాపకం వుంచుకుంటారు. రెంటు గవర్నమెంటు చలానా ద్వారా కట్టించుకుని ఓనర్ కు ఇవ్వాలని ఇప్పుడు పద్ధతి పెట్టారు. అయినా టోటి ఓనర్స్ కు 53 లక్షల రూపాయలు ఇవ్వాలి. వరంగల్లులో 28 లక్షలునిజామాబాదులో 18 లక్షలు ఇవ్వాలి. చాలామంది కోర్టుకు వెళ్లారు దీనిపై హైకోర్టు తీర్పు ఇచ్చింది. చెట్టు వాడిది. మీరెందుకు తీసుకుంటున్నారు. డైరెక్టుగా వాడికే పే చేయండి అన్నారు. ఎ. జి కూడా అబ్జెక్ట్ చేశారు. వచ్చే ఆఖ్కారి సంవత్సరం నుండి డైరెక్టుగా పే చేస్తామని చెప్పాను. దానిలో కొన్ని మార్పులు తీసుకురావాలి. అవి తీసుక వచ్చిన తరువాత చేస్తామని మనవిచేస్తున్నాను. నిన్న గుంటూరు వెడుతూ చూశాను. తోటివలో నాగార్జున యూనివర్శిటి స్థలంలో ఎన్నో చెట్లు వున్నాయి. భవనాలు కట్టాలంటే చెట్లు కట్టేయాలి. ఇలా చెట్లన్ని కొట్టేస్తే డిపార్టుమెంటూ వుండదు. వారి వృత్తి వుండదు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—అక్కడొక్క ఎకైజ్ డిపార్టుమెంటు పెట్టండి.

శ్రీ పి. గంగారెడ్డి :—మంచిది. ఆలోచిస్తాము, ప్రభుత్వం ప్లానిటేషన్ విషయంలో శ్రద్ధ తీసుకోవాలన్నారు. అది ఆలోచిస్తున్నాము. ఇక, సొసైటీల విషయం వుంది, ఆ విషయం ఇక్కడ అనేకసార్లు చర్చకు వచ్చింది. ఈ సంవత్సరం కొన్ని వేల సొసైటీలు ఎక్కువ అవుతున్నాయి. ఇంకా డేట్ వుంది కనుక ఇప్పుడు సరైన సంఖ్య చెప్పలేను. గూడింగ్ విషయ లో చాలమంది ఆదుర్దా పడ్డారు. దీనిపై చాలా చర్చ జరిగింది. నిన్న సూర్యాపేట వెళ్ళాను. నిరుడు అక్కడ గూడివు చేశారు. ఈ సంవత్సరం పద్దన్నారు. పెద్దవాడు వచ్చి వేయి రూపాయల దానిని వంద రూపాయలకు తీసుకొని పైపేటు ఆఫర్ జరిపి డబ్బు సంపాదిస్తున్నారు అన్ వాంటెడ్ ఎలిమెంట్స్ ప్రవేశిస్తున్నాయి. చాలా మంది బిడ్ చేయడానికి భయ పడుతున్నారు. 3౩రూపాయలు వచ్చిన పావ్ను గ్రూవ్ చేస్తే ఆఫర్ లో 20 లక్షలు వచ్చింది. పెత్తందార్లు, అక్కడ దాదాగిరి చేసేవారు, ఇన్ ఫ్లూయన్స్ పీపుల్ చిన్నవారిని కొడుతుంటేతప్ప, దానిని నేనుకూడా ఖండిస్తాను. పెద్దవారు యింకొకరిని రానివ్వకుండా వుండి అన్ వాంటెడ్ ఎలిమెంట్సువల్ల లాభపడుతూంటే ఎట్లా ? నిజామాబాదు ఆక్షన్ కు వెళ్లి చూడండి, పూరుకు 20 మంది వచ్చి కూర్చుంటారు. ఇంకొకడు పాట పాడలేడు పాడే పాట పాడి

మళ్లీ పోయి వేలం పెడతాడు, ఆ డబ్బు వూరుకు రావడం లేదు, ఆ డబ్బు ఎక్కడికి పోతుందో ఎవరికి తెలియదు.

11.10 a.m.

Sri S. Jaipal Reddy:—He is misleading the House.

Sri P. Ganga Reddy :—When they spoke I never interrupted.

Sri S. Jaipal Reddy:—When I spoke I was not making a policy statement like you. I was only making a criticism of the department.

(శ్రీ పి. గంగారెడ్డి :—కావాలని అన్ వాంటెడ్ మెన్ ప్రభుత్వాన్ని నష్ట పెడుతున్నారు. వేరే బయట వారిని రానివ్వని యిన్ స్టాన్సెస్ వున్నవి. బయటవారు ఎవరైనా తీసుకుంటే సంవత్సరందాకా దుకాణాలు పెట్టి దుకాణం నడవనీయని పరిస్థితి వుంది ఈ కాలములో 80 రూపాయలకు దుకాణం అంటే పేపరు ఖర్చు పెళ్లదు. అటువంటి చోట్ల గ్రూపింగ్ చేసి అమ్మించి ప్రభుత్వానికి లక్షల రూపాయల లాభం చేయిస్తే ఏ బీ వాడికి నష్టం అయింది? ఫాక్ట్స్ గురించి మాట్లాడుకుందాము. ఫలానా తాలూకాలో, ఫలానా గ్రూపింగులో బొరపాటు చేశామంటే తలవంచుకోడానికి తయారుగా వున్నాం. తప్పులు జరిగితే సవరించుకోడానికి సిద్ధంగా వున్నాం. ఏదో విన్నామని చెబితే కాదు. ఇక్కడ కొంత మంది గౌరవ మిత్రులు చెప్పారు. గోవిందరావుగారు అన్నారు, నాకు గ్రూపింగ్ పద్ధతి తెలియదు. అందరు అన్నారు. మంచి పద్ధతి కాదు అన్నారు ఉల్ఫ ఉల్ఫ అనే మాట వుంది, గోవిందరావుగారు అన్నట్లు, ఎందుకు చేస్తారు మంచిది కాదు అని అన్నారు. మంచిది కాకపోయినప్పుడు నేను ఖండిస్తాను. నేను స్వంతంగా ఎవరికైనా లాభం చేస్తే-Not only it should be condemned but it should be rectified. ఎవరికో లాభం చేయడానికి యీ పాలసీలు చేయడం లేదు. ఎక్సయిజు శాఖ రాగానే, దురదృష్టమో, నా మిత్రులదయ ఏమిటో కాని నేను చేసిన ప్రతి చర్యలో స్వార్థం వుంది, డబ్బే తింటున్నామేమో, ఏమి జరుగుతుందోననే అపోహలు వస్తున్నాయి. ఇందులో నిజము కన్పించడం లేదు. మనవారు ఎవరైనా వచ్చి ప్రూవ్ చేస్తే Not only I stand corrected, I will resign from the House. పోతే డిపాజిట్ను తక్కువ చేశాను, దానిలో కుట్ర వాసన వేస్తుంది అంటున్నారు. కుట్ర బూ ఆరా హై అంటున్నారు. డిపాజిట్లు తక్కువ చేశాను గాని ఎక్సయిజు డిపార్టుమెంటులో పెద్ద మార్పు తీసుకు రాలేదు. తెలంగాణాలో నాకు తెలుసు, ఎక్సయిజు డిపార్టుమెంటు పుట్టినప్పటి నుండి రెండు నెలలు అని వుంది, మధ్యలో ప్రొసిడింటు రద్దులు వచ్చినప్పుడు ఆఫీసర్సు, ఎవరు తిరిగి కలక్టు చేయాలనే వుద్దేశముతో, వారి పెసిలిటీ కొరకు నాలుగు మాసాల డిపాజిట్ను పెట్టుకున్నారు చిన్నవాడికి మీ లాభంపాట పాడగలడా? చిన్నవాడు బిజినెస్ చేయగలడా? అందుకని పాత పద్ధతిలో రెండు మాసాల డిపాజిటు అని పెట్టాను. నాలుగు మాసాల కొరకు బ్యాంకు గ్యారంటా? ఏమిటో? కాగితం పుచ్చా, ఏమంటే, యీ కాంట్రాక్టరు డబ్బు కట్టకుంటే నేను చెల్లిస్తాను అని. ఎన్ని బ్యాంకులు చెల్లించినవి? వైశ్య బ్యాంకు వుంది, మూడు సంవత్సరాలు గ్యారంటీ యిచ్చినా, చెల్లించలేదు. ఆ గ్యారంటీ

ఎవరికి యిస్తున్నారు? నాలాంటి పెద్దవాడు వుంటే యీ మేనేజర్లు ఆఫీస్ కాకముందే యింటి చుట్టు తిరిగి చేస్తారు. పేదవాడికి ఇస్తున్నారా అంటే లేదు. సవరణ చేసి పెద్దవారు చిన్నవారిని రాకుండా చేస్తున్నారని, యీ డిటరెంటు ఆఫీస్ తీసివేయాలని చేస్తే ఎవరిని సపోర్టు చేసినట్లు? ఇక సాల్వెన్సీ సర్టిఫికెట్ను చరిత్ర చూస్తే చాలా ఘోరంగా వుంటుంది. అందులో బద్ బూ వస్తుంది. గోరీల మీద దర్గా మీద సాల్వెన్సీ తెచ్చి లక్షల కోట్ల రూపాయల బకాయ పట్టారు. అటువంటి సాల్వెన్సీలకు విలువ ఏమి వుంటుంది? కృష్ణస్వామిగారి రిపోర్టులో ఏమి అన్నారంటే Solvency certificate from the Tahsildar certifying ownership of the property as well as value. It does not serve any purpose it is useless" నేను ఏమైనా కొత్తది చేశానా? పోయిన ప్రభుత్వం చేయకపోతే, నేను మంచి కార్యక్రమము చేయాలని చేస్తే అపరాధమా? ఎరియర్స్, ఎక్సయిజు డిపార్టుమెంటులో ఏమి ఇస్తున్నాం. only permitted to sell. We are not giving any goods and sometimes in some mood he did some higer bid. కొన్ని వుండిపోతున్నాయి. జస్టిఫైడ్ అని కాదు. ఇంత పెద్ద డిపార్టుమెంటులో తండ్రి, తాతల కాలము నుండి అన్నీ తీసుకుంటే 12 కోట్లు వున్నాయి. దానిలో మూడు కోట్ల చిల్లర వజ్ పత్ బకాయ క్రింద వున్నవి, అంటే ప్రామిసరీ నోటు, సెక్యూరిటీ ఏదో వుంది. పోతే 9 కోట్లు చిల్లర పెనాల్టీస్, అపరాధం జరిగితే మూడు రూపాయలది 30 రూపాయలు పెనాల్టీస్ వేశారు. అవి అన్ని ఎరియర్స్, వేరే డిపార్టుమెంటుతో పోల్చి చూచుకుంటే నా డిపార్టుమెంటు యావరేజ్‌గా 50 నుండి 60 కోట్లు పది సంవత్సరాల నుండి యిచ్చింది. ఈ 9 కోట్లు అంటే పైసాయిదేటువారు అయితే మాఫ్ చేస్తారు. పని లేక డిపార్టుమెంటు కాగితాలమీద వ్రాసుకుంటూ పోతుంది. పెద్ద ప్రమాదం లేదు, పెద్ద ఎత్తున బకాయిలు లేవు. ఫారిన్ లిక్కర్సు విషయం చెబుతూ ఎంతో డబ్బు కలక్టు చేశారని ఒక సభ్యులు చెప్పారు. నా డిమాండుపైన మాట్లాడుతూ ఒకరు 15 లక్షలు కలక్టుచేశారన్నారు. రెడ్డిగారు మాట్లాడుతూ 30 లక్షలు అన్నారు. మా డిస్ట్రిక్టులో ఫారెస్టు ఇండస్ట్రీ వుంది. లాక్ ఇండస్ట్రీ. ఆ లాక్ ఏమో లేకపోతే లక్షలు అంటే అర్థం కాలేదు. ఎవడు వున్నాడు పిచ్చివాడు. నాలిగింతలు లైసన్సు ఫీజు పెంచితే డబ్బు యిచ్చి వ్యాపారం చేసుకునే పిచ్చివాడు ఎవడు వుంటాడు? లైసన్సు ఫీజు పెంచారు, మంచి చేశారు అని డబ్బులు ఇస్తాడా? లైసన్సు తీసివేస్తే, వున్న బరువును తగ్గిస్తే సౌకర్యాలు కల్పిస్తే ఏమో అనుకోవచ్చు అటువంటివి ఎందుకు నమ్ముతారు? ఇది హౌస్. బజార్లో అనుకున్నవి అన్ని యిక్కడ చెబితే ఎట్లా? కరప్షన్ విషయం అడిగారు. జాండీస్ రోగము వచ్చినవాడికి ఎక్కడ చూసినా పచ్చగా కనబడుతుంది, ఆ ధోరణిలో ఆలోచన చేస్తున్నారు. సీజను గాలి నార్త్ నుండి సౌత్‌కు వచ్చినట్లు వుంది. ప్రతి రోజు ఢిల్లీలో కాంతి దేశాయ్ అంటున్నారు, అక్కడ వున్న ఆపోహాలు కొన్ని యిక్కడ వచ్చాయనుకుంటాను. దానిలో నిజం లేదు.

(శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు:—సి. బి. ఐ. ఎంక్వయిరీ వేయమనండి.

Mr. Deputy Speaker:—Unless there is any point of order, I am

not going to allow any disturbance during the Minister's speech. If there is any point of order, you please tell me.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—మంత్రిగారు ఎవరైతే కరప్టో వారే మిగతా వారిని కరప్ట్ అంటారు, ఎలిగేషన్సు చేసినవారే కరప్ట్ అని శుద్ధపూసను అనే పద్ధతిలో చెబుతున్నారు, చాలా అభ్యంతరకరమైనది. జాండీస్ వుంది గాబట్టి మిగతా వారు పచ్చగా కనబడుతున్నారని చెప్పారు. చాలా అబ్జక్షనబుల్. This must be expunged from the records. అది ఢిల్లీ నుండి వస్తుంది—మీరు వుంచే కంపు వస్తుంది, ఆ కంపు ఇక్కడ వాసన వస్తుంది. అంటున్నారు....

(శ్రీ పి. గంగారెడ్డి :—ఆ కంపులో చాలా రోజులు వుండవద్దని నేను చెబుతున్నాను.

(శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముషీరాబాద్):—అది రికార్డులో నుండి ఎక్స్‌పంజ్ చేయాలి.

(శ్రీ పి. గంగారెడ్డి:—ఎవరిమీద అయినా చార్జెస్ పెట్టడానికి పద్ధతి వుంది. హౌస్‌లో లేనివారి మీద పెట్టడానికి లేదు. హౌస్‌లో వున్నవారికి నోటీసు యిచ్చి పెట్టాలి. నా డిఫెన్సు కోరకు చెప్పుకుంటున్నాను. అది అబ్జక్షనబుల్ అంటే న్యాయం వుందా? With full responsibility I would say that if I am involved in any manner, not only I will resign my Minister's post but I am going to resign from the membership.

(శ్రీ ఎన్. నరసింహారెడ్డి:—సి. బి. ఐ. ద్వారా ఎంక్వయిరీ చేయించండి. రహస్యమంతా బయట పడుతుంది.

(శ్రీ పి. గంగారెడ్డి:—మాకు అవసరమున్నప్పుడు మేము ఎంక్వయిరీ చేయిస్తాము. మీరు భాధపడవలసిన అవసరం లేదు.

11-20 a. m

ఫారిన్ లిక్కర్ పాపులు ఏవైతే ఉన్నాయో వాటిమీద 10 వేల జనాభా ఉన్న చోట 50% 5 వేల జనాభా వరకు ఉన్నచోట 100%, 8 లక్షల వరకు జనాభా ఉన్నచోట 200% 8 లక్షలకు పైన జనాభా ఉన్నచోట 800% మేము వేస్తామని ఇంతకుముందు నేను స్టేట్ మెంటు ఇచ్చాను. తరువాత నా మీద అనుమానపడ్డారు. అది ఎంతవరకు నిజమో ఆలోచించండి. ఇప్పుడు హోల్ సేల్ లైసెన్సును గవర్నమెంటు తీసుకోవాలని గౌరవ సభ్యులు కొంతమంది సలహా ఇచ్చారు. ఇది మంచి సలహా. అది తీసుకోగలుగుతామా, లేదా అని, దీని లీగల్ ఇంప్లికేషన్సు ఏమిటని, ఇది ఎంతవరకు సాధ్యమవుతుందని ఆలోచిస్తాం. లీగల్‌గా సాధ్యపడితే తప్పకుండా దాని విషయంలో విచారిస్తాము. కొంతమంది సభ్యులు పర్సనల్‌గా నా వేరు తీసుకొని చెప్పారు. గంగారెడ్డిగారు ఏ పని చేసినా దానిలో సొంత లాభం ఉంటుంది, అందుకే ఇది చేసారు లేకపోతే చేసే వారు కారని చెప్పారు. అయ్యా, ఎక్సైజు డిపార్టుమెంటు అంటే ఎలాగ అనుమానపడతారో, అట్లాగే ఎక్సైజు మినిస్టరు విషయంలో కూడా ఉండడం

సహజం. మీరు ఆ విధంగా అంటున్నారని నేను భావించడం లేదు. మీకున్నటు వంటి తప్పుడు ఇన్ఫర్మేషనుతో మీరు అట్లాగ భావించి చెబుతున్నారు. నేను దానికి అంత బాధపడవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ లచ్చన్నగారు ఒక విషయం చెప్పారు. మీరు ఎన్నో రిలాక్షేషన్సు ఇచ్చారు, ఎన్నో మార్పులు చేసారు కాని ఆ మార్పులతో మాకు ఏమీ లాభం కాలేదని, మీకు ఏమైనా లాభం అయిందేమోనని అన్నారు. ఇంత పెద్ద మనిషి సరదాగా అంటె నాకు ఫరవాలేదు కాని సీరియస్‌గా అన్నారంటె ఇన్నిసార్లు నాతో మాట్లాడి, ఇన్ని మీటింగులకు వచ్చి ఏమీ ఆర్థం చేసుకోలేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు ఒక విషయం చెప్పారు. గంగారెడ్డి గారు ఎక్సైజు కాంట్రాక్టరు కనుక ఎక్సైజు మంత్రిగా ఉన్నారని అన్నారు. వారికి, నాకు 15 సంవత్సరాలనుంచి పరిచయం ఉంది. శ్రీరామమూర్తిగారు మంచి మనిషి. ఎవరినీ నొప్పించకుండా మాట్లాడతారు. తిట్టినా తిట్టినట్లు అనిపించదు. ఈ మాట ఎందుకు అన్నారో నాకు అర్థం కాలేదు. ఈ మాటలు వారు అన్నారు కాని ఈ మాటలు వారివి కావు. వారు ఇక్కడ పార్టీ లీడరుగా ఉన్నారు. వారి పార్టీవారు ఇట్లాగ అనమని ఒత్తిడి తెచ్చారు. ఈ సందర్భంలో కాకపోయినా వేరే సందర్భంలో అన్నారు. కాబట్టి ఆ ఒత్తిడికి ఆయన చెప్పారేమో. ఆ ధోరణిలో చెబితే నాకు బాధ లేదు. కాని మీరు నిజాయితీగా చెప్పారు అంటే కొన్ని ఫ్యాక్టస్ మీముందు పెడతాను. Why should I be a shamed of being a member of the business community ? మేము లైసెన్సులు తీసుకొని ప్రపంచాన్నిదోచుకోలేదు. మేము ఓపెన్ ఆక్షనులో పాట పాడి వృత్తి చేసి సంపాదించుకున్నాము. తమ పార్టికి చెందిన కొంతమంది మంత్రులు సహకారంతో పర్మిట్లు తీసుకొని, ఆర్, ఎవ్‌లు తీసుకొని అమ్ముకున్నటువంటి పనులు, పొరపాట్లు, పాపాలు మేము చేయలేదు. ఎందుకంటే నేను కాంట్రాక్టరుగా ఉండి పాట పాడి తీసుకుని నిజాయితీగా బతికే హక్కులేదా ? ఇప్పుడు నేను కాంట్రాక్టరుగా ఉండి చేయకూడదు. ఇవన్నీ వారికి తెలియవు. ఎవరో చెప్పమన్నారు కనుకచెప్పారు. కమక దానిని నేను సీరియస్‌గా తీసుకొనడం లేదు.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డరు. ఇప్పుడు వారిని గురించి చెప్పినటువంటి అంశం గురించి కాదు. వారు నిజంగా కంట్రాక్టరు కాదు అంటే, ఆ పని వారు చేయడం లేదంటే నేను వారిని రాజీనామా చేయమని అనవలసిన అవసరం లేదు. మీకు కాంట్రాక్టు ఉంది. మీరు రాజీనామా చేయకుండా ఆ రెండు పనులు ఏకకాలంలో చేయడం బాగుందా అని అడిగాను. అది వేరే అనుకోండి, మీ ప్రభుత్వం పైములో ఎవరు ఏ రకంగా వ్యభుత్వాన్ని ఉపయోగించుకొని ఈ కాంట్రాక్టులు తీసుకున్నారో తెలుసు అనే ఆరోపణ కూడా వారు చేసారు. ఎటువంటి వైల్డు ఎలిగేషను

చేయకూడదని వారు చెప్పారో అటువంటిది నేను మీ చేయడంలేదు. ఎన్నో లేవని కాదు, ఎన్ని ఉన్నా మేము చేయడం లేదు, చేయడం మంచిది కాదని చేయడం లేదు. చేయవలసి ఉంటే తగినటువంటి ఆధారాలతో ఏమి చేయాలో అది చేస్తాము. మేము ఏమీ చేయకుండానే మా ప్రభుత్వంలో ఎవరో ఈ రకంగా చేసారనే మాటను దయచేసి ఉపసంహరించుకొనడం మంచిది. అది కాదని అనుకున్నప్పుడు 100 ఆరోపణలు మేము చేయడానికి తయారుగా ఉన్నాము. చేయబోతున్నాము అనే విషయం కూడా వారు ఆలోచన చేసుకోవాలి. ఇది బాగుంటుందా అని ఆలోచించాలని కోరుతున్నాను. ఒకసారి ఆలోచన చేయండి. ఇటువంటి ఆరోపణలు చేయడం భావ్యం అనుకుంటే చేయండి. మీరు మమ్మల్ను ఆపడం కష్టం అని మనవిచేస్తున్నాను. మేము ఆగం కూడా. అధ్యక్షా, మీరు చైర్‌లో ఉండగా ఈ నిర్ణయం కాబోతున్నది. ఇదే బాగు ది అనుకుంటే ఇటువంటి ఆరోపణను చేసినప్పుడు మీరు అడ్డవద్దు; ఆపవద్దు. మీరు అభ్యంతరం చెట్టవద్దు. 1000 చేస్తాము, దీనికి తయారుగా ఉండమని మనవిచేస్తున్నాను.

(శ్రీ పి. గంగారెడ్డి :—వారు క్లుప్తంగా చెప్పారు. వారు ఇటువంటి ఛార్జెస్ వెట్టేవారు కాదు, వారు మంచి భావంతో చెప్పారు, ఇది పర్సనల్ విషయం. I must be allowed to go on record. గంగారెడ్డిగారికి ఇది చిన్న మంత్రి పదవి, రెవిన్యూశాఖకు మంత్రి కావాలని అన్నారు. మంచి భావంతో అన్నారు. I should not be maligned. నేను క్లియర్‌గా చెప్పాను. నాకు దానితో సబంధం లేదు. I will not repeat it.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, పర్సనల్ ఎక్స్‌ప్లనేషను. నేను అయిదమీద ఏ రకమైనటువంటి కరప్షను ఛార్జ్ చేయలేదు.

(శ్రీ పి. గంగారెడ్డి :—పర్సనల్‌గా అన్నారు అని కాదు, వారు బాధ పడవలసిన అవసరం లేదు. క్రేడ్ యూనియనిస్టుగా ఉండి ఒకతను మినిస్టరు కాజాలతాడు, ఒక టీచరుగా ఉండి ఎడ్యుకేషను మినిస్టరుకాజాలతాడు, ఒక డాక్టరుగా ఉండి మెడికల్ అండ్ హెల్తు మినిస్టరు కాజాలతాడు ఒక ఇంజనీరుగా ఉండి ఆ మినిస్టరు కాజాలతాడు. ఒక కాలంలో నా ఫామిలీ ఆ వృత్తి చేసి ఉంటే, నేను ఆ గొళ్ళవాడుగానే వుట్టి ఉంటే ఆ మంత్రిపదవి చేయవద్దని అంటే ఎలాగ? తెలంగాణాలో ఒక సామెత ఉంది, దొంగతనంతెలిసిన వాడికి తాళంచేతులు ఇస్తే దొంగతనం చేయలేకుండా చేస్తాడని ఉంది. చోర్‌కో కొత్వాల్ బనానా అన్నాగు. దొంగతనం చేసినవాడివి కొత్వాల్‌గా పెడితే దొంగతనాలను అరికడతాడనే సామెత ఉంది. అది ఏ కాలంలో అయినా మంచిదే, నేను ఈ పదవిలో ఉండి ఎవరికైనా లాభం చేసి ఉంటే, నేను ఈ పదవిని దుర్వినియోగం చేసి ఉంటే అది తప్పు. I stand for censure and I, stand for correction. I am always ready for censure.

ఏదైనా రూలు మార్చి నేను ఏమైనా చేస్తే తప్పు. నా కులస్థులు, వాస్నేహితులు, నా రెలటీవ్సు ఈ వ్యాపారంలో ఉన్నారు. నేను మంత్రి అయితే వారంతా పాడువులై వెళ్లిపోవాలా? నేను చేసిన దానితో వారికి లోభం

అయితే నాకు ఈ యోగ్యత ఉండదు. నేను చేసిన చర్యలతో మా వియ్యంకునికి కాని, మా తమ్మునకు కాని, మా బంధువులకు కాని 60 ఎకరాలు వెనాలిటి పడింది. అదిలాబాదులో ఇదివరకు 20 ఎకరాలు వెరగనిచోట 60 ఎకరాలు అయింది. నేను ఇది చేసిన సహకారమా ? ఇది నేను వారికి చేసిన మేలా ? అటు వారు బాధ పడుతున్నారు, ఇటు వీరు బాధ పడుతున్నారు. ఇందులో ఎంత నిజమో, ఎంత న్యాయమో చూడండి. నేను కొన్ని సొసైటీలకు ఇవ్వలేకపోయాను. వాటిలో నాకు ఇంట్రెస్టు ఉండి ఇవ్వలేదని అన్నారు. గుంటూరు గౌరవ సభ్యులు శ్రీ వెంకటేశ్వరరావుగారు చెప్పారు. వారికి నిజమైన ఆశ్చర్యమును రాలేదు. నన్ను అడిగితే నేను ఇచ్చేవాడిని. వారు ఆ వృత్తికి సంబంధించిన వారు. అటువంటిది ఏమైనా జరిగితే ఖచ్చితంగా విమర్శించాలి. నేను ఆ విషయంలో బాధ పడడం లేదు. ఇందులోని ఫ్యాక్ట్సు ఆలోచించండి. మంచమర్రి అనే గ్రూపులో రవీంద్ర ఖని అసి ఒక దుకాణం ఉంది. అది ఎందుకు టాపర్సుకు ఇవ్వలేదని అన్నారు. గ్రామంలో ఉన్న 8 దుకాణాలనుంచి ఒక్కటి సొసైటీకి ఇవ్వాలి, ఇంకొక పాపుకు ఉపకు చేయాలనే పద్ధతి ఇక్కడ మేము పెట్టలేదు. కలెక్టరు కూడా వ్రాసాడు. అక్కడ కాలసినంతమంది టాపర్సు లేరు. This is a part of the village and a part of the village cannot be given to a society.

ఆ ప్రకారం మేము ఇవ్వలేదు. నేటికి దాదాపు 18 సంవత్సరాలనుంచి నాకు కాని, నా ఫ్యామిలీ మెంబర్సుకు కాని టాపర్ కాంట్రాక్టుతో సంబంధం లేదు

శ్రీ గౌతు లచ్చన్న :—ఇప్పుడు తమరు గ్రామంలో పార్టు అన్నారు. రవీంద్రఖని హేమ్లెటా, ఏక్చ్యువల్ పార్టా, హేమ్లెట్ అయితే ఇవ్వడానికి వీలు ఉంటుందా ?

శ్రీ పి. గంగారెడ్డి :—అయ్యా, ఇది ఇండస్ట్రియల్ ఏరియా. బొగ్గు 11-30 a. m. గనులు అక్కడక్కడా కొంత కొంత ఉంటాయి. తమరు ఒకసారి రండి, చూసిన తరువాత బాగుంది అంటే తప్పక ఆలోచిద్దాము.

శ్రీ సిహెచ్. లక్ష్మయ్య (లక్సెట్టిపేట) :—పోయిన సంవత్సరం ఇచ్చినారు కదా.

శ్రీ పి. గంగారెడ్డి :—అది పోతే ఇంకో గ్రామం కాశీపేట ఉంది. కాశీపేట విషయం హైకోర్టునుంచి రిట్ పిటిషన్ నం. 4070/77 లో ఇది తప్పు ఇచ్చినారు. ఇచ్చే అవకాశం లేదు అని తీర్పు ఇచ్చినారు. అయితే కోర్టు తీర్పు విధానంగా నేను కోర్టు ఇచ్చిన ఆర్డరు తప్పు ఉందని, నేను చేసింది సరిగా ఉందని నేను దానికి వ్యతిరేకంగా పోలేదు. నాకు పెర్సనల్‌గా దీనితో ఏమి లేదు. ఒకటి ఇస్తే ఏమిటి ? ఒకటి పోతే ఏమిటి ? అది ఏమీలేదు. మీరు పెర్సనల్ మోటివ్‌తో ఆలోచిస్తే మీకు విజమైన సంగతి ఏర్పడదు. పోతే ఇక్కడ ఉన్న ఎం. ఎల్. ఏ.,

ఎంపిగారు అన్నారు. అది కెన్యూయన్ కాదు. అక్కడ ఉన్న కొందరు వ్యక్తులు స్వంత లాభాలకు బోగసుగా అడుగుతున్నారు అని వారు వ్రాసినదానికి ఫొటోస్టాట్లు కాపీస్ ఉన్నాయి అని చెప్పారు. నేను చెప్పాను; మరి నా దగ్గర ఉన్న ఇన్ ఫర్మేషన్ ఏమిటి? అక్కడ ఉన్న కలెక్టరుగారు అక్కడ ఉన్న ఎం.ఎల్.ఎ, వారిద్దరూ కూడా బోగస్ ఉంది అనంగా, కాదు నేను నమ్మను, మీరు ఇవ్వాలి అని వ్రాస్తే బాగుంటుందా? పోతే నిర్మల్ విషయం చెప్పారు. నిర్మల్‌లో కొన్ని గ్రామాలు నేను స్వంత లాభపడేందుకు కొన్ని సొసైటీస్ కాన్సిల్ చేస్తున్నామని అన్నారు. అయ్యా 18 సంవత్సరాలనుంచి నేను ఎప్పుడూ తాడి కంట్రాక్టు తీసుకోలేదు. కాబట్టి అక్కడ తాడి ఉంటే, లేకుంటే నాకు ఎక్కెక్టు అయ్యేది ఏమీలేదు నా ఫేమిలీకి ఎక్కెక్టు అయ్యేది లేదు. పోయిన ప్రభుత్వం ఇచ్చింది అని అన్నారు. పోయిన ప్రభుత్వం చాలా ఘనకార్యాలు చేశారు. చాలా పుణ్యాలు కట్టుకున్నారు. అటువంటి పుణ్యం నేను కట్టుకోలేదు. నాకు అంత అర్హతలేదు. ఇంకో గ్రామం తల్వేదా. దానికి సొసైటీ ఇచ్చినా; సొసైటీ రూపకంగా 11 మంది సభ్యులు ఉండాలి. 11 మంది సభ్యులు ఉంటే వారు గీసేందుకు సొసైటీ ఇచ్చినారు. అక్కడ చూసేందుకు ఇవ్వలేదు. చెట్లు చూసుకుంటూ కూర్చునేందుకు ఇవ్వలేదు. అయితే 17 చెట్లు సొసైటీ 11 మంది మెంబర్లు ఏమి చేస్తారు అని మీరు అన్నారు. పోతే ఇంకొక గ్రామం; అంగడాపూర్. దానికి సొసైటీలో 11 మంది, 15 చెట్లు, 17 చెట్లు. ఇంకో గ్రామం మందాపూర్ 30 చెట్లు. డబ్బు చూస్తే వేల రూపాయలు, చెట్లు చూస్తే 10. తమరు మెంబర్సు సొసైటీ ఎట్లా ఫారమ్ అయినారు, ఏ రూలు క్రింద ఇచ్చినారు, తలొకనికి ఒక చెట్టుకూడా లేకపోతే ఎట్లా నడిచింది? మరి ఏమి అమ్మినారు? సియట్ కలిపి అమ్మినారా లేక అసలు అమ్మకుండా ఎవరితో నయినా డబ్బు తీసుకున్నారా? లేక అక్కడ ప్రక్కనున్న గూర్పు వాడితో పేచిపెట్టి సొసైటీ ఉంది అక్కడ ఏదో ఎడల్టరేటు చేసి అమ్ముతారు అని 60 వేలు 60 వేలు తీసుకున్నారా? అక్కడ ఉన్న సొసైటీ సభ్యులకు ఇచ్చిన వారికి ఏమైనా సంబంధం ఉన్నదా? ఇవి అన్నీ చెప్పడానికి నాకు అవకాశం లేదు. నాకు తెలియదు. కాని ఇచ్చింది ఈ విధంగా కరెక్టు కాదు. కాబట్టి జరిగిన పొరబాటు చూసుకుంటూ చేయమంటే నేను చేయలేదు. అది ఏ విధంగా కూడా కరెక్టుకాదు. ఇందులో ఏదో మా తమ్ముడు ఉన్నాడు అన్నారు. నా తమ్ముడు వేరు ఏమిటో ఏమి కంట్రాక్టు చేస్తాడో తెలియకుండా ఇది చెపితే న్యాయంకాదు. అదీగాక గౌరవసభ్యులకు హైదరాబాదులో దుకాణాలు ఎక్కడ ఉన్నాయో తెలుసో తెలియదో నాకు తెలవదు గాని ఎవరో చెబితే చెప్పి ఉంటారు కాని వారు ఏ ఉద్దేశంతో చెప్పారు? అట్లా మా కమ్యూనిటీకి అన్యాయం జరుగుతోంది అట్లా అక్రమం జరుగుతోంది అందులో పెద్దవాళ్ళకు లాభం వస్తుంది అని అటువంటి అభిప్రాయంతో చెప్పారు కాబట్టి మేము దీనిని తప్పు పట్టడంలేదు.

అయితే ఇంతకన్నా కొన్ని సమస్యలు తమదృష్టికి తెచ్చేది ఏమిటంటే మేము అయినంతమటుకు కంట్రాక్టరుకు, సొసైటీవాళ్ళకు, బీదవాళ్ళకు లాభంకావాలని

అదేదృష్టిలో ఉంచుకుంటూ ప్రభుత్వంకూడా నష్టము కావద్దని మేము కొన్ని చర్యలు తీసుకున్నామేగాని ఏదో వేరే అభిప్రాయంతో తీసుకోలేదు. ఈ విధంగా మాలో ఇంతో అంతో లోపాలు ఉంటే ఉండవచ్చు. మీ అటువంటి మిత్రులు కరెక్టుచేస్తే నేను ఎప్పుడూ కరెక్టు చేసుకునేదానికి సిద్ధముగా ఉన్నాను. మీకు ఒక స్లోగన్ చెపుతాను.

بگڑتی ہے جس وقت ظالم کی نیت
نہیں کام آتی دلیل اور حجت

(శ్రీ) గౌతు లచ్చన్న :—వారు చెప్పిన సామెత తెలుగులో చెబితే మాం దర్శకంగా ఉంటుందేమో.

(శ్రీ) పి గంగారెడ్డి :—అధ్యక్షా, వారు కులముతో గవళ్ళవారు. వారికి ఆ పని తెలియదని చెప్పినారు, నేను కులముతో గవళ్ళవాడిని కాదు. కాని వాకు అంతో ఇంతో అర్థము అవుతుంది. అన్నీ అర్థము చేయాలి అంటే ఇక్కడ సమయం ఎందుకు జరపాలి. మీరు, మనం కూర్చుని మాట్లాడుకుందాము.

(శ్రీ) సిహెచ్. ప్రతాపలింగం (చేవెళ్ల) :—గౌరవ మంత్రివర్యులు గత ప్రభుత్వం ఏదో దుకాణానికి 15 చెట్లు పెట్టారు, అది సొసైటీ ఇస్తే ఎట్లా చేస్తుంది, ఏమి చేస్తారు అని వారు సందేహం వెలిబుచ్చారు. అట్లాంటివి ఇప్పుడు ఏమైనా పెట్టారా? 15, 50 ట్రీస్ పెట్టి ఏమైనా షాప్స్ ఎలాట్ చేశారా? చేస్తే మరి గవర్నమెంటు అంత రెంట్ ఆ చెట్లమీద ఎట్లా కడతారని వీరు అన్న ప్రశ్నకు ప్రత్యుత్తరం ఇవ్వాలి, వారే సమాధానం ఇవ్వాలి. మరి వారు ఎంత కలుపుతారో ఎవరికైనా ఇస్తారో ఏమో అని అన్నారు. ప్రభుత్వం ఏమి అనుకొని ఆ షాప్‌కి అన్ని చెట్లు ఎలాట్ చేస్తే అంత రెంట్ ఎట్లా వస్తుంది అనుకొని బ్లాకు చేయించుదామని చేశారా? గౌరవ మంత్రివర్యులు చాలా అందముగా ఒకరొకరి మీద విమర్శనాత్మకంగా ఎన్నో చెప్పారు. ఉర్దూ శ్లోకం కూడా చెప్పారు. నేను మాత్రం ఒకటి చెబుతాను.

اگرچہ کہ اہل شراب ہیں ہم
یہ نہ سمجھو کہ خراب ہیں ہم

(శ్రీ) సంతోష్‌రెడ్డి (ఆర్మూర్) :—అధ్యక్షా, ఎక్సయిజు శాఖామాత్యులు ఏదైనా స్పెసిఫిక్‌గా ఒక్కడైనా అన్యాయం జరిగి ఉంటే వారి దృష్టికి తీసుకు రావాలి అని అన్నారు. నేను ఇప్పుడు వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ హౌసులోనే మంత్రిగారు మేము గ్రూపు చేయడంలేదు అని ప్రశ్నోత్తరాల సమయంలో హామీ ఇచ్చారు. దాని తరువాత నా నియోజకవర్గంలో సుంకర గ్రామం నుండి ఆ గ్రామంయొక్క చిన్న కంట్రాక్టర్లు, సర్పంచ్‌లు వీరు అంతా కూడావుడిగా వెండరు పెట్టినాము, పాట పెట్టినాము, పోయిన సంవత్సరం కంటే వంద రూపాయలు ఎక్కువ పాట పెట్టినాము, రెండు వెండర్లు ఉన్నాయి. అయినప్పటికీ కూడా ఆ దుకాణాన్ని ఇవ్వకుండా మరి గ్రూపు చేస్తామని చెప్పి

నారు అనే భయముతో వారు ఇక్కడకు రావడం జరిగింది. నేను స్వయంగా ఎక్సయిజు శాఖామాత్యులవారి దగ్గరకు వెళ్ళి వాస్తవమేనా అని అడిగినప్పుడు వారు చెప్పారు. నేను ఈ సభాముఖంగా చెప్పాను. నేను గ్రూపు చేయడం లేదు అని. ఆ తరువాత మళ్ళీ ఆ పాపును మా దగ్గర వేల్యూరు గ్రూపులో ఐమ చేసి ఆ పాపును ఆక్షన్ చేయడం జరిగింది. మరి ప్రక్కనే ఉన్నటువంటి చౌటుపల్లె గ్రామం, అది ఎక్సయిజు శాఖామాత్యులుగారి అత్తగారి గ్రామం కాబట్టి నిజామాబాదులో అన్ని గ్రామాలు రెండు మూడు కెండర్సు ఉన్నప్పుడే, పాట అధికంగా ఉన్నప్పుడే పోయిన సంవత్సరం కంటే అధికంగా ఉన్నప్పుడే చానిని ఇవ్వడం జరిగింది. కాని ఆ చౌటిపల్లె గ్రామం మాత్రం 25 రూపాయలు సింగిల్ కెండరు మీద దీనిని కన్సిడర్ చేయడం జరిగింది. అయితే ఎక్సయిజు శాఖామాత్యులు వారిని ఇన్ ఫ్లూయన్సు చేశారో లేకపోతే వీరి భయమువల్ల వారే ఇన్ ఫ్లూయన్సులోనికి వచ్చారో నాకు తెలియదు. కాని చానిని గురించి సంపూర్ణంగా ఎన్ క్వయిరీ చేయండి. ఇది స్పెసిఫిక్ గా ఉంది కాబట్టి దీనిని గురించి మీరు ఎంక్వయిర్ చేయాలి.

(శ్రీ) గౌతు లచ్చన్న :— అధ్యక్షా, నేను తప్పనిసరి అయి హాస్పటల్ కి వెళ్ళవలసి వచ్చి ఎసంబ్లికి రావడం ఆలస్యమైనది. నా గురించి ఏవో కొన్ని మాటలు వారి రిప్లయి ఇవ్వడంలో సహజంగా వస్తాయి. నేను విన్నంతవరకు ప్రతిపక్ష నాయకులతో నురల సమావేశము అయినా వారు అర్థము చేసుకోలేదు అని.

(శ్రీ) పి. గంగారెడ్డి :—నా ఉద్దేశము అర్థము చేసుకోలేదని అన్నాను.

11-40 a.m.

(శ్రీ) గౌతు లచ్చన్న :—మంత్రిగారి ఉద్దేశము అర్థము చేసుకోలేదని — నిజంగా వారి ఉద్దేశం అర్థం చేసుకోవడం మేము అలక్కులం మాకే కాదు ముఖ్య మంత్రిగారికి కూడా అర్థం చేసుకోడానికి సాధ్యం కాదేమో — అందువల్ల ఆ మాటలు అటుఉంచి నేను ముఖ్యంగా మనవిచేసేది టీ ట్రీ టనర్ చేక్కు అనేది వందకు వంద పర్సంటు పెంచి, గీతవారిని ఉద్ధరించడానికే నేను ఈవని చేస్తున్నానని చెప్పే ఈ ఉదారమైన, విశాలభావం నాలాంటి అల్పుడికి అర్థం కాదు. వాళ్ళలాంటి పెద్దలకే అర్థంకావాలి. అంతకంటే ఇది చాలా తీవ్రమైన చర్య. ఎన్నిసార్లో మేము చెప్పినా మా ఘోష వారి చెవులకు ఎక్కలేదు. అర్థం అయినా వారిచెవులకు ఎక్కలేదు. మనసుకు నాటలేదు. వారి మనసు కరగలేదు. అందువల్ల ఈ విషయంలో మాత్రం ఈరోజు తప్పనిసరిగా ఒక ప్రకటన చేస్తారని నేను ఆశించాను. ఈ టీ ట్రీ టనర్స్ చేక్కు రద్దుచేయడం గాని కనీసం పెంచకుండా విరమించడం గాని చేయగలరా లేదా అనేది స్పష్టపరచకపోతే ఇవ రాత్రి ఆకడుపుమంటతో ఏదైనా కార్యక్రమం చేపట్టేప్పుడు అది ఎవరో చేపే దేసిన ఉద్యమంగా, ఆందోళనగా అపార్థం చేసుకుంటే ఆ పాపం వారికే తగులు తుంది. కానీ వేరే ఎవరికి తగలదు. దానివల్ల ఎవరూ నష్టపోరు. ఇదిచాలా సీరియస్ సమస్య. ఇప్పుడు కాకినాడ మునిసిపాలిటీ గురించి, రాజమండ్రి మునిసిపాలిటీ గురించి పాటలు పాడినవారు, రిట్ వేశారు అన్నసంగతి వా

రాశారో తెలిసింది. రిట్ వేసిన వారందరూ మంత్రిగారిని కలుసుకున్నారో లేదో నాకు తెలియదు. కలుసుకుంటే వారికి ఏమి సలహా ఇచ్చారో నాకు తెలియదు. కానీ ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్లక ముందు, ఢిల్లీ వెళ్లినాడు కమిషనర్‌తో చెప్పి అవి ఎప్పుడైతే మేము సొసైటీలకు ఇవ్వడానికి నిశ్చయించుకున్నామో, దరఖాస్తులకు వాయిదా పెంచామో ఆ వేలంపాటలను ఎక్సెప్టు చేయకుండా కేన్సిల్ చేసి అక్కడ ఉన్న సొసైటీలవారికి, సంఘాలవారికి ఇచ్చే ఏర్పాటు చేయమని ఎక్సయిజ్ మంత్రిగారికి సలహా ఇచ్చారు. ఆ సలహాను పాటిస్తారా లేదా అని అడుగుతున్నాను. ఇప్పుడు బందరులో ప్రాయోపవేశం జరుగుతున్నది. 14వ తేదీన వాయిదా పెంచిన తరువాత, దరఖాస్తులకు గడువు పెంచిన తరువాత 17వ తేదీన వేలం వేశారు. ఈవిధంగా డెలిబరేట్ వయలేషన్ జరుగుతుంటే మీ ఉద్దేశ్యాలు అర్థంచేసుకోగలిగిన శక్తి మాలాంటి సామాన్యులకు ఉండడం కష్టం. అది సాధ్యంకాని పని. ఇవి సీరియస్ నేరారోపణలని మీరు అనుకుంటే లాభం లేదు. మీరు ఒక పక్క ఏదో ధర్మం ఉద్ధరిస్తామని చెప్పి, ఆ ధర్మాన్ని అమలు పరచకుండా మీ డిపార్టుమెంట్ అంతా పనిచేస్తుంటే మీరు రాజీనామా ఇవ్వడం మీకు గౌరవం. మీ ఆర్డర్లు మీ మాటలు మీ డిపార్టుమెంట్ అమలు చేయనప్పుడు మీరు ఆ డిపార్టుమెంట్‌కు పెద్దలుగా ఎందుకు ఉండాలి? ఆ శాఖను మీరు ఎందుకు నిర్వహించాలి? మరొక శాఖకు మీరు ఎందుకు రాకూడదు? ఇది మీరు తమాషాగా తీసుకొని యుక్తియుక్తంగా చమత్కార సమాధానాలతో దాటవేస్తే సమస్యలు పరిష్కారం కావు. సమస్యలు పరిష్కారం కావాలి. ఈ విషయంలో ప్రభుత్వం తగినటువంటి న్యాయం ఇవ్వకపోయినప్పుడు ఏ చర్య వీలైతే ఆ చర్య మేము తీసుకోక తప్పదని మాత్రం నేను వినయపూర్వకంగా మంత్రిగారికి చెబుతూ దానికి తగిన సమాధానం యుక్తులతోను, చమత్కారాలతోను కాకుండా హృదయం విప్పి చెప్పమని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. జైపాల్ రెడ్డి:—అధ్యక్షా, నేను ఒక పాయింట్ ఆఫ్ ఆర్డరు రైజ్ చేస్తున్నాను. ఈ క్లారిఫికేషన్ను మేము అడిగినప్పుడు వెంటనే మంత్రిగారు సమాధానం చెప్పకపోతే ఇలా క్లిష్టంగా చివరన ఎప్పుడో సమాధానం చెప్పడంలో ప్రయోజనం ఉండదు. Let the Minister answer, otherwise the purpose of our putting question is lost.

Mr. Deputy Speaker:—You are asking the same question.

శ్రీ ఎన్. జైపాల్ రెడ్డి:—నో. వారు దాటవేస్తారు. వారిని సమాధానం చెప్పమనండి. I have raised a Point of Order.

Sri P. Ganga Reddy:—I am making a note of all of them. I will answer.

శ్రీ ఎన్. జైపాల్ రెడ్డి:—వారు దాటవేస్తారు.

శ్రీ యన్. నరసింహారెడ్డి:—సంతోష రెడ్డిగారు ఒక వివరణ అడిగారు. దానికి సమాధానం చెప్పాలి.

శ్రీ పి. సుందరయ్య :—ఈ బడ్జెటు సెషన్‌లో మాకు వచ్చిన అనుభవం ఏమంటే మంత్రిగారు సమాధానం చెప్పినప్పుడు ఏవో కొన్ని ముఖ్య విషయాల మీద కొన్ని క్లారిఫికేషన్సు కావాలంటే ఆ క్లారిఫికేషన్సు మాకు రావడం లేదు. వర్తి సభ్యుడికి కూడా తనకు సంబంధించిన విషయానికి మంత్రి ఒక పర్యాయం సమాధానం చెప్పినా సంతృప్తికరంగా వాళ్ళకు అనుకూలంగా చెప్పాలని అడగడం కూడా సవ్యమే. బడ్జెటులో ఒక్కొక్క డిమాండు మీద ఎంతమంది మాట్లాడుతున్నారో ఈ క్లారిఫికేషన్సులో కూడా అంతమంది మాట్లాడుతున్నారు. ఈ క్లారిఫికేషన్సుకు సమాధానం చెప్పడానికి మంత్రిగారికి వీలు ఉండదు. చెప్పడం కూడా లేదు. చెపుతామని చెప్పినా కూడా చెప్పడంలేదు. అందువల్ల ఈ క్లారిఫికేషన్సు చెప్పినప్పుడు, ఎవరైనా సభ్యుడికి మీరు అవకాశం ఇచ్చినప్పుడు దానికి వెనువెంటనే సమాధానం చెప్పే పద్ధతి పెట్టుకోవాలి తప్ప, మళ్ళీ ఒక చిన్న డిబేట్ కింద 50 మంది క్లారిఫికేషన్సు అడిగి, వారికి సమాధానం చెప్పకుండా ముగించడం సరైనది కాదు. అందుచేత ఆ పద్ధతి మానేసి, ఎవరైనా అడిగితే మీరు సమాధానం చెప్పగలచుకుంటే చెప్పాలి. లేకపోతే చెప్పము అని చెప్పాలి తప్ప, చెపుతాము అని చెప్పి చెప్పకపోవడం మంచి పద్ధతికాదు. ఒక్కొక్క పాయింట్ తీసుకొని సమాధానం చెప్పాలని జైపాల్ రెడ్డిగారు రెయిజ్ చేసిన పాయింట్ సరైన పాయింట్. లేకపోతే మేము క్లారిఫికేషన్సు అడగడంలో అర్థంలేకుండా పోతున్నది.

Sri P. Ganga Reddy : —I have no objection, if you allow me I will answer. నేను వర్తి మెంబరు చెప్పింది నోట్ చేసుకున్నాను. నా ఉద్దేశ్యం సమాధానం చెప్పకుండా తప్పించుకొని పారిపోవాలని కాదు.

శ్రీ పి. సుందరయ్య :—మంత్రిగారు తమ ఉద్దేశ్యాలు, తమ పార్టీ విధానాలు సమర్థించుకోవచ్చు. మాకు ఏమీ అభ్యంతరం లేదు. వారి ఉద్దేశ్యం ఏమిటనేది సమస్యకాదు. ఈ ప్రొసీజరులోనే ఉన్న లోపం ఇది. ఈరోజు సంగతికాదు. అలా అని నేను తీసుకుని అంటే ఆయనకు చెప్పకుండా తప్పించుకోవాలని ఉద్దేశ్యం ఉందని నేను ఆయనమీద ఏదో ఆపాదించినట్లుగా ఆయన ఇక్కడ అనవసరంగా ఇంకో సమస్య తీసుకురావడం బాగాలేదు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :—కొన్నిసార్లు ఏమవుతుందంటే ఈరోజు కొన్ని సిమిలర్ క్వశ్చన్సు వస్తూ ఉంటాయి. He is getting the answer from the concerned officials. పది మంది అడిగిన తరువాత సమాధానం చెప్పేవారికి, మీకు కూడా ఎడ్వాంటేజ్‌గా ఉంటుంది. He will be getting specific answers from the concerned officials. If he is prepared to answer I have no objection.

(శ్రీ) గౌతు లచ్చన్న :—నేను పాయింట్ అఫ్ ఆర్డరుగా రైజ్ చేయడం లేదు. తమరి మాటలో all the information the Minister is not expected to give. ఇప్పుడు మనకు శాసన సభలో ఈ డిమాండు మీద చర్చకు వచ్చిన సమస్యలన్నిటికి తప్పనిసరిగా డిపార్టుమెంటువారు వారికి ఇన్‌ఫర్‌మేషన్ అందచేయాలి. వారంతట వారికి అన్ని వివరములు తెలిసియుటాయని మేము భావించడం లేదు. తప్పనిసరిగా సభలో రైజ్ చేసిన పాయింట్స్‌కు సంబంధించిన ఇన్‌ఫర్‌మేషన్ డిపార్టుమెంటు ఇవ్వాలి. వాటికి మాకు కొన్ని క్లారిఫికేషన్స్ కావాలి. మేము అడిగినదానికి అనుకూలమైన సమాధానం కాదు, నెగిటివ్ సమాధానం ఇచ్చినా అది ఆ పాయింట్స్‌కు సంబంధించినదిగా ఉండాలి గాని, నేను వేరో సమాధానం చెప్పాను. అనే పద్ధతిలో మాత్రం చెప్పడం అంచే మీరు మాకు రక్షణ కలిగించాలి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :—ఇదివరకు డిమాండ్సు మీద రైజ్ చేసిన విషయాల మీద అయితే పర్వాలేదు. కానీ ఇమీడియట్‌గా ఇప్పుడే ఇన్‌స్టెంట్‌గా అడిగిన ప్రశ్నలకు సమాధానం ఒక్కొక్కసారి మంత్రి దగ్గర లేకపోవచ్చు. ఉదాహరణకు సంతోష రెడ్డిగారు ఒక గ్రామం గురించి అడిగారు.

(శ్రీ) గౌతు లచ్చన్న :—ఈ సారా కల్లు కొట్లకు సంబంధించిన ఏ భోగట్టా కూడా లేకుండా ఉండడానికి వీలులేదు. అన్ని భోగట్టాలు కూడా ఉంటాయి అక్కడ.

Mr. Deputy Speaker:—He will reply. Then you can ask.

(శ్రీ) పి. సుందరయ్య :—సభలో మళ్ళీ రెండవసారి ఎందుకు ప్రశ్న వేస్తున్నారంటే జనరల్‌గా మాట్లాడేటప్పుడు సభలో మాట్లాడుతున్నవారు కొన్ని పాయింట్సు రైజ్ చేశారు. ఆ పాయింట్స్ రైజ్ చేసినప్పుడు మంత్రిగారి దగ్గర పూర్తి సమాచారం లేకపోవచ్చు. వారి డిపార్టుమెంటు దగ్గిర ఉందని మీరు ఆశిస్తున్నారు. ఉన్నా చెప్పరు, లేదనికూడా నా అంచనా. శాసనసభ్యుడికి మరో మార్గం ఏమీ లేక ఇక్కడ అడిగినప్పుడు, వారి శాఖ ఆఫీసర్లు ఉన్నప్పుడు వారు ఎందుకు నోట్ చేసుకోరు ? నోట్ చేసుకుని మంత్రి సమాధానం చెప్పే లోగా ఈ సభలో ఈ రకంగా పాయింట్సు రైజ్ చేశారు. దానికి ఇది సమాధానం అని మంత్రిని కోచ్ చేయాలి. అప్పుడు చేయనివారు అయన సమాధానం పూర్తి అయిన తరువాత, సభ్యుడు మళ్ళీ నేను రైజ్ చేసిన పాయింటుకు సమాధానం రాలేదు, దాని సంగతి ఏమిటని అడగటం న్యాయం. అడిగినప్పుడు అప్పుడు మళ్ళీ శాఖ అధికారులను అడిగి తెలుసుకోవాలని అనడంలో అర్థంలేదు.

(శ్రీ) బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—లచ్చన్నగారు అడిగిన వివరాలు చెప్పమనండి. నేను అక్కడ నుంచే వచ్చాను. కాబట్టి అది పూర్తిగా చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—నిరంజనరావుగారు చెప్పదలచుకునేది ఏమంటే-

What Mr. Gowthu Lachanna wanted to elicit from the Minister, the same information Mr. Niranjan Rao is also asking.

(శ్రీ) పి. గంగారెడ్డి :—గౌరవనీయ పర్శాపలింగంగారు ఏమని అడిగారంటే గ్రామంలో ఉండే ఒక సొసైటికి ఇచ్చినప్పుడు దానికి చెట్లు తక్కువ ఉంటే వేరే చెట్లు ఇచ్చి లేక డబ్బు ఎక్కువ ఉన్నప్పుడు దానికి రీజనబుల్ రెంటు ఎందుకు ఫిక్సు చేయలేదు అని. నేను వారితో ఏకీభవిస్తున్నాను. ఇక్కడ ఉన్న వనంలో నేను దీనిని తీసెయ్యకముందు రూల్సు ప్రకారం ఆ డిస్టెన్సులో చెట్లు ఎవైలబుల్‌గా ఉన్నాయా అని అడిగాను. వేరే చెట్లు ఈ సొసైటీకి ఇవ్వాలంటే వేరే సొసైటీస్ దెబ్బతింటాయి. కాబట్టి అవి పాత సొసైటీస్‌కే ఉండాలి. ఇందులో 3. లైసెన్సు కూడా ఉన్నాయి. కోర్టు ఒక ఆదేశం కూడా ఇచ్చింది 3. లైన్సు ఇవ్వవద్దని. కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని పాత సొసైటీస్ ఎందులో అయితే స్వయంగా చేపర్సు లాభం పొందుతున్నారో వారికి ఇచ్చిన చెట్లలో తీసుకొని వీరికి ఎక్కువ చెట్లు ఇచ్చే అవకాశం లేదు. కాబట్టి నేను దీంట్లో అవన్నీ జాగ్రత్తలు తీసుకొని చేశాను. నేను ఊహించాను రేపటి రోజున నా నియోజక వర్గంలో ఇట్లా అయింది అంటే నన్ను ప్రత్యేకంగా అడుగుతారు; అందుకని జాగ్రత్తలు తీసుకున్నాను. దీనిలో ఏమీ అవకతవకలు జరగలేదని మనవి చేస్తున్నాను. పోతే వాసు జాలిమ్ ఔర్ జలీల్ అన్నారు. దాని విషయం బాగా పైట మాట్లాడుకుంటాను, లేకపోతే తెల్లారిపోతుంది, గౌరవనీయులు పెద్దలు సుందరయ్యగారు, లచ్చన్నగారు యూనిఫారం రేటు ఉంచాలి అన్నారు. యూనిఫారం రేట్లకు చెట్టు ఇచ్చే కార్యక్రమం వచ్చే సంవత్సరం తప్పక అమలు
11-50 a.m. చేస్తాము. ఒకరికి 20 రూపాయలకు, ఇంకొకరికి 30 రూపాయలకు, వేరొకరికి 120 రూపాయలకు చెట్లు ఇచ్చే విషయము న్యాయము కాదు. దీని విషయం తప్పక వచ్చే సంవత్సరం ఆలోచిస్తాము. ఈ సంవత్సరం సైము లేక చేయలేదు. పోతే ఈ గ్రూపుల విషయంలో ప్రత్యేకంగా కొన్ని గ్రామాల పేర్లు చెప్పారు.

(శ్రీ) గౌతు లచ్చన్న ;—వచ్చే సంవత్సరం ఆలోచిస్తాము అంటే ఈసంవత్సరము ఆలోచన లేదు అన్నమాట.

(శ్రీ) పి. గంగారెడ్డి :—ఈ గ్రూపుల విషయంలో ప్రత్యేకంగా సంతోష్‌రెడ్డి గారు చెప్పారు. వారు ఆర్మూరుకు చెందినవారు. ఆ గ్రామాలు అన్నీ వారికే మంచిగా తెలుసు. అన్ని గ్రామాలు నాకు తెలియకపోవచ్చు. నా అత్తగారి గ్రామము నాకు మంచిగా తెలుసు. మా అత్తగారి గ్రామములో క్రిందటి సంవత్సరము కన్నా రూ. 25 వస్తే ఆతను వదిలేశారు అన్నారు, మరి ఎప్పుడు జరిగిందో, ఎందుకు వదిలివేశారో నాకు తెలియదుకాని ఎక్కువ వచ్చినప్పుడు వదిలేసేదే ప్రాక్టీసు. నేను పాతకాలం కంట్రాక్టరును. సాంప్రదాయంగా అదే ఆతను వారి మిత్రులకు ఏ విధంగా ఎట్లా ఇవ్వాలి అన్న సమస్య తెలుసుకుంటాను. మిత్రులకు కాని, బంధువులకుకాని సంబంధించిన డిసెయిల్సు నాదగ్గర లేవు. పోతే సాంప్రదాయం, రూల్సు తెలియక, ఫాక్ట్స్ తెలియక ఏదో నా భార్య వారికి అన్నది సాంప్రదాయంకాదు. ఎందుకంటే మా వారు ఏదో లాభం పొందాలంటే తక్కువ

తీసుకుంటే ఏదో నష్టము పెట్టి సెకండు సైము, థర్డ్ సైము, ఫోర్త్ సైము పెట్టి సగము ధరకు తీసుకొనేది చూసి పెంచి తీసుకున్నారు అన్నప్పుడు నాకు తెలియదు. చాంట్లో పొరపాటుచేసి ఇరెగ్యులర్‌గా, ఇల్లిగల్‌గా జరిగింది అంటే నా అత్తగారిది అయినా కాన్సిల్ చేస్తామని హామీ ఇస్తున్నాను. వేరే సుంకరి ఏమో మో అన్నారు, మాకు చాలచోట్ల ఎక్స్‌పీరియన్సు ఉంటుంది. మాకు కేసులు కూడా వున్నాయి. బోగస్ సొసైటీలుకూడా వున్నాయి. మెంబర్సు లేరు. కాని యివ్వకుండా వుంటే మెంబర్సు బాధపడతారు. ఇవ్వకుండా వుంటే వేరే వేరే ఫోరమ్స్‌లో పెరసనల్‌గా ఎటాక్ చేయడం జరుగుతుంది. కాబట్టి దీనిలో ఏదయినా మినిస్టరుగా లాభము జరిగింది అంటే, అలాగే చాటు పల్లిలో వారు స్నేహితులు అందులో ఉన్నా కాన్సిల్ చేస్తాను. బోగస్ సొసైటీలు విషయంలో కాన్సిల్ చేయమని, అది ఖచ్చితముగా చేయమని నిన్న విఠల్ రెడ్డి గారు చెప్పారు. లచ్చన్నగారు కూడ చెప్పారు. అటువంటి వారు ఎలాంటి వారయినా ఎలా చేయమని చెపుతున్నాను. అటువంటివి కొనసాగడానికి వీలులేదు.

వారు కాకినాడ, రాజమండ్రి, బందరులలో నేరాలు జరిగాయి సొసైటీకు ఇవ్వలేదు అన్నారు. మంత్రిగా అర్హత లేదు. మంత్రిగా యోగ్యత లేదు వారు రిజైన్ చేయాలి అన్నారు. నా అర్హతను, నా యోగ్యతను వారు ఆలోచించే అవసరం లేదు. నా ముఖ్యమంత్రి ఏ రోజున అయితే అర్హత లేదని అంటాడో.....

(శ్రీ గొతు లచ్చన్న :—అర్హతలకు .....

Sri P. Ganga Reddy:—I am not going to yield దాని విషయం వారు చెప్పనవసరం లేదు.

(శ్రీ గొతు లచ్చన్న :—అర్హతలకు, యోగ్యతలకు చర్యలు ఉన్నవి. నేను అన్న మాటకు మీరు వాఖ్యానము చేయండి తప్పులేదు.

Sri P. Ganga Reddy:—He has no right to suggest me. Whatever I am saying he must hear. Let it go on record, Sir. నాకు అర్హత ఉందో లేదో అన్నది ఇచ్చి చేయడానికి ముఖ్యమంత్రిగారు ఉన్నారు. వేరే వారు ఉన్నారు. నేను చేస్తున్నానా లేదా.....You need not advise me.

(శ్రీ గొతు లచ్చన్న :—సభకు కూడా ఉంది.

(శ్రీ పి. గంగారెడ్డి :—నేను ఆ డిపెయిల్సు లోకి పోను. కాకినాడ విషయంలో ఆరు, ఆరున్నరకు అర్ధరు ఇచ్చాను. నేను మంత్రి పదవి చేయాలని లేకుంటే ఆఫీసరులా అయిదు గంటలకే వెళ్లిపోదును. మీరు ఏప్పుడు వస్తే అప్పుడు, రాత్రి 11 గంటలకు, ప్రొద్దున 6 గంటలకు కూడా పని చేస్తున్నాను, మాకు అర్హత ఎట్లా ఉండదు. గౌరవనీయ సభ్యులు రాత్రి 11—30 గంటలకు చెపితే నేను పనిచేశాను.

(శ్రీ) గౌతు లచ్చన్న :—మీరు ఇచ్చిన ఆర్డరు మీద ఏమయింది అన్నది చెప్పండి.

(శ్రీ) పి. గంగారెడ్డి:— వేలము 12 వ తేదీకి ఉండెను. గౌరవనీయ సభ్యులు 11న వచ్చారు. 12నే పంపాను. ఏదయినా ఆటను అయిన తరువాత, ఎఫెక్టు తీసుకున్న తరువాత కోర్టు ఆర్డరు కూడా వర్తించదు. That is not fair. This is the telegram. అయితే దీనికి ఏమి చేయాలి, అక్కడ ఏమయినా తప్పు ఉందా, దానిని తరువాత ఎట్లా సవరించుకోవాలి అన్నది వేరే విషయము.

(శ్రీ) గౌతు లచ్చన్న :— పాయింటు ఆఫ్ ఆర్డరు సార్. వారు చెలిగ్రాము ఇవ్వడం, అంతకుముందు వేలంఅయినటువంటి పాయింటు చెపుతున్నారు. వేలమును వారము రోజులలోగా కమీషనరు గారు కన్‌ఫరమ్ చేస్తేనే వేలము కన్‌ఫరమ్ అవుతుంది. ఈ పొర్షిజను చట్టములో ఉండగా దానిని మేము కమీషనర్ ద్వారా ఆపుచేస్తామని చెప్పి అది అమలు కాకపోయినప్పుడు దానికి మంత్రిగారి సమాధానము ఏమిటి? హామీని భంగపుచ్చడం అవుతుందా అన్నది నా పాయింటు ఆఫ్ ఆర్డరు.

(శ్రీ) పి. గంగారెడ్డి :— టెలిగ్రాము పోయిన తరువాత అక్కడ లెక్క పెట్టలేదు మీ ఆర్డరు వర్తించలేదు అంటే కోర్టు కేసులలో కూడా ఆక్కడ పేట్ అకంప్లిష్ అయినాక వాటికి విలువ ఉండదు. ఎక్కడయినా అవకతవకలు గాని పొరపాటు గాని జరిగితే రూలు పరిధికారంగా కేన్సిల్ చేయవచ్చు. When the Act is accomplished and telegram is received afterwards that will not have its effect. కానినాడలో జరిగింది. రాజమండ్రి దాని గురించి నా దగ్గర ఇన్‌ఫర్ మేషను లేదు. దీని విషయం సొసైటీలకు ఇవ్వాలని కూడా డైరక్షను పంపాను. పోతే బంగరు విషయం అడిగారు. దానికి ప్రత్యేకంగా వేరే సమాధానం ఇస్తాను. కాని ఇప్పుడు అక్కడ విషయంలో ఏదయితే మీరు లేపారో అక్కడి వారు వేలం విషయంలో అడగడం లేదు. అక్కడ నిరాహార దీక్ష చేస్తున్న ఆయన లేబర్ కాదు. ఆయన లేబర్ కమ్యూనిటీకి చెందిన వారు కాదు. ఆయన ఆంధ్రా సైంటిఫిక్ ఫరమ్‌లో 18 సంవత్సరాల నుండి ఉద్యోగిగా ఉంటూ దీని విషయంలో నిరాహారదీక్ష చేస్తున్నారు. వారు ఆక్షను గురించి అడగలేదు. వారికి వసతులు, పిల్లల చదువు ఇంకా విషయాలు వేరే వేరే ఉన్నాయి. వాటి విషయంలో ఏమి చేయాలి అన్నది కలక్టరుని, డిపార్టుమెంటును అడిగాను. పూర్తిగా ఇన్‌ఫర్ మేషను లేనప్పుడు నేను ఖచ్చితముగా చెప్పే పొజిషన్‌లో లేను.

(శ్రీ) గౌతు లచ్చన్న :— మంత్రిగారు ఇప్పుడు చెప్పినటువంటి సమాధానములో ఉపవాసము చేస్తున్న వారు లేబర్ కాదని చెప్పారు. లేబర్ కాని వాడు ఎన్నియిళ్ళ వ్యాపారము చేస్తున్నారా లేదా? అది ఎలాగ చెప్పుతారండి. లేబర్ కాని వాడు చేస్తున్నాడు కాబట్టి నేను దానిని లెక్కలోకి తీసుకొనినా మంత్రిగారి ఉద్దేశ్యం? మీరు 14వ తేదీన డేట్ చెంచిన తరువాత

17వ తేదీన అక్కడ వేలమయిన మాట అబద్ధమా? అది నిజమా? శాసన సభలో ఇచ్చిన హామీకి ఉల్లంఘన అవుతుందా కాదా?

(శ్రీ పి. గంగారెడ్డి :— నేను ఈ విషయంలో డీటెయిల్స్ తెప్పించిన తరువాత చెపుతాను అన్నాను. ఇప్పుడు నాదగ్గర డిటెయిల్స్ లేవు.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— మంత్రిగారు ఇదాక మాట్లాడుతూ ఉన్నప్పుడు వారు చేసిన ఆరోపణ మీద నేను ఆక్షేపణ తెలియపరిచాను. వారిని విత్‌డ్రా చేసుకోమని కోరాను. రిపిట్ చేయనని వారు చెప్పారు. మర్యాదగా చెప్పారని అనుకున్నాను, ఫరవాలేదు. Let it go on record. I emphatically condemn the allegations levelled by the Minister against certain persons in the previous Ministry. రెండవది ఎంతకు మించి ఏదయినా ఎనర్జీ చేయాలి అంటే వివరాలు చెప్పమనండి. దానికి మేము కూడా తయారుగా ఉంటాము. ఇప్పుడు వారు బాగా మాట్లాడారు. అందులో అసలు తెలుగు రాదని ఎంత బాగా మాట్లాడుతున్నారు. అందులో ఈ శాఖ సారము పెరిగిన తరువాత బయటకు ఈ కవిత్వము వెళ్లి విరిసినట్లు కనపడుతోంది. అందుచేత ఇటుపైన ఈ శాఖ తాలూకు సుఖము కేవలం వారు మాత్రమే పొందకుండా అప్పుడప్పుడు ఈ సభకు కూడా కొంచెము కొంచెము సూపర్‌ఫిషియల్‌గా పంచితే బాగుంటుందని చెప్పి సలహా ఇస్తున్నాను.

(శ్రీ బి. నిరంజనరావు :—మంత్రిగారు చాలెంజు చేశారు. అంతకుముందు 12-00 noon
14 తారీఖున వారు యిక్కడ నుంచి టెలిగ్రాం పంపించారు. ఏవైతే సంఘాలు ఉన్నాయో వారికి యివ్వాలి, దానిమీద కృష్ణాజిల్లా కలెక్టరు వారి పి.ఏ ద్వారా హైదరాబాదు కాంటాక్టు చేశారు. అట్లా పాటలు అన్నీ ఆపాలనా అని. అందులో పాటలు ఆపాలని లేదు. ఎక్స్‌టెన్షన్ యిచ్చారు. అక్కడే ఉన్నది మిస్కీఫ్. కావాలని చేశారు. దాని మీద యిక్కడో ఎవరో డిప్యూటీ సెక్రటరీ చాలా దురుసుగా మీరు పాటలు పెట్టండి అని మళ్ళీ ఫోన్‌లో చెబితే ది ఆ పి.ఏ. పోయి కలెక్టరుకు చెబితే ఇది నేను నోటి మాటగా యాక్సెప్టు చేయను. టెలిగ్రామ్ యివ్వమని అంటే అక్కడ నుంచి టెలిగ్రామ్ యిచ్చారు. 16, 17 తారీఖున పాట పాడిన దానికి జనరల్ టెలిగ్రామ్ యిస్తే హైదరాబాద్‌లో డిప్యూటి సెక్రటరీ అందరు సొసైటీ ఆక్షన్ పెట్టండి అని టెలిగ్రామ్ యిచ్చారు. ప్రభుత్వం రెండు నాలుకలతో వ్యవహరిస్తున్నది. ఒక పక్కన టెలిగ్రామ్ యిచ్చారు: ఆ టెలిగ్రామ్ పరికారంగా పాటలు ఆపమా అంటే పాటలు ఆపవద్దు ఫలానా సొసైటీకి పాట పెట్టండి అనే టెలిగ్రామ్ కృష్ణాజిల్లా కలెక్టరు దగ్గర వున్నది. ఇప్పుడు వారు ఏదో చెప్పారు, సైంటిఫికు కంపెనీ వర్కర్ అన్నారు. గీత కార్మికుల సంఘానికి జాయింటు సెక్రటరీ అతను. సైంటిఫికు కంపెనీలో పని చేసే మాట వాస్తవం. గొడకులస్థుడు కాదు; కాపు కులస్థుడు. ఏవరైతే వేమీ? ఇక్కడ యిస్యూ నేను మంత్రిగారికి 12-వ తారీఖునే ఉత్తరం వ్రాశాను.

ఇల్లా ఉన్నది. వారు యిది కావాలి అంటున్నారు అని. ఇప్పుడు అక్కడ ఎవరైతే సారా పాడారో, టాడీకూడ వారే పాడారు. సారా బిజినెస్ కోసమని టాకవారికి కూడ లేకుండా చేయడం కోసం తొక్కిపెట్టడం కోసం ఈ మోస్తరుగా చేశారు. ఇప్పటికైనా కాన్సిల్ చేయిస్తారా? కాటగారికల్‌గా చెప్పాలి. మీ చెలిగాళ్లకు పోయిన తరువాత పాటలు పెట్టారు. కాబట్టి ఆక్షన్ యిల్లీగల్. That auction is illegal. Are you going to Cancel it or not?

(శ్రీ పి. గంగా రెడ్డి :—తమకు యాడ్ వున్నది ఛైర్మన్, యిక్కడ ఎప్పుడైతే ఈ చర్చ వచ్చినదో అప్పుడు గౌరవ సభ్యులు ఈ వేలాలన్నీ ఆపి వేయాలి; డేట్ అయ్యేవరకు వేలం పెట్టవద్దు అన్నారు. అయితే మేము డేట్ పొడిగించాము. కాని ఆక్షన్ పోస్ట్‌పోన్ చేయలేదని చెప్పాము. అది క్లారిఫికేషన్ యిచ్చాము. డిప్యూటి సెక్రటరీ గాని...

(చాలా మంది గౌరవ సభ్యులు లేచి నిలబడిరి)

Sri N. Narasimha Reddy :– What is the purpose of this...

Mr. Deputy Speaker :– I am sorry..I am giving an opportunity to all the members. There is no necessity for all of you to stand up This is not the way to elicit information from the Minister for all of you at a time, I am not going to allow like this.

(శ్రీ గౌతు లచ్చన్న :— ఈ ఆక్షన్ డేట్స్ పొడిగిస్తూ మంత్రిగారు స్టేట్‌మెంట్ చేసిన నాడు, దరిమిల్లా 828 ప్రకారం మోషన్ మూవ్ చేసిన వాళ్ళు ఆధ్యక్ష స్థానంలో ఉన్న తమరు ఎప్పుడైతే దరఖాస్తులు తెప్పించి పొడిగించారో ఆక్షన్ను ఆపడం జరుగుతుంది. మంత్రిగారు దానిని ఒప్పుకున్నారని మాకు క్లారిఫికేషన్ యిచ్చారు. వాళ్ళు ఖాళీ జ్ఞాపకం వున్నది తప్పు అయినప్పుడు దయచేసి చెప్ తికార్డర్ తీయించండి. ఆ నాడు తమరు చెప్పిన క్లారిఫికేషన్‌కు, ఈవాళ్టు మంత్రిగారు ఆక్ట్ ఆపలేదు. ఆక్షన్ నడవనివ్వమని చెప్పిన దానికి విరుద్ధంగా అవుతుంది. కాబట్టి ప్రివిలేజ్ ఆఫ్ ది హౌస్ ఎవరు భంగ పుచ్చినట్లు? మాకు మీరు ఫుల్ సలహా యిస్తారో దయచేసి సలహా యివ్వమని కోరుతున్నాము.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— మంత్రిగారు వాయిదా యివ్వలేదని చెప్పలేదు.

(శ్రీ గౌతు లచ్చన్న :— నేను ఆక్షన్ పొడిగించమని చెప్పలేదు.

Mr. Deputy Speaker :– He said he would further verify and report.

(శ్రీ గౌతు లచ్చన్న :— ఫర్‌దర్ వెరిఫై అయితే కాలం పోతుంది. ఆక్షన్ జరిగిన 7 రోజులలో దానిని కన్‌ఫర్మ్ చేయడం, కాన్సిల్ చేయడం

అవకాశాలు చట్ట రీత్యా గవర్నమెంట్‌కు ఇన్నది. 7 రోజులలో తేలాలి అంటే మీకు ఏమి అనుమానం అక్కర లేదు ఆక్షన్ పోడిగించబడతాయని కమరు చెలవిచ్చారు.

మిష్టర్ డిప్యూటి స్పీకర్:— మంత్రిగారు యిచ్చారు. It interpreted it.

శ్రీ గౌతు లచ్చన్న:— మీరు యింటర్ ప్రిట్ చేశారు. ఈ రోజు చెప్పినది ఆ రోజు చెప్పిన దానికి వ్యతిరేకం కాదా? ఇది వాగ్దాన భంగం అవుతుందా కాదా? మేము ప్రివిలేజ్ క్రింద షోపాజ్ పెట్టకోవలసిన అవసరం వున్నదా లేదా?

Mr. Deputy Speaker.- How can I say that..I am sorry I canot ask you to move that..It is at your liberty to do anything. I do not have to say anything about that ..He has taken the permission of the Chair and he has not announced that auction was to be postponed. Whereas the question is for further seeking to clarify..

Sri P. Ganga Reddy :- Sir, I never said that actions are postpond from 14th the auctions were not postponed and I said I cannot postpone the auction

Mr. Deputy Speaker:- You have extended the date upto 20th.

శ్రీ గౌతు లచ్చన్న:—అది దగా కాదా? మోసం కాదా? Sir, will it not amount to deliberate deceit..

Mr. Deputy Speaker :—You have extended the date upto 20th.

శ్రీ గౌతు లచ్చన్న:—ఆక్షన్ డేట్ ఎక్స్‌టెండ్ చేయ పోతే డేట్ ఎక్స్‌టెండ్ చేస్తామనడం మోసం కాదా?

శ్రీ వి. సుందరయ్య:—ఈ శాసనసభ వేదికలో యిది చాలా సీరియస్ సమస్య. ఈ శాసనసభలో 14వ తారీఖు నుంచి 20వ తారీఖు దాకా అప్లికేషన్స్ పాయిదా వేస్తూ ఉన్నప్పుడు దాని అర్థం మీరు చేసుకోవాల్సి; మేము చేసుకోవాల్సి; ముఖ్యమంత్రిగారు చేసుకోవాల్సి—అందరము అర్థం చేసుకొన్నది ఏమంటే అరకిలోలకు తిరిగి పోయిన ఆక్షన్ ఏమి చేయాలనేది వదిలి పెట్టండి. అంతకు ముందు జరిగిన ఆక్షన్స్ కూడ కాన్సిల్ కాకపోవచ్చని డిస్‌క్రిమినేషన్ అబ్జర్వేషన్ ను. క్రొత్త అప్లికేషన్స్ 20వ తారీఖున తీసుకొన్న తరువాత ఆక్షన్ జరుగుతుందని ఎవరికి తోచినా కూడ అర్థం అవుతుంది. అదే కాకుండా మీరు అడుగుతున్నారు కాబట్టి ఆక్షన్స్ 20వ తారీఖు దాకా చేస్తామని వాగ్దానం చేస్తున్నాము తరువాత మీరు కలెక్టరుకు శాసనసభలో చేసిన వాగ్దానం లక్ష్యం చేయకుండా మీ ఇష్టం వచ్చినట్లు ఆక్షన్స్ కారీ ఆన్ చేయండి అని ఆర్డర్స్ యిచ్చారు అంటే చాలా సీరియస్. యిర్రిగేషన్ వెల్స్ స్టేట్ మెంట్, యిర్రిగేషన్ పంపు సెట్స్ విషయంలో తన మాటను చెప్పుకోవచ్చును. ఈ సమస్యను బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో చర్చించాము. ముఖ్యమంత్రిగారు యిక్కడ లేరు. ఆ నాడు ముఖ్యమంత్రిగారు ఉన్నారు. ఆయన

మాకు యిచ్చిన హామీ ఏమిటంటే—అ మంత్రిగారిని కూడ చూచి శాసనసభలో చేసిన సమయము నుంచి వెంటనే ఆర్డర్స్ పంపించి ఉండాల్సింది. పంపించి ఉంటారని అనుకొన్నాము. పంపించకుండా ఆక్షన్స్ జరిగి ఉన్నట్లయితే యిమీడియేట్‌గా ఆర్డర్స్ కలెక్టరుకు యిస్యు చేసి, ఈ ఆక్షన్స్ కన్‌ఫరమ్ చేయవద్దు. తిరిగి ప్రొసీజర్ చూస్తాము అని ముఖ్యమంత్రిగారు బిజినెస్ అడ్వయిజరి కమిటిలో మన అందరి ముందు వాగ్దానము చేశారు.

Mr. Deputy Speaker :—It is the Finance Minister who said. It is not the Chief Minister who said, if I am correct.

శ్రీ పి. సుందరయ్య :—ముఖ్యమంత్రి గారు చెప్పారు, ఆక్షన్స్ అయిపోయినా.

శ్రీ జి. రాజారామ్ :—ఆక్షన్ అయినప్పటికి కూడ 7 రోజులలో కన్‌ఫరమ్ కావాలి అని రూల్ ప్రొజిషన్ చెప్పాను.

శ్రీ పి. సుందరయ్య :— మీరు చెప్పారు. నా రిమెంబరెన్స్ ఏమంటే ముఖ్యమంత్రిగారు చెప్పినది ఏమంటే ఆ విషయంలో వెంటనే కలెక్టర్సుకు చెప్పి do not conform anything that has been carried on the auctions. Don't confirm it, when it has come in the Assembly and after the announcement in the Assembly... అని కలెక్టర్స్ అందరికి కబురు చేయమని అన్నారు. ఏ కారణం చేతనో ఫెయిల్ అయ్యారు. మెంబర్స్ తీసుకొని వచ్చారు. నేను వ్యక్తిగతంగా రిప్రజంట్ చేశాను ఇట్లా మరల టెలిగ్రామ్స్ వస్తున్నాయి. మీరు చేసినది న్యాయం కాదు, ముఖ్యమంత్రిగారు యిచ్చిన హామీకి. కాన్సిల్ చేసి పంపించమంటే ఈ రోజు యిచ్చిన సమాధానం నాకు వ్యక్తిగతంగా కూడ యిచ్చారు. ఆక్షన్స్ జరుగుతూనే ఉండాలి. మా ఆర్డరు చేరిన తరువాత ఆక్షన్ చేస్తే దాని మీద చర్య తీసుకుంటాము అన్నారు. ఒక రకంగా చూస్తే బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రింద వస్తున్నారు. అది సరైనది కాదు. శాసనసభలో చేయను అంటే చేయను అని చెప్పండి. చెప్పిన తరువాత దానిని ఆనర్ చేయడమనేది మీకు పరిభుశ్వానికి, మన శాసనసభకు మర్యాద అని చెపితే అది కాలేదు. 8219 క్రింద మోషన్ యిస్తే—నేనులేను, పత్రికలలో వచ్చినది నేను గ్యారంటి చెప్పలేను, తప్పకుండా యిటువంటి ఆక్షన్స్ కాన్సిల్ చేస్తాను, ఫోన్ చేస్తాను అని పత్రికలలో చదివాను. అది సరిగా ఉన్నదో లేదో ? ఏమైన సరే మరల యిప్పటికి వచ్చే ఆక్షన్స్ ఆపు చేయవలసినది లేదు అంటే ...

Mr. Deputy Speaker :— Too technicality in the matter... Statement made on that day was giving extension to the postponement to the Society that naturally.

శ్రీ పి. సుందరయ్య :— ఇన్‌ఫరెన్స్ కాదు. ముఖ్యమంత్రి బిజినెస్ అడ్వయిజరి కమిటిలో యిన్ని చెప్పిన తరువాత దాని వర్‌ప్ ఏమిటి? కోర్టు అప్లికేషన్స్ విషయంలో అర్థం ఏమిటి? ఆక్షన్స్ జరిగిపోనివ్వండి. మేము

కొత్త అప్లికేషన్స్ పెట్టి చేస్తాము అంటే ప్రైమ్ ఎక్స్టెడ్ చేయడంలో అర్థం ఏమి ఉంటుంది? ఇప్పటికైనా మంత్రిగారు వారి పవర్స్ ఉపయోగించి, 24వ తారీఖులో ఉన్నాము. అన్నిటినీ కాన్సిల్ చేసి కొత్త ఆక్షన్స్ పెట్టాలి. లేకపోతే మీకు మెజారిటి ఉన్నది కాబట్టి మేము అభ్యంతం చేయము, మా యిష్టం వచ్చినది చేసుకుంటాము అంటే దానికి ఏమి చేయాల్సి ఉన్నదో ఆలోచించుకుంటాము.

Mr. Deputy Speaker:— Let us not go into that..I am sorry I think there is one suggestion. As far as this point is concerned, about the postponement, as well as the auctions conducted or held, let us all discuss in my chambers after half an hour or so. only pertaining to that point is concerned. We can sit and clear the misunderstandings. What is wrong in that Mr. Niranjanrao garu we can still discuss This is a point always coming up.. During that time he will be able to get some more information on that issue also. Because it is announced on the floor of the House and particularly when I am involved here, I would like to discuss in the chambers about this matter.

(శ్రీ గొతులచ్చన్న :— అధ్యక్షా, ఇప్పుడు గౌరవసభ్యులు లేవ దీసిన ఇంపార్టెంట్ పార్టిక్లెమ్ అప్లికేషన్స్‌కు ప్రైము యిచ్చాము, ఆక్షన్స్ పోస్టుపోన్ చెయ్యలేము అని చెప్పడం పరస్పర విరుద్ధం. ఇది నోటితో చెప్పి చేత లేదనిపించే చర్య. అందుకని, దీనికి సరియైన సమాధానం మంత్రిగారిచేత మీరు యిప్పించ లేనప్పుడు As a protest we will go out. **12-10 p.m.**

Mr. Deputy Speaker:—I am sorry for that you know my limitations, I cannot compel a Minister to reply in a particular sense You are always at liberty to go out and any way it if personal request.

(శ్రీ గొతులచ్చన్న :—వారు యిస్తారో, లేదో తెలుసుకోండి. వారు యివ్వలేనప్పుడు మేము మాత్రం వాకౌట్ చెయ్యకతప్పదు. (ఇంటరప్షన్) వారిప్పుడు పరస్పర విరుద్ధంగా చేసిన దానిపై స్పష్టమైన వివరణ చేస్తారా?

(శ్రీ కె, గోవిందరావు :—నేను మనవిజేసేది ఇప్పుడు మంత్రిగారు చెప్పిన దానినిబట్టి వారు యిచ్చిన ఆర్డర్సుకు ఏమాత్రం ఎఫెక్ట్ లేకుండా ఆక్షన్స్ జరిపించడమనేది ఏమీ న్యాయం కాదని స్పష్టంగా కనబడుతున్నది. దయచేసి వారిగి వున్న పవర్స్ ఇవోక్ జేసి, జరిగిన ఆక్షన్స్ అన్నింటినీ కాన్సిల్ చేసి, మళ్ళీ ప్రైమ్ యిచ్చి తిరిగి జరిపించాలని కోరుతున్నాను.

(శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, మిగిలిన ప్రతిపక్షాలన్నీ కూడా యీ మీటింగు అవంగానే మీ చాంబర్సులో కూర్చోవడానికి అంగీకరిస్తే ఎందుకంటే, అందరి తరపున మాట్లాడే హక్కు నాకు లేదు. అంగీకరించి మాట్లాడితే, మంత్రిగారు మీ ముందుకువచ్చి దీనిని కాన్సిల్ చేస్తాం అని చెప్పడంతప్ప ఇంకొక

మార్గం వుంటే నమ్మకం నాకు లేదు. అదిగాని లేకపోతే, మేము బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ హౌస్‌లో....

Mr. Deputy Speaker:—Why do you go to that..That course is there for always open to

(శ్రీ ఏం. ఓంకార్ :—అధ్యక్షా, టేబుల్ పై అనాడు పెట్టిన ఆర్డరులో The last date originally fixed for receipt of applications for allotment of taddy-shops to TCS., and under TFT was 12-8-1978. It was extended upto 24th August for receipt of applications and 18 th September for completion of all formalities. Receipt of applications, last date was extended upto 24th August and 18th September for completion of formalities. Since quite a number of representations are still being received for allotment they decided to extend last date for receipt upto 20-9-78 and the selection of allotment and other formalities to be completed by 25-9-98. This will still apply to shops not auctioned so far....So, after 14th no auctions took place....If there were, they will be deemed to have been null and viod....

(శ్రీ గౌతు లచ్చన్న :—ఇక్కడ లేదంటారు, అక్కడ లేదంటారు, ఏమిటిది?

Mr. Deputy Speaker:—No please.....that is why... if all of you agree... but I cannot compel you to come to my chambers to have discussions.....

Sri V. Shobhanadreswara Rao:—Sir, he is deliberately trying to mislead the House.....

(Interruptions)

Sri P. Ganga Reddy:—I will like to come to your chambers and discuss with you Sir....

(శ్రీ గౌతు లచ్చన్న :—అదర్ బిజ్‌నెస్ లేదని కాదు. ఇది క్లియర్ కట్ ఇస్యూ. ఏదయినా సందిగ్ధం వుంటేగదా మీరు మాతో చర్చించి మా సందిగ్ధం తీర్చడానికి. 'ఇప్పుడు ఇటువంటివి ఏవి జరిగాయో అవి రద్దు చేయ్యడానికి మేము మీతో చర్చించడానికి అభ్యంతరం లేదు' అని అంటే మేము ఒప్పుకుంటాము. ఆ మాట వారు అనాలిగాదా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—అదే గదా అన్నారు

(శ్రీ గౌతు లచ్చన్న :—మీరు అన్నారు అంటారు. వారు అనలేదు అంటారు. వారు క్లారిఫై చెయ్యాలి. క్రిందటి మారు యిలాగే జరిగింది. (చెక్కుమంది ప్రతి పక్ష సభ్యులుతమ స్థానాలలో నిలబడి మాట్లాడా సాగారు)

(శ్రీ పి సుందరయ్య :—మీరు ఒక అర్ధగంటసేపు హౌస్‌ను ఎడ్జర్న్ చేసి, ఛాంబర్సులో కూర్చుని దీనిపై చర్చిస్తే మంచిది. ,That is the way out of crisis.....that will be always the right of the House; other-wise you cannot conduct the House .... Why do you make the Minister to make a promise and go against it. You could have said bluntly. I would not have done it. Once you do it, you think you can conduct the House ....

అధ్యక్షా, ప్రతిపక్షాలు యీ విధంగా గట్టిగా కూర్చున్నప్పుడు మీరు చేయగలిగినది-ఛాంబర్సులో కలుసుకోవడానికి ఆయన ఒప్పుకుంటే—మీరు పిలిస్తే మేము రాకుండా వుండే సమస్య లేదు-అందుచేత పదిహేను నిమిషాలసేపు మీరు హౌస్‌ను ఎడ్జర్న్ చేసి, ఛాంబర్సులో కూర్చుని, మంత్రిగారు ఏమి స్టేట్‌మెంట్ యిస్తారో, మీరేమి చేస్తారో, మేమేమి చేయ్యాలో ఆలోచించుకుంటే మంచిది. లేకపోతే-యిలా జరిగితే, సభ జరుగుతుందనే నమ్మకం మాకు లేదు.

(శ్రీ పి. గంగారెడ్డి :—అయ్యా. ఇది మంచి సాంప్రదాయం కాదు.

(చెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు)

మీరు ఎప్పుడయితే అన్నారో ఛాంబరులోకి వచ్చి మాట్లాడండి, అని- నేను వస్తాను, మీరు చెప్పిన ఆదేశాలు పాటించి మాట్లాడదాం అని నేను ఒప్పుకున్నాను. ఇది వాకౌట్ చేస్తే అయ్యే సమస్య కాదు. హౌస్‌ను ఎడ్జర్న్ చేసే సాంప్రదాయం మంచిది కాదు. ఇట్ విల్ బి ఎ బాడ్ ప్రిసిడెంట్. మీరు పిలిచినప్పుడు నేను రానంటేగదా.

Mr. Deputy Speaker:—The Minister has agreed.....For having agreed, we have to appreciate and discuss about it ....

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—హౌస్‌ను మిస్ లీడ్ చేసినందుకు, యిచ్చిన ఆర్డరు-దాని ఐర్పస్‌ను డిఫీట్ చేసినందుకు ఆయనపై తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

Mr. Deputy. Speaker:—We will all discuss in the Chambers. I am sorry it does not warrant me to adjourn the House, I am sorry.. don't create such conventions now..and no question of post-ponements There is no question of postponing and to-day itself it will be dealt with ie., before we take up the cut motions we will have discussions, and decide about it and immediately after that the other Ministers are there to reply. During that time we can sit and finalise and take up the cut motions....

(శ్రీ గాదె అచ్చన్న:—మిగతా మినిస్టర్సు రిప్లయ్ కూడా మేము వినాలి. ఇది వాకౌట్ చేయండి, నెక్స్ట్ సబ్జెక్టుకు వెళ్ళండి.

Mr. Deputy. Speaker:—I am sorry .I have all the respect and whatever Shri P. Sundaraiah garu said..

(శ్రీ పి. సుందరయ్య :—ప్రతిపక్షాలు సభను జరగనివ్వకుండా చేస్తే అప్పుడు ఎడ్జర్న్ చేస్తారన్నమాట;

Mr. Deputy Speaker:—I am sorry..but as such, I don't think and feel it is proper for me to adjourn the House on my behalf, when you have agreed to have discussion with him in the chamber.

(శ్రీ ఇ సుబ్బారావు :—14వ తేదీ నుంచి పాడిన పాటలను కాన్సిల్ చేస్తామని వారిచేత చెప్పించండి.

(శ్రీ పి. వెంకట్ రెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు సుందరయ్యగారు చెప్పినట్లుగా సాంప్రదాయాలనేవి మనం సృష్టించుకోవలసి వస్తుంది అప్పుడప్పుడు. ఇదివరకు యిలాంటి సాంప్రదాయం లేకపోవచ్చుగాని, ఇలాంటి పరిస్థితి కూడా యిదివరకు రాలేదు కాబట్టి, యీ పొద్దు నుంచి మంత్రిగారు బయటపడడానికి, వారు చెప్పిన దానిని ఒప్పుకోమని కోరుతున్నాను.

(శ్రీ ఎస్. అబ్బారు దాసు : — ఏజెన్సీ ఏరియాలలో అరక్ షాప్స్ ఇండివిడ్యుయల్ సొసైటీలకు ఇవ్వడం వల్ల చాలా మంది కైర్బలు లాభము పొందారు.

12-20 p.m. (శ్రీ ఎన్. నరసింహారెడ్డి:— మాకు న్యాయం జరగడం లేదు, అధ్యక్షా, ఈ సమస్య పరిష్కారం చేయక మునుపే మరొక విషయానికి వెడుతున్నారు. మేము ఇక్కడ కూర్చోడం దేనికి?

(శ్రీ ఎం. ఓంకార్ :— ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్— ఈ స్టేట్ మెంటు 14వ తారీఖున చేసినప్పుడు ఇవ్వబడిన హామీకి భిన్నంగా ఉంది. ఇంటర్ ప్రిటేషనుకు, స్పిరిట్‌కు కూడా భిన్నంగా ఉందని స్పష్టంగా సభ దృష్టికి వచ్చింది. ఈ పాయింటును డిసైడ్ చేసే విషయంలో భిన్నాభిప్రాయాల దృష్ట్యా సభను ఏ 20 నిముషాలో అడ్జర్న్ చేసి.....

Mr. Deputy Speaker:— Suppose even there it is not solved.

(శ్రీ ఎమ్. ఓంకార్ :— ఆయన ఎగిరి కాకపోతే ఏమి అవుతుంది వేరే విషయం. సాధ్యమైనంత వరకు యిక్కడికి పోవాలి కదా .

Mr. Deputy Speaker:— Even there, suppose the Minister does not agree....what has to be done? Either the Minister should make a clear categorical statement or atleast clarify the statement made earlier.....or you have to go by some other motion..the House can decide.

(శ్రీ ఎం. ఓంకార్ :—స్పీకరుగారు మొన్న ఎట్లా చేశారు.

Mr. Deputy Speaker:— Only two things are before me..I cannot just adjourn the House, because you want to..elicit some information from the Minister....That is why I said "let us meet all Including the Leader of Opposition and then discuss",..

Sri M. Omkar:— Sir, you are forcing us to corner.

Mr. Deputy Speaker :—No, I don't think so...

శ్రీ గౌతు లచ్చన్న :— నాది ఒక మనవి. గౌరవ సభ్యులు సుందరయ్య గారు కాని, ఓంకార్ గారు కాని, మేము కాని సభ ఏదో ఒక సమస్యపై అర్జర్న్ కావాలని అనుకోడం లేదు. మేము అనేది ఏమిటంటే—బడ్జెటు డిమాండు మీద వచ్చినటువంటి ఇంపార్టెంటు లీగల్ ప్రాబ్లంను సాల్వ్‌చేసి మరొక సబ్జెక్టును తీసుకోవడం న్యాయం కాని దీనిని పక్కకు పెట్టి మరొక పాయంటుకు వెళ్ళడం మంచిది కాదనే ఉద్దేశమే తప్ప మరేమీ కాదు. చర్చలో వచ్చిన లీగల్ పాయింటును క్లారిఫై చేసి పోస్టిపోన్ కావచ్చును. మీ ఛాంబరులోనైనా చేయవచ్చును. ఇక్కడైనా చేయవచ్చును. అంతే కాని దీనిని వాయిదా వేసి మరొక పాయంటు తీసుకోవడం న్యాయం కాదు. ఇది తేలిన తరువాతనే మరొక పాయంటుకు వెళ్ళాలని నా మనవి.

Mr. Deputy Speaker :— That is what I wanted... I said... even before taking the cut motions....

శ్రీ గౌతు లచ్చన్న:— ఇది తేలిన తరువాతనే మరొక సబ్జెక్టుకు కాని మంత్రి పరిసంగానికి కాని వెళ్ళాలని మా ఉద్దేశం.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— ఛాంబరులో మాట్లాడితే సమస్య పరిష్కారం కాదు. హౌస్ ముందు వచ్చింది. హౌస్‌లోనే పరిష్కారం కావాలి.

శ్రీ ఎమ్. ఓంకార్ :— రూలు 329 క్రింద మోషను వచ్చినప్పుడు రేపల్లె తాలూకా వక్కలపాలెం, మరొక చోట మీ ఆర్డరు పోయిన తరువాత ఆక్షను పెట్టారని అన్నాను. అట్లా జరిగితే అక్రమం, దానిని సరిచేస్తాను అని మంత్రి గారు వాగ్దానం చేసారు.

Mr. Deputy Speaker :— Just now he has said that he is going to rectify that whetever is there and done by either the Collector or ..He has already said it now.....

Sri P. Ganga Reddy :— Sir, for that I am willing to discuss అని చెప్పాను. ఐనా మేము వాకౌట్ చేస్తామంటే అది వేరు విషయం.

శ్రీ గౌతు లచ్చన్న :— వాకౌట్ పర్నేల్ లేదు. గౌరవనీయులైన మంత్రిగారి సలహా ప్రకారం వాకౌట్ విరమించుకుంటున్నాము.

శ్రీ పి. వెంకటాద్రి (నూజివీడు) :— చాల సేపుగా ఇది జరుగుతున్నది. నిజం ఏమిటో కాగితం మీదనే ఉంది. దానిని గురించి అభ్యంతరం లేదు. తరువాత మరొక సంఘటన జరిగింది. దానిని గురించి నిజం తెలుసు. దీనినంతనూ చర్చించడానికి మంత్రిగారు ఒప్పుకున్నారు. ఆయన వెనక్కు వెళ్ళడం లేదు. చర్చించిన దరిమెలా ఏమి చేయాలనేది పెద్దలు నిర్ణయానికి రాలేకపోతే అప్పుడు హౌస్‌లో మరల మూవ్ చేయడానికి అవకాశం ఉంది. మంత్రిగారు సమాధానం చెప్పవలసి

ఉంటుంది. హౌస్‌లో కాకుండా బైట కూర్చుని ఎడ్మినిస్ట్రేటివ్‌గా జరిగింది చర్చించడానికి ఒప్పుకున్నారు. అందులో రిజర్వేషన్లు లేవు. మాట్లాడవచ్చు అనుకూలంగా లేకపోతే ఎదో రూపంలో మరల ఇక్కడ తీసుకురావచ్చు. ఎడ్జర్న్ చేయకూడదని కాదు. పెద్దలు బైట మాట్లాడుతూండగా ఇక్కడ హౌస్‌లో మిగతా విషయాలు కంటిన్యూ చేయవచ్చును. దీనిని ఇంకా ప్రొలాంగ్ చేయడం కాదు.

శ్రీ పూల సుబ్బయ్య:—దటీజ్ ఎ గుడ్ సజెషన్. ఇప్పుడు ఆటు వైపు, ఇటువైపు చెంపర్స్ కూల్ కావాలి. ఛాంబరులో మాట్లాడితే సరిపోతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— చెంపర్స్ కూల్ కావడమనే సమస్య లేదు.

శ్రీ పూల సుబ్బయ్య:—కాంప్రమైజ్ వల్ల చెంపర్సు కూల్ అవుతాయి. ఇట్లాగే ఉంటే పరిష్కార మార్గం ఎట్లా? ఇక్కడ సమాధానం చెప్పడమో, మీ ఛాంబరులో పరిష్కారం కావడమో తప్ప లేకపోతే హౌస్ బిజినెస్ నడవదు.

Mr. Deputy. Speaker:- They want a categorical statement of the Minister..

Sri P. Ganga Reddy:— Sir, this type of pronouncement (of Sri Poola Subbaiah) is not proper..

12-30 p. m. శ్రీ సి. హెచ్. ప్రతాపలింగం:— స్టేటుమెంటు 14వ తేదీనాడు టేబుల్ పైన పెట్టారు. గౌరవ సభ్యులందరూ చెప్పారు. తమరి సమక్షములోనే జరిగిన విషయాలు. తమరే కాదు. ఒకరిద్దరు మంత్రుల ముందు జరిగిన విషయాలు. ఈ విషయములో మంత్రిగారు ఎందుకు వెనుకంజ వేస్తున్నారు, ఆనాడు పొరపాటు వడకపోతే సెక్రటరీని పిలిచారు, పోస్ట్‌పోన్‌మెంట్ కోరకు చెప్పారు, దీని కొరకు చెబుతున్నారని వార్త అందించారు. పీరే ఈ విధంగా పట్టుపడితే ఇదివరకు కూడ మునిసిపల్ ఏరియాస్‌లో యివ్వాలని హౌస్‌లో చెప్పిన తరువాత యిచ్చిన ఇన్ఫర్మేషన్ అడుగుతున్నాను. మునిసిపల్ ఏరియాస్ గురించి హౌస్‌లో చెప్పిన దానికి భిన్నముగా స్టే యిచ్చారు. హౌస్‌ని మిస్‌లీడ్ చేశారు. 14వ తేదీ నుంచి ఆక్షన్సు జరుగుతున్నాయని మనవి చేశాము, జరిగివు, జరిగినా కాన్సిల్ చేస్తామని మంత్రిగారు అన్నారు. ఎంతవరకు అమలుచేస్తారో అది తమరి ముందు జరిగిన విషయము అని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు:—మన సభ సైము వృధా కాకుండా వుండేనిమిత్తం హౌస్ అడ్జర్న్ కాకూడదని లేదు. అడ్జర్న్ చేయవచ్చును, అందుచేత 15 నిమిషాలు కూర్చొని మనము మాట్లాడుకొనడము మంచిది.

శ్రీ పి. గంగారెడ్డి:— అడ్జర్న్ చేసే అవకాశము ఏమి వుంది? సుధాకర రావుగారు మాట్లాడుతూ వుంటారు. కట్ మోషన్స్ తీసుకుంటారు.

(లేదు, లేదు, కేకలు)

అంతలోపల మీ ఛాంబర్‌లో కూర్చొని మాట్లాడుదాము. సెక్రటరీని పిలిపించాను. మాట్లాడుకొందాము. వారు అల్లరి ఎందుకు చేస్తున్నారో నాకు అర్థము కావడం లేదు. మాట్లాడి నిజాయితీగా ఒప్పుకోకుంటే వారు యాజిటేట్ కావాలి. కాని ఈ హౌస్‌ని నడవనివ్వము అనడము న్యాయముకాదు.

Mr. Deputy Speaker:— That is not the question.

Sri P. Ganga Reddy;— You have directed that it can be discussed in your Chambers. Meanwhile Mr. Sudhakar Rao will reply and things like that will go on. But I won't agree for the adjournment-

(శ్రీ ఎ. వాసుదేవరావు (కోదాడ) :—ఇస్యూ చాల చిన్నది. చాలసేపు నుంచి సభా కార్యక్రమము అగిపోయిన పరిస్థితిలో వుంది. 14వ తేదీని వారు స్టేటుమెంటు టేబుల్ మీద పెట్టిన తరువాత అందులోని అంశాలు స్పష్టముగా వున్న తరువాత వారు మమ్ములను ఎందుకు కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు? వారు ఎందుకు కన్‌ఫ్యూజ్ అవుతున్నారో అర్థము కావడంలేదు. కేటగారికల్‌గా ఒక ముక్క చెబితే చాలు. 14వ తేదీన టేబుల్ మీద పెట్టిన స్టేటుమెంటులో ఏదైతే వాళ్ళు యిచ్చారో దానికి భిన్నముగా ఎక్కడైతే ఆఫర్స్ జరిగాయో వాటన్నింటిని గవర్నమెంటుకువున్న ఇన్ హెరెంట్ పవరును ఉపయోగించుకొని కాన్సిల్ చేసి న్యాయము చేస్తాను అని మంత్రిగారు చెబితే ఏమి పోయింది? దానికి వారికి అభ్యంతరము ఏమి వుంది? వారు కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. మమ్ములనందరిని కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు.

(శ్రీ సిహెచ్. శ్యామలరావు :— (చీపురుపల్లి) :— తమరు యిచ్చిన సూచన మేరకు ఛాంబర్‌లో డిస్కస్ చేయడానికి మంత్రిగారు అంగీకరించారు. ఆ డిస్కషన్ అనేది ప్రతిపక్ష నాయకులతో తప్ప మాతో కాదు.ప్రతిపక్ష నాయకుల మీద ప్రతిపక్ష సభ్యులకు గౌరవము లేకపోతే ఎట్లా? మంత్రిగారు వారి నాయకులతో చర్చిస్తాము అన్నారు. తరువాత సూచన యిస్తాము అన్నారు. ప్రతిపక్ష సభ్యులకు వారి నాయకులపట్ల గౌరవము లేకపోతే ఎట్లా? వారి నాయకులతో డిస్కస్ చేసి, అనౌన్స్ చేసిన తరువాత గౌరవ సభ్యులు వారి అభిప్రాయాలను చెప్పవచ్చు. వారి నాయకుల యెడ గౌరవం లేకపోతే ఎట్లా? ఈ విషయం తమరు ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎ. వాసుదేవరావు :—ప్రతిపక్ష నాయకులు పరిత్యాగము పరికటించిన పాలసీ స్టేటుమెంటు అమలు జరుగుతుందనే విశ్వాసాన్ని వారు కోల్పోయిన తరువాత అందరు సభ్యులు వున్న ఈ సభలోనే ఈ సమాచారము తెలియాలి అంటున్నారు తప్ప ప్రతిపక్ష నాయకులపట్ల వారి పార్టీ సభ్యులకు గౌరవము, నమ్మకము పోయింది అని చేసిన వ్యాఖ్యానము సరియైనది కాదు.

Mr. Deputy Speaker :— I want the Government to take note of it. No question of adjourning the House. I do not want it. But

anyway Government should be very clear and categorical on this point. If you (Minister) have anything to offer here to us, I will be very glad about it. Will you accept ? We will see as to in what shape they want it. But as it is, Government is at liberty to announce a particular point or reiterate the particular point. I will be very happy if you can make a statement here and now.

(శ్రీ) పి. గంగారెడ్డి:— ఆరోజున క్లియర్ గా చెప్పాను, 24వ తేదీ తరువాత డేట్ పొడిగించము అని చెప్పాను. పొడిగించాలి అని అంటే తరువాత అయితే ముట్టదు కాబట్టి డేట్ పెట్టాము. I have not mixed up the matters. కాని ఆ రోజున నేను అన్నాను. ఏదైనా అవకతవకలు జరిగితే, అన్యాయము జరిగి వుంటే సరిదిద్దుతాను అన్నాను. ఇవాళ కూడ అన్నాను. దానిలో ఏమి పొరపాటు వుంది ? ఆఫీసు యిచ్చిన వారికి, సొసైటీలకు యిచ్చిన వారు మావారే. సొసైటీ మాట. వారు కంట్రాక్టర్సు. వారి తలకొట్టి యివ్వాలని కాదు. ఎక్కడైనా అవకతవకలు, అన్యాయము జరిగి వుంటే, ఎలిజిబుల్ ఎవరైనా వుంటే తప్పకుండా ఆలోచిస్తాము. కేటగారికల్ గా ఏమి వుంది ? ఆఫీసు జరిగివుంటే రద్దు చేస్తాను అని చెప్పలేదు. సెక్రటరీని సంప్రతించి ఎక్కడయినా జరిగి వుంటే తప్పకుండా సవరించుకొంటాము.

Sri Jaipal Reddy:— What is the value of this paper ?

Mr. Deputy Speaker:— I am sorry, I can't allow the members to act anything they like, But now, I cannot waste much time also on a particular point.

Sri G. Latchanna:— This is a very important point. We are sorry,

(At this stage Sri V. Rangarao, Janatha Member was trying to set fire to the paper)

Mr, Deputy Speaker,— Mr. Rangarao we cannot allow such things to happen in the House.

(శ్రీ) గౌతు లచ్చన్న:— స్పీకరుగారు వారికి ఎంతవరకు సలహా యివ్వాలో అంతవరకు యిచ్చారు. 14వ తేదీనాడు యిచ్చిన స్టేటుమెంటు తు.చ. తప్పకుండా వున్నదున్నట్లు అమలు చేస్తామని కేటగారికల్ స్టేట్ మెంటు యివ్వవలసిన అవసరం వుంది.

(Sri V. Ranga Rao set fire to the paper in the House)

Mr. Deputy Speaker:—It is very bad. It is not proper.

(శ్రీ) పి. సుందరయ్య :— మంత్రిగారు ఇదివరకు యిచ్చిన స్టేటుమెంటుకు

భిన్నముగా ప్రకటన చేస్తున్నారు. వారి ప్రవర్తనకు సంబంధించి ప్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ మోషను మీ ఛాంబరులో అర్ధగంట ముందు యివ్వవలసివున్నా ప్రతి పక్షాల అందరి తరపున యిప్పుడు యిస్తున్నాను. దానిని మీరు వెంటనే అడ్మిట్ చేసి ఈ కార్యక్రమాన్ని కండక్ట్ చేయాలని కోరుతున్నాను. మంత్రిగారు 'నా యిష్టము వచ్చినట్లు ప్రకటన చేస్తాను, స్టేటుమెంటు చేస్తాను' అంటే మేము యిక్కడ వూరికే కూర్చోము. ఆయన ఈ రోజున యిచ్చిన స్టేటుమెంటు It is completely against the order. As it is, it is a breach of privilage.

Mr. Deputy Speaker :—You can come before this House with 12-40p.m.
a motion. Unless the motion is before me I can not do anything. No more discussion on this point. I now request the Minister for Commercial Taxes to reply.

(Cries of "No" "No" from the oppositon Benches)

(శ్రీ గౌతు లచ్చన్న:—ముందు ఈ సమస్యను పరిష్కరించండి. మేము వాళ్ళని ఇస్తున్నాము. కొద్ది అవకాశం ఇవ్వండి.

Mr. Deputy Speaker:—Immediately that cannot be taken up.

(Cries of 'no' 'no' from the Opposition benches)

Mr. Deputy Speaker:—It is not the way. Whatever motion you have it, definitely I will consider.

(శ్రీ గౌతు లచ్చన్న:—మేము వాళ్ళని ఇస్తున్నాము. ఈలోగా మరో బిజినెస్ నడపకూడదు.

Mr. Deputy Speaker:—You cannot stop the House. Now the Minister for Commercial Taxes will reply.

(శ్రీ గౌతు లచ్చన్న:—మీరు మరో సబ్జెక్టుకు వెళ్లటం ధర్మంకాదు.

Mr. Deputy Speaker:—It is not proper. If any motion is there I will certainly consider.

Sri G. Latchanna:—The question of motion has arisen out of the discussion and also the Chair has got the privilege to prepare the motion for us. The Officers also have got the privilege to give us a draft. They have to help the members.

Sri G.V. Sudhakara Rao;—(Stood up to give his reply)

(శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, ఇది తేలకుండా మీరు మరో సబ్జెక్టుకు వెళ్లడం ధర్మం కాదు.

Mr. Deputy Speaker :—It is part of the proceedings. I cannot keep quiet like that.

(శ్రీ గొతు లచ్చన్న :—ఒక డిమాండు చర్చలో వుండగా.....

Mr. Deputy Speaker : —Same Demand.

Sri G. Latchanna :—It is not the way.

(At this stage some members from the Treasury Benches stood up and interrupted and cries of 'shut up' came from the Opposition members. There was an exchange of words like 'shut up' from both the sides).

Mr. Deputy Speaker :—I am sorry. Members will appreciate that there are other important subjects also to be discussed. If this is the case, if this is the way we are really taking the business I am afraid, we will not be able to take up all the other Departments. We will be losing opportunity on other subjects also.

(శ్రీ గొతు లచ్చన్న :—ముందు ఈ విషయం తేలనివ్వండి.

Sri P. Sundarayya ;—If this is the way the Ministers are going to observe, we do not want to take any other subjects in the world. Let all the other thing go to dogs.

(Sri P. Sundarayya presented notice of a privilage motion to the Chair at this stage)

Mr. De puty Speaker:-There is a notice given by Sri Sundarayya Sri Latchanna, Sri Bhattam Srirama Murthy and Sri Poola Subbaiah of a privilege against the Minister for Excise. But anyway I think you give me time to go throughthe records and also to go through the debates that were already recorded as to what the Minister has said. I hope you would appreciate my difficulty also. Certainly I will give my ruling for this tomorrow morning.

(Cries of No No from the opposition Benches)

There are two ways. One is you give me time so that I will give my ruling tomorrow. Otherwise, I will have to straight away put it to the house, to vote. But I do not like that it should go because of numerical strength. I hope you will appreciate my difficulty here. If you insist on that, I will have to put it for voting in the House.

Sri P. Janardhan Reddy :—According to the Rule, if 25 members stand on this.....

Mr. Deputy Speaker :—I know, Mr. Janardhan Reddy.

Sri S. Jaipal Reddy :—Mr. Speaker Sir, the privilege motion can no doubt be put to the House. But discussions must take place before the motion put to the Hose. So, you ask us to initiate discussion. We will do that. How can you put the motion to vote of the House without allowing discussion on it?

Mr. Deputy Speaker :—I will give my ruling tomorrow.

Sri S. Jaipal Reddy :—The point is, since this matter cannot wait.....let us have discussion.

(శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు (కొత్తపేట):—ప్రివిలేజ్ మోషను ఎలా చేయడం, డిజెలా చేయడం నిర్ణయించే ముందు సభ్యుల అభిప్రాయం తెలుసుకోవాలి. ప్రివిలేజ్ మోషను ఉద్దేశ్యమేమిటో తెలుసుకోకుండా నిర్ణయించడం సబబు కాదు.

Sri P. Sundarayya;—Other wise how are you going to put it to vote?

Mr. Deputy Speaker:—The second alternative before me, I said.

(శ్రీ పి. సుందరయ్య:—మీరు రేపు కాని, ఎల్లుండి గాని రూలింగ్ ఇచ్చే వరకూ దీనిని వాయిదా వేయడం ఒకటి. రెండవది, హౌస్‌లో సరాసరి ఓటింగ్ పెట్టటం. సరాసరి ఓటింగ్‌కు పెట్టేటప్పుడు ముందు మేము చేప్పేది వినాలి.

M. Deputy Speaker:—Naturally, when the second alternative comes, the first alternative is ruled out.

Sri P. Sundarayya: —But the opposition are not willing. It is a very clear case of breach of privilege.

Mr. Deputy Speaker:-But the second alternative is to allow me to give my ruling, and then for voting.....

Sri P. Sundarayya:—After all 212 is on the other side.

Mr. Deputy Speaker:—How can I say that.

Sri P. Sundarayya:—That is exactly the point.

Sri E. Ayyapu Reddy (Panyam): —If the Speaker does not give consent that it has to be put for leave and if 25 members stand up then, it must be taken that leave has been granted for discussing the motion. Now the first question is if the Speaker consents, the quesion of taking leave of the House does not arise. Therefore, it is for you to decide whether you are putting the motion for discussion. If you are not inclined to grant leave, then it has to be put to the House and if 25 members support it then it must be taken that leave has been granted. That is the position. 12-50 p.m.

I refer to Rule 171: 'The Speaker, if he gives consent under rule 168 and holds that the matter proposed to be discussed is in order shall after the questions and before the list of business is entered upon, call the member concerned, who shall rise in his place and, while asking for leave to raise the qnestion of privilage, make a short statement relevant thereto.

Provided that where the Speaker has refused his consent under rule 168 or is of opinion that the matter proposed to be discussed is not in order, he may' if he thinks it necessary, read the notice of question of privilege and state that he refuses consent or hold that the notice of question of privilege is not in order:

Provided further that the Speaker may, if he is satisfied about the urgency of the matter, allow a question of privilege to be raised at any time during the course of a sitting after the disposal of questions.

If objections to leave being granted is taken, the Speaker shall request those members who are in favour of leave being granted to rise in their places, and if not less than twenty-five members rise accordingly, the Speaker shall declare that leave is granted. If less than twenty-five members rise, the Speaker, shall inform the member that he has not the leave of the House.

Mr. Deputy Speaker :—I know that provision.

(శ్రీ పి. వెంకట రావు :—అధ్యక్షా, ప్రివిలేజ్ దాకా వచ్చారు. దాని గురించి మీరు రెండు ఆల్టర్నేటివ్స్ చెప్పారు We have no objection to which you will resort. కాని దానికి ముందు చెప్పవలసింది వుంది. అపోజిషను పార్టీ వెద్దలకు చెప్పాలని చెబుతున్నాను. మినిస్టరుగారు ఒక పాలసీ స్టేటుమెంటు యీ హౌస్‌లో చేశారు: అది కాదనడం లేదు. మంత్రిగారు కూడ కాదనడం లేదు. దానికి భిన్నంగా అడ్మినిస్ట్రేటివ్ ఎఫేరు ఒకటి సాగింది. వారి భావానికి భిన్నంగా సాగింది. అది మంత్రిగారు ఒప్పుకున్నారు. ఈ రెండింటి మధ్యన సమన్వయం సాధించడానికి ఛాంబర్లో మీతో మాట్లాడుతామంటున్నారు. అడ్మినిస్ట్రేటివ్ విషయం ఆఫీసర్లతో మాట్లాడి, ఏవిధంగా సాల్వ్ చేయాలో మీతో తుణ్ణంగా మాట్లాడుతామంటున్నారు. అందుకని దీనిని యీ విధంగా సాగించ వలసిన అవసరం లేదు. అప్పుడు చేసిన స్టేటుమెంటు కరక్టు కాదు, యిది కరక్టు అని ఏదైనా అంటే ప్రివిలేజ్ వుంటుంది. అడ్మినిస్ట్రేషను విషయం కరక్టు యిది కాదు అంటే అదో రకంగా వుంటుంది. సభ్యులతో మనవి చేసేది, డెఫినెట్‌గా మంత్రిగారు మీతో మాట్లాడుతాను అంటున్నారు, మీతో చర్చించడానికి సిద్ధంగా వున్నట్లు మంత్రిగారు మూడుసార్లు చెప్పారు. మంత్రిగారు మీరు మాట్లాడుకోండి. దీనిని రిసాల్వ్ చేసుకోవడానికి అవకాశం వుంది. ఈ రకంగా కొనసాగించక ముందుకు పోవడానికి పద్ధతి వుంది. With all due respects to you, he is prepared to speak in chambers, and if there is anything, you can tomorrow move it దాని గురించి బాధపడవలసిన అవసరం లేదు, దానిని ఆ రకంగా రిసాల్వ్ చేయాలి. ప్రివిలేజి మోషను కిందకు నోటీసు లేదు. అది డిఫరెంటు క్వశ్చన్. ఫస్టు క్వశ్చన్ Regarding the first question, we request you to consider it on the same lines. But the privilege motion we will have to deal separately.

Sri S. Jaipal Reddy:—The Hon'ble Member appears to have misunderstood the Minister. The Minister said that he had only given time for applications; that he had not postponed the auctions. Our contention is if the spirit and letter of the statement which he gave on the 14th are to be properly understood, postponement was inherent. I am not making here reference to what the Chief Minister assured formerly but what the Speaker has advised in the House itself. Therefore, the question of administrative impropriety does not arise. The Minister did not say that in administration affair he would look into. The Minister contends that the auctions that took place subsequent to his statement made on the Floor of the House is not at all irregular. That is the contention of the Minister. Therefore, the Hon'ble Member has misunderstood the Minister. (2) The Hon'ble Minister appears to be standing on consolations of prestige, I would like to tell the Hon'ble Minister that with all humility, that consideration is not the monopolist to the prestige. (3) Our senior Member Mr. Ayyapu Reddy garu has said about the legal position about the privilege motion. You have yourself agreed that there was a case for privilege motion, prima facie case. If the consent is granted.....

Mr. Deputy Speaker :—You are misquoting.

Sri S. Jaipal Reddy :—I am sorry, if I am misquoting the Speaker. What I am trying to say is this. The Speaker did say in the early part of the debate that the understanding was that auctions should be postponed. So, in view of this understanding as reiterated by the Speaker, there is a prima facie case of breach of privilege in the House. If the consent by the Chair is granted then, we will discuss. After discussion on the privilege, if the privilege motion is rejected, it is a different matter. That is really one way of solving the problem.

Mr. Deputy Speaker :—Let us not go first into the question of privilege but whether there is a breach of privilege. The Minister never said that he has not made a statement. Some omission or commission might have taken place at the official level.

Sri S. Alwar Das :—The Speaker has every right either to rule it out of order or even if it is in order to reject it.

Mr. Deputy Speaker :—I am sorry. If that is in order, I cannot reject it.

Sri S. Alwar Das :—The question of giving consent arises only if the Speaker gives consent. మీరు కాన్సెంటు యిచ్చినప్పుడు మేము

అబ్జక్ట్ చేస్తే. అప్పుడు 25 మంది నిలబడితే It may be taken up. మీరు కన్సెంటు ఇవ్వకపోతే 25 మంది క్వశ్చనులేదు. "to leave being granted. to rise in their places"—in that case if 25 members stand, that can be taken. If you refuse it, it would not come into the House. I request you to do that.

Sri E. Ayyapu Reddy :—Under rule 771 it is there. ". is of opinion that the matter proposed to be discussed is not in order, he may, if he thinks it necessary, read the notice of question of privilege and state that he refuses consent or holds that the notice of question of privilege is not in order :—Provided further that the Speaker may, if he is satisfied about the urgency of the matter, allow a question of privilege to be raised at any time during the course of a sitting after the disposal of questions". If the Speaker is satisfied about the urgency of the matter, he can allow the question of privilege to be raised at any time. (2) If objection to leave being granted is taken, the Speaker shall request those members who are in favour of leave being granted to rise in their places, and if not less than twenty-five members rise accordingly, the Speaker shall declare that leave is granted. If less than twenty-five members rise, the Speaker shall inform the member that he has not the leave of the House".

Mr. Deputy Speaker :—That is correct. It is very clear.

Sri Munshi Abdul Aziz (Kouvur) :—The Hon'ble Speaker himself has deferred the decision for tomorrow. What the decision he is going to give tomorrow we cannot forecast. There is no refusal or no acceptance.

Sri G.V. Anjaneya Sarma(Guntur-I):—This is a matter to go to the Assurances Committee.

Mr. Deputy Speaker :—Whether it comes to deliberate breach of privilege by the Minister or any omission or commission at the official level. There is an assurance given by the Minister. So, I want to take some time to go into the records and see. If anything is involved, definitely I will allow you to do it.

(శ్రీ ఎమ్.వి.ఎస్. సుబ్బారావు :— బయట చెప్పింది ఎస్యూరెన్సు అవుతుందా?

(శ్రీ పి. మండరయ్య :—ఎస్యూరెన్సు వేరు, బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ వేరు. 14 వ తేదీన ఈ శాసనసభ ముందు అడుగుతూ ఆపుచేసి 20 వ తేదీవరకు కొత్త అప్లికేషనులు తీసుకొని చేస్తాను. వాటిని ఆపుచేయమని చెప్పకపోయినా అని మాత్రి గారు చెప్పారు. కొత్త అప్లికేషనులు 20 వ తేదీవరకు తీసుకొనడానికి నేను అవకాశం ఇస్తున్నాను అని చెప్పారు. అడుగుతూ వచ్చిన వాటిగురించి కాకుండా కొత్త అప్లికేషనులు మళ్ళీవరకు అడుగుతూ ఇవ్వకూడదు అని స్పీకరుగారు [illegible]

చేసారు. దాని తరువాత ఆకున్ను జరుగుతున్నాయి.

Mr. Deputy Speaker :—I am sorry, do not mix up two things. He is not denying.

Sri P. Sundarayya :—He is denying. Let us be clear on what we are quarelling. ఆ స్టేట్ మెంటు ప్రకారం నేను అమలు జరుపుతాను. కొత్త అప్లికేషనులు రాకముందే మా అర్డర్లు కిందకు వెళ్ళడ లో ఆలస్యం అయినా, దేనివల్లనైనా ఆ స్టేట్ మెంటుకు భిన్నంగా ఎక్కడైతే ఆకునులు జరిగి పోయాయో అక్కడ మేము వాటిగురించి తగు చర్య తీసుకుంటాము, 20 వ తేదీన అప్లికేషనులు వచ్చిన తరువాత మేము ఆకునులు పెడతాము, ఇది మా నిర్ణయం, అక్కడ ఏమి జరిగినా అన్నింటినీ సరిచేస్తాను అని మంత్రిగారు చెబితే ఆడిటొయిల్సుకు పోవచ్చు. అలాగ చెప్పకుండా నేను ఆకున్ను ఆపమని చెప్పలేదు. అవి సాగుతూనే ఉంటాయి కొత్త అప్లికేషనులు వస్తాయి, వాటిని బుట్టదాఖలా చేస్తాము అని చెప్పి ఈ వాసానుంచి ఆయన ఇచ్చినటువంటి ఆర్డరుకు వ్యతిరేకంగా వెళ్ళారు. అది ఎస్యూరెన్సు కాదు బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి కిందకు వస్తుంది. వాసు డిస్కషనును అజెక్టు చేస్తే 25 మంది సభ్యులు ఉన్నారో లేదో ఓటింగు తీసుకొని దానిమీద డిస్కషన్ స్టార్టు చేయండి.

(శ్రీ పి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, జనరల్ గా మినిష్టరుగారు రిప్లయి ఇచ్చిన తరువాత పర్తిపక్ష నాయకులు (శ్రీ అచ్చన్నగారు, సుందరయ్యగారు తమ అజెక్షనున్ను రెయిజు చేసారు. 25 సంతకాలతో వారి మోషను సబ్మిట్ చేసారు. మన రూల్సు ప్రకారం వాసు బిజినెస్ లేకుండా ఒక్క నిముషం ఉండడానికి వీలులేదు. ఏదో ఒక బిజినెస్ జరిగి తీరాలి. మీరు కమర్షియల్ టాక్సు మినిష్టరుగారిని రిప్లయి ఇవ్వమని చెప్పాను. వారు మొదలు పెట్టారు. ఈలోపున అచ్చన్నగారు లేచి మా ప్రివిలేజి ఇష్యూ తేలేవరకు బిజినెస్ను జరుగనివ్వము అని చెప్పారు. మీరు మంత్రిగారిని, పర్తిపక్షనాయకులను తమ ఛాంబరులోకి పిలిపించి ఒక నిర్ణయము తీసుకొని వాసులో చెప్పండి. ప్రివిలేజి మోషను డిస్కస్ చేయాలంటే వారికి టైము ఇవ్వండి. ఇప్పుడు ఈ బిజినెస్ను బ్రేక్ చేసి ఇవ్వడము మంచిది కాదని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker :—We are equally anxious to continue the business of the House. There is no question of stopping of the busines of the House now.

(శ్రీ గొతు అచ్చన్న :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డరు. రూలు 171 (2) క్లాజు చూడండి. ఇచ్చిన మోషనుకు వాసులో ఎంతమంది సపోర్టు చేస్తున్నారు అని అడగాలి.

171 (2) If objection to leave being granted is taken, the Speaker shall request those members who are in favour of leave being granted to rise in their places, and if not less than twenty five members rise accordingly, the Speaker shall declare that leave is granted.

If less than twenty five members rise, the Speaker shall inform the member that he has not the leave of the House.'' ఇప్పుడు అబ్జక్షను తీసుకొనడం జరిగింది. సభలో జరిగిపోయింది. The objection to leave being granted is taken. దీనినిబట్టి ఈ సభలో అబ్జక్షను తీసుకొనడం జరిగింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :—ఎవరు తీసుకున్నారు ?

(శ్రీ) గొతు లచ్చన్న :—అధికార పక్షంవారు అబ్జెక్షను తీసుకున్నారు. ఇప్పుడు వారు లీవు ఇవ్వవద్దు అని కదా? అది సభలో జరిగిపోయింది.

Mr. Deputy Speaker :—I am sorry. No such objection was taken. Any way, I will see the records.

(శ్రీ) గొతు లచ్చన్న :—ఎలా చేయవచ్చా, లేదా అని చర్చ అయిపోతున్నది. ఆ స్టేజి దాటిపోయింది. 171 (2) క్రింద చెప్పబడినటువంటి పొజిషను ఇప్పుడు సభలో ఉంది. లీవ్ ఇవ్వవద్దనే అబ్జెక్షను సభలో కొంతమంది సభ్యులు తీసుకున్నారు. కనుక మీరు అడగాలి.

Mr Deputy Speaker :-No such objection was taken. Anyway,
1-09 p. m. I will see the records.

Now, the House stands adjourned till 4.00 p. m. today.

(The House, then adjourned till 4.00 p. m.)

The House reassembled at 4.00 p.m.

(Mr. Deputy Speakar in the chair)

STATEMENT BY THE MINISTER FOR EXCISE

re : Extension of Time for Receipt of Applications for Toddy Societies upto 20th September.

Sri P. Ganga Reddy :— Sir, I have made a statement on the floor of the House on 14th September, 1978 extending the time for receipt of applications for toddy societies upto 20th September. All the applications received between 15th and 20th September shall be considered whether actions have taken place or not.

(శ్రీ) వి. నిరంజనరావు :— ఇప్పుడు వారు అక్కడ పెట్టిన పాటలు అన్నీ కేన్సిల్ చేస్తారని అనుకోవాలా ? అక్కడ పాటలు జరిగివాయి. వాటిని అన్నిటినీ కేన్సిల్ చేస్తారా ?

Sri P. Ganga Reddy ;— Under your Chairmanship and as per the advice of the Hon'ble members this was arrived at. అక్కడ అన్ని అప్లికేషన్స్ ఉంటే వారికి ఇవ్వకుండా లక్షన్ చేసింది ఉంటే వారికి ఇవ్వాలనే అర్థము వస్తుంది.

శ్రీ అంబళ్ళ రాజారామ్ (బుగ్గారం) :— టూపర్స్ సొసైటీలు ఉన్నవి. 10 సంవత్సరాలనాడు సొసైటీ చేసినదానికి ఒక వెయ్యి చెట్లు ఉన్నా ఒక వెయ్యి రూపాయలో రెండు వేల రూపాయలో రెంటు ఉంటుంది. రెండు మూడు సంవత్సరాల క్రితము చేసిన వాటికి 200 వందలు చెట్లు ఉన్నా రెండు వేలు, మూడు వేలు ఉంటున్నది. సొసైటీలు అన్నప్పుడు మరి వీటికి వాటికి సమన్వయం ఉందా ? ఉండాలా, లేదా ? 500 చెట్లు ఉన్నవాడు నెలకు 3000 కట్టడమేమిటి? 2000 చెట్లు ఉన్నవాడు రెండే వేలు కట్టడమేమిటి ? ఇది క్లారిఫై చేయాలి.

శ్రీ పి. గంగారెడ్డి :— దీని విషయం ఆలోచించి వచ్చే సంవత్సరం చూస్తాము.

శ్రీ ఎస్. ఆశ్వార్ దాస్ :— ఏజన్సీ ఏరియాలో ఇండివిడ్యువల్ సొసైటీకి ఇవ్వడంవల్ల చాలమంది క్వైబల్స్ బెనిఫిట్ అయ్యారు. ఎందుచేతనో అది మార్చేసి గ్రూప్ సొసైటీకి ఇవ్వడం వల్ల ప్లెయిన్స్‌లో ఉన్న వీపులు వారిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. చాల డబ్బు చేసుకుంటున్నారు. మొనపలైజు చేస్తున్నారు. వారి విషయం చీఫ్ మినిష్టరుగారి దృష్టికి తేగానే వారు ఇండివిడ్యువల్ సొసైటీకి ఇవ్వమని విశాఖ పట్టణం కలెక్టరుగారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. కలెక్టరుగారు కమిషనరును క్లాఫికేషను అడిగినారు. దాని మీద ఇన్‌స్ట్రక్షన్స్ వెళ్ళాయా, ఇచ్చారా ?

శ్రీ పి. గంగారెడ్డి :— అది ఇండివిడ్యువల్ కేసు. దానిమీద డిపార్టుమెంటు రిపోర్టు ప్రకారంగా ఏమి చేయాలో ఆ మాదిరిగా చేస్తాము.

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన స్టేటుమెంటు దృష్ట్యా మేము ఇచ్చిన పిటిషనే మోషను విత్‌డ్రా చేసుకోడానికి పర్మిషన్ కోరుతున్నాము. మిగతా సభ్యులు కూడా దీనిమీద మాట్లాడతారు. ఈ లోగా ఒక విషయము ఏమిటంటే కొన్ని చోట్ల పాపులు ఇచ్చి ఒక సొసైటీకి ఇచ్చినారు. సొసైటీకి ఇచ్చిన తరువాత చెట్లు ఎలాట్ మెంటు చేసే రెస్పాన్సిబిలిటీ డిపార్టుమెంటు మీద ఉంటుంది కదా. అటువంటప్పుడు ఆ ఎలాట్ మెంటు చేయకుండా ఎక్కడైనా ఉంటే వాటికి వెంటనే ఎలాట్ మెంటు చేయిస్తారా ?

శ్రీ పి. గంగారెడ్డి :—చెట్లు లేని సొసైటీ ఇచ్చే ప్రశ్నరాదు. అట్లా ఇస్తే అది తప్పుగా ఇచ్చారు. ఎందుకు ఇచ్చారో తెలుసుకుంటాను.

శ్రీ గౌతు లచ్చన్న :—నేను అడిగినదానికి సమాధానము రాలేదు. అనంతపురంలో ఒక సొసైటీకి పాపు ఎలాట్ మెంటు అయింది. ఆర్డర్సు వచ్చాయి. ఆర్డర్సు వచ్చిన తరువాత టిక్ఫ్ ఎలాంట్ మెంటు జరగలేదు. టిక్ఫ్ ఎలాట్ మెంటు కొరకు ఇప్పుడు ఒక పిటిషన్ వచ్చింది. మంత్రిగారి పేరుతోనే నాకు వచ్చింది. 16 మైళ్ళ తరువాత కల్లు తెస్తే మేము ఒప్పుకోము అంటున్నారని ఒక పిటిషను నాకు వచ్చింది. మంత్రిగారికి అందజేయబోతున్నాను.

అందువల్ల అటువంటి సమస్యలు ఉన్నచోట దానికి టోకన్ ఎలాట్ మెంటుకి షాపు ఎలాట్ మెంటుతో కంజైన్డుగా ఉంటుందా లేదా? మంత్రిగారు క్లారిఫై చేస్తారా?

(శ్రీ పి. గంగారెడ్డి :—అయ్యా దీని విషయం పదే పదే చెప్పాను. దీనికి కొన్ని గైడులైన్సు ఉన్నాయి. ఆ గైడులైన్సులో ఫిట్ అయితేనే సొసైటి ఇస్తున్నారు. ఆ మహానుభావుడు చెట్లు లేని సొసైటీ ఎట్లా ఇచ్చాడో నాకు తెలియదు. ఏ పాపో చెట్టో తెలియదు. అది నాకు పాస్ ఆన్ చేస్తే చూస్తాను. ఏమైనా తప్పు అయితే చాంట్లో శిక్ష వేస్తాను.

(శ్రీ గొతు లచ్చన్న :—ఎవరిని శిక్షిస్తారు, చెప్పిన వారిని శిక్షించరుకదా?

(శ్రీ పి. గంగారెడ్డి :—తప్పు చేసిన వారిని.

(శ్రీ బి. నిరంజనరావు :—మంత్రి గారు ఇచ్చిన హామీ వల్ల బంకరులో ఆమరణ నిరాహార దీక్షచేస్తున్న బుల్లయ్యగారిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. కాని మంత్రిగారు మాత్రం మాట తప్ప కూడదు.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—చెట్ల పన్ను పెంచడంవల్ల వనం పెంచడానికి ఉపయోగ పడుతుంది. పెంచాము అన్నారు. ఈ వనము పెరిగితే ఒక్క గీత పారిశ్రామికులకే లాభమా? గవర్న మెంటుకి లాభము లేదా? అసలు గవర్నమెంటు ఎందుకు భరించకూడదు? అసలు గీత పారిశ్రామికుల మీద ఈ పెంచినది ఎందుకు వేయాలి? అదిపెంచితే గత్త సొమ్మ అల్లుడు చానము చేసినట్టు అక్కడ వాళ్ల మీద భారము వేసి సర్కారు వడిపించుకోవడం ఏమి బాగుంది?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—రాఘవరెడ్డిగారు, అన్ పార్లమెంటరీ కాకపోయినా ఇటువంటి పదజాలము వాడకపోతేనే బాగుంటుందేమో సాంప్రదాయం పరికారంగా.

4-10 p.m. (శ్రీ పి. సుందరయ్య :— ఎక్సయిజ్ మంత్రిగారు ఇదివరకు శాసనసభలో చేసిన స్టేటుమెంటు ప్రకారం 14-20 తేదీల మధ్య వచ్చిన అప్లికేషన్లు తప్పకుండా గుర్తించి ఆక్షన్ జరిగినా జరగకపోయినా అణుగుణ్యంగా చర్య తీసుకుంటాము అని చెప్పిన దృష్ట్యా ప్రతిపక్షాలు అందరితో జరిగిన చర్చల సందర్భంగా మేము ఇదివరకు ఇచ్చిన బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి మోషన్ మ దానికి ఏ కారణాలైతే చెప్పామో ఆ కారణం ఇప్పుడు లేదు కాబట్టి మంత్రిగారు స్టేటుమెంట్ ఇచ్చిన తరువాత, అది మేము విరమించుకోడానికి సభ అనుమతి, మీ అనుమతి కోరుతున్నాను.

(శ్రీ పూల సుబ్బయ్య :— బ్రీచ్ ఆఫ్ ప్రివిలైజ్ దేనికైతే ఇచ్చామో ఆ సారాంశం ఈ స్టేటుమెంట్ వల్ల వెరపేరింది కాబట్టి బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ మోషన్ విత్ డ్రా చేసుకొనడానికి అనుమతించవలసిందిగా కోరుతున్నాము.

Mr. Deputy Speaker :— Similarly. I think the other Members also have given in regard to some other things. I treat them also as withdrawn. Now I request the Minister for Commercial Taxes to reply.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) 1971-79
Voting of Demands for Grants.

వాణిజ్య పన్నుల శాఖమంత్రి (శ్రీ జి. వి. సుధాకరరావు) :— అధ్యక్షా, ఈ డిమాండ్ పైన అంత వివాదాస్పదం లేకుండా, ఆమోదయోగ్యంగా చర్చ జరిగినందుకు నేను గౌరవ సభ్యులను అభినందిస్తున్నాను. ఇది మన రాష్ట్రంలో అన్నిటికంటే ఎక్కువ ఆదాయం గల డిపార్టుమెంటు. 170 కోట్లు ఆదాయం గల డిపార్టుమెంటు జైపాల్ రెడ్డిగారు ఏదో కొంత అంచగొండితనం ఉంది అన్నారు. సాధారణంగా అంచగొండితనం ఉండని వాతావరం ఉండే ఉంది. వారు స్పష్టంగా ఎలాంటి అంచగొండితనం ఉందో చెప్పలేదు. అందుచేత అది అంతగా ఆలోచించవలసిన అవసరం లేదు. గోవిందరావుగారు బకాయిల గురించి చెప్పారు. 1947లో బెల్లం పైన రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టివ్‌గా పన్ను విధించడం వల్ల గతంలో వేసిన పన్ను కట్టేందుకుగాను వాళ్ళకు కొంత వ్యవధి ఇవ్వబడింది. ఆ వ్యవధి ప్రకారం వారు బకాయిలు చెల్లిస్తున్నారు. ఎక్కడైతే బకాయిలు చెల్లించడంలో జాప్యం జరుగుతుందో అక్కడ సెక్షన్ 17 క్రింద అన్ని చర్యలు తీసుకొని ఆ బకాయిలు వసూలు చేయడం జరుగుతుంది. హోటళ్ళవాళ్ళకి బాధ కలుగుతోందని కూడా చెప్పారు. 1978లో సెక్షన్ 6 అని పెట్టబడింది. దాని ప్రకారం ఏ వస్తువులైతే నాన్ రిజిస్టర్డ్ డీలర్ను వద్ద కొని వేరే పదార్థాలు చేయడంలో ఉపయోగపెట్టినప్పుడు ఆ పదార్థాల పైన పన్ను విధించబడుతుంది. అందువల్ల హోటల్సు వారికి పాలు, మిఠాయి మొదలైన వాటిపైన పన్ను విధించవలసి వస్తుంది. ఈ డిమాండును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—ఈ డిపార్టుమెంట్‌లో అవినీతి ఉన్నదానికి దృష్టాంతరంగా నేను ఒక విషయం చెబుతాను. ఇటీవల నాగార్జునసాగర్ ప్రాజక్టు దగ్గిర జరిగిన అఫీషియల్ ఫంక్షన్‌లో ఒక పెద్ద కంట్రాక్టరు అయినటువంటి సుబ్బరామిరెడ్డిగారిని మీరు మంత్రుల మధ్యలో స్టేజి పైన కూర్చోబెట్టుకొని శాసనసభ్యులను క్రింద కూర్చోపెట్టినప్పుడు సహజంగా అధికారులలో ఆ స్టేజి మీద కూర్చున్న అయనకు ఏదో ఫేవర్ చేయాలనో, లేక వారు చెప్పిన విధంగా చేయాలనో, అనేటటువంటి అభిప్రాయమును మనం కలిగించేందుకు అస్కారం ఏర్పడుతుందో లేదో పరిశీలించి అటువంటి ఇని భవిష్యత్తులో జరుగకుండా తగిన చర్యలు తీసుకొని డిపార్టుమెంటులో ఎఫీషియన్సీ పెంచవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ జి. వి. సుధాకరరావు:— ఇది కమర్షియల్ టేక్సుకు సంబంధించిన డిమాండు. గౌరవసభ్యులు ఏదో వేరే విషయం చెప్పారు. దానికి దీనికి సంబంధం లేదని మనవిచేస్తున్నాను. ఈ డిమాండు విషయంలో ఏదన్నా చెప్పేది ఉంటే తప్పకుండా ఆలోచిస్తాను.

Mr. Deputy Speaker:—I request the Minister for Endowments to reply.

(ప్రధానిక, దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ వి. వెంకటనారాయణ):— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో హిందు దేవాదాయ, ధర్మాదాయ సంస్థలు 82,069 ఉన్నాయి, వీటి దగ్గిర నుంచి 20 వేల పైన ఆదాయం వచ్చే సంస్థలు నూటికి 5 శాతం, 20 వేలకు తక్కువ ఆదాయం ఉన్నటువంటి సంస్థలు నూటికి 7 శాతం కంట్రిబ్యూషన్ ఇస్తున్నాయి. అవన్నీ పూలవ్ చేసి, ప్రభుత్వ ఖజానాలో జమచేసి అక్కడ నుండి ఖర్చు పెట్టబడుతున్నది. ఈ డిపార్టుమెంట్‌వల్ల ప్రభుత్వానికి ఒక్క రూపాయ ఖర్చు కూడా లేదు. భక్తుల నుంచి వస్తున్న ఆదాయం జమ చేసుకొని అది ఖజానాలో నుంచి మళ్ళీ ఖర్చు వ్రాసుకొని ఖర్చు పెడుతున్నారు. అందుచేత ఈ డిమాండు కిందట 68 లక్షల 95 వేల డిమాండు సభముందు ఉంచబడింది. ఇది చాలా చిన్న విషయంగా కనబడుతున్నా చాలా జటిలమైంది. నాలుగైదు మాసాల నుంచి నేను హృదయపూర్వకంగా ఈ సమస్యలను అర్థం చేసుకొని, సమన్వయం చేసుకొని ప్రస్తుత వర్తమాన కాలంలో ఉన్నటువంటి మన సమాజ అభివృద్ధికొరకు మానవాభ్యున్నతి కొరకు కావలసినటువంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలనుకుంటే తరతరాల నుంచి వేదకాలం ఆర్షేయబ్రహ్మకాలం, పురాణ కాలం నుంచి ఉన్నటువంటి చట్టాలు, ఆచారాలు, సాంప్రదాయాలు, మన పరిపాలన ఇబ్బందులు అనేక చిక్కులుగా ఉన్నాయి. సాధారణంగా చెప్పాలంటే ఈ ధర్మకర్తలు వంశపారంపర్యంగా ఉన్నవానివల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. అలాగే అర్చకుల వంశపారంపర్యంగా హక్కులు ఉండి వారికి శ్రద్ధ ఉన్న లేకపోయినా కొన్నిచోట్ల కొనసాగింపబడవలసి వస్తున్నది. ఈ రెండు ప్రక్క రాష్ట్రాల వారు ప్రయత్నం చేసి ఒకటి తగ్గించుకోగలిగారు. ఉత్తరాది రాష్ట్రాలలో ఇది అట్టే విజయవంతంగా సాగలేదు. గత ప్రభుత్వం చాలా రైటు డైరక్షనులో ఈ ప్రయత్నాలలో పడింది. కేబినెట్ ఆలోచించింది ఒక సబ్ కమిటి వేసింది. వారు కొన్ని ఆలోచనలు చెప్పారు. ఈ ఎండోమెంట్సు సబ్జక్టు కంకరెంటు లిస్టులో ఉండడం చేత ఒక డ్రాఫ్టు బిల్లు కూడా తయారు చేసి కేంద్రం ఆమోదానికి పంపించారు. వారు నేషనల్ గైడు లైన్సు కొన్ని అభ్యంతరాలు ఉన్నాయి. ఈ రెవెన్సు లీగ్ లైజేషన్ దృష్టిలో పెట్టుకోవాలి, ఈ ల్యాండు పీలింగు ఏక్టు దృష్టిలో పెట్టుకోవాలి ఈ స్పెసిఫిక్ ప్రొవిజన్సు విషయంలో మీకు అధికారం ఏమి ఉన్నది అని వారు చర్చ చేయవలసిందిగా కోరినందువల్ల గత ప్రభుత్వం కూడా కొంతవరకు ప్రయత్నం చేసింది. మేము వచ్చిన ఈ ఆరు మాసాలలో నేను, ముఖ్యమంత్రి గారు కూడా ప్రయత్నం చేశాము. కాని

పూర్తిగా చర్చలు జరిగి తగు నిర్ణయాలు తీసుకోడానికి అవకాశం ఇప్పటివరకు రాలేదు. ఇప్పుడు ట్రస్టు బోర్డులు అటానమస్ బాడీస్‌గా మనం చూస్తున్నాము. వారు ఆస్తులు, సలహాలు, సంప్రదింపులు తప్ప యాజమాన్యం ఉన్నట్లు కనపడదు. అందువల్ల ఈ చట్టం కూడా సవరించవలసిన పరిస్థితి కొన్ని చోట్ల కనపడుతున్నది. శాసన సభకు చెప్పి వారి ఆమోదం తీసుకొని, ఉభయ సభలలో ఒక తీర్మానం చేయించి వీటియొక్క ధర్మ నిర్వహణ మార్పు చేసుకుంటే తప్ప వీటిని రాడికల్‌గా మార్చలేనటువంటి పరిస్థితిగా ఉంది. ఇవి సర్వీసు ఎంప్లాయీస్, ఎంప్లాయి అనే దృష్టి మనవారికి వచ్చి ఈ అర్చకుల విషయంలో అన్ని కులాల వారికి అవకాశం కలుగచేయవలసిందని న్యాయం చేయవలసిందని వారు కోరుతున్నారు వారుకోరడం సహజం. కానీ ప్రవరని, మహా ప్రవరని, అర్చక ప్రవేశ అని మినిమమ్ వర్కింగ్ నాలెడ్జి ఆఫ్ సాంస్కృట్ ఉండి వారు ఆ పరీక్షలు పాసై తేసే తప్ప ఈ అర్చక నియామకాలలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఈ వంశపారంపర్యం ఉన్న అర్చకులు గుమాస్తాలను, ఏజంట్లను వేసుకొని వారు ఇతర దేశాలలో కాపురము ఉంటున్నారు. అంతేకాకుండా అక్కడ వారు వేరే మతాతుర్లై ఇతర మతస్థులను వివాహము చేసుకొని హిందూ మతము యందు ఆసక్తి, శ్రద్ధ తగ్గించుకొన్నవారు కూడా ఉన్నారని చెప్తున్నారు. అటువంటి పరిస్థితిలో మనము ఏమి చేయాలి అంటే ఈ చట్టం చెప్పడంలేదు. అందుచేత నేను సాధారణంగా కోరేది—నాకు ఆసక్తి ఉండి, శ్రద్ధ ఉండి, నాస్తికుడిగా కాకుండా అస్తికుడినై ఉండి, ఈ మూఢనమ్మకాల మీద పెద్దగా నమ్మకం లేక పోయినా దీనిని చట్టబద్ధమైన రూపంలో ఈ శాఖను సర్వహించాలన్న కోర్కె, అభిలాష ఉంది. మాట్లాడినచాలా మంది సభ్యులు స్పెసిఫిక్‌గా వారివారి జిల్లాలలో, వారివారి నియోజకవర్గాలలో ఉన్నవాటి గురించి చెప్పారు తమిళనాడులో హెరిడిటరీ ట్రస్టీలను తీసేసారు. వారు అశ్చర్యపోలేదు. ఇక్కడ మనము హెరిడిటరీ ట్రస్టీలను వెంటనే తీసివేయకపోవడానికి అనువంశముగా ఉన్న ట్రస్టీలకు జోడుగా వేరే ట్రస్టు బోర్డులను వేసుకోవడం ప్రారంభించాము. అప్పుడు ఈ హెరిడిటరీ ట్రస్టీ చైర్మన్‌గా ఆవుతున్నాడు. అందుచేత మనము 5, 6, 7 అని సంఖ్య అట్లా యిచ్చి అందులో సిబ్బందిని చూపాము. అందుచేత హెరిడిటరీ ట్రస్టీను ఎబాలిష్ చేయవలసిన తొందర మనకు కనబడలేదు. కొంచెము జాప్యము అవుతోంది. కొంచెము వ్యవధి ఇస్తే బాగుంటుంది. మొన్న 18వ తేదీన పెద్దలు సైపాల్ రెడ్డిగారు, సుందరయ్యగారు, శ్రీరాము మూర్తిగారు, రోశయ్యగారు మొదలైన ప్రతిపక్ష నాయకులతోను, పాలకవర్గంలోని పెద్దలతోను ముఖ్యమంత్రిగారు, నేను మాట్లాడటం జరిగింది. దానికి లచ్చన్నగారు రాలేదు. కొన్ని శతాబ్దాల నుంచి ఉన్నటువంటి పోషల్ ఆర్డరును మనం ఇప్పుడు మార్చడం, అందులో శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతులలో, ప్రజల యొక్క సమ్మతి మీద, శాసన సభ్యుల అనుమతి, ఆమోదం, సహాయంతో మార్పులున్నప్పుడు కొంచెం జాగరూకతతోనున్నట్లు కనిపిస్తుంది. ఏదైనా డ్రాస్టిక్ పోలసీ

4-20 p. m.

ఎనౌన్స్ చేస్తే బాగుంటుందని జైపాల్ రెడ్డిగారు అన్నారు. అది చేయాలని, ఆ క్రెడిట్ తీసుకోవాలని నాకు కూడా ఉంది. కాని కొంచెము వ్యవధి ఇస్తే తప్ప చేయలేని పరిస్థితి ఉంది.

అనేకమంది డిమాండ్ల మీద మాట్లాడారు. ప్రతి సభ్యుడు మాట్లాడినది నేను నోట్ చేసుకొన్నాను. ఇవి ఎక్కువగా పరిపాలనకు సంబంధించిన విషయాలు మన రాష్ట్రములో 21 మంది అసిస్టెంటు కమీషనర్లు, అరడజనకు తక్కువ కాకుండా డెప్యూటి కమీషనర్లు ఉన్నారు. వీరి వాహనములు లేవు. వర్కు ఏమో పెరిగింది ప్రతి ఊరిలోను దేవాలయం ఉంది. మంచిదో, చెడ్డదో, డబ్బున్నదో, డబ్బు లేనిదో జీర్ణావస్థలో ఉన్నదో ఏదో ఒక దేవాలయం ఉంది. వీటికి సూపర్‌విజన్ కావాలంటే అధికారులకు కొన్ని వసతులు, వారులు కావలసి ఉంది. ప్రభాకరరావుగారు, లచ్చన్నగారు దుర్వినియోగం జరుగుతోందని చెప్పారు. ఈ దుర్వినియోగం అనేది అటు పంచాయతీ డిపార్టుమెంటు, ఇటు దేవాదాయ-ధర్మాదాయశాఖ కాకుండా ఈ ప్రజాస్వామ్యంలోనే ఇది ఒక అలవాటుగా కొందరు వ్యక్తులు పెట్టుకొన్నారు. వారిని నివారించి నెమ్మదిగా తగ్గించడానికి మనము ప్రయత్నము చేయాలి. దానికి కొంత సిబ్బంది కావలసి ఉంటుంది. ఏమయినా ఈ దుర్వినియోగం గురించి వివరాలు తేటతెల్లముగా సభ్యులు తీసుకువస్తే విచారించి చర్య తీసుకోవడం జరుగుతుంది. కనుక ప్రభుత్వం యందు కొంత విశ్వాసాన్ని ఉంచి సభ్యులు వారికి తోచినది తెలిసినటు వంటి సమాచారాన్ని ప్రభుత్వానికి అందిస్తే తగు చర్య వెంటనే తీసుకోడానికి ఆధారము ఉంటుంది. వ్యక్తిగతమైన విషయాలు చాలా మంది చెప్పారు. అందులో ప్రధానంగా ప్రతిపక్షనాయకులు బంగారం అమ్మకం గురించి చెప్పారు. మనము, కేంద్రప్రభుత్వము వారు కూడా బంగారమును బొంబాయి మార్కెట్లో అమ్ముకున్నాము. నేను వివరంగా చదివాను. ఇప్పుడు కూడా తెలుసుకున్నాను. బంగారం కొన్న వారికి 7 రోజుల వ్యవధి ఎందుకు ఇచ్చారన్నారు. ఈ ఏడు రోజుల వ్యవధిలో బంగారం కొన్న వారికి లిద్ది వచ్చింది అనేది వారి ఆరోపణ ఇది టెండర్ కమ్ ఆక్షన్ సిస్టమ్ అని ఒక ఫుల్ పబ్లిసిటీ గా పబ్లిక్ ఆక్షనులో అందరూ ఒక చోట గుమిగూడి లాబూచీ పడి పాడి దేవాలయం సొత్తుకు సరియైన ధర రాకుండా చేస్తారనే అనుమానముతో వ్యక్తిగతంగా టెండరు కూడా ఇమ్మని అడగడం జరిగింది. ఆ టెండరుకు లోబడి మనము పాట పెట్టాలి. ఆ టెండరును దృష్టిలో పెట్టుకొని ఈ ఆక్షను జరిపాము. అట్లాగే బొంబాయిలో అమ్మారు. ఇది మూడు సంవత్సరముల క్రిందట బొంబాయిలో అమ్మారు. బులియన్ మార్కెటు సంగతి మీకు తెలుసు, అది చాలా స్పెక్యులేటివ్ మార్కెట్. ఒకప్పుడు ధర పెచ్చుతుంది మరొకప్పుడు తగ్గుతుంది. దాని గురించి ఎవరూ చెప్పలేరు. మనము ఫిజికల్‌గా డెలివరీ ఇవ్వాలి. మనము తిరుపతి నుంచి బొంబాయికి తీసుకు వెళ్లి ఇవ్వడం ఒక పద్ధతి. కొనుక్కున్న వారి రేటు సెటిల్ అయిన తరువాత వారిని తీసుకువచ్చి తిరుపతిలో డెలివరీ ఇవ్వడం కూడా మరొక పద్ధతి. ఇందులో సెక్యూరిటీ ఉంది. ఏడు రోజుల తరువాత ఇవ్వడం వల్ల

రు45 లక్షలు ధరలో తేడా వచ్చిందని అంటున్నారు. ఇది అనుమానం పడేటటు వంటి విషయం కాదా అని ప్రతిపక్షనాయకులు శెలవిచ్చారు.ఇది ఒక దృక్పథం. ఈ బిజినెస్‌లో 100కిలో గ్రాముల పైన మనము అమ్ముతూ ఉన్నప్పుడు రు. 60, రూ. 70 లక్షల కేష్ సిద్ధము చేసుకొని వచ్చుకూర్చోవాలి. He is expected also. అందుచేత మనయొక్క సౌకర్యం, దేవాలయాధికారుల యొక్క సౌకర్యం, కొనుక్కున్న వారియొక్క సౌకర్యం కోసమే ఏడు రోజులు వ్యవధి ఇచ్చామని చెప్పారు. దీనివల్ల మార్కెటు రేటు పెరగడం వల్ల కొనుక్కున్న వారి అదృష్టం కలసివచ్చినట్లు ఉంది. అయితే దీనిని మనము అనుభవంలో ఎట్లా తప్పించడం, ఇంకా ఎక్కువ ఆదాయం దేవాలయానికి రావడం ఎట్లా అనేది క్రమబద్ధం చేసుకోవలసిన అవసరం ఉంది, ఇటువంటి స్పెక్యులేటివ్ మార్కెట్లలో ఇది తప్పకుండా ఇమిడి ఉంటుంది.

ఇంకా గౌరవసభ్యులు వారివారి నియోజక వర్గాలలో అది కావాలి, ఇది కావాలి అని చెప్పారు. ఎక్కువగా ఎన్‌కోచర్స్‌కి స్థలాలు ఇవ్వకూడదా అని అన్నారు. ఇంతకు ముదే తమకు మనపి చేసినట్లు భూములు అమ్మే విషయం వచ్చినప్పుడు ఇది సెటిలవుతుంది, ఈ భూముల్లో వేదవారి వేరు పెట్టుకొని ధనవంతులు కూడా ఉన్న పరిస్థితి ఉంది. బినామి ట్రాన్‌సాక్షన్సు కూడా ఉన్నాయి. 20 శాతం తగ్గించి మార్కెట్ రేటుకు ఇస్తే ఆదాయం పడిపోతుంది. అసలు భూమి అమ్మకం అనేది జరిగితే దాని వల్ల డబ్బు వస్తే మనము దానిని 9 శాతం వడ్డీకి షెడ్యూలు బ్యాంకులలో వేస్తే ఆ వచ్చే డబ్బుతో దేవాలయాలలో పూజాపునస్కారాలు క్రమంగా నిర్వహించేదానికి వీలవుతుంది వీరికి ఇన్‌స్టాల్‌మెంట్సు పద్ధతులలో భూములు ఇస్తే ఒటి రెండు ఇన్‌స్టాల్‌మెంట్సు కట్టి ఇనెబిటీ ప్లీడ్ చేసారు. లోన్సు ఇచ్చిన విషయంలో మనకు ఈ అనుభవం కనపడుతోంది లోన్సు అంటే ప్రభుత్వం భరించగలదు కనుక దాని విషయం వేరే. ఈ దేవాలయాల ఆదాయం ఇట్లా పోతే దేవాలయాలు మూతపడే పరిస్థితి వస్తుంది. అది వేరే ఫిలాసఫీ. మానవుడు ఇక్కడ ఆకలితో బాధపడుతూ ఉంటే దేవుడికి పూజ ఏమిటన్నది ఒక ఫిలాసఫీ. మానవుడి సంగతి ప్రభుత్వం చూస్తుంది కాని దేవుడి పూజ క్రమబద్ధంగా జరగాలి అన్నది ఒక ఫిలాసఫీ. ఆది మన యొక్క ఔట్‌లుక్‌లో ఉండే తేడా. ఇది చాలా ఇంప్లికేషన్సుతో, కాంప్లికేషన్సుతో కూడుకున్న విషయం. ఈ మంత్రివర్గం మార్చి 10వ తేదీన ప్రమాణ స్వీకారం చేసింది. అందుచేత ఈ 6, 7 నెలలలో ఒక తుది పరిష్కారానికి, తుది నిర్ణయానికి మేము ఇంకా రాలేదు ఈ ప్రోగ్రెసివ్ ఐడియానీ దేనికి కూడా ప్రభుత్వం వ్యతిరేకం కాదు. ఇప్పుడు ప్రాధమిక విద్యకు టిటిడి ఫండ్సు ఖర్చు పెట్టే విషయంలో మన విషయంలో మన సభలో భిన్నాభిప్రాయం ఉంది. కలుసుకున్న పెద్దలలో కూడా భిన్నాభిప్రాయం ఉంది. చట్టం అసలు వర్తిస్తుందా ! చట్టములో ఉన్న ఇబ్బందులకు మార్పులు చేసి డబ్బు ఖర్చు పెట్టగలమా అని లీగల్ డిపార్టుమెంట్ వారు ఎడ్వకేట్ జనరల్‌ని కన్సల్టు చేస్తున్నారు. అందుచేత

దీనిని సరయిన దృక్పథముతో సమగ్రమైనటువంటి న్యాయం ఈ శాఖకు జరగాలంటే కొంత వ్యవధి కావాలి. నేను ఎక్కువ కాలం అడగడం లేదు. భగవంతుడు రక్షిస్తే, వచ్చే బడ్జెటు సెషనుకు ఈ సమస్యలు ఏమీ లేకుండా చేయగలమని నేను హామీ ఇస్తున్నాను. 4-30 p.m. ఇంక అన్నీ నా దగ్గర ఉన్నాయి, ప్రాసుకున్నాను. డిపార్ట్‌మెంట్‌ను అడుగుతున్నాను. ఏ ఏ స్పెసిఫిక్ పాయింట్స్ సభ్యులు చెప్పారో వాటిని అన్నిటినీ వివరంగా విచారించి పరిశీలించి ప్రాతమూలకంగా 15 రోజులు దాటకుండా పంపగలనని మనవిచేస్తూ ఈ అవకాశం యొక్క విలువ అయిన సమయాన్ని ఎక్కువ తీసుకోవడము యిష్టములేక ముగిస్తున్నాను.

శ్రీ ఎమ్, వెంకటేశ్వరరావు :—45 లక్షల రూపాయలు బొంబాయి మార్కెట్‌లో ఆక్షన్‌లో పాడిన అయనకు లాభం వచ్చినది. వచ్చే బడ్జెట్ నాటికి సక్రమ పంథాలో చేస్తాము అన్నారు. వెంకటేశ్వరుడికి యిప్పటికే 45 లక్షల రూపాయలు అన్యాయం చేశారు. అప్పటిదాకా ఈ మంత్రిగారు ఉంటారో లేదో తెలియదుగాని వంశపారంపర్య ట్రస్టీల విషయంలో చట్టం మార్చడానికి ఈ సెషన్‌లో కూడ పెట్టుకోవచ్చు. అది క్లియర్‌గా చెపుతారని ఆశిస్తున్నాను.

శ్రీ వి. వెంకటనారాయణ :—నా జాతకం మీద నాకు నమ్మకం వున్నది. నేను వచ్చే సంవత్సరం ఉంటాను. ఈ శాఖలో ఉంటానో లేదో ? తప్పక దైవానికి 45 లక్షల రూపాయలు కాదు: 45 పైసలు కూడ నష్టం రాకుండా తమతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ ఈ విషయం నిర్వహణ చేయగలమని ఆశిస్తున్నాను.

శ్రీ కె. వెంకటరామయ్య :—దీనిపైన చర్చ వచ్చినప్పుడు మంత్రివర్యులకు నేను ఒక అభిప్రాయం తెలిపాను. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్‌ను ఎప్పాయింట్ చేసినప్పుడు దైవభక్తి గలిగిన వారిని, ప్రాగుడుకు అలవాటు లేని వారిని ఎప్పాయింట్ చేస్తే బాగా ఉంటుంది. దాని విషయం ఏమి చెప్పలేదు. దాని విషయంలో చర్య తీసుకుంటుందా ?

శ్రీ వి. వెంకటనారాయణ :—ఎట్టి సందేహం లేదు. ప్రాగనివాడినికూడ వేస్తే మంచిది.

శ్రీ పూల సుబ్బయ్య :—దేవాదాయ భూములను వేలానికి పెట్టినట్లయితే దేవుడికి డబ్బు వస్తుంది. ఆ కార్యక్రమాలు బాగా జరిగేదానికి వీలు ఉంటుంది. దేవాదాయ ధర్మాదాయ భూముల యొక్క వ్యవహారం ఏమి చేశారు. ఆ సిటీలో, టౌన్‌లో దేవాదాయ, ధర్మాదాయ భూములను ఆక్రమించుకొని యిండ్లు వేసుకొన్నవారు ఉన్నారు. వారి విషయంలో మంత్రివర్యులు ఏమి చర్య తీసుకొన్నారో చెప్పలేదు.

శ్రీ వి. వెంకటనారాయణ :—జనరల్‌గా బ్లాంక్ ఎకార్డ్ వేసి ఉన్నాము వంటి ధర్మ సంస్థలయొక్క ఆస్తులు ముఖ్యంగా భూములు అమ్మడానికి

శాసనం ఒప్పడం లేదు. కెనాల్స్‌యొక్క కెయిల్ ఎండ్‌లో ఉండి, ఆదాయం రాక తక్కువ కాలులో ఉంటే, ఆక్రమదారులు ఉంటే, బకాయిలు ఉంటే— అటువంటి కాటగిరీస్‌లో ఉన్న దేవాదాయ ఆస్తులు కమిషనర్ గారి ప్రయర్ పర్మిషన్ పొంది అమ్మవచ్చునని వున్నది. అక్కడక్కడ అమ్ముతున్నారు. ఇప్పుడున్నటువంటి ఆక్రమణదారుల భూమి చేయాలంటే స్థానిక సంక్షేమ శాఖ చూసుకొని కంపెన్‌సేషన్ యిచ్చే స్థితిలో ప్రభుత్వం ఉంటే తప్పకుండా ఆలోచించవచ్చు. అటువంటి ఆక్రమణదారులకు భూమి యిచ్చేటటువంటివి వస్తే లాలెస్ యాక్ట్ ఎంకరేజ్ చేసినవాళ్ళం అవుతాము. అంతిమలక్ష్యం బీదప్రజలకు, బడుగుజాతులకు ఉపయోగపడేటట్లుగా, ఈ భూములలో తగినంత ఆదాయం వచ్చేటట్లుగా ప్రభుత్వం గౌరవసభ్యులతో ఏకీభవించడంలో ఎట్టి సందేహం లేదు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—మంత్రిగారు వారి సమాధానంలో నేను చెప్పిన సూచనలతో ఏకీభవిస్తూ ఏ విషయంలో కూడ ఒక విధానాన్ని, ఒక నిర్ణయాన్ని ప్రకటించలేదు. ఉదాహరణకు—We have asked for the abolition of the hereditary system both in regard to the Trustees and Archakas, ఈ విషయంలో మేము ఆలోచిస్తున్నాము. మేము ప్రొగ్రెస్ ఐడియాస్‌కు వ్యతిరేకం కాదు అని చెప్పారు తప్ప మాకు ప్రొగ్రెసివ్ ఐడియాస్ ఉన్నవి అని చెప్పలేదు, దేవాలయ భూముల ఆమ్మకం గురించి ఆలోచిస్తున్నాము అన్నారు. ఈ సభలో నేను ఉండి యిది థర్డ్ టరమ్. ఇన్ని సంవత్సరాలనుంచి ఆలోచిస్తున్నారు. మంత్రిగారు స్వయంగా ఒప్పుకున్నారు. ఎవరైనా హెరిడిటరి ట్రస్టీస్ మేము లాండ్స్ అమ్మడలచుకొన్నాము అంటే వారికి పర్మిషన్ యిస్తున్నాము అన్నారు. ఎంతవరకు అయితే సేల్ ఆఫ్ టెంపుల్ లాండ్స్ విషయంలో బేసిక్ పాలసి, డెసిషన్ తీసికోరో అంతవరకు యాడ్ హాక్‌గా యిప్పుడున్నటువంటి ట్రస్టీస్‌కు అధికారం యిచ్చే పద్ధతి మానుకోవాలి. హెరిడిటరి ట్రస్టీస్ లేకపోయినట్లు యితే వారి స్వంతానికి లాండ్స్ అమ్ముకుంటున్నారు, వీరు కలిపేటర్స్‌తో కుమ్మక్కు అయి దేవాలయాలకు నష్టం చేస్తున్నారు. ఈ విషయంపైన నిర్దిష్టంగా సమాధానం చెపుతారని ఆశిస్తున్నాను.

శ్రీ వి. వెంకటనారాయణ:—తిరుపతిలో దక్షిణాది రాష్ట్రాల రెలిజియస్ ఎండోమెంట్స్ కమిషనర్స్ కాన్‌ఫరెన్స్ పెట్టి రెండు రోజులు గడిపి ఆయా స్టేట్స్‌లో ఉండే ఆచారాలు, వ్యవహారాలు, ఆ పద్ధతి, వారు ఎక్కువ ఆదాయం ఎట్లా తీస్తున్నది తెలుసుకోవడం జరిగింది. కేరళ వారు రావడానికి ఇబ్బంది ఉండి, దీనికన్న హయ్యర్ లెవెల్‌లో కాన్‌ఫరెన్స్ పెడితే బాగా ఉంటుందని సూచించారు. ఈ శాసనసభ కార్యక్రమం ఆడ్డు వచ్చి సెప్టెంబరులో అటువంటి కాన్‌ఫరెన్స్ చేయడానికి వీలు కాకపోయింది. ముఖ్యంగా సెక్రెటేరియట్ కన్‌స్ట్రక్షన్ తిరుపతిలో ఉండడం చేత, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి యొక్క అభ్యంతరాన్ని మనం సంతృప్తి పరచవలసివున్నది. డ్రాఫ్ట్ బిల్లు తయారు చెయ్యాలని

లోగడ గవర్నమెంట్ పంపించింది. For which the present Government has no draft Bill. We have already asked for the furtherance of progressive ideas. అయితే ప్రధానమంత్రిగారి సందర్శనం దొరకడం కష్టం. ఇది హోమ్ డిపార్టుమెంటు ఆఫ్ ఇండియా డీల్ చేస్తున్నది. నేను, డా. చెన్నా రెడ్డిగారు వెళ్ళినప్పుడు స్లైడ్ చేసి ఆ స్లైడ్ తీసుకోలేకపోయాము. ఈ సెషన్ కావడం తోనే వెళ్ళి ప్రధాన మంత్రిగారిని దర్శించి మనకు ఉండే సమస్య చెప్పి ఈ ఆదాయం, మంచి చెడ్డ చెపితే తప్పకుండా వారి ఆమోదం పొందుతుంది. లేక వారితో సంబంధం లేకుండా మనం శాసనం చేస్తే కనకరెంట్ లిస్ట్‌లో ఉండడం చేత వారి ఆమోదానికి as passed by the Legislature పోవలసి ఉంటుంది. ఈ తగువు లేకుండా ముందే వెళ్ళి వారియొక్క ప్రయర్ పర్మిషన్ పుచ్చుకుంటే సరిపోతుంది. సర్ సి. పి. రామస్వామి అయ్యంగారి అధ్యక్షత క్రింద ఎండోమెంటు ప్రాపర్టీస్ విషయంలో ట్రూ అవుట్ ఇండియా–అన్ని స్టేట్స్ తిరిగి వారి యొక్క అమూల్యమైన రిపోర్టు ఇచ్చారు. అది కూడ సభ్యుల యొక్క వర్తమానకాలంలో ఉండే ఉద్దేశ్యాలకు ఏమి వ్యతిరేకం లేదు. అందుచేత సాంకేతికమైన చిక్కులు అందులో ఉండే లీగల్ మాటర్స్–మళ్ళీ కోర్టులకు పోతే చిక్కు పడతాము. అందువల్ల కోర్టుకు పోకుండా మన అభీష్టం తీరేది ఎట్లా? ఈ సంస్థలకు ఉండే ఆర్థికవనరులు సన్నగిల్లకుండా చూచుకొనేది ఎట్లా? ట్రస్టు బోర్డు మేనేజ్ చేసి బినామి రయట్సుకు అమ్ముతున్నారేమోననే అనుమానం వారికి ఉన్నట్లు కనిపిస్తున్నది. నేను ఈ పూట నుంచి కంట కనిపెట్టి ఉండి ఇటువంటివి 9) పర్సంట్ పరిష్కారం వచ్చే వరకు ఆపుదాము. లేదూ, ఎప్పుడైనా ఎడ్వాన్స్ స్టేజ్‌లో ముందుకు వెళ్ళి తగు జాగ్రత్త తీసుకొని ఆ డబ్బు విషయంలో జాగ్రత్త పడదాము అని మనం చేస్తున్నాను. ఈ దేవాలయాల ట్రస్టీల విషయంలో మనకు చాల అనుభవాలు ఉన్నాయి. మన దేశంలో ఉన్న చిక్కులు ఇతర రాష్ట్రాలలో లేవు. ముఖ్య మంత్రిగారు యు.పి లో ఈ దేవాలయాల విషయంలో రిఫార్మ్స్ తీసుకు రావాలని విశ్వ ప్రయత్నంచేసి రెండు సంవత్సరాలు కష్టపడి ఇక్కడ నుంచి నిష్ణాతులను రప్పించుకొని మాడల్ యాక్టు వ్రాసి వెడితే ముందుకు సాగలేదు. ఉత్తరాదిలో ఉన్న ఇబ్బంది ఇక్కడ లేదు. మన శాసనసభలో చాల ఉపయుక్తంగా ఆలోచనలు చేస్తున్నారు. పీటితో ప్రభుత్వం ఏకీభవిస్తున్నది పాతకాలం, గడిచినంతకాలం గడవదు. సంవత్సరాలు గడిచినాయి. కొన్ని మాసాలు ఓర్చి ఉండవలసింది అని చెపుతున్నాను. వారు చెప్పినది నిజమే. ఒక ప్రక్క ఏకీభావం చూపిస్తూ గిక్తహాస్తాలు చూపించారు అని. ఒక నిశ్చయం తీసుకోకుండా తొందరపడి చెప్పడం ఎట్లా? తొందరపడి చెపితే ఇబ్బందులు ఉన్న విషయం గదా! డబ్బు మనం అంతట మనం జేబులోది ఇవ్వడం కాదు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఆ రెస్పెక్టివ్ ట్రస్టు బోర్డు క్వశ్చన్ చేయవచ్చు. వారు కోర్టుకు పోయే పరిస్థితి వున్నది. అర్చక మహాసభలు, ట్రస్టీ మహాసభలు, భక్తుల మహాసభలు పబ్లిక్‌ను పార్టిసిపేట్ చేసుకుంటూ మన అభిప్రాయాలు అమలుపరచవలసిన సాంఘిక సంస్కరణం అయిన శాసనం అవుతుంది. కొంచెం ఓపిక పట్టమని నాయకులందరిని కోరుతున్నాను.

4-40 p m

(శ్రీ కె నరసింహారెడ్డి (భువనగిరి) :—అధ్యక్షా, జాతరు, ఉత్సవాలు జరిగే టప్పుడు సామాజిక సంస్కరణలను ఉద్దేశించి సాంఘిక నాటకాలు వంటి ప్రదర్శనలు అనుమతించడం లేదు ప్రస్తుతం కుల మత నిర్మూలనకు, కట్నాల నిర్మూలనకు ఈ దేవాలయాలలో సాంఘిక హరికథలు, సాంఘిక పురాణాలు, సాంఘిక నాటకాలు కూడా ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను.

శ్రీ వి. వెంకటనారాయణ :—ఇది అభినందనీయమైన విషయమే. కాని రెలిజియస్ ప్లాట్ ఫారమ్. దేవుడి భక్తులు హరికథలు, పురాణశ్రవణం మొద లయిన కార్యక్రమాలు జరిగేటటువంటి ప్రదేశం. సామాజిక ప్రయోజనానికి, సంఘ సంస్కరణకు సంబంధించిన ఆ కార్యక్రమాలు కూడా మంచివే. కాని, ఇక్కడ ప్రతిష్టాపనలు, హిందూమత ప్రచారానికి లోబడి ఈ కార్యక్రమాలు వుంటాయా ? అని సందేహం వెలిబుచ్చే పెద్దలు వున్నారు. దానికి రాజకీయ ప్లాట్ ఫారమ్స్, ఇతర సాంఘికపరమైన ప్లాట్ ఫారమ్స్ వున్నాయి. హరికథలో పిట్టకథలు చెబుతూ వుంటారు. ఆ పిట్ట కథలలో, సంస్కరణలకు సంబంధించిన విషయాలు కూడా చెప్పమని ఆ భాగవతారులకు, భాగవతారిణులకు నేను రిక్వెస్టు చేస్తాను

శ్రీ వి మల్సీందరరావు :—తమిళనాడు ప్రభుత్వం హరిజనులకు అర్చకుల శిక్షణ ఇచ్చి ఎప్పాయింట్ చేస్తున్నారు. ఇక్కడ కూడా ఆ విధముగా హరిజనులకు, గిరిజనులకు శిక్షణ ఇప్పిస్తారా ?

శ్రీ వి. వెంకటనారాయణ :—అర్చకులకు మినిమమ్ వర్కింగు నాలెడ్జి సాంస్కృట్ వుండాలి. అర్చకులకు సంబంధించి మూడు పరీక్షలున్నాయి ఇందులో ఎవరయినాసరే, కుల మత విచక్షణ లేకుండా, ఎవరు పాస్ అయినానరే వారు అర్చకులుగా నియమింపబడతారు. ఆ సాంప్రదాయము వుంది.

శ్రీ వి. మల్సీందరరావు :—ఇంతవరకు ఎంతమందిని ఆ విధముగా బయటి వారిని ఎప్పాయింట్ చేశారు ?

శ్రీ వి. వెంకటనారాయణ :—దానికి సెపరేట్ కొశ్చన్ వెయ్యాలి. ఇది కొశ్చన్ అవర్ కాదు అండచేత, వైష్ణవము, శైవము, వీరశైవము, విశిష్టాద్వయితము వీటన్నింటి సాంప్రదాయాలనుబట్టి చేయవలసి వుంటుంది. గౌరవ సభ్యులు వ్రాస్తే ఆ స్టాటిస్టిక్సు నేను ఇవ్వగలను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—అర్చకుల సాంప్రదాయము చెప్పారు. మంత్రి కావడానికి ఏ సాంప్రదాయము కావాలి ?

శ్రీ వి. వెంకటనారాయణ :—మంత్రికి—ప్రజలయొక్క విశ్వాసం ఉంది. అధిక సంఖ్యాకులు వచ్చి ఆ నాయకున్ని ఎన్నుకుంటే ఆ తరువాత మంత్రి అవుతున్నాడు.

(శ్రీ) ఎస్. జైపాల్ రెడ్డి:— ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్, హరిజనులపట్ల బేవుడికి విశ్వాసం లేదా ? మనం యిన్ని చెబుతున్నాం, దేవాలయాలలో హరిజన అర్చకులను నియమించేందుకు ఎందుకు వణికిపోతున్నాము ? ఎందుకు వెనకాడుతున్నాం ? ఎంతవరకు వీరిని కూడా అక్కడ నియమించరో అంతవరకూ సామాజిక న్యాయం జరగదు.

(శ్రీ) వి. వెంకటనారాయణ:— నేను సిద్ధంగా వున్నాను, జైపాల్ రెడ్డి గారిని యీ అర్హతలున్న వారిని తీసుకురమ్మనమనండి. డాక్టర్సుకుగాని, లాయర్సుకుగాని, టీచర్సుకుగాని యీ ప్రొఫెషన్స్‌కు కొన్ని అర్హతలున్నాయి గదా.

(శ్రీ) ఎస్. జైపాల్ రెడ్డి:— మీరు ప్రొసీడింగ్ యివ్వండి.

(శ్రీ) వి. వెంకటనారాయణ :— అటువంటి అర్హతలున్న హరిజనులు వారి వద్ద వుంటే, తక్షణం పంపిస్తే, వెను వెంటనే వారికి అవకాశం కల్పిస్తాను.

Sri Ch. Parasurama Naidu:— It is our national pride that our philosophy is the best concept, Bhagawat Geeta is accepted to be the best course of live. We have so many temples and so much properties and incomes from those temples. What is the planning and programme of propagating these ideas on a large scale in the way in which the Christian Missionaries and other Missionaries are doing. They are making available their works at a very cheap price almost all at no price. A machinery of propagating is provided very intensely and extensively. What is it that our Department is doing in furtherance thereof ?

(శ్రీ) వి. వెంకటనారాయణ:— ఇప్పుడు పెద్ద యెత్తున మనం పంచి పెట్టడము లేదు. టి.టి.డి. ఫండ్సునుంచి 10 పర్సెంట్ సంస్కృతానికి, 10 పర్సెంట్ భగవద్గీత ప్రాయణం చేసే వారికి చీప్ ఎడిషన్స్ ద్వారా పంచిపెట్టాలని ఆలోచనలో వుంది. నాయుడుగారు చెప్పినది మంచి సలహా, తప్పక త్వరలోనే అది అమల్లోకి వస్తుందని చెబుతున్నాను.

(శ్రీ) బి. టి. ఎల్. ఎన్. చౌదరి:— ఏ ప్రతిఫలాపాయంలేని, ఏ ఫలసాయాదాయం లేని జీర్ణ శీర్ణావస్థలలోనున్న దేవాలయాలలో కనీసం సాయంసమయంలో దీపం వెలిగించడానికైనా ఒక ప్రతిపాదన, ఒక నిబంధన ప్రకారం మంజూరు చేయడానికి సిద్ధంగా వున్నారా ? అందుకు తగిన హామీని యివ్వగలరా ?

(శ్రీ) వి. వెంకటనారాయణ:— ఇప్పుడు పెద్ద యెత్తున తిరుపతి దేవాలయం జీర్ణదేవాలయాల కొరకు చేస్తున్నారు. వారు అప్లికేషన్ పెట్టుకుని, ఆ కన్సర్నడ్ అసిస్టెంట్ కమిషనర్ ద్వారా ఎస్టిమేట్సు తయారు చేయించి పంపిస్తే యిస్తున్నారు. ప్రభుత్వం కామన్ గుడ్ ఫండు నుంచి కూడా యిస్తున్నది.

ఇది చౌదరిగారికి కూడా తెలుసు. ఇటువంటి జెన్యూయిన్ దరఖాస్తులు వుంటే ఆర్థిక సహాయం జరుగుతున్నది.

(శ్రీ సిహెచ్. శ్యామలరావు :—అధ్యక్షా, హరిజనులను అర్చకులుగా నియమించడానికి ఇప్పుడు మంత్రిగారు—దానికి కావలసిన అర్హతలు, ఆ టెక్స్టు పాస్ కావాలని చెప్పారు. ఆ మంత్రాలు, ఆ సిలబస్—చాలా పెద్ద సిలబస్. ఎం.ఎ. పాస్ అయినవారు కూడా ఆ పరీక్షలో పాస్ కావడం కష్టం. అందుచేత, హరిజనులకు ఈ సిలబస్ తగ్గించి పెట్టే ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ వి. వెంకటనారాయణ :—ఈ ఆలోచన రాలేదు. ఈ సదాలోచన తప్పక పరిశీలింపబడుతుంది.

(శ్రీ పి. వెంకటరావు :—నేను బడ్జెట్ స్పీచ్ సమయములో స్ట్రెయిట్‌గా అడిగాను. మీ వద్ద ఏ భూములున్నాయో—అందులో సెక్యూరిటి ఆఫ్ వాటర్ ఎక్కడ వుందో, ఆ భూములన్ని గతములో రెండుమూడు బస్తాలను కౌలుకు ఇవ్వడము జరిగింది. వాటిని పూర్తిగా స్వాధీనము చేసుకుని తిరిగి హయ్యెస్టు కౌలుకు బిడ్ చెయ్యడానికి సిద్ధపడతారా, లేదా ?

(శ్రీ వి. వెంకటనారాయణ :—మేము ఇస్తాము, కాని సాంకేతిక ఇబ్బందులున్నాయి. అందులో ఎవరయితే సక్రమంగా కౌలు ఇస్తూ వుంటాడో, బకాయి పెట్టకుండా వుంటాడో, అతనికి ఇంకా గడువు వుండగా దానిని రద్దుచేస్తే అతను కోర్టుకు పోతాడు. అప్పుడు ఇట్ విల్ బి గుడ్ మనీ ఆఫ్టర్ బాడ్ మనీ అవుతుంది. ఇంకా వారికి గడువు వుండగా స్వాధీనము చేసుకోడానికి ప్రయత్నిస్తే, వారు కోర్టుకు పోతారు. అప్పుడు మనల్ని స్లీడరు మహాశయులు భోంచేస్తారు. ఈ లిటిగేషన్ విషయాల గురించి వ్యక్తిగతంగా వెంకట్రావుగారికి మనవిజేశాను. అందువలన, గడువు పూర్తి అయ్యేంతవరకూ ఓపికపట్టి, ఆ విధంగా చేసుకోవడం మంచిది. ప్రభుత్వం కొన్ని లీగల్ పరిమితులకులోబడి పని చేయవలసి ఉంటుంది. అటువంటి పర్టిక్యులర్ కేసెస్ ప్రాసిక్యూట్ చేస్తే, లీగల్ ఒపినియన్ తీసుకుని తగు చర్య తీసుకుంటాము. ఇటువంటి లీగల్ ఇబ్బందులున్నాయి. మనసు లేక కాదు, వీటిని రఱించి పూర్తి ఆదాయం రప్పించాలనే ఆదుర్దా సభ్యులతోబాటుగా ప్రభుత్వానికి కూడా వుంది.

(శ్రీ కె. బి. సిద్దయ్య (పుత్తూరు) :—బొంబాయిలో చిన్మయ మిషన్ వారు గీతా ప్రచారకులను తయారు చేసి పంపుతున్నారు. తిరుపతిలో అదే పద్ధతిలో గీతా ప్రచారక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి భారతదేశం మొత్తానికి గీతా ప్రచారకులను పంపే ప్రయత్నం చేస్తారా ? గీత వుస్తకాలను అచ్చు వేసి తక్కువకు అమ్ముతాం అంటున్నారు. బైబిలు ఫ్రీగా ఇస్తున్నారు. గీత రూపాయి ఉండేది మూడు రూపాయిలు చేసారు. ఫ్రీగా ఇవ్వాలని సూచిస్తున్నాను.

(శ్రీ వి. వెంకటనారాయణ:—పాజిటివ్‌గా ఆలోచించి ఏమైనా సూచనలు

గౌరవ సభ్యులు ఇస్తే అమలుచేయడానికి సిద్ధంగా ఉన్నాను. మనం ఫ్రీగా ఇస్తే మరల తీసుకువెళ్ళి మార్కెట్‌లో అమ్ముతారు. తప్పక పరిచారం చేసే వలసిన అవసరం ఉంది. నిష్ణాతులైన వారు ఉపన్యాసముల ద్వారా చేస్తూనే ఉన్నారు. స్వామి చిన్మయానంద బొంబాయిలో, మద్రాసులో, హైదరాబాద్‌లో ఉపన్యాసములు ఇస్తున్నారు. ఈ సూచనను టి.టి.డి. వారికి పంపి అమలు చేయడానికి ప్రయత్నం చేస్తాను.

(శ్రీ బి బాలయ్య (కామారెడ్డి):—ఆదివారంనాడు సెలవు ఇవ్వడం వల్ల క్రైస్తవులు చర్చికి వెళ్ళి ప్రార్థనలు జరుపుకుంటున్నారు. మహమ్మదీయులకు శుక్రవారంనాడు ప్రత్యేకమైన పద్ధతిని ఉంది ప్రార్థనలు జరుపుకోడానికి. హిందువులకు పూజ చేసుకోడానికి అటువంటి ఏర్పాటు చేస్తారా ?

(శ్రీ వి వెంకటనారాయణ :—కొందరు శనివారం, కొందరు సోమవారం, కొందరు శుక్రవారం, కొందరు నిత్యం పూజలు చేసుకుంటున్నారు. భక్తికి అడ్డు లేదు, అవధులు లేవు.

Mr. Deputy Speaker :—Now, we will take up voting on cut motion.

Mr. Deputy Speaker :—The question is:

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

For the failure of the Collectors to promptly decide the cases of the land acquisition for the purposes of house sites for weaker sections.

The cut motion was negatived.

Mr. Deputy Speaker:—The question is :

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

The abnormal delay in taking possession of land determined as surplus under the Land Ceiling Act. The work should be completed before the close of the year 1978.

Sri S. Jaipal Reddy pressed for division.

Then the House divided thus:

Ayes: 23; Noes 56; Neutral: Nil.

The cut motion was negatived

Mr. Deputy Speaker :—The question is:

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

Failure of the Government to take up the work relating the preparation of Record of Rights.

Sri S. Jaipal Reddy pressed for division.

Then the House divided thus:

Ayes : 26; Noes: 57; Neturals : Nil.

The ut motion was negatived.

Mr. Deputy Speaker : —The question is :

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

The abolition of the Board of Revenue has not served any purpose since it has been replaced by Commissioners for different subjects, unless the Commissione s are made Ex-Officio Secreteries the change becomes purposeless.

The cut motion was negatived.

Mr. Deputy Speaker :—The question is :

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

Failure of the Government to issue pattadar pass books despite numerous assurances.

Sri S. Jaipal Reddy pressed for division.

Then the House divided thus:

Ayes : 26 Noes: 58; Neturals: Nil.

The cut motionwas negatived.

Mr. Deputy Speaker :—The question is :

To reduce the allotment of Rs. 23,01.98,800 for District Administration by Rs. 100.

To provide financial assistance to the landless poor who have been assigned lands to enable them to reclaim the assigned land and cultivate it.

The cut motion was negatived.

Mr. Deputy Speaker : —The question is :

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

A structural change of the administrative set up at the taluk level is long overdue. The cumbersome procedures obtaining in the taluk office warrant immediate reform for quick redressal of people's grievances.

The cut motion was negatived.

Mr. Deputy Speaker : —The question is :

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

కోదాడ గా రాష్ట్రములో పరిపాటు చేసిన తాలూకాలకు పూర్తి సిబ్బంది వేయక పరిపాలన మందగించినందుకు నిరసనగా—

Sri Poola Subbaiah pressed for division.

Then the House divided thus :

Ayes: 26; Noes: 62; Neturals : Nil.

The cut motion was negatived.

Mr. Deputy Speaker : —The question is :

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

Since the Government have failed in improving the District Administration in such a way as to make it accessable to the common man.

To reduce the allotment of Rs. 23,01,91,800 for District Administration by Rs. 100.

Since the Government have failed in showing the land allotted to the land-less poor persons to the benificiaries.

Sri M. Omkar pressed ror division.

Then the House divided thus:

Ayes : 26; Noes : 62; Netural : Nil.

The cut motion was negatived.

Mr. Deputy Speaker :—The question is :

To reduce the allotment of Rs. 23,01,98,000 for District Administration by Rs. 100.

As the Government is not taking immediate action on people's representation and increase in corruption in Government and non-Government machinery.

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

జిల్లా పరిపాలనలో లోపమువలన, యిండ్లస్థలములు ఇవ్వటంలో, బావుని భూములు భూస్వాములు పట్టా చేసుకున్న వాటిని క్రమంగా పరిశీలించి వెంటనే రద్దు చెయ్యటములో విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Re. 23,01,98,800 for District Administration by Rs. 100.

ప్రజా ప్రతినిధులు, శాసనసభ్యులు వివరములలో జిల్లా అధికారులకు వుత్తరములు ప్రాస్తే వాటికి యేమి చర్యలు తీసుకుంటూవున్నారు తెల్పటానికి విఫలమైన పరిపాలనకు నిరసనగా—

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

జిల్లాపరిపాలనలో అవినీతిని అపహరణ, లంచగొండి విధానము నిరోధించటానికి ప్రజాప్రతినిధులతో కమిటీలు వెయ్యటానికి విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

జిల్లాపరిపాలనలో, తాలూకా పరిపాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావుటలో విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

జిల్లా పరిపాలనలో అవినీతి, అపహరణ, పక్షపాతము, దుర్వినియోగము, అరికట్టుటలో విఫలమైనందుకు నిరసనగా —

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

మెదకు జిల్లా కేంద్రము, పంగారెడ్డిలో వుండుటలో కొనసకువున్న తాలూకాలో వున్న ప్రజలు తీవ్రమైన యమ యాతనలకు గురి అవుతున్నారు పంగారెడ్డి నుండి కేంద్రము మెదకు (సెంటరులో వున్న)కు మార్చనందుకు నిరసనగా —

The cut motions were nagatived.

Mr. Deputy Speaker :—The question is:

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

జిల్లా అధికార్లు ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై జాప్యం చేస్తున విధానానికి నిరసనగా —

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is:

To reduce the allotment of Rs. 23,01,98,800 for District Administration by Rs. 100.

For not providing sufficient staff in the District Administration.

The motion was negatived.

Mr. Deputy Speaker:—The Question is :

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

To criticise the State Government on its failure to bring forward an amendment to the Inam abolition Act, which is pending for many years and which is causing hardship to thousands of poor cultivators.

To reduce allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

To criticise the failure of the State Government in introducing pattedar pass books to the cultivators which can be reliable weapon in the hands of the ryots to fight against corruption.

To reduce the Allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

Splitting up of joint pattas taken up long time ago, is still incomplete. The progress of work is unsatisfactory. A time limit should be prescribed for completion of this work.

The cut motions were negatived.

Mr. Deputy Speaker:—The Question is:

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

సమగ్ర భూసంస్కరణల చట్టము ద్వారా మిగులు భూములను దున్నే వేదలకు యివ్వనందుకు నిరసనగా—

Sri Poola Subbaiah Pressed for Division.

The House divided thus:—

Ayes : 26
Noes : 63
Neutral : Nil.

The cut motion was negatived.

Mr. Deputy Speaker :—The question is:

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

రాష్ట్రములోని రెవెన్యూ డిపార్టుమెంటులోని కాపియిస్టులకు పింఛను పథకము అమలు జరపనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

Since the landless poor people are being evicted indiscriminately from the drainage poramboke lands in the State.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

Since the Government have failed to run efficiently the District Gazetteers Department.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

For the following reasons:

(1) Government have utterly failed in implementation of the land reforms.

2. The Government have failed in the distribution of Government lands to the landless poor.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

Since the Government could not issue pass books to the ryots, correct the records of rights, split the joint pattas and protect the legitimate rights of the protected tenants.

To reduce the allotment of Rs. 6,85,14,000 for Land Revenue Department by Rs. 100.

Since the Government have refused to accept for abolishing the land revenue, water cess and other cesses upto 5 acres of wet land or 10 acres of dry land.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

Since the Government have failed in evecting all the land lords and rich from the Government lands and distributing them to the poor.

To reduce the allotment of Rs. 9,85,41,000 for Land Revenue Department by Rs. 100.

Since the Government have failed to protect the interests of the land-less poor and Harijans and Girijans in Raichatlapadu village known as Dharmaraopet in Narsampet taluka, Warangal District and failed to evict the rich and land-lords from the Government lands.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

Since the Government have failed to punish Sri Sanjeeva Reddy Tahsildar, presently working at Karimnagar for his illegal acts and corruptive pratices committed in Narasempet taluk in Warangal District during 1975-77.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

Since the Government could not protect the interest of the protected tenants at Osirkayapalli village of Ellandu taluk in Khammam District and failed to the take action against the local land lord.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

ప్రభుత్వం ఇవ్వకున్నా ప్రజలే ముందుకు వచ్చి ఇళ్ల స్థలాలు కొని ఇళ్లు కట్టుకొన్నవి. గత ముప్పది పదేళ్ళ సంవత్సరములను డి ఇన్ని గ్రామాలలో ఉన్న నేటివరకు పట్టానుండి తొలగించి గ్రామకంఠములో చేర్చినిదాన్ని గురించి—

To reduce the allotment of Rs. 6,85,41,000 for Laud Revneue Department by Rs. 100.

మెదకు జిల్లా, నర్సాపూర్ తాలూకా, సవకేట గ్రామంలో భూస్వామి అయిన శ్రీ అల్లం వాసురెడ్డిగారు తమభూములు భూసంస్కరణచట్టము క్రింద మిగులుకుండాచేయడానికి, ప్రభుత్వ రికార్డులు(తహసీలు ఆఫీసులోవున్న) వాటిలో చాలా సంవత్సరముల నుండి ఇతరుల ఆధీనములో వున్నట్లుగా వేరే వారలపేర్ల నమోదు చేయించినందుకుగాను సంబంధించిన అధికారులపై యింతవరకు యేమి చర్యలు తీసుకొనుటకు నిరాకరించినందుకుగాను నిరసనగా—

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Ks. 100.

మెదకు జిల్లా, నర్సాపూర్ తాలూకా, నాగారం గ్రామంలో మాజీ పట్వారి, భూస్వామి అయిన శ్రీ లక్ష్మీనారాయణగారు ఎస్. నెం. 119 కారికాడ భూమిని యెవరి అనుమతి లేకుండానే తమపేరిట కాస్రాపాణిలో వ్రాసుకొని ఇతరులకు రూ. 4,000 ఆంజగౌనికి విక్రయించినందుకు. అట్టిదాన్ని రద్దు చేయనందుకుగాను అవసరమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

మెదకు జిల్లా, నర్సాపూర్ తాలూకాలోని, గ్రామం కిష్టాయపల్లిలో ప్రభుత్వము భూములు ఎస్. నెం 42,8, 9, 7, 6, 2, 5, 0 గల భూములు చట్టవిరుద్ధంగా, ప్రభుత్వ ఉద్యోగి, బ్లాక్ డెవలపుమెంటు అధికారి, తమపిల్లల పేరిట తమ పేరిట మరియు ఇతరుల కూడా పట్టాలు పొందినారు. వాటిని ఇంతవరకు రద్దు చెయ్యకుండా మరియు సంబంధించిన రెవిన్యూ అధికారులపై వ్యతిరేకంగా చర్యలు తీసుకునుటానికి నిరాకరించి నందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department py Rs. 100.

మెదకు జిల్లా నర్సాపూర్ తాలూకాలో గ్రామం తిర్మాలపూర్‌లో ప్రభుత్వము లావుని భూములు ఎస్. నెం. 22 గల మిండి.లె భూస్వామి అయిన శ్రీ రుప్పాగారు తమ మైనరు పిల్లలపేరిట గ్రామంలో లేని వారలపేరిట తమ భార్యపేరిట, తమపేరిట పట్టాలు చేసుకొనుటయు మరియు యివికాక అదనంగా ప్రభుత్వము భూములు ఎం. 20 చట్టవిరుద్ధంగా వుంచుకొనుటయు ఇట్టి వాటిని రద్దు చేయటానికి సంబంధించిన అధికారుల వ్యతిరేకంగా చర్యలు తీసుకొనటానికి నిరాకరించినందునకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

మెదకు జిల్లా, నర్సాపూర్ తాలూకాలోని భూస్వాములు ప్రభుత్వ లావుని భూములు చట్టవిరుద్ధంగా పట్టాలు పొందిన వాటిని రద్దుచేయటానికి తాలూకా స్థాయిలో చట్టబద్ధమైన ఎసైన్‌మెంట్ కమిటీ వేయడానికి నిరాకరించినందుకుగాను నిరసనగా—

To reduce the allotment of Rs.6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

రాష్ట్రములో ప్రభుత్వ లావుని భూములు, భూస్వాములు, తమ పిల్లలు చుట్టాలు పేరిట, పట్టాలు పొందిన వాటిని రద్దు చేయటానికి గాను తాలూకా స్థాయిలో చట్టబద్దమైన కమిటీలు వేయటానికి నిరాకరించినందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Departmet by Rs. 100

మెదకు జిల్లా నర్సాపూర్ తాలూకాలోని గ్రామం కాన్యాలలో భూస్వాములు శ్రీ నర్సింహ్మారెడ్డిగారు మొదలగువారు తహసీలు ఆఫీసులో వున్న రికార్డులు 1954 నుంచి 1975 వరకు వున్న అందులో యితరుల పేర్లు అదనంగా చేర్చి, భూసంస్కరణచట్టము క్రింద మిగలు భూములు మిగలకుండా చేసినందుకు గాను, సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకొనటానికి నిరాకరించినందుకు గాను నిరసనగా—

To reduce the allotment of Rs. 5,85,41,000 for Land Revenue Department by Rs. 100

మెదకు జిల్లా, నర్సాపూర్ తాలూకా గ్రామం అన్నారంలో భూస్వాములు శ్రీ దామోదరరెడ్డి మరియు శాంతివర్మారెడ్డిగారు గ్రామంలోని సేద్యము చెయ్యనివారలపేరిట ఎస్. నెం. 261 ఎ.203 (50 ఖి. క్రింద సర్టిఫికేట్లు) గల భూమిని 25 మంది పేరిట భూసంస్కరణ చట్టము క్రింద తప్పించటానికి అప్పుడు వున్న తహసిల్‌దార్‌తో ములాకత్ అయ్యి అన్యాక్రాంతము చేసినందుకుగాను తహసిల్‌దారును వెంటనే సంస్పెండ్ చెయ్య నిరాకరించినందుకు గాను నిరసనగా.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs.100

మెదకు జిల్లా నర్సాపూర్ తాలూకా గ్రామం అన్నారంలో లావూని ప్రభుత్వభూములు ఎస్. నెం. 261-1, ఎ278-18 సెంట్లు గల భూమి భూస్వాములైన శ్రీ శాంతివర్మారెడ్డి, మరియు దామోదరరెడ్డిగారు చట్టవిరుద్దంగా తమ అధీనములో వుంచుకొని అనుభవించినందుకుగాను చర్యలు తీసుకొనటానికి నిరాకరించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 6,85,41,000. for Land Revenue Department by Rs.100

మెదకు జిల్లా నర్సాపూర్ తాలూకాలోని గ్రామం, ఎల్లమ్మగూడెంలో భూస్వాములు ప్రభుత్వ భూములు మాజీ తహసిల్దార్ మరియు సంబంధించినఅధికారులతో కలసి చట్టవిరుద్దంగ ప్రభుత్వభూములను పట్టాలు చేసుకున్నారు, వాటిని రద్దు చేయడానికి మరియు చట్టవిరుద్దంగ పట్టాలు చేసిన అధికారులను వెంటనే సస్పెండుచెయ్య నిరాకరించినందుకుగాను నిరసనగా—

To reduce the allotment of Rs. 5,85,41,000. for Land Revenue Department by Rs. 100

మెదకు జిల్లా, నర్సాపూర్ తాలూకాలోని గ్రామం తిర్మాలపూర్‌లో ప్రభుత్వము లావుని క్రింద భూమిలేని హరిజనులకు, ఇతరులకు ఎన్. నెం.22 మంజూరై పట్టాలు యిచ్చిరి ఇట్టి భూముల భూస్వామి అయిన (శ్రీ) రుప్పాగారు ఆక్రమించిరి దానిపైన బెదకట్ట కావలెనని తహసిల్దార్ గారు నర్సాపూర్ నెం. 6 మరియు 7 క్రింద నోటీసులు యిచ్చిన వెంటనే (శ్రీ) సబ్ కలెక్టరు మెదకుగారు స్టే ఆర్డరు యించ్చినందుకు, చర్యలు తీసుకోనందుకు నిరాకరించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 6,85,41,000. for Land Revenue Department by Rs. 100

మెదకు జిల్లా, నర్సాపూర్ తాలూకాలోని ప్రభుత్వ లావూనే భూములు గ్రామం పూట్లలో గ్రామ పట్వారి శ్రీ సాయలుగారు తమ భార్యపేరిట తమ సహోదరుని పేరిట చట్ట విరుద్ధంగా ఎన్. నెం. 290/1,2,3 పట్టా చేసుకున్నందుకు, అట్టి చట్టవిరుద్ధమైన పట్టాను రద్దుచేసి భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇవ్వనిరాకరించినందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100

మెదకు జిల్లా, నర్సాపూర్ తాలూకాలోని గ్రామం బండపోతగల్‌లో భూస్వామి శ్రీ కృష్ణారెడ్డిగారు, భూసంస్కరణ చట్టము క్రింద మిగులు భూమి మిగలకుండా చేయటానికి నర్సాపూర్ తహసీల్ ఆఫీసులోవున్న 1954 నుండి 1975 వరకు వున్న రికార్డులు పహణీలలో పూర్వమునుండి వస్తువున్న పేర్లను తొలగించి వేరే పేర్లను ప్రవేశనందుకుగాను, రికార్డుకీపర్ ను సస్పెండు చేసి తిరిగి విధులలో మించినందుకు మరియు భూసంస్కరణ చట్టము క్రిందట భూస్వామి పై చర్యలు తీసుకోననిరాకరించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs, 6,85,41,000 for Land Revenue Department by Rs. 100

మెదకు జిల్లా నర్సాపూర్ తాలూకాలో గ్రామం కాసాలలో భూస్వాములు (శ్రీ) మల్లారెడ్డిగారు మరియు శ్రీ వెంకటరెడ్డిగారు నర్సాపూర్ తహసీల్ ఆఫీసులో వున్న రికార్డును 1975 వరకు పహణీలలో ఇతర పేర్లను నమోదు చేయరాదని భూసంస్కరణ చట్టము క్రింద భూమి మిగలకుండా చేసినందుకు యేమిచర్యలు తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100

మెదకు జిల్లా, నర్సాపూర్ తాలూకాలో గ్రామం అజ్జమర్రిలో భూస్వాములు శ్రీ వీరారెడ్డి మరియు శ్రీ గంగారెడ్డి గారు భూసంస్కరణ చట్టము క్రింద భూమి మిగలకుండ చేయడానికి, నర్సాపూర్ తహసీల్ ఆఫీసులోవున్న రికార్డు పహణీల 1954 నుండి 1975 వరకు పూర్వంవున్న వాటినితొలగించి వేరేవా

పేర్లను నమోదుచేసినందుకుగాను సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకున నిరాకరించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,86,41,000 for Land Revenue Department by Rs.100

మెదకు జిల్లా, మెదకు తాలూకా, గ్రామ రాయలమడుగులో భూస్వాములు ఎస్. నెం. 879, 878, 869, 831, 868, 419 (1487 మెదకుసివాగు) లో ప్రభుత్వం శాఖాని భూములు చట్టవిరుద్ధంగా పట్టాలు మరియు తమ ఆధీనములో పుంచుకున్నందుకు వాటిని వెంటనే రద్దుచేసి భూమిలేని వ్యవసాయ కార్మికులకు యివ్వ నిరాకరించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

మెదకు జిల్లా, మెదకు తాలూకాలోని గ్రామం రాయల మడుగులో ప్రభుత్వం లాక్కుని భూములు భూమిలేని హరిజనులకు, వెనుకబడిన వారలకు ఎస్. నెం. 578, 879 మరియు 868 గల భూములపట్టాలు సర్టిఫికట్లు పొంది సర్వే అయిన తర్వాత సేద్యము చేసినవాటిని స్థానిక భూస్వాములు ఆక్రమించి నందుకు, ఎలాంటి చర్యలూ తీసుకోన నిరాకరించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

గ్రామం రాంచాగుపల్లి (మెదకుజిల్లా నర్సాపూర్ తాలూకాలోని) గ్రామ పట్వారికిగాను ప్రభుత్వము రైతులకొక్క, భూములకు కమిషన్ యిచ్చిన, జల వంతగా వసూలుచేసి అపహరించివందుకుగాను నిరసనగా

To reduce the allotment of Rs. 6, 85,41,000 for Land Revenue Department by Rs. 100

నల్గొండ జిల్లా, రామన్నపేటతాలూకా, వైదర్ పూర్ గ్రామములోని 87-170, పొరంబోకు 170- ఎకరములు పేటరామచంద్రయ్యకు పట్టాయిచ్చిన దానిపై బోర్డ్ ఆఫ్ రెవిన్యూ రామచంద్రయ్య పట్టాను రద్దు పరచినప్పటికి బోర్డు ఆర్డరును తాలూకా రెవిన్యూ అధికారులు అమలు పరచవందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పెద్దదేవలపల్లి రిజర్వాయరులో మునిగి పోయిన యిండ్లకు, యిప్పటికీ నష్టపరిహారము యివ్వించక పోవడానికి నిరసనగా-

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100.

Failure of the Government in preparation of land records as per the Records of the rights Act, even though the same is going to be repared in Andhra.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100

ల్యాండు రికార్డ్సు, మరియు సర్వే సెటల్ మెంటు చట్టమునకు విరుద్ధముగా గ్రామ కంఠములో కలిసిన తహసీల్ ఆఫీసు మరియు పోలీసు స్టేషనులకు గల స్థలమును సబ్-డివిజన్ డై రెక్టరు సర్వే మరియు సెటిల్ మెంటువారి ఆదేశమునకు విరుద్ధముగా) చేయించి, సస్పి మెంటరి నేతువారు జారిచేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Deqartment by Rs. 100

As the Government could not pay compensation to the farmers who was lost the land in canal excavation of Chalivagu project in Chanakadapaka village of Parkar Taluk.

To reduce the allotment of Rs. 6,85.41,000 for Land Revenue Department by Rs. 100

Faiure of the Government in giving the land in possesion to Sri Mudutha Shankaraiah, even though five years are over after giving land patta to him.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100

As the Government could not provide even a foot path and cart track to Damannapet Hamlet of Ooruganda, Taluk and district Warangal.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100

As the Government could not appoint qualified Village Officers so far in Telangana Area, due to delay in appointment the vattanaers have gone to court.

To reduce the allotment of Rs. 6,85,41000 for Land Revenue Department by Rs. 100

As the Government could not give patta to the Harijans of Prodduturu village, Vuyyuru Constitueney Krishna District even then it was in the possession of Harijans for the last few years.

మెదకు జిల్లా, నర్సాపూర్ తాలూకాలోని, గ్రామం దేవలపల్లిలో ప్రభుత్వంలా పూని భూములు మాజీపట్వారీ శ్రీ నర్సింహ్ములు తన పేరిట తమకుసంబంధించినవారల పేరిట ఎన్. నెం. 117/7-8, 117/2 గల భూములు ప్రభుత్వ ఉద్యోగుల అనుమతి లేకుండానే ప్రభుత్వం రికార్డులో తమ పేర్లు నమోదు చేసుకొని పట్టాలు పొందినందుకుగాను వాటిని వెంటనే రద్దుచేసి భూమి లేని హరిజనులకు ఇతరులకు ఇవ్వటానికి నిరాకరించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100

చిత్తూరు జిల్లా, పుత్తూరు తాలూకా ఆఫీసుకు అవసరమైనంత సిబ్బందిని నియమించక పోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,85,41,1000 for Land Revenue Department by Rs. 100

చిత్తూరు జిల్లా, పుత్తూరు తాలూకాలో జాయింటు పట్టాలు దర్దుచేసి విడివిడిగా పట్టాలు మంజూరు చేయుటలో విఫలమయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,85,41,000/- for Land Revenue Department by Rs. 100

చిత్తూరు జిల్లా పుత్తూరు తాలూకాలో భూములు కొనినా, అమ్మినా, సంక్రమించిన దశాబ్దాలుగా రెవిన్యూ లెక్కలలో పట్టాలు మార్చనందుననిరసనగా.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100

భూములు చేతులు మారి దశాబ్దాలు అయినా, రెవిన్యూ లెక్కలలో పట్టాలు మార్చడంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,85,41,000 for Land Revenue Department by Rs. 100

ప్రతికుటుంబమునకు, ఆయాకుటుంబంలోని సభ్యులు, కుటుంబ యజమాని, కుటుంబం యొక్క- తకరారులేని exclusive పొలాలు అందుకు సర్వేనెంబర్సు విస్తీర్ణం, మళ్ళింపు. స్కెచ్ప్లానులు, మరియు జాయింటు పొలాలు వివరములు, ఇల్లు వివరములు, ఇతర పొత్తులు వివరములు, మరియు జనన మరణములు, తాకట్టులు, అమ్మకము, కొనుగోలు, అగ్రిమెంట్లు నమోదు చేయుటకు అనువైన సమగ్ర కుటుంబ చిట్టాను మంజూరు చేయుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the al otment of Rs. 2,06,40,500 for Stamps & Registration by Rs. 100

For criticising the state government's failure to arrest the naked corrupt practicas that are going on in the Registration Department.

To reduce the allotment of Rs. 2,06,40,500 for Stamps& Registration by Rs. 100

To highlight the unimagisnative approch of the Government in preparing basic data on market value of lands for purposes of valuation of documents and refusing to accept this value for payment of compensation when lands are acquired.

To reduce the allotment of Rs. 2,06,40,500 for Stamps & Registration by Rs. 100

రాష్ట్రములోని వివిధ రిజిష్ట్రారు ఆఫీసులలోతగిన మొత్తములలో రైతులకు స్టాంపులు దొరకక నానా యిబ్బందులు పడుచున్నందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 2,06,40,500 for Stamps& Registration by Rs. 100

రాష్ట్రములోని వివిధ రిజిష్ట్రారు ఆఫీసులలో నెలకొని వున్న మామూళ్ళ వేరిట తీసికొనుచున్న లంచమునకు నిరసనగా

To reduce the allotment of Rs. 2,06,40,500 for Stamps& Registration by Rs. 100

Registration యంత్రాంగములో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావలసిన అవసరంవున్నది. ఈ మార్పులు తీసుకురావడానికి విశేషణ చేసేందుకు అనుభవులైన ప్రతినిధులతో కమిటీ వేసి పరిశీలన చేసేందుకు నిరాకరించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,06,40,500 Stamps & Registration by Rs. 100

ప్రతి రిజిస్ట్రేషను ఆఫీసులో అంచగొండి విధానమును అరికట్టడానికి ప్రజా ప్రతినిధులతో అంటే రైతు కార్యకర్తలతో. హరిజనులతో మరియు వెనుకబడిన ప్రతినిధులతో కమిటీని నియమించుటకు చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,06,40,500 for Stamps & Registration by Rs. 100

హరిజనులు మరియు వేదబలహీనవర్గాల అంటే ఎ, ఏ లోపలవున్న కమతాలకు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజ్ మరియు స్టాంప్ డ్యూటీ మినహా చెయ్యనందుకు నిరాకరించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,06,40,500 for Stamps & Registation by Rs. 100

ప్రతి తాలూకా సెంటరులో రిజిస్ట్రేషను ఆఫీసులు నిర్ణయించని పర్యవసాన రైతులకు, ప్రజలకు విపరీత ప్రయాసలకు గురికావసివస్తున్నారు. కావున వెంటనే మినిటి బొగ్గునతాలూకా సెంటరులో ఆఫీసులు ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,06,40,500 for Stamps & Registration by Rs. 100

ఆకాస్త్రీయమైన భూములు అంచనాలు సిద్ధంచేసి భూములు విలువలుపెంచి విపరీతంగా రిజిస్ట్రేషను ఫీజుతీసుకొనుటవలన రైతులు విపరీతమైన నష్టమునకు గురి అవుతున్నారు, భూములు విలువలను పునఃపరిశీలన చెయ్యి నిరాకరించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2,06,40,500 for Stamps&Registration by Rs.100

రిజిస్ట్రేషను కొరకు స్టాంప్‌డ్యూటీ తగ్గించనందుకు గాను

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

Failure of the Government to provide relief to tappers by granting exemption from payment of free tax and free owner rent.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

For the failure of the State Government to give tree for the tapper on a long scale and on rational rate.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

Large scale corruption and malpractices in the Excise Department.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

To criticise the policy of the Government in encouraging Excise Contractors to the detriment of tappers and tappers societies.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

Total negligence on the part of the Government in dealing with the problems of taddy tappers like constitution of a welfare fund ex-gtatia payment for accidents etc.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

రాష్ట్రములోవున్న గౌడలకు, గీసేవానికే కల్లు చెట్లును యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

గీసేకార్మిక నికే యీత చెట్లు అనే విధానాన్నిపూర్తిగా అమలు జరిపి, గీత కార్మికులకు వుపాధినికల్పించి, యీవృత్తిలో మధ్య దళారులను నీర్మూలించనందుకు నిరసనగా.

Mr. Dy. Speaker:— The cut motions were negatived.

Mr. Dy. Speaker:—The Question is:

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

Since the Government have not accepted to fix up a flat rate at Rs. 15 per taddy tree and Rs 10 per sendhi tree and to abolish the enhanced tree tax from the tapper and for not accepting to enhance the ex-gratia amount to the tune of Rs. 5,000 and Rs. 2,000 for the killed and injured respectively in the accidents falling from the trees.

Sri M. Omkar pressed for Division.

The House divided thus:

Ayes 24; Noes:—63/ Neutrals nil.

The motion was negatived.

Mr, Deputy Speaker :—The question is:

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

కల్తీవిరోధచర్యలు తీసుకొనటానికిఇన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ సిబ్బందిని పెంచటానికి మరియు అధికారములు పెంచటానికి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

మెదకు జిల్లా, నర్సాపూర్ తాలూకాలోని కల్తీనిరోధకచర్యలు తీసుకోవటానికి సంబంధించిన అధికారులు, ముసాఫరులతో ముఠాకాత్ అయి, విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

ఈతచెట్లు, తాటిచెట్లయొక్క రక్షణగురించి ప్రత్యేక సిబ్బందిని నియమించి తగినరక్షణ కలిగించటానికి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

కల్తిరోధక చర్యలు తీసుకొనటానికి ఏర్పడిన ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ అధికారులు తీవ్రమైన చర్యలు తీసుకొనటకి విఫలమైన కు నిరసనగా—

The cut motions were negatived.

Mr. Deputy Speaker:—The question is

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

ప్రతి ఎక్సైజ్ యిన్స్‌పెక్టరుకు సెంటరులో నివాసభవనము నిర్మించవలసిన అవసరమున్నది, కాని ఇట్టి భవననిర్మాణములకు కేటాయించనందుకు నిరసనగా.

Sri K.B. Siddaiah pressed for Division:
The House divided this
Ayes-21, Noes-63, Neutrals-Nil
The cut motion was negatived,
Mr. Deputy Speaker:—Now the question is:
To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

రాష్ట్రములో గీత పారిశ్రామిక కుటుంబములకు సంఘముల యొక్క స్థాయిని బట్టి, వ్యక్తిగత పూచీపైన ప్రభుత్వము బ్యాంకునుండి పరపతి ఇప్పించటానికి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the aliotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

రాష్ట్రములో గీత పారిశ్రామిక సగటు నెలవారి బైటకు, ఎక్కువవుండి, ఈతచెట్లు మరియు తాటిచెట్లకు చెల్లించవలసిన రేట్లుకూడా ఎక్కువ వున్నందున వాటిని తగ్గించటానికి నిరాకరించినందుకు నిరసనగా.

To reduce the the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

కల్తి కల్లు మరియు సారాయి ప్రజలు సేకరించుటలో ఆరోగ్యముకు తీరని నష్టము జరుగుతూవున్నది. ఇట్టి దానిని నిరోధించటానికి తీవ్రమైన చర్యలు తీసుకొనటానికి నిరాకరించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100.

ఇట్టిశాఖలలో అవినీతి, దుర్వార, అంచగొండి విధానము నిర్మూలించటానికి అవసరమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా —

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100/

రాష్ట్రములో గీతపారిశ్రామిక సంఘములలో గీత పారిశ్రామిక కేతరులు ప్రవేశించి విపరీతమైన లాభాలు సంపాదించుకుంటున్నారు. ఇట్టి సంఘముల గురించి పరిశీలన చేసేటందుకు ప్రజాప్రతినిధులతో కమిటీ వేసే టందుకు నిరాకరించినందుకు నిరసనగా.

To reduce the allotment of s. 5,25,81,000 for Excise Administration by Rs. 100

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకాలోని నర్సాపూర్, జక్కుపల్లి, అన్నారము, దొంతి, గోమారము మొదలగు గీత పారిశ్రమిక సంఘములలో గీత పారిశ్రమికేతరులు, భూస్వామ్యోత్కులు ప్రవేశించి గీతపారిశ్రామికులకు లభించే లాభాలు కాజేయటానికి నిరసనగా.

To reduce the allotment of s. 5,25,81,000 for Excise Administration by Rs. 100/

చెట్టుకింత అని రేటు నిర్ణయించి మొత్తం గీసేవానికే చెట్టు విధానం అమలు జరిపి వ్యత్యాసములు లేకుండా యూనిఫార్మల్ రేటు నిర్ణయించని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of s. 5,25,81,000 for Excise Administration by Rs. 1

పర్వానలు ఇచ్చు పద్ధతి రేంజికే పరిమితం చేయకుండా తాలూకాలకు అని నిర్ణయించిన ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా.

To reduce the allotment of Rs. 5,25,81,00 for Excise Administration by Rs. 1

పాట్లేదాన్లకు ఇన్సెంటివ్ మాని సంతతిసొమ్మన్న పేరుతో పెంచిన భారాన్ని గీతకార్మికులపై రుద్దజూచే ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100/

తాటి, ఈత చెట్లు నుండి పడి అకస్మాత్తుగా మరణించిన లేదా వికలాంగులైన వారికి, ఎక్స్‌గ్రేషియా చెల్లించలేని ప్రభుత్వ బడ్జెటుకు నిరసనగా.

To reduce the allotmen of Rs. 5 25,81,000 for Excise Aministration by Rs. 100/

తాటి, ఈత చెట్ల నుండి దొరకు ముడిసరుకులతో కుటీర పరిశ్రమలను నెలకొల్పగల ఉద్దేశములేని ప్రభుత్వ బడ్జెటుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Adminstration by Rs. 100/

తాటి, ఈత చెట్లకు తిరిగి మొదళ్లపై పన్ను గీత కార్మికులమీద పెంచదలచుకున్న ప్రభుత్వ బడ్జెట్‌కు నిరసనగా.

To reduce the allotment of Rs. 5.25,81,000 for Excise Administration by Rs 100

కల్లు గీత వృత్తిపై వేలము పాటలు రద్దు చేయలేని ప్రభుత్వ బడ్జెట్‌కు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 1

ప్రతి గ్రామములో ఒక లైసెన్సు సారాకొట్టుకు వుండగా మానుకోట తాలూకా వరంగల్లు జిల్లాలో 6కు మించి అక్రమముగా విక్రయించుటకు పూను కొన్న గ్రూపు కంట్రాక్టర్లను నిరోధించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100/

4 మాసములు అర్ధ పన్ను డిపాజిటుకు బదులు 2 మాసములు అర్ధ పన్నుకు కుదించుటకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25.81,000 for Excise Administration by Re. 1

సారాయి దుకాణం గ్రూపులుగా చెట్టు హ్రాజు చేయుటకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 fos Excise Administration by Rs. 100/

వరంగల్లు జిల్లా పర్కాల తాలూకా గట్లకానిపర్తి ఎం. రామస్వామిగారు చెట్టుమీదనుండి క్రిందపడగా కాలువిరిగిన వేటివరకు నష్టపరిహారముగా 2000.00 చెల్లించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Re. 1

వరంగల్లు జిల్లాలో 4, 5 గ్రామముల దుకాణము కలిపి ఒకే దుకాణముగా పెట్టుటవలన చిన్న దుకాణము దారులు పాటలో పాల్గొన లేకపోవుచున్నారు కనుక విడి, విడి దుకాణము హ్రాజు పెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

చిత్తూరు జిల్లాలోని పుత్తూరు తాలూకాలో విపరీతంగా నాటు సారాయి తయారుచేసి ప్రభుత్వ సారా బదులు నాటు సారాయి అమ్ముచున్నందున తగిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

చిత్తూరు జిల్లాలోని పుత్తూరు తాలూకా నుండి విపరీతంగా, కార్లలో, లారీలలో, వ్యానులలో నాటు సారాయి తమిళనాడు రాష్ట్రమునకు జరుగుచున్న దొంగ రవాణాను నిలుపదలచేయక పోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

ప్రభుత్వ సారా, కల్లు అంగళ్ళను గ్రామమునకు దూరముగా వుంచక గ్రామాల మధ్య నుంచి వాతావరణం కలుషితం చేయుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

ప్రజలు విజ్ఞప్తి చేసికొనినా, చిత్తూరుజిల్లా, పుత్తూరు తాలూకా మహాదేవపురం గ్రామంలో వున్న సారాయి కొట్టును మార్చనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 5,25,81,000 for Excise Administration by Rs. 100

మద్యపానమును నిషేధము చేయనందున నిరసనగా—

To reduce the allotment of Rs. 4,89,50,000 for Commercial Taxes Administration by Rs. 100

Hardships caused to agriculturists by the levy of sales tax on jaggery.

To reduce the allotment of Rs. 4,79,50,000- for Commercial Taxes Administration by Rs. 100

శ్రీకాకుళం జిల్లా, గిద్దలూరు తాలూకాలోని కృష్ణదేవరాయలనాటి, ఎంద రాజమ్మచే నిర్మించబడిన రాష్ట్రములోనే పెద్ద చెరువైన కంభాం చెరువుకు ఒక శాశ్వత జలాధారము చూపక, ఒకటవ నీటివనరుగా చూచుటకు నిరసనగా—

To reduce the allotment of Rs. 4,79,50,000 for Commercial Taxes Administration by Rs. 100

నెల్లూరు జిల్లాలోని, మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు తాలూకాకు సోమశిలప్రాజెక్టు ఉత్తరకాల్వద్వారా నీటిని వ్యవసాయమునకు అందించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,79,50,000- for Commercial Taxes Administration by Rs. 100

రాయలసీమకు కృష్ణాజలాలను తరలించనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 4,79,50,000 for Commercial Taxes Administration by Rs. 100

నాగార్జునసాగరు కుడికాల్వనీరును శాశ్వితముగాకరువుతో బాధ పడే పాడ్యాల కవిగిరి, కందుకూరు తాలూకాలకు రానందుకు,అందుకుగాను యింతవరకు కనీసము ఇన్ వెస్టిగేషన్ అయినా పూర్తి చేయనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 4,79,50,000 for Commercial Taxes Administration by Rs. 100

రాష్ట్రములోని బెల్లం ఉత్పత్తిదారులపై విధించిన అమ్మకపు పన్నును రద్దు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 4,79,50,000 for Commercial Taxes Administration by Rs. 100

పెద్దవాడపారు నుండి కమర్షియల్ టాక్సు బకాయలు సక్రమంగా వసూలు చేయక వ్యాపారులను పీడించు పద్ధతికి నిరసనగా.

To reduce the allotment of Rs. 4,79,50,000 for Commercial Taxes Administration by Rs. 100

కమర్షియల్ టాక్సెస్‌లో విపరీతముగా పెరిగిన అంచగొండితనమును నిరోధించనందుకు గాను.

To reduce the allotment of Rs. 2,24,11,000 for Political and Other pensions by Rs. 100

స్వాతంత్ర పోరాటములో మరియు తెలంగాణా పోరాటములో మరణించిన అమరవీరుల కుమారులకు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా విద్యా, వైద్య చికిత్స కల్పించుటలో విఫలమైనందుకుగాను నిరసనగా.

To reduce the allotment of Rs. 2,24,11,000 for Political and Other pensions by Rs. 100

అత్యవసర పరిస్థితిలో, పేరోల్ పైనవున్న (శ్రీ లక్ష్మీవరప్రసాద్ మెదక్ జిల్లా, నర్సాపూర్‌లోని, శివంపేట నివాసి) దేశము భోగుండాలు హత్యచేసినందుకుగాను. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వము pension మరియు ఆర్థిక సహాయము చేయటానికి పిఛారు చెయ్యనందుకు గాను నిరసనగా.

To reduce the allotment of Rs. 2,24,11,000 for Political and Other pensions by Rs. 100/-

మాజీ శాసన సభ్యులు, అసెంబ్లీలో కాలపరిమితి తక్కువ వున్న వారలకు చట్టములో సవరణ తీసుకు వచ్చి, వెంటనే పెన్షన్ ఇవ్వనందులకు, ఇంతవరకు చర్యలు తీసుకురానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,24,11,000 for Political and Other pensions by Rs. 100/-

రాజకీయ బాధితులుగా మిర్యాలగూడెం తాలూకాలో 50 వేల విలువ గలిగిన భూ పట్టాయిచ్చిన వారికి పింఛను మంజారు యిచ్చిన దానికున్న, ఇ జూర్ నగర్ తాలూకాలో అసలు రాజకీయ బాధితుడు కానప్పటికి గుంటి వీరప్ప అనే వారు దొంగ సర్టిఫికెట్ల ద్వారా రాజకీయ బాధితుల పింఛను పొందటానికి నిరసనగా—

To reduce the allotment of Rs. 2,24'11,000/- for Political and Other Pensions by Rs. 100/-

హుజూర్ నగర్ సమితి ఆఫీసుముందు, రాజకీయ బాధితులుగా పాలరాతిపై చెక్కబడి, స్వాతంత్ర్య సమర యోధులుగా ఆనాటి మంత్రిగారు పై తము గుర్తించి, శంఖుస్థాపన చేసినప్పటికి, వారికి ఈ నాటివరకు పింఛను మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 19,97,81,000 for Relief on Account of Natural Calamities by Rs. 100/-

To point out the need for the appointment of a Committee to monitor and evaluate the rehabilitation programmes undertaken by the Government.

The cut motions were negatived.

Mr. Deputy Speaker :—Now the question is :

To reduce the allotment of Rs. 19,97,81,000 for Relief on Account of Natural Calamities, by Rs. 100/-

For not enhancing the ex-gratia amount for fire victims to the tune of Rs. 1,000 per house.

Sri M. Omkar :—Pressed for division.

The House divided thus.

Ayes—24-Noes-65-Neutrals-Nil.

The Cut motions was negatived.

Mr. Deputy Speaker :—Now the question is.

to reduce the allotment of Rs. 61,95,300 for Administration to Religious Endowments by Rs. 100/-

To point out the misuse of funds of the T. T. D. and diversion of funds for purposes not contemplated under the Act.

To reduce the allotment of Rs. 68,95.000 for Administration of Religous Endowments by Rs. 100/-

Failure to take given grant to the temple maintence in Contonment of Civil area and construction of Sri Venkateshwara Perumal Temple. New Bhoiguda, Secunderabad.

The Cut Motions were negatived.

Mr. Deputy Speaker :—Now I put the Demands to vote.

The question is :—

That the Government be granted a sum not exceeding Rs. 23,01,98,800/- under Demand N,VI–Distrlct Administration.

" that the Government be granted a sum not exceeding Rs. 6,85.41,000 under Demand No: VII–Land Revenue Department".

" that the Government be granted a sum not exceeding Rs. 2,06,40,500 under Demand VIII Stamps and Registration ".

" that the Government be granted a sum not exceeding Rs. 2,24,11,000 under Demand No: XIX-Political and other pensions

"that the Govenment be granted a sum not exceeding Rs. 19,79,81,000.-uuder Demand No. XXX- elief on Account of Natural Caamities".

"that the Government be granted a sum not exceeding Rs.. 5.25,81,000· under Demand No.IX-Excise Administration"

"that the Govrenmnet be granted a sum not exceeding Rs. 4,79,50,000/- under Demand No, X–Commercial Taxes Administration. "

"that the Government be granted a sum not exceeding Rs. 63.95,000/– -under Demand No. XXXII- Administration of Religious Endowments.

The motions were adopted and demands granted.

Annual Financial Statement (Budget) 78-79
(Voting; of Demands For Grants).
Housing ; Urban Development : Labour & Employement:
Relief And Rehabilitation, Community Development.

Minister for Housing and Youth (Sri K. Ranga Rao) :—Sir, I beg to move:

"that the Goverment be granted a sum not exceeding Rs. 4,86,22,400-under Demand No.XXII–Housing.

Minister for Muncipal Administration (Sri V.Nageswara Rao):–Sir, I beg to move :

"that the Government be granted a sum exceeding" Rs. 32,81,67.000- under Demand No. XXIII -Urban Deveiopment.

Explanatory notes are kept in the Library.

Minister for Labour & Employment (Sri G. Venkat Swamy) :— Sir, I b g to move.

that the Government be granted a sum not exceeding Rs. 4,29,30,000 under Demand No.XXV–Labour and Employment.*

Minister for Rehabilitation & Wakfs (Sri Ahemd Shareef): – Sir, I beg to move :

that the Government be granted a a sum not exceeding Rs. 55,81,000 under Demand No:XXXI-Relief and Rehabilttation.*

Minister for Panchayat Raj (Shri M. Baga Reddy) :—Sir, I beg to move:

that the Government be granted a sum not exceeding Rs. 22,28,52,000 under Demand No. XL– Community Development.*

Mr. Deputy Speaker : —The motions were moved. Now the members will move the cut Motions.....

Sri C. Janga Reddy :—Sir, I beg to move.

To reduce the allotment Rs. 5,62,53,000 for Loans to Government Servants and other Miscellaneous loans by Rs. 100/—

ప్రభుత్వఉద్యోగులకు ఇండ్ల నిర్మాణమునకై పడినంత అప్పుల సౌకర్యము కలిగించనందులకు నిరసనగా—

Sri S. Jaipal Reddy :—Sir I beg to move:

To reduc ethe allotment of Rs. 4,86,22,400/– for Housing by Rs. 100/—

To stress up on the need to undertake a crash programme of low cost housing for the rural and urban houseless poor.

Sri M. Omkar ;— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 4,86,22,400/– for Housing by Rs. 100/—

Since the Government have not accepted to draw a master plan having time bound programme of 5 years to provide houses to all the needy people in the rural and urban areas.

Sri Poola Subbaiah :—Sir, I beg to move ;

To reduce the allotment of Rs. 4,86,22,400/– for Housing by Rs. 100 —

గ్రామసీమలలోని యిండ్లు లేని వేదలకు, కేరళ నమూనా యిండ్లు కట్టించక అవస్థలపాలైనందుకు నిరసనగా.

* Explanatory notes were kept in the Library.

Sri C. Janga Reddy :—Sir I beg to move.

To reduce the allotment of Rs. 4,86,22,400/– for Housing by. Rs. 100

గ్రామ ప్రాంతము హౌసింగ్ సమస్యలను తీర్చుటకు ఒక సంస్థను ఏర్పాటు చేయనందులకు నిరసనగా—

Sri S. Jaipal Reddy :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 32 1 67 000 for Urban Development by Rs. 100

To highlight the drinking water scarcity in the twin cities.

To reduce the allotment of Rs. 32,81,67,000 for Urban Development by Rs. 100

The bad condition of ro s in the twin ci s.

To reduce the allotment of Rs. 2 67,000 for Urban Development by Rs. 100

Failure of the Government to impleme t the recomendations of the Narsimham Committee to increase the resources of Municipalities.

To reduce the allotment of Rs. 2 81 67,000 for Urban Development by Rs. 100

To emphasize the need to set up a Finance Commision to recommend sharing of State taxes with Municipalities.

To reduce the allotment of Rs. 32,81 67,000 for Urban Development by Rs. 100

To criticise the steep increase in the rates of property tax in the Municipal towns of the state without any increase in civic amenities.

Sri M. Omkar :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 32,81,67,000 for Urban Development by Rs. 100

Since the Government have miserably failed to construct the lower Maneru Project to supply drinking water to Warangal District.

Sri B. achandra Rao :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 32,81,67,000 for Urban Development by Rs. 100

Failure to sanction sufficient water to Malkajgiri village instead of I lakh gallons, supplying only 40,000.

To reduce the allotment of Rs. 32,81,67,000 for Urban Development by Rs. 100

Failure of the constructing the Town Hall at Secunderabad by Muncipal Corporation of Hyderabad.

To reduce the allotment of Rs. 32,81,67,000/-for Urban Development by Rs. 100/—

Failure te give allotment funds to H.U D.A. for the Development works of Roads, Flyover Bridges, Sub-ways.

To reduce the allotment of Rs. 32,81,67,000/—for Urban Development by Rs. 100/—

Failure to increase the water supply to the Contonment Board Secunderabad, Requested for 5 lakh gallons.

C. Jangan Reddy :—Sir, I beg to move.

To reduce the allotment of Rs. 32,81,67,000/- for Urban Development by Rs. 100/—

ఢిల్లీలో ఉన్న అర్బన్ డెవలప్‌మెంట్ బోర్డువారి డబ్బును రాష్ట్ర ప్రభుత్వం సరిగా వినియోగించనందుకు నిరసనగా

Sri Ch. Rajeswer Rao :—Sir, I beg to move.

To reduce the allotment of Rs. 4,29.30,000/ for Labour and Employment by Rs. 100/—

For failure to refer for adjudication the dispute between the anagement and workers of the Anakapalli Merchants Association eternity Hospital, Anakapalli, Visakhapatnam District.

Sri S. Jaipal Reddy :—Sir, I beg to move.

To reduce the allolment of Rs. 4,29,30,000/- for Labour and Employment by Rs. 100—

To udertake a census of unemployed and under-emplyed persons in rural and urban areas with a view to work out plans for their gainful employment.

To reduce the allatment of Rs. 4,29,30,000/- for Labour and Employment by Rs. 100/—

To stress the need for taking the date af registration in the Employment Exchange for purpose of age limits prescribed for appointment to the State Services.

To reduce the allotment of Rs. 4,29,30,000/- for Labour and Emploment by Rs. 100—

Failure of the Government to enforee minimum wages for Agricultural labourers.

Sri M. Qmkar :—Sir, I beg to move.

To reduce the allotment of Rs. 4,2,30,000/—for Labour and Employment by Rs. 100/—

Since the Government wave failed to protect the interests of the working class against the onslangats of the managment and for its failure in providing employment to the unemployed educated and un-educated people.

To reduce the allotment of Rs. 4,29,30,000/-for Labour and Employmnt by Rs. 100/-

Since the Government have failed in gaetting re-opend the Karim Beedi Factory in Warangai, in getting implemented the fixed wage rates to the Beedi Workers working in the Beedi Factories commission branches and Ghar Khatars in the Warangal City.

To reduce the allotment of Rs. 4,29,30,000/-for Labour and Employment by Rs. 100-

Since the Government have failed in stoping the retrecnment in the Azam Jahi Mills, Warangal.

Sri N. Raghava Reddy :— Sir, I beg to move.

Sri S. Jaipal Reddy :—Sir, I beg to move

To reduce the allotment of Rs. 22,28,52,000/-for Commmunity Development by Rs. 100/-

To stress the need for a re-orientation of Plan strategy for intergrated rural development by adopting area planing and transfering workers for the same.

Sri M. Omkar :—Sir, I beg to move.

To reduce the allotment of Rs. 22,28,52,000/-for Community Development by Rs. 100/-

Since the Government have misarably failed to construct Lower maneru Project to supply water for drinking to Warangal City.

Sri A. Vasudeva Rao :—Sir, I beg to move.

To reduce the allotment of Rs. 22,28,52,000/-for Community Development by Rs. 100/-

సంపూర్ణ ఆర్థిక అధికార వికేంద్రీకరణ జరిపి పంచాయతీలను శక్తివంతం చేయటంలో ప్రభుత్వ వైఫల్యాన్నిగురించి.

Mr. Deputy Speaker :—Cut motions moved.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :—అధ్యక్షా, ఇవి చాలా ముఖ్యమైన డిమాండ్లు. 27 వేల గ్రామాలకు సంబంధించిన కమ్యూనిటీ డెవలప్‌మెంట్ గురించి కొన్ని ముఖ్యవిషయాలు మందు మాట్లాడదలచుకున్నాను, వేద నుండి, తురుష్క కాలం నుండి మన దేశంలోని గ్రామాలలోని మన ప్రజలు మొత్తం ప్రపంచంలో

గొప్ప పరిజలుగా కీర్తి పొందారు. ఈనాడు దేశం నిర్వీర్యమై పరిజలంతా వేదరికంలో నలుగుతున్నారు. మనం అనుకున్న పంచాయితి రాజ్ వ్యవస్థ కేవలం ఒక డిపార్టుమెంటు గానే మిగిలిపోయింది. పంచాయితి వ్యవస్థను ఒక ఉద్యమంగా, ఒక పునర్నిర్మాణ కార్యక్రమంగా మనం తీసుకోకపోవడం పొరబాటని మనవిచేస్తున్నాను. ఇది మహత్తరమైన ఉద్యమం. వేద కాలం కూడా ఈ గ్రామాలకు చాలా ప్రాముఖ్యత వుండేది. అథర్వణ వేదంలో సభాచమాం సమితాశ్చావతాం ప్రజాపతే ర్దుతరౌ సంవిధానే అని వుంది. సభలు, సమితులు ప్రజాపతికి కవల కుమార్తెలు అన్నారు. గ్రామం అంటే గ్రామంలో గ్రామ కమిటి వుంటుంది. రెండవది సమితి. సమితి అంటే స్టేటు ఎసెంబ్లీ వంటిది. ఈరెండూ ప్రజాపతి యొక్క కవల కుమార్తెలు అన్నారు. అక్కడ వున్న మంత్రులకు, ముఖ్యమంత్రులకు ఏ అధికారం వున్నదో, ఏ స్టేటస్ వున్నదో అదే అధికారం, అదే స్టేటస్ గ్రామ సభకు వుండేది. గ్రామ సర్పంచ్ లకు వుండేది. పంచాయతిరాజ్ మంత్రిగారికివుండే అధికారాలతో సమానంగా అక్కడ సర్పంచ్‌కు వుండాలి. ఆ స్టేటస్ గ్రామ పంచాయతీలకు ఎప్పుడు వస్తుందో 5-2
ఊహించలేకపోతున్నాం. 1959 సంవత్సరములో పంచాయతిరాజ్ వ్యవస్థను మనము ఏర్పాటు చేసుకున్నాం, మొదటి పరిణామికలో నాలుగు కమ్యూనిటీ డెవలప్ మెంటు ప్రాజక్టులను ఎక్స్‌పెరిమెంట్‌గా తీసుకొని ఒక్కొక్క డెవలప్ మెంటు ప్రాజక్టు కింద మూడు వందల గ్రామాలు తీసుకున్నాం. దానికి 85 లక్షల బడ్జెటు యిచ్చారు. ఎన్.ఇ.ఎస్.బ్లాక్ యింటర్ డ్యూస్ చేసినప్పుడు దానికి 16లక్షల బడ్జెటు యిచ్చాము. తరువాత బల్వంతారాయ్ కమిటీ సిఫారసుల ప్రకారము మన రాష్ట్రములో కమ్యూనిటీ డెవలప్ మెంటు బ్లాక్‌గ్రామ్స్‌ను చేపట్టాం. ఆ కమిటీసర్వేచనం ప్రకారము The community development has been described as war against the triple enemise of Poverty Disease and Ignorance ఇప్పటికి గ్రామాలలో యిన్ని సంవత్సరాలుగా కమ్యూనిటీ డెవలప్ మెంటు బ్లాక్‌గ్రామ్స్ తీసుకున్న తరువాత యిన్ని మార్పులుతెచ్చిన తరువాత కూడపావర్టీ, డిసీజ్, యిగ్నోరెన్సుగ్రామాలలోకట్టుదిట్టంగా బసచేసుకొనివున్నాయి ఆ పరిస్థితి పూడ్చడానికి పరిణామికలు తీసుకోవాలి. కమ్యూనిటీ డెవలప్ మెంటు బ్లాక్‌గ్రామ్ కింద గ్రామ పంచాయతీలకు నామ మాత్రంగా అధికారాలు యిచ్చారు గాని అన్ని అధికారాలు ప్రభుత్వము, బ్యూరక్రసీ చేతిలో పెట్టుకోవడం జరిగింది. ప్రజలకు అధికారాలను ధారాదత్తం చేయలేదు. పూర్వకాలము నాటి మన ఉజ్వల చరిత్రను ఒకసారి చూస్తే మనకు తేటతెల్లం అయ్యేది ఏమంటే చోళరాజుల కాలములో మనరాను స్టేటులా గ్రామసభకు రెవిన్యూ శిస్తు వసూలు చేయడమేగాకుండా జ్యుడిషియల్ పవర్సు వుండినవి. మహాభారతకాలములో పౌర, జానపదాలు అనే సభలు ఏర్పాటు చేసుకొనేవారు. ఆ సభలద్వారా అడ్మినిస్ట్రేషను జరిగేది. ప్రభుత్వంతో సంబంధం లేకుండా పన్నులు వసూలు చేసుకొని తమ రాజ్యాన్ని నడుపుకునేవారు. చోళరాజుల కాలములో ధవాపాటి అనే సంస్థ

వుండేది. దాని ద్వారా స్కూల్స్, దవాఖానాలు నిర్మాణం చేసుకునేవారు. గుప్త కాలములో అవి బాగా పని చేసేవి. గ్రామాలలో దానికి రిసోర్సెస్ కిర్యేట్ చేసుకునేవారు. ఇప్పుడు అయితే స్కూల్ బిల్డింగు రిపేరు నుండి చపాసీ జీతం వరకు మంత్రిగారి వద్దకు వచ్చి బిక్షం అడిగే దశ వచ్చింది. పానీయాధికారం సర్పంచులకు వుండేది. మత్తు పదార్థాలు అమ్మదలచుకుంటే గ్రామ పంచాయతి లైసన్సు యిచ్చేది. ఇందాక చూశాము గంగారెడ్డిగారి విషయం. మాంసం, మత్తు పదార్థాలు పానీయాలు మెజరుమెంటు చేసి అమ్ముకోడానికి గ్రామానికి అధికారాలు వుండేవి. మదరాసులో చెంగల్పట్టు డిస్ట్రిక్టులో ఉత్తరమైనూరు అనే గ్రామం వుంది. ఆ గ్రామపంచాయతీలో ఉద్యానవనం కమిటి పంచనీటి కమిటి, పైనాన్స్ కమిటి అని యిట్లా 6 కమిటీలు వుండేవి. ఆ కమిటీలలో సభ్యులు ఎవరు వుండేవారు? లంచాలు తీసుకున్నవారు ఆ కమిటీలలో వుండడానికి లేదు. లంచం తీసుకున్నవారి చుట్టాలు వుండడానికి లేదు. ఆ గ్రామ పంచాయతీలు ఒక రిపబ్లిక్ స్టేటుగా పని చేశాయి. ఆవి చేపువుతుంచే వాటిని యీనాడు తీసుకురావాలని అనిపిస్తుంది. మంత్రివర్యులు దానిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు యెంత పురోగమిస్తున్నారో అర్థం కావడం లేదు. గ్రామ కమిటీస్ శిస్తులు వసూలు చేయడమే గాక కరువు వస్తే కూడ గ్రామ కమిటీలు చూచుకునేవి. ఇందాక చెప్పిన గ్రామ పంచాయితీలలో కరువు వచ్చినప్పుడు వున్న భూములను కువవబెట్టి భాధితులను ఆదుకోవడం జరిగింది. ఇప్పుడు నేచురల్ కెలామిటీస్, వరదలు లాంటివి వచ్చినప్పుడు రాష్ట్ర మంత్రివర్గం చుట్టూ తిరిగి మా సమస్యం అంతా పోర్టుకోవడం జరగుతుంది. ఈ వ్యవస్థ దిగజారిపోయింది దానికి కారణం ఏమిటి? ఆ ఉన్నత స్థాయికి రావడానికి ఆలోచించుకోవలసిన సమయం వచ్చింది. అలా మొగలు పీరియడు దాకా బాగా జరిగింది. ఈ వ్యవస్థను నాశనం చేయడానికి చాలా వరకు బ్రిటిష్ పరిపాలకులు కారణం. అప్పుడున్న యాక్టింగ్ బ్రిటిష్ గవర్నర్ జనరల్ సర్ చార్లెస్ కాక్‌స్మిత్ బ్రిటిష్ సెనెట్ కమిటీకి ఒక మినిట్స్ ఆఫ్ డిసెంట్ వ్రాశాడు. In the Minutes of dissent of (British Commonwealth Select Committee) "The village communities are a little republicans. They have nearly everything what they want within themselves"....Dynasties after dynasties trembled down..Resolutions succeeded resolutions. Yet, village communities remained the same". I shall therefore said that the village constitution may never be disturbed and I read that everything that has a tendency to break them up.." అది అప్పుడున్న గవర్నరు జనరల్ అప్పుడున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్రాశాడు. ఇప్పుడు అయితే ముఖ్యమంత్రిగారిని అపోజ్ చేస్తే ఎక్కడ ఐపోతుందోనని భయం. అప్పుడు వున్న ప్రజాస్వామ్యం, బేసిక్ డెమొక్రసీ అంటే అంచే Self Government in this democracy starts at the Vidhanasabha ఇప్పుడు అసెంబ్లీ వరకే ప్రజాస్వామ్యం కావాలి అంటాము. క్రింద దళకుపోతే, ప్రజాశీకలు వేసుకోవడం, ఎన్నికలు నామమాత్రంగా జరుపుకోవడం జరుగుతుందో లేదో

మరేమి లేదు. 30 సంవత్సరాల కాలములో ముఖ్యంగా ఇందిరా గాంధీగారి హయాంలో యీ సంస్థలన్నింటికి గొడ్డలిపెట్టుగా ప్రమాదం సంభవించింది. స్టేట్స్‌మన్‌లో చెప్పిన ఫిగర్సు ప్రకారముగా 35 మున్సిపల్ కార్పొరేషన్సు వుంటే పదవికి ఎన్నికలు జరుపుకోవడం జరిగింది. 10, 15 సంవత్సరాలలో 1400 చిన్న మునిసిపాలిటీలు మూడు స్టేట్సులో వుంటే ఒక్కదానికి ఎన్నికలు జరుపుకోలేదు; మన రాష్ట్రములో కలువుకొని. అన్ని సూపర్ సీడ్ చేశారు. ఈ ప్రభుత్వానికి, మంత్రులకు నమ్మకం లేదు. అధికారాలు మాకు వుంటే చాలు, వేరే యింకెవరికీ అవసరం లేదని ప్రజాస్వామ్యం పేరుతో నిజమైన ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో 5-30 పంచాయతీ రాజ్ ఎన్నికలు జరిగి ఎన్ని సంవత్సరాలు అయింది? మళ్ళీ మనం ఆ మంచి రోజులు చూడలేము. పశ్చిమ బెంగాల్‌లో జరిగాయి. 33 శాతం అధికార కాంగ్రెస్‌కు సీట్లు వచ్చాయి,మిగిలినవి ఇతరపార్టీలకుపోయాయి చిత్తశుద్ధిలేని ఈ అధికార కాంగ్రెస్ పార్టీ గ్రామాలలో నిలవడం కష్టం అయిపోయింది. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ప్రజలు తెలివిగా వారి సమస్యలను వారు అర్థం చేసుకోగలుగుతున్నారు అని మనవిచేస్తున్నాను. ఈ బడ్జెటులో 72,904 చిన్న నీటిపారుదల స్కీములకు 162 లక్షలు ఇచ్చారు.అంటే ఒక్కొక్క చెరువుకు, కుంటకు 200 రూపాయలు ఇచ్చారు. ఈ విధంగా గ్రామాలలో నీటిపారుదల కార్యక్రమాలు చేబడితే ఎన్నిసంవత్సరాలకు ఈ గ్రామాలనుసుభిక్షం చేయగలుగుతాము? 1500 పైన జనాభా ఉన్న గ్రామాలన్నింటికి రోడ్లు ఇస్తామని వాగ్దానాలు చేసారు. అటువంటివి ఇంకా 8900 గ్రామాలు మిగిలిపోయాయి. 5 సంవత్సరాలలో 2500 గ్రామాలకు ఇవ్వగలరు. ఈ పద్ధతిలో 10 12 వంచవర్ష ప్రణాళికలు కావలసి వస్తుంది. అందుచేత దీనికి సరైన కేటాయింపు జరుగలేదని మనవిచేస్తున్నాను. పనికి ఆహారం ఇచ్చే కార్యక్రమం క్రింద పూర్తిగా 100% గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇస్తున్నది. కాని మన ప్రభుత్వం మొన్నటివరకు ఏమి చేసిందో కాని పనులు మొదలు పెట్టలేదు. పోయిన రెండు మాసాల నుంచి కార్యక్రమాలు చేస్తున్నారు. మన గ్రామాలలో వనరులు లేవు. గ్రామాలలో ఉన్నటువంటి రెవిన్యూనంతటిని ప్రభుత్వం ఇక్కడికే తెప్పించుకొంటున్నది. గ్రామాలలో ఆసలు ఉండడం లేదు. అబ్కారి రెవిన్యూ కాని ఫారెస్టు నుంచి వచ్చే రెవిన్యూ కాని ఏ శాఖది అయినా ప్రభుత్వం మంత్రులు మేస్తున్నారు కాని గ్రామానికి కాని పర్వంచికి కాని 10% కూడా మిగలడం లేదు. అటువంటప్పుడు గ్రామాలలో కార్యక్రమాలు ఎట్లాగ చేయగలుగుతారు? ఈ సోదుమ శీర్షికలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 80 % ఇస్తే వీరు వానికి వెంటనే 20% మాచింగ్ గ్రాంటు ఇస్తూ పోవాలి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లక్ష టన్నులు గోదుము పాని బియ్యం పాని ఇస్తే వెంటనే వానిని సద్వినియోగం చేసుకోవాలి. ఒక గ్రామంలో గ్రామ పంచాయతీ బిల్డింగు కడుతూ ఉంటే ఆ బిల్డింగుకు 10 వేలు వస్తే మేటు ఉంటే సిమెంటుకు, బరన్‌కు కొరచెము ఇంచుమించుగా 5 వేలు

అవుతుంది. ఆ ఫీల్డు ఈ ప్రభుత్వం గ్రామాలకు కిందకు ఇచ్చి మిగిలినది గోధుమ పోర్షిగ్రాం క్రింద తీసుకోవాలి, అలాగచేస్తే గ్రామాలలో పని బాగా జరుగుతుంది. పంచాయతీరాజ్ శాఖామాత్యులైన శ్రీ బాగారెడ్డిగారికి అన్ని విషయాలు తెలుసు. బిల్డింగులు కట్టడానికి ఎవరైనా ముందుకు వచ్చి 10 వేలు డొనేషను ఇస్తే అక్కడ తొందరగా కేటాయిస్తామని అంటారు. మూడు సంవత్సరాలనుంచి కరువుతో గ్రామాలలోని ప్రజలు ఉంటే వాళ్ళు ఏమి చేయగలుగుతారు? ఈ సంవత్సరం బడ్జెటులో గ్రామాలకు 15 లక్షల రూపాయలు పెట్టారు. ఈనాడు ఏ గ్రామానికి అయినా స్కూలు బిల్డింగు ఉందా? బావి ఉందా? హాస్పిటలు ఉందా? గ్రామ పంచాయతీ బిల్డింగు ఉందా? మా కరీంనగర్ జిల్లా, వరంగల్ జిల్లా అంతా చూస్తే 10 గ్రామాలలో కూడా లేవని మనవిచేస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చే డబ్బును వినియోగించడానికి మంచి సమయం కనుక మంత్రిగారు బాగా ఆలోచించి దానికి మాచింగు గ్రాంటు పెట్టనే ఇస్తే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని మనవిచేస్తున్నాను. గ్రామ పంచాయతీ చట్టం మార్చబడింది. ఇది ప్రోగ్రెసివ్ లెజిస్లేషను. బాగానే ఉంది. డైరక్టు ఎలక్షను తీసుకొని వచ్చారు. బాగానే ఉంది. సర్పంచులు పంచాయతీ సమితి మెంబరుకాకుండా గ్రామాభివృద్ధి జరగాలంటే కష్టం. నేను అసెంబ్లీలో మెంబరుగా ఉండి గ్రామాభివృద్ధి కావాలంటే ఎంత చులకనగా చూస్తారు. అసలు రిప్రెజెంటేటివ్ అయిన ఎమ్. ఎల్. ఏలనే మంత్రులు బాతరు చేయరు పంచాయతీ సమితులలో, జిల్లా పరిషత్‌లలో సర్పంచి మెంబరు కాకపోతే ఆ గ్రామానికి ఎంత నిర్లక్ష్యం చేయబడుతుందో ఆలోచించండి. మీ ఎలక్షన్సులో కరప్షను ఉంది, ఎలక్షన్సులో పెత్తందారులు వస్తున్నారు అని అంటున్నారు. మీరు ఆ విధంగా ఆలోచిస్తే ఆ గ్రామాభివృద్ధి కుంటువడుతుందని మనవి చేస్తున్నాను. ఆతనిని గ్రామానికే పరిమితం చేస్తే పంచాయతీ సమితులలో ఆయనకు వెయిట్ ఇవ్వరు. ఈ యాక్టులో మీరు సర్పంచిలను చిన్న చూపు చూసారు. ఆయన ఆ అధికారంలో లేకుండా చేసారు, అంటే గ్రామ పంచాయతీని నిర్వీర్యం అయిన సంస్థగా తయారు చేస్తున్నారు. కాబట్టి పంచాయతీ సమితులలో, జిల్లా పరిషత్‌లలో సర్పంచులు యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేసేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. పంచాయతీ అధ్యక్షుడు ఒకసారి ఎన్నికైతే మంత్రికన్నా ఎక్కువ అవుతాడు, పంచాయతీ సమితులలో ఉన్న అధ్యక్షులకు అన్ని అధికారాలు ఉంటాయి. రోజుకు 10 బడ్జెటులు శాంక్షను చేస్తాడు, పెండింగు ఎప్రూవల్ ఆఫ్ ది కమిటీ అని. ఆయనను కంట్రోలు చేయవలసి ఉంటుంది. ఎమ్.ఎల్ ఎలు, మంత్రులు, సమితి అధ్యక్షులు అధికారంలోకి రాగానే ఎట్లాగ మారతారో మనకందరికీ తెలుసు. పంచాయతీ యాక్టులో ఆ అధికారాన్ని కంట్రోలు చేసే వ్యవస్థను ఎందుకు ఏర్పాటు చేయలేదు. అతను కోడె ఎద్దులాగ తయారౌతాడు. మీరు ఆ వ్యవస్థను తయారుచేయకపోతే ముమ్ముందు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. మేము డైరక్టు ఎలక్షన్లు పెడతామని చెబుతారు కాని జిల్లా పరిషత్‌లకు ఎందుకు పెట్టలేదు. ఈ పంచాయతీ

యాక్టును బూటక నాటకంగా తయారు చేసారు. గ్రామ పంచాయతీని నిర్వీర్యం చేశారు. సమితులను కూడా చేస్తున్నారు. ఈ జిల్లా పరిషత్‌కు అధికారాలు ఎక్కువ ఇచ్చి అక్కడ ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును పెట్టి అతని చేతిలో పంచాయతీ సమితులు, గ్రామ పంచాయతీలు ఉండాలనే దుర్బుద్ధితో ఈ నాటకం వేశారు. మీరు నిజమైన ప్రజాస్వామ్య వాదులైతే జిల్లా పరిషత్‌కు డైరక్టు ఎలక్షను పెట్టేవారు మీ నాటకాలు బయట పడేవి.

(Sri A. Eswarareddy in the Chair)

కాని మీరు పంచాయతీరాజ్ వ్యవస్థ బాగా పురోగమించాలని డైరక్టు ఎలక్షన్ 5-4(పెట్టినాము అంటున్నారు. కాని దీనిలో ఏమీ భాగం లేదు. ఇది చాల విడ్డూరముగా ఉంది. మీయాక్టు చదివితే చాలా చిత్రంగా ఉంది. ఎట్లా అంటే గ్రామ పంచాయతీ సర్పంచి ఏదైనా పొరపాటు చేస్తే అక్కడ ఆ గ్రామ పంచాయతీ సభ్యులకు అక్కడ వుండే గ్రామ సభకు అధికారం లేదట. ఎవరో ఆఫీసరు పోయి ఆయనను రిమూవ్ చేస్తాడు. అట్లానే పంచాయతీ సమితి లెవెల్‌లో అతనిని రిమూవ్ చేసే అధికారం అక్కడ ఉండే సర్పంచిలకు ఉండదట. ఎవరో ఆఫీసరుని ఈ మంత్రిగారు తోలితే వాడు పోయి ఆయనను రద్దు చేస్తారు. పదవి నుంచి తొలిగిస్తారు. ఈ అధికార పంపకం ఎంత విచిత్రముగా ఉన్నది అంటే అంతా ప్రభుత్వమే. అంతా ఇక్కడ ఉన్న మంత్రులే. ఈ ఆంధ్రదేశంలో వెనకటినుండి క్యాబినెట్ అనేది ఉండదు. ఈ దేశంలో కలెక్టివ్ రెస్పాన్స్‌బిలిటీ లేనేలేదు. ఒకరే ఎవరు చీఫ్ మినిస్టరు అయితే ఆయన ఒకరే చూస్తూ ఉంటారు. అయన ఏమి మాట్లాడితే మేమూ అదే మాట్లాడుతాము అంటారు. అదే ఒక చీఫ్ మినిస్టరు ఈ గ్రామపంచాయతీ లెవెల్‌లో ఉన్న సర్పంచిని తీసివేయించాలి, తీసి వేయిస్తే మంత్రిగారి దగ్గరకు వచ్చి స్టే తీసుకోవలసిన కర్మ నాకు వచ్చింది! ఇదా మీరు కడిపే పంచాయతీ వ్యవస్థ? మా గ్రామ ప్రజలు ఎన్నుకున్న సర్పంచిలను మీ అధికారి వచ్చి తీసివేస్తాడా? ఇదా ప్రజాస్వామ్యం? దీనికేనా మేమంతా ఓట్లు వేసి మిమ్ములను గెలిపించింది? మేము మీ చుట్టూ తిరిగి స్టే తీసుకునే కాలం వచ్చిందా? ఇది పంచాయతీ వ్యవస్థ కాదు. ఒకసారి మరల ఈ పంచాయతీ వ్యవస్థ కనుక ఫెయిల్ అయిందో — మీరు చూడండి, అన్ని జిల్లాలలో మళ్లీ రాష్ట్రీ ఉద్యమం, నక్సలైట్ల ఉద్యమం వచ్చిందనిమీరు వింటూవ్వారు, పత్రికలలో చదువుతున్నారు దీనికి అంతా కారణం మీరే అని మనవి చేస్తున్నాము. మీరు గ్రామంలో ప్రజలను పని చేసుకోనివ్వరు? మీ నాయకులు, మీరు వచ్చి మీరంతా గ్రామంలో రాజకీయాలు సృష్టించి గ్రామ వ్యవస్థను అంతా చిన్నాభిన్నము చేసి మీరు ఈ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా వ్యవహరిస్తున్నారు. కార్మిక రంగంలో చాలా లోటుపాటు వున్నాయి. అసలే ఈ పార్టి బాజీ అనేది— నేనుఒక చిన్న సింపుల్ ఎగ్జాంపుల్ చెప్పివూరుకుంటాను.విశాఖపట్టణంలో పట్టణాభివృద్ధి కమిటీ వేశారు. మరి ఎన్ ఎస్.ఎన్ రెడ్డి దానిలో మంచిఅనుభవంగల ఎం.ఎల్ ఎ. ఆయన పేరు మాత్రం వేయలేదు. ఎందుకంటే ఆయన ఇనకా పార్టీకి సంబధించిన వాడు. అందరు ఎం.ఎల్.ఏస్ ను దానిలో పెట్టుకున్నారు. ఇంత గ్రూపు

బాజీలు ఇంత పార్టీ బాజీలు చేస్తే ఈ ప్రజాస్వామ్యం బాగా నడవదని మనవి చేస్తున్నాను. ఇట్లానే కార్మికుల కొరకు సింగరేణీ కాలిరీస్‌లో 25 రోజులు కార్మికులు సమ్మెచేశారు,ఒక్కసారి అయినా మన ప్రభుత్వము పట్టించుకున్నదా ? ఒక్కసారి అయినా వారి మంచి చెడ్డలు ఆలోచించారా అని అడుగుతున్నాను. అట్లానే ఈ ఎల్.టి.బి.ప్లాంటు ఉన్నది సింగరేణి కాలరీస్ లో. మరి చాలా ఉద్యోగాలు, చిన్నతరహా ఉద్యోగులు, కూలీలవి నియామకాలు జరిగాయి. ఆ ప్రాంతం వారికి, ఆ గ్రామ వాసులకు ఆ జిల్లా వాసులకు ఒక్క ఉద్యోగం కూడా లభించలేదు. ఇది మన కార్మిక పాలసి. ఇది సెల్స్ ఆఫ్ ది సోయిల్ అనే పోలసీ. ఇప్పుడే నాకు ఎవరో పాంప్లెట్ తెచ్చి ఇచ్చారు, మళ్ళీ తెలంగాణా ఉద్యమం వస్తుందని ఎర్రగా వాసి ఉన్నది. అది ఏదైనా కానివ్వండి గాని, ఈ కార్మిక రంగంలో మీరు గట్టిగా నిలబడక పోతే, అసలు వంద రూపాయలు, రెండు వందల రూపాయల ఉద్యోగమైనా మాకు రాకపోతే మరి ఇక్కడ మేము ఏమి చేయాలి? అంతర్గామ్ బట్టల మిల్లు మా జిల్లాలో ఉంది. దాన్ని గురించి ఎన్ని రోజులనుంచో మంత్రులకు చెబుతూ ఉంటే అది బర్మా కాందిశీకులకు పునరావాస కార్యక్రమం కింద ఏర్పాటు చేసినారు. దీనిని ఎవరికో కిషన్‌లాల్ అనే వ్యక్తికి అమ్మచూపుతున్నారట, మార్వాడీలకు. మరి మార్వాడీలంటేనే మా మంత్రులందరికి ప్రేమ, అది ఏమి విచిత్రమో. అంతర్గామ్ మంచి మిల్లు. మీరు ఉంచుకోండి. అట్లానే ఇండోనిప్పన్ కూడా అమ్ముతారని పత్రికలలో వస్తున్నది. అది చాల మంచి కంపెనీ. ఫసియాలో అంత పెర్ ఫెక్టుగా పనిచేసే ప్రెసిషన్ ఫ్యాక్టరీ వేరొకటి లేదు. దానిని కూడా బిర్లాకో, మార్వాడీకో అమ్ముతామని వదంతులు. ఇవి అన్నీ వదంతులే నిజం కాకుండా చూసుకునే బాధ్యత మంత్రివర్యులదైన ఉంటుందని మనవి చేస్తున్నాను. అట్లానే చిన్న చిన్న ప్లాన్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు ఉన్నాయి. వారు చాల పెద్ద సంఖ్యలో ఉన్నారు, వారికి శలవులు లేవు. 7 రోజులో 8 రోజులో శలవు ఇస్తామని అన్నారు. అవి లేవు. బోనసు ఇస్తామని అన్నారు. ఇది కూడా లేదు. చిన్న చిన్న వారే, కాని ఎంతో సంఖ్య ఉంటుంది. గ్రామంలో గ్రామ లెవెల్ లో కూడా చిన్న పాపులు ఉంటాయి చాళ్లకు గుమాస్తాలు ఉంటారు. వారి బాగోగులు చూసే అవసరం ఎంతైనా ఉంది. అట్లానే పట్టణాలలో దిన దినము స్లమ్ ఏరియాస్ పెరిగి పోతున్నాయి. స్లమ్ ఏరియాస్ పెరిగిపోవ్నాయి అంటే కారణం మనం ఎంప్లాయిమెంటు ఫాటన్‌షియల్ పెంచడం లేదు; గ్రామాలలో, తాలూకాలలో, జిల్లాలలో. ఏమైనాగాని పెద్ద బస్తీలకు, హైదరాబాదు, విశాఖపట్టణం, అటువంటి పెద్ద పట్టణాలకు రావడం జరుగుతుంది. ఆ స్లమ్ క్లియరెన్సుకి ఒక పొగ్రాము కూడా మనం తీసుకోలేదు. ఇట్లానే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థలో బాగా పనిచేసిన వి.ఎల్.డబ్ల్యు లకు కూడా ఏమీ ఇన్‌సెంటివ్స్ లేవు. అట్లానే ఎస్.ఐ.ఓ లకు కూడా అధికారాలు లేవు. వారికి వేరే ప్రమోషన్ ఎవెన్యూస్ లేవు. 8/4 వ వంతు రెవెన్యూ

అయినాగాని గ్రామపంచాయితీకి చెందేటట్లు చూడాలి. పట్టణ ప్రాంతాలలో ఇళ్ల నిర్మాణం బాగా జరగాలి. బీదలకు, కార్మికులకు, చిన్న తరగతి వాళ్లకు ఉద్యోగస్తులకు ఇళ్ల కార్యక్రమం ముమ్మరంగా తీసుకొని ఈ గ్రామాలలో గ్రామ నిర్మాణానికి ఒక ప్లైలట్ ప్లాను, ఒక స్కీమును తయారు చేసి గ్రామాభివృద్ధి జరగాలి. ఈ తాలూకాలో ఈ జిల్లాలో ఇన్ని మంచి నీటి సౌకర్యాలు, ఇన్ని రోడ్డులు అని ఒక బృహత్తర ప్రణాళిక వేసి దానికి ఒక రెవ్యూ కమిటీ వేసి ఆ ప్రణాళికను రెవ్యూ చేస్తూ ఈ అభివృద్ధి ఎందుకు కుంటు పడ్డదో రెవ్యూ చేయడానికి కూడా ఒక సంఘాన్ని ప్లై లెవెలులో నియమించాలని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ సంతోష రెడ్డి :—అధ్యక్షా, ఈ కార్మిక ఉపాధి శాఖ డిమాండును మరియు ఈ రోజు చర్చలలో ఉన్న డిమాండులు అన్నిటిని కూడా బలపరుస్తూ నేను ముఖ్యంగా కార్మిక ఉపాధి కల్పన శాఖను గురించి మాట్లాడ దలచుకున్నాను. అయితే ఇందులో ముఖ్యంగా బీడీ కార్మికుల యొక్క సమస్యలను గురించి మీ ద్వారా సభ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. అయితే అధ్యక్షా, మీకు తెలుసు. రాష్ట్రంలో సుమారు 8 లక్షల బీడీ కార్మికులు ఉంటే నిజామాబాదు జిల్లాలో లక్షా, ఇరవై ఐదు వేల మంది ఉన్నారు. బీడీ కార్మికుల యొక్క సమస్యలు దిన దినానికి పెరిగి పోతున్నాయి. ఈ బీడీ పరిశ్రమ ఒక విచిత్రమైనటువంటి పరిశ్రమ. ఇందులో 80 శాతము స్త్రీ కార్మికులు ఉంటారు. ఈ పరిశ్రమ నైపుణ్యముతో కూడినటువంటి పరిశ్రమ. ఎందుకంటే ఏ పనైనా కష్టము చేయడం, తట్ట మోయడం, కూలి పని చేయడం ఎవరైనా చేస్తారు వంట్లో బలము ఉన్నవారు. కాని బీడీలు చేయాలి అంటే అందరికి సాధ్యం కాదు. నైపుణ్యముతో చేయవలసిన పరిశ్రమ. 12 గంటలు పని చేస్తే, వెయ్యి బీడీలు చేసినట్లయితే రోజు కూలి కనీస వేతన చట్టప్రకారం ఇప్పుడు ఉన్నటువంటి కూలీలను మూడు జోనులు నిర్ణయం చేసింది ప్రభుత్వం. ఆ మూడు జోనుల ప్రకారం మొదటి జోనుకి 4.85 పైసలు, 2 వ జోనుకి 4.65 పైసలు, 3 వ జోనుకి 4.36 పైసలు. ఈ విధంగా కూలీలు ఉన్నాయి. దీని వల్ల మొదటి జోనుకున్నా మరియు మూడవ జోనుకు వ్యత్యాసంకూలి రోజుకి 50 పైసలు. దీనివల్ల గ్రామంలో ఉన్నటువంటి కార్మికుడుకి 4.85 పైసలు వస్తే పట్టణంలో ఉన్నటువంటి కార్మికుడుకి 4.85 పైసలు కూలి వస్తుంది. 50 పైసలు వ్యత్యాసం ఉండడం వల్ల మరి పట్టణంలో ఉన్నటువంటి కార్మికులకు ఉపాధి లేకుండా పోతుంది. ఎందుకంటే పట్టణ పరిధిలో మరి పక్కనే ఉన్న గ్రామాన్ని 4.85 పైసలుతో కూలి చేయించుకోవచ్చు కాబట్టి పట్టణంలోని పరిశ్రమలు అన్నిటినీ కూడా గ్రామ ప్రాంతానికి తరలించేటటువంటి అవకాశం యజమానులకు ఉంటుంది, కాబట్టి ఆ విధంగా పట్టణంలో ఉన్నటువంటి కార్మికుకు నష్టమువాటిల్లుతూ ఉన్నది. కాబట్టి దీనిని మూడు జోనులు కాకుండా రెండు జోనులు చేసి పట్టణ ప్రాంతం

పల్లె ప్రాంతం అని ఆ ప్రాతిపదికగా చేసి దాని వ్యత్యాసం 20 పైసలు కంటే ఎక్కువగా ఉండకుండా చేసినట్లయితే మరి ఈ బీడీ కార్మికులకు, పట్టణంలో ఉన్నటువంటి కార్మికులకు న్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదే
5-50 p.m. బీడీ కార్మికులు తమ రక్తాన్ని చెమటగా చేసుకొని 12 గంటలు పనిచేసి వెయ్యి బీడీలు తమ యజమానికి ఇచ్చిన తరువాత ఆ బీడీల ద్వారా కోట్ల రూపాయలు ఆర్జిస్తున్న యజమానులు మేము ఇచ్చిన కూలీ డబ్బులతోనే వీరు అంతా బ్రతుకుతున్నారనే ఒక నీచమైన దృక్పథంతో వీరిని ఎన్నో కష్టాలకు గురిచేస్తున్నారు. ఏవిధంగా అంటే వారికి బీడీ అమ్మకం ఎక్కువ ఉన్నప్పుడు వారికి పని కల్పించడం బీడీ అమ్మకం తక్కువ ఉన్నప్పుడు వారికి పని లేకుండా తక్కువ ఆకు, తంబాకు ఇచ్చి అనేకవిధాలుగా నష్టం చేస్తున్నారు. వారికి ఇచ్చే కూలి 8 రోజులకు ఒకసారి, లేక 15 రోజులకు ఒకసారి ఇచ్చే పద్ధతి ఉంటే, ఆ పద్ధతి ప్రకారం కాకుండా కొన్ని సందర్భాలలో 6 నెలలవరకు కూడా కూలీలు ఇవ్వని పరిస్థితి నిజమాబాదు జిల్లాలో ప్రతి చోట ఉంది. ఒట్లాంటప్పుడు రోజుకూలీ చేసుకొని బ్రతుకుతున్న కార్మికులు ఏవిధంగా జీవనోపాధి గడించుకోగలుగుతారో, ఏవిధంగా వారి పరిస్థితులను నెట్టుకుపోగలుగుతారో ఊహించగలగడం కష్టం. ఈ బీడీ కార్మికుల సంక్షేమం కోసం రెండు రూపాయలు కట్ చేస్తూ ఉంటారు. వీరిలో ఎక్కువ మంది స్త్రీలు ఉంటారు. వారు వృద్ధాప్యంలో తుయ వ్యాధికి గురవుతున్నారు. కనుక వారికోసం నిజమాబాదులో ఒక మోబైల్ ఆస్పత్రి ఏర్పర్చాలని కోరుతున్నాను అంతేకాకుండా హైదరాబాదులో పారిశ్రామిక వాడలలో ఉన్నట్లుగా ఒక ఇ.ఎస్ ఐ. ఆస్పత్రి కూడా నిర్మించాలని కోరుతున్నాను. కనీస వేతనాలు సవరించి వారి అవసరాలకు అనుగుణంగా వేతనాలు పెంచించవలసి ఉన్నప్పుడు 8 సంవత్సరాలుగా బీడీ కార్మికుల వేతనాలు సవరణ జరుగలేదు. డ్రాఫ్టు నోటిఫికేషన్ వచ్చింది, అందులో 20 పైసలు మాత్రమే పెంచుతున్నారని తెలుస్తున్నది. ఇది అన్యాయం, ఎందుకంటే ప్రక్క రాష్ట్రాలైన కేరళ, కర్ణాటకలో 7 రూపాయలు నిర్ణయిస్తే మన రాష్ట్రంలో రూ. 5.50 ఉండడం సబబుగా లేదు. కాబట్టి ఈ విషయం జాగ్రత్తగా పరిశీలించి మన రాష్ట్రంలో ఉన్న బీడీ కార్మికులకు వారి న్యాయసమ్మతమైన కోర్కెలు తీర్చడానికి ప్రయత్నం చేయాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఎన్నో చట్టాలు చేసినా యజమానులు కార్మికుల హక్కులను హరించివేస్తున్నారు. కార్మికుల సంక్షేమంకోసం ప్రావిడెంటు ఫండు ఏర్పాటు చేశారు. కానీ ఈ ప్రావిడెంటు ఫండు సరిగ్గా డిడక్ట్ చేస్తున్నారా లేదా అనే విషయాన్ని కార్మికులు తెలుసుకోడానికి వారికి పే కార్డును ఇప్పించే ఏర్పాటు చేయాలి. నిజమాబాదులో ఇది పెద్ద పరిశ్రమ. కానీ ఆ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి, వారి హక్కులు ఇంప్లిమెంటు చేయడానికి ఉన్న సిబ్బంది-లేబర్ రిలేషన్ ఆఫీసరు ఇండస్ట్రియల్ ఆఫీసరు గానీ ఇద్దరు మాత్రమే ఉన్నారు. లేబర్ ఇన్స్‌పెక్టర్సు కూడా నిజామాబాదు అంతకు ఇద్దరు ఉన్నారు. 20 సంవత్సరాల క్రితం ఉన్న ఈ సిబ్బందే ఇప్పుడూ కొనసాగుతున్నారు. కానీ ఇప్పుడు అనేక కొత్త పరిశ్రమలు వచ్చాయి. ముమారు వంద రైస్ మిల్లు

వచ్చాయి 28 ఖండసారి సుగర్ ఫ్యాక్టరీస్ ఉన్నాయి. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఉంది. కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఉంది. సాల్వెంటు ఫ్యాక్టరీస్ ఉన్నాయి. ఇలా అనేక పరిశ్రమలు నిజామాబాదులో వచ్చినప్పుడు, అక్కడ ఒక పెద్ద మార్కెటు ఉన్నప్పుడు, వేల సంఖ్యలో గుమస్తాలు, కార్మికులు ఉన్నప్పుడు ఇద్దరు మాత్రమే లేబర్ ఇన్స్‌పెక్టర్సు, ఇద్దరు మాత్రమే లేబర్ ఆఫీసర్సు ఉండడంవల్ల వారి సమస్యలు, వారి ఇబ్బందులు సత్వరం పరిష్కారం కావడం లేదు. ప్రభుత్వం చేసిన చట్టాలు సరిగ్గా అమలు జరగడం లేదు. అందువల్ల కనీసం అక్కడ 20 మంది లేబర్ ఇన్స్‌పెక్టర్సును ఏర్పాటు చేసి, వారికి మోటారు సైకిల్సు ఇచ్చి వారు యజమానులతో లాలూచీ పడకుండా సేవాభావంతో మెలగినట్లయితే అక్కడ ఉన్న కార్మిక సమస్యలు అన్నీ కూడా సులభంగా పరిష్కరించగలుగుతారు. కాబట్టి నేను ఈ విషయాన్ని మీకు సవినయంగా మనవిచేస్తున్నాను. నా నియోజకవర్గం ఆర్మూరు తాలూకా, గత 30 సంవత్సరాల నుంచి అనేక కారణాలవల్ల నిర్లక్ష్యం చేయబడింది. అక్కడ బాగా కష్టపడి పనిచేసే రైతులు ఉన్నారు. నా నియోజకవర్గం అంటే నాకు గర్వంగా ఉంది. కానీ నా నియోజకవర్గంలో రాకపోకల సౌకర్యం అసలే లేదు. ఎందుకంటే నా తాలూకాను రెండుగా చీల్చే రెండు పెద్ద వాగులు ఉన్నాయి. ఒక ప్రాంతం వాగుకు తూర్పున ఉన్న గ్రామాలన్నీ కూడా రాకపోకల సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారు. పంచాయితీ రాజ్ మంత్రి గారు ఈ సమస్యలు తప్పకుండా సానుభూతితో పరిష్కారం చేస్తారనే సంపూర్ణ విశ్వాసం నాకు ఉంది. ఈ రెండు వాగుల మీద రెండు రోడ్ డామ్సు నిర్మిస్తే అక్కడి ప్రజల అవసరాలు తీర్చిన వారవుతారని మనవిచేస్తున్నాను. వారు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా బలహీనవర్గాలకు రిజర్వేషన్సు మొదలైన సదుపాయాలు కలుగజేస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, పంచాయితీరాజ్‌కు సంబంధించినంతవరకు బాగారెడ్డిగారు వాగ్దానం చేసిన రీతిగా ఆయా స్థానిక శాసనసభ్యులు, వారి నామినీస్, వారి సలహాల మీదుగానే రోజురోజు పరిపాలనా వ్యవహారములు బి.డి.ఓ.లు చేయాలని చెప్పుతూ ఆర్డర్సు త్వరగా పంపాలని మనవిచేస్తున్నాను. ఎందుకంటే ఇప్పటికి ఆరు నెలలు అయిపోయింది, ప్రభుత్వం అధికారం తీసుకొని, మరొక ఆరు నెలలకు ఎన్నికలు జరిపి కొత్త పంచాయితీ సమితులు ఏర్పాటు చేయబోతున్నారు. ఈ ఆరు నెలలలో కూడా కాస్తో కూస్తో పనులు చేయాలనుకుంటే ఇప్పుడు బి.డి.ఓ.లకు సర్వాధికారాలు ఇచ్చి చేసే పద్ధతి నిరుపయోగం అవుతుంది. ముఖ్యంగా రోజు వారీ పరిపాలన గురించి మంత్రిగారు వెంటనే ఆర్డర్సు పంపించకపోతే—శాసన సభ్యులు మంత్రిగారు వాగ్దానం చేశారు ఇంతవరకు ఆర్డర్సు పెట్టలేదు అని అప్పుడే రెండు వైపుల నుంచి చెప్పడం జరుగుతున్నది. సమగ్రంగా చేయదలచుకున్న కొద్ది పనులైనా మనకు ఉన్న కొద్ది డబ్బుతో అయినా, కొంత వరకు అయినా

పనులు చేయడానికి వీలు అవుతుంది కనుక వెంటనే ఆర్డర్సు పంపాలని కోరుతున్నాను. హౌసింగ్ అర్బన్ డెవలప్‌మెంట్ విషయంలో ఏదో కొంత చేశాము అంటున్నారు. గ్రామ సీమలలో వ్యవసాయ కార్మికులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి దానిలో ఇల్లు కాకపోయినా కనీసం గుడిసె అన్నా కట్టుకునే రీతిగా సహాయం చేస్తాము అంటున్నారు కానీ బడ్జెట్‌లో దీనికి ప్రొవిజన్ ఏమీ పెట్టలేదు. ఇంతవరకు చేయలేదు. ఆ విషయం కూడా వారు చూడాలని కోరుతున్నాను. అర్బన్ డెవలప్‌మెంట్ విషయంలో మంచినీటి సదుపాయం గురించి చెప్పారు. కార్మిక శాఖ మంత్రిగారు మినిమమ్ వేజెస్ చట్ట క్రింద 28 పరిశ్రమలకు ఏర్పాటు చేశాము అన్నారు. రెండేళ్లకు ఒకసారి దానిని తిరిగి ఆలోచించి వచ్చిన పరిస్థితులను బట్టి అవసరమైన మార్పు చేయాలని అనుకున్నాము, కొంత చేశాము, మిగిలినది చేస్తాము అన్నారు.

6-00 p.m. ఏ ఏ వాటికి ఏ ఏ రేట్లు నిర్ణయించినది చెపితే, అది సరిపోతుందా లేదా అని చెప్పేదానికి వీలవుతుంది. అదే కాకుండా అది అమలు జరుగుతున్నదా లేదా అనే విషయం గురించి ఎక్కడా ఏమీ లేదు. వీటికి సంబంధించిన కాగితములు సభ ముందు పెట్టినట్లయితే అవి సరిపోతాయా లేక ఇంకా ఎక్కువ అవసరమా అన్న దాని మీద విమర్శ చేసేదానికి వీలుంటుంది.

ఈ రోజు మంత్రిగారు వారి స్టేటుమెంటులో "మన దేశములో ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో కార్మికులకు, మేనేజిమెంటుకు పరస్పర అనోన్యత ఉన్నప్పుడు మన ఆర్థిక విధానం పెంపొందుతుంది" అని చెప్పారు. దానికి వారు చెప్పిన ఒక ఏర్పాటు ఏమిటంటే మేనేజిమెంటులో కార్మికులకు ప్రాధాన్యత ఎక్కువ ఇవ్వాలని చెప్పారు. ఇది ఒక మంత్రము అయిపోతోంది. ఇవ్వాలంటే ఏమి అధికారాలు ఇస్తాను. ఈ మేనేజిమెంట్లలో కార్మికులకు ఇచ్చేది—ఉత్పత్తి అధికం చేస్తాము, ఖచ్చితముగా పని చేస్తాము, ఫ్యాక్టరీలలో ప్రమాదాలు జరక్కుండా ఏ ఏ చర్యలు తీసుకోవాలి, ఒక మూక శిక్షణ కార్యక్రమం అన్నారు. వీటితో కార్మికులకు, మేనేజిమెంటుకు మధ్యన సత్సంబంధాలు ఏర్పడతాయని చెప్పేసి మంత్రిగారు భ్రమలు లేపుతోంటే, ఇది కేవలము వారి ఉద్యోగస్తులు వ్రాసినదే వారు ఇక్కడ పెట్టారని చెపుతున్నాను. ఇదంతా పూర్తిగా నాటకం. ఇది ఒక నాటకం తప్ప ఒక మేనేజిమెంటులో 10 మంది డైరక్టర్లలో ఒక డైరక్టరు కార్మికుడు అయినంత మాత్రం చేత అతను చేయగలిగింది ఏమీ లేదు. కాని దానితో పాటు మంత్రిగారు ఇంకొకటి అంటున్నారు. అదేమిటంటే ఈ పోరాటాలు ఎందుకు జరుగుతున్నాయి అంటే .....

Most of the industrial disputes went around the raise in wages including D. A.

అనేది చెపుతున్నారు. ఇవి అన్నీ జీతాలు, కరువు భత్యం విషయంలో జరుగుతూ ఉంటే దాని గురించి చూడకుండా ఈ మేనేజిమెంటు కమిటీలలో కార్మికులకు సత్సంబంధాలు ఏ విధంగా నెలకొల్పుతారు అన్నది చెప్పడంలో అర్థం లేదు. మేము కోరేది ఏమిటంటే, మేనేజిమెంటులో కార్మికులకు సభ్యత్వం

భాగంగా- అంటే యజమానికి ఎంత భాగమో అంత భాగము కార్మికులకు ఇచ్చి, ప్రభుత్వం తరపున, ప్రజల తరపున కొంతమందిని కమిటీలో వేస్తే తప్ప ఫ్యాక్టరీ సక్రమంగా పని చేస్తున్నదో లేదో తెలుసుకోవడం. కార్మికులకు కావలసిన వేతనాలు, కరువు భత్యం, ఇంకా వారికి కావలసిన అన్ని విషయాలు చేయవలసి ఉంటుంది. అందుచేత ఫ్యాక్టరీలలో సత్సంబంధాలు ఏర్పడి, ఉత్పత్తి పెరగాలి అన్నప్పుడు కార్మికులకు కనీస వేతనాలు, వారి యొక్క ఉద్యోగానికి గ్యారంటీ- ఇవి లేకుండా మేనేజిమెంటు తన ఇష్టము వచ్చినట్లు చేస్తే సత్సంబంధాలు ఏర్పడడం అనేది అసాధ్యమని మనవి చేస్తున్నాను. త్రైపాక్షిక సమావేశాలలో లేబర్ సమావేశాలలో ఒక కార్మికుడు తన భార్య ఇద్దరి పిల్లలతోను, తన మీద ఆధారపడే వేరొక మనిషితోను జీవించాలంటే అతనికి కావలసిన కనీస వేతనము ఇవ్వాలని 20 సంవత్సరాలుగా అందరూ అంగీకరించిరదే. ఇది ప్రభుత్వంకూడా అంగీకరించింది. అందానికి తిండి, బట్టలతోపాటు ఇల్లు కూడా కావాలి. ఇప్పుడు దేశములో ఉన్న పరిస్థితులను బట్టి ఈనాడు కనీస జీవితావసరాలకు నెలకు రు.500 అయినాఉండాలన్నది దృష్టిలోపెట్టుకొని ఏమయినా ప్రయత్నముచేయాలి. ఏ పరిశ్రమలో అయినా లాభాలు రాలేదు మేము అంగీకరించము అన్నప్పుడు ఆ పరిశ్రమ యజమానికి కూడా కనీస అవసరాలకోసం రూ. 500 నెలకు ఇవ్వాలి. అంతకుమించి ఇవ్వకుండా కార్మికులకు కనీస అవసరమైన వస్తువులను ప్రభుత్వం చౌకగా దొరికేటట్లు ఏర్పాటు చేయాలి. అంతే కాని లాభాలు లేవు మేము కనీస వేతనం ఇవ్వము అన్నది అర్థము లేని మాట. మంత్రిగారు ఇంకొక మాట కూడా చెప్పారు. 1977-78లో మేము లేఆఫ్స్‌కు వ్యతిరేకంగా చట్టము చేశాము అన్నారు. చట్టము చేసినందువల్ల ఫ్యాక్టరీలు ఎక్కువగా మూతపడడం లేదని అన్నా ఇచ్చిన లెక్కల ప్రకారము అది బుజువు కావడం లేదు. ఇచ్చిన లెక్కల ప్రకారం సమ్మెల వల్ల 8,00,000 మేన్ డేస్ పోయినవన్నారు. 21 వేల మంది కార్మికులు వీటిల్లో పాల్గొన్నారు. కార్మికుడు తన హక్కుల కోసం చొరవ తీసుకొని సమ్మె చేసి పోరాడితే దీనిలో 21 వేల మందికి ఒక్కొక్కరికి 18 దినాలు పోయాయి. కాని ఆరువేల మంది కార్మికుల హక్కుల అంగీకరించకుండా లాకౌట్లు యజమానులు చేస్తే 1,84,000 మేన్ డేస్ పోయాయి. అంటే ఒక్కొక్క యజమాని తనకు అధికారం ఉందని చెప్పి లాకౌట్ చేస్తే 30 రోజుల దాకా రాజీకి రావడంలేదు. కార్మికులు తమ హక్కులకోసం బాధ పడుతూ సమ్మె చేస్తే 18 రోజులలో యజమాని అంగీకరించడమో, లేక కార్మికులు ఓడిపోవడమో జరుగుతోంది, మరి పరిస్థితులు ఇలాగ ఉంటే ఏ రీతిగా సత్సంబంధాలు నెలకొల్పుతారు. అందుచేత ఏ పరిస్థితులలోనూ లాకౌట్లు చేసేదానికి వీలు లేకుండా నిషేధించాలి. మీరు పర్మిషను కూడా ఇవ్వకూడదు. లాకౌట్ అనేది పనికిరాదని చెప్పాలి, కాని ఈరోజు ప్రభుత్వము దీనికి తలక్రిందులుగా చేస్తోంది. పేరుకి సమ్మెలు లేకపోయినా ఆచరణలో సమ్మెలు నిషేధించేవిధంగా సమ్మెలు జరక్కుండా ఆపు చేసేదానికి శ్రద్ధ, ప్రయత్నము చేస్తూ ఉంది. కాని లాకౌట్స్ మాత్రము స్వేచ్ఛగా జరుగుతూనే ఉన్నవి. అయితే ఎమర్జెన్సీ

కాలములో అంటే 1975-76 సంవత్సరములో జరిగిన వాటితో పోల్చి చూస్తే లాకౌట్లు తక్కువ లాకౌట్లు అని చెప్పవచ్చు. మేము మా నాయకురాలు ఇందిరాగాంధీ గారిని అనుసరించడం లేదని మీరు చెప్పుకుంటే అంతవరకు సంతోషమే. అది నేను కాదనను. కాని అసలు లాకౌట్లు పూర్తిగా నిషేధించాలి. ఏ ఫ్యాక్టరీ వారయినా లాకౌట్ చేస్తే ఆ ఫ్యాక్టరీని స్వాధీనము చేసుకొని వచ్చే నష్టాన్ని అంతా యజమాని నెత్తిమీదనే వేస్తామని ప్రభుత్వం చెపితే లాకౌట్లకు ఎవరూ ఇకముందు సాహసించరు.

ఇప్పుడు మంత్రిగారు చెప్పిన దానిలో యజమాని—కార్మికుల మధ్య సామరస్యం కొరకు, కార్మికుల హక్కులను గుర్తించే దానికి సమిష్టి బేరము అవి వారి హక్కులు సాధించే దానికి ఒక్కొక్క ఫ్యాక్టరీకి చేస్తే చిక్కులు వస్తాయి అందుచేత ఒక పరిశ్రమకు సంబంధించి వేజ్ బోర్డ్సు నిర్ణయించినది అమలుచేస్తాము అంటున్నారు. ఈ వేజ్ బోర్డ్సు అనేక సంవత్సరముల పైము తీసుకొని—ఒకటి, రెండు, కొన్ని కొన్ని సందర్భాలలో అయిదు సంవత్సరముల పైము కూడా తీసుకొని చేసేటప్పటికి పరిస్థితులు మారిపోయి వారు చెప్పినది అమలు చేసేదానికి ప్రభుత్వానికి హక్కు లేకుండా పోయింది. దానిని మార్చ చేయవలసిందే; అందుచేత ఏదో వేజ్ బోర్డులు వేశాము, వారు నిర్ణయించిన మేరకు కనీస వేతనాలు ఇస్తాము అనడం కార్మికులు సమ్మెచేసేదానికి బలం లేకుండా మా సంగతి పనిటని వారు యజమానుల చుట్టూ, లేబర్ ఆఫీసరు చుట్టూ, మంత్రుల చుట్టూ తిరిగే దానికే తోడ్పడుతుంది తప్ప వీటివల్ల ఆలస్యం అయితే ప్రయోజనం లేదు. వేజ్ బోర్డు వారి నిర్ణయాలను ఒకటి రెండు నెలలలో ఇవ్వాలి. వారు చేసిన నిర్ణయాలు ఖచ్చితముగా ఫ్యాక్టరీలు అమలు పరిచేటట్లుగా చూడాలి. ఏ ఫ్యాక్టరీ యజమానులు అమలు చేయరో అటువంటి వారి ఫ్యాక్టరీలను స్వాధీనము చేసుకొనే దానికి అటువంటి చట్టం ఇప్పుడు లేదు. అటువంటి చట్టం లేకుండా వేజ్ బోర్డ్సు పెట్టాము అంటే వీటివల్ల నిరుపయోగమని నేను చెప్పవలసి వస్తోంది. ఈ సందర్భంలో కార్మికులకు ఏమేమి చేశామని చెప్పి మంత్రి గారు చెప్పారో ఆ విషయాలు నేను ఒకటొకటిగా తీసుకుంటాను. మొదటిది ఇండస్ట్రియల్ రిలేషన్సు సరిచేసి పరిశ్రమలలో మేనేజిమెంటుకు కార్మికులకు సత్సంబంధాలు, సామరస్యం లేకుండా సమ్మెలు ఉన్నంత కాలం మన ఆర్థిక విధానం వెలగదన్నారు. దానిలో ఏ రకంగా లోపాలు ఉన్నాయో చెప్పారు. దానికి చర్య తీసుకున్నాము అన్నారు, ఈరోజు ఢిల్లీలో జనతా పార్టీ వారు ఉన్నప్పటికి దురదృష్టవశాత్తు—ఇలా విమర్శ చేస్తున్నానని మా జనతా
6-10 p.m. సహచరులు ఏమీ బాధపడరని నేను అనుకుంటాను. వారి ప్రభుత్వం చేస్తున్న పొరపాటు పనిని వారు సరిదిద్దకపోతే అది ఆ పార్టీకి, దేశానికి, ఆ పార్టీ కన్న దేశానికి మన ఆర్థిక విధానానికి చాల ప్రమాదకరం అవుతుంది. ఇందిరాగాంధి యాజమాన్యం క్రింద నియంతృత్వం వస్తుందా? లేకపోతే జనతాపార్టీలో కొంతమంది నియంతృత్వం వస్తుందా? లేకపోతే మిలిటరీ నియంతృత్వం వస్తుందా? అని ఈ నియంతృత్వ చర్చ మనం చర్చించుకోవద్దు.

శాసనసభలో ఉంటామా, జైళ్ళలో ఉంటామా? రహస్యంగా ఉంటామా అనే సంగతి వేరు. ఈ విధానమే చాలా బొరపాటు విధానం. జనతాపార్టీ ఎన్నికలలో చేసిన దానికి విరుద్ధం. అందుచేత జనతా పార్టీ ఎన్నికలలో ఎదైతే వాగ్దానం చేసినదో దానిని అమలు జరిపించే బాధ్యత ఢిల్లీలో ఉన్న జనతా పార్టీదే కాదు. జనతాపార్టీ కార్యకర్తల మీద ఉన్నది. అందుచేత జనతా పార్టీలో ఉన్న నా సహచరులు నా కొలీగ్స్ అని చెప్పాను. అది వారు గమనించకుండా ఢిల్లీ ప్రభుత్వం ఏమి చేసినా అది బలపరచడమే మా పని అనుకుంటే అది దేశానికి, వారికి నష్టం అని మాత్రం మనవి చేస్తున్నాను. ఇండస్ట్రియల్ రిలేషన్స్ బిల్ తెచ్చారు. దానిలో ఉన్న ప్రమాదం ఏమిటి? ఇదివరకు ఐ.ఎల్ టి.డిస్ తో సహా అంగీకరించిన సూత్రం. కార్మిక సంఘాలను యజమానులతో రాయబారాలు నడిపే దానికోసం ఏ సూత్రాల ప్రకారం ఒడంబడికకు రావాలనే దానికోసం 30 ఏళ్లు దానిని క్రిందమీద పెట్టి ఒడంబడిక రాకుండానే 1977లో జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జనతాపార్టీకి సంబంధించిన క్రెడ్ యూనియన్స్. ఐ ఎన్.టి.యు.సి. రెండు గ్రూపులు, భారతీయ మజుదూర్ సంఘం. యు,టి.సి., సి ఐ,టి.యు.సి., ఎ.యు.టి.సి. అందరు కలిపి చెప్పినది ఏమంటే—ఎవరి యూనియన్స్ వారు పెట్టుకోవచ్చు. కాని ఏ యూనియన్ ఈ రాయబారాలు జరపాలి, ఒడంబడిక చేసుకోవాలి అనుకొన్నప్పుడు ఆ నాడు అందరు అంగీకరించిన సూత్రం ఏమంటే—ఏ యూనియన్ అయితే 51 శాతం రహస్య బాలెట్ ద్వారా ఆయా పరిశ్రమలలోను, ఆయా ఫాక్టరీలలోను సంపాదిస్తుందో అది రాయబారాలు జరిపి, అదే ఒడంబడిక మీద సంతకం చేసేదానికి వీలు ఉండాలి. ఒడంబడిక చేసుకోనేటప్పుడు నూటికి 51 మందికి మాత్రమే ఆ హక్కు యిచ్చారు. కాబట్టి మిగిలిన నూటికి 49 మందికి రాయబారాలు జరిపేటప్పుడు, బేరాలు సాగించేటప్పుడు ప్రాధాన్యం లేకపోతే ఈ ఒడంబడిక విలువ ఉండదు. 51 మంది ఒడంబడిక చేసుకున్నా, మిగిలిన 49 మంది వ్యతిరేకిస్తే అది భగ్నం అయి తీరుతుంది. సామరస్యం కుదరదు అని అన్ని పార్టీలు అంగీకరించినది. ఏ యూనియన్ కైనా ఆ సీక్రెట్ బాలెట్‌లో 10 శాతం ఓట్స్ వస్తే వారి ప్రతినిధి కూడ ఆ చోటా పాన ఉంటారు అందరు కలిసి రాయబారాలు జరిపిన తరువాత వచ్చిన ఒడంబడికను అమలు జరిపే బాధ్యత నూటికి 51 మంది వచ్చిన ఒక యూనియన్ గాని, నూటికి 51 మంది వచ్చిన యూనియన్ల సముదాయం గాని చేయాలి. ఈ రోజు నూటికి 85 మంది ఓటు చేసిన యూనియన్ ఒక్కరికే యిచ్చారు. నాకు అంత వరకు అభ్యంతరం లేదు. మిగిలిన 85 మంది యొక్క ప్రతినిధులు కూడ ఈ రాయబారాలు జరిపే దానికోసం అవకాశం యిస్తే వచ్చిన ఒడంబడిక 51 మంది ఓట్స్‌తోనే కాకుండా 85 మంది ఓట్స్‌తో కూడ అమలు జరుపుతున్నారు కాబట్టి మిగిలిన వారికి అవకాశం వుంటుంది కాబట్టి ఆ రకంగా అవకాశం లేదు అన్నారు ఏ యూనియన్ అయినా సీక్రెట్ బాలెట్ ద్వారా గాని లేకపోతే వారు పంపించే ఉద్యోగస్తుయొక్క రిపోర్టును బట్టి వెరిఫికేషన్ ద్వారా గాని చేయవచ్చు నన్నారు. ఈ దెబ్బలాట అంతా 30 ఏళ్ళుగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత,

స్వాతంత్ర్యం రాకముందు 1947 నుంచి ట్రేడ్ యూనియన్ చట్టాలు వచ్చినప్పటి నుంచి ఉన్న సమస్య. ఏ యూనియన్‌ను గుర్తించాలి అని పెద్ద తగాదా. ఇది ఆఫీసర్ ద్వారా కాదు, ఆ వర్కర్స్ యొక్క రహస్య బాలెట్ ద్వారా చేయాలనే సూత్రం ఆఖరకు అంగీకరిస్తే, చివరకు ఆ సూత్రాన్ని నీళ్ళు కార్చేసి మళ్ళీ వెరిఫికేషన్ ద్వారానే చేసే దానికోసం ఆ బిల్లులో పెట్టడం, ఫ్యాక్టరీలో సామరస్యాన్ని గాని బలహీనంగా ఉన్నటువంటి కార్మికులను గాని, వారి హక్కులను కాపాడే పద్ధతి గాని కాదు. ట్రేడ్ యూనియన్ హక్కును, వారు బేరం ఆడే హక్కును నాశనం గావించి దేశంలో పెద్ద కార్మిక గందరగోళం తెచ్చే దానికోసం దారి తీస్తుంది తప్ప యింకొకటి కాదు. అదే రీతిగా కార్మికులు తమ హక్కులను గురించి చెప్పుకొన్నప్పుడు రెండుమాసాలు కన్‌సీలియేషన్ అని ఆ తరువాత రెండు మాసాలు ట్రిబ్యునల్‌కు పంపించే విషయం ఆలోచించాలని ఆ తరువాత ఆరు మాసాలు దాకా సమ్మె చేయకూడదని. నా కోరిక కోసం మొదలు పెడితే ఒక సంవత్సరం దాకా - అన్ని పక్రియలలో కూడ సమ్మె చేయడానికి వీలు లేదని చట్టం తెస్తే యిది కార్మికులను ఉద్ధరించేది కాదు. ఈ చట్టమును అన్ని ట్రేడ్ యూనియన్స్ కూడ వ్యతిరేకిస్తున్నాయి. జనతా పార్టీకి సంబంధించిన ట్రేడ్ యూనియన్స్ కూడ వ్యతిరేకిస్తున్నాయి. అయినా అలాంటి బిల్లును తెచ్చారు. అలాంటి బిల్లును గురించి ఎందుకు ఈ మంత్రివర్గం మాట్లాడకుండా ఉన్నారు. దీనివల్ల మన ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమల సంబంధాలు ధ్వంసం అయిపోతాయి. ఇక్కడ ఉత్పత్తికి దెబ్బ తగులుతుంది. ఈ బిల్లును మన ఆంధ్ర రాష్ట్రానికి వర్తింప చేయకుండా మినహాయింపు కోరమని మనవిచేస్తున్నాను. ఇలాంటి బిల్లు చేయకూడదు. మన మంత్రివర్గం, ఈ ప్రభుత్వం ఈ రకంగా కాదు; మార్చమని ఎందుకు అడగలేదు. అక్కడ ఇందిరా కాంగ్రెస్ పార్టీ, జనతా పార్టీ యిద్దరూ ఏకమా ? మిగిలిన వాటి దగ్గర దెబ్బలాడుకుంటాము గాని కార్మికుల దగ్గర వచ్చేటప్పటికి మేము యిద్దరము కలిసి భస్మాసుర హస్తం పెట్టాలని ఒడంబడికకు వచ్చాగా ? లేకపోతే ఎందుకు చెప్పరు. ఆర్డినరి రెబిలియన్ వస్తే ఎమర్జన్సి కావాలి అన్నారు. ప్రివెంట్ చేసే హక్కు కావాలి అన్నారు. దానిలో జనతాపార్టీ, రెండు కాంగ్రెస్‌లు కలిసి ఓటు చేశారు. అందుచేత ప్రజలకు వ్యతిరేకంగా చేయదలచుకొన్నప్పుడు మీకు జనతా అయినా ఫరవా లేదు, కాంగ్రెస్ అయినా ఫరవాలేదు అనే పద్ధతి అయితే దేశానికి ప్రమాదం అని తెలియజేస్తున్నాను. ఈ ఇండస్ట్రియల్ బిల్లును పూర్తిగా రద్దు చేసుకొని రావాలి. కాంగ్రెస్ (ఐ) నాయకత్వం క్రింద ఉన్న ఆంధ్ర రాష్ట్ర గవర్నమెంట్ ఈ బిల్లును వ్యతిరేకించాలని చెపుతున్నాను. జనతా పార్టీ సహచరులు కూడ ఈ బిల్లును ఉపసంహరించుకొని ఎన్నికలలో చేసిన వాగ్దానం ప్రకారం కార్మికులకు అనుగుణ్యంగా బిల్లులో మార్పులు తీసుకురావాలని పట్టుదల పట్టాలి. ఆదివరకు మీసా రద్దు చేయించేదానికి ఏ రీతిగా కృషి చేసి మీ పార్టీ నాయకుల చేత అంగీకారం చేశారో అదే విధంగా అన్ని రాష్ట్రాల నుంచి జనతా పార్టీ కార్యకర్తలు చేస్తే తప్పకుండా ఈ బిల్లు కార్మికులకు అనుకూలంగా తయారు అయ్యేటట్లు చేయ

వచ్చు. లేకపోతే దేశములో పెద్ద అల్లకల్లోలం జరగిపోతుంది. సి. పి. ఐ., సి. పి. ఎమ్. సంబంధం లేదు, ప్రతి ట్రేడ్ యూనియన్, ప్రతి కార్మికుడు కూడ దీనిని వ్యతిరేకిస్తాడు. మంత్రిగారు మేము చాల మందికి చాల పనులు చేశాము అన్నారు. కొద్దిగా చేస్తున్నారనే దానికి మేము ఎవరమూ వ్యతిరేకులం కాదు. చేసినది ఏ మేరకు చేశారు. ఏ మేరకు సరిపోతుంది అనేది తప్ప ఏదో చేశాము, సంతృప్తి పడదాము అని చెపితే మేము తృప్తి పడము. మేము సంతృప్తి పడినా కార్మికులు సంతృప్తి పడరు.

నిరుద్యోగం పెద్ద సమస్య అయిపోయింది. ఆ సమస్యను పరిష్కరించనంత కాలం దేశంయొక్క ఆర్థిక విధానం అభివృద్ధి చెందదు అన్నారు. దానికి ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజెస్ ఎక్కువ చేశాము అన్నారు. బాగా ఉన్నది. కాని 8 లక్షల 50 వేల మంది మే నెల ఆఖరుకు నిరుద్యోగులు ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్‌లలో లైఫ్ రిజిస్టర్‌లలో ఉన్నారని అన్నారు. ఎంతమందికి పని యిస్తున్నారు? 8 లక్షల 50 వేల మందిలో 24 మందికి పని యిచ్చాము అన్నారు. నెలకు మూడు నెలలకు ఒకపర్యాయం రిజిస్టర్ చేసుకుంటే నూటికి ముగ్గురికి పని చూపుతున్నారు కాని మేము నిరుద్యోగాన్ని పోగొట్టేదానికి కృషి చేస్తున్నామని లెక్కలు యిచ్చి చెప్పడం మాత్రం సామాన్యంగా వుంటుంది. మార్చి నెలలో ఫైనాన్స్ మినిస్టర్ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు రాజారామ్‌గారు ప్రభుత్వం విధానం క్రింద ముఖ్యమంత్రిగారు గవర్నరుగారి ఉపన్యాసంలో యిచ్చిన దానిని బట్టి తెలుస్తున్నది. నిరుద్యోగులు ముఖ్యంగా హరిజనులు, గిరిజనులు, తరువాత వెనుకబడిన తరగతులకు ఆ తరువాత ఆర్థికంగా వెనుకబడిన వారికి 5 ఏండ్లు లైవ్ రిజిస్టర్‌లో ఉంచే చదువుకొన్న వారితో ఆరంభించి చదువుకోని వారి అందరికి 75 రూపాయలు పత్రికలలో వచ్చినది—యిస్తాము అన్నారు. ఆరు మాసాలు అయింది ఆ వాగ్దానం చేసి. ఈ రోజుకు ఆ నిరుద్యోగ భృతి యివ్వలేదు. అక్కడ మొరార్జిదేశాయ్ గారు అంటున్నారు, నిరుద్యోగభృతి అర్థం లేనిది, యిచ్చే సమస్య లేదు. అక్కడ కూడ ఏకీభవించారు. ఏకీభవించకుంటే ఆరు నెలలనాడు చేసిన వాగ్దానం ఎంత వరకు అమలు చేశారు? ఏమి ప్రయత్నం చేశారు? ఏదో కొంతమందికి శిక్షణ యిస్తాము, ఆ శిక్షణలో స్కాలర్‌షిప్స్ యిస్తాము, స్టైపెండ్స్ యిస్తాము అంటే ఎంతమందికి యిచ్చారు. ఎప్పుడు యివ్వబోతున్నారు ఆ విషయాలు గురించి—లేబర్ డిమాండ్‌కు సంబంధించి నిరుద్యోగులది పెద్ద సమస్య ఉన్నప్పుడు దానిని గురించి చెప్పలేదు. వీరికి గృహవసతి చూపుతాము అన్నారు. ఇండస్ట్రియల్ హౌసింగ్ అనే పేరుతో గవర్నమెంట్ 4816 యిళ్ళు కట్టించాము అన్నారు. బాగానే వున్నది. అది చాలునా, చాలదా అనే సంగతి అట్లా పెట్టండి. ప్రైవేటు రంగంలో యజమానులు 592 మాత్రం కట్టించారు. ప్రైవేటు యజమానులు మీరు కట్టినన్ని కూడా ఎందుకు కట్టించలేదు? వారిపై మీరు ఎందుకు చర్య తీసుకోలేదు? ఇందాక సంతోష్ రెడ్డిగారు వీరి కార్మికుల గురించి చెప్పారు. మీరు పెట్టినదానిని అమలుజరపడంలో మీరు పూర్తిగా 6-20 p. m.

విఫలులయ్యారు. రెండవది–చట్ట ప్రకారం పదిహేనేళ్ళలోపల వున్న వారిని పనిలో పెట్టుకోకూడదు అన్నారు. ఏపని లేనివారు బీడిపని చేసుకుని బ్రతుకు తున్నారు ఆ పిల్లలు, వందల వేలమంది ఆ విధంగా బ్రతుకుతున్నారు. వారిని నిషేధించాలన్నప్పుడు, ప్రభుత్వం వారికి శిక్షణ యిచ్చి, తరువాత వారికి పని ఎందుకు యివ్వకూడదు? ఆరకంగా చెయ్యాలితప్ప, మేము చట్టం ప్రకారం పెట్టుకోకూడదంటాము, అంతటితో మా బాధ్యత తీరిపోయిందన్నట్లు మాట్లాడడం సరికాదు, వారిని బ్రతకమంటారా, చావమంటారా? వారికి చదువు చెప్పించి, వృత్తి శిక్షణ యిచ్చి, పని ఏర్పాటు చెయ్యాలి, అప్పుడు వారు చెయ్యకపోతే దండించాలి, అంతేగాని వారిని బ్రతక వ్వని పద్ధతిలో చేయడం సరికాదు.

అదేవిధంగా షాప్స్ ఎంప్లాయీస్ గురించి, 4 లక్షల 40 వేల ఎంప్లాయీస్ రికార్డుపై వున్నట్లుగా చెప్పారు. మీ షాప్స్ ఎంప్లాయీస్ యాక్టు కూడా సరిగా అమల్లోలేదు. పెద్దవారు–ఒకరికి మినహాయింపు యిస్తే మాకు నష్టం వస్తుంది మేము రాత్రింబగళ్లు పెట్టుకుంటాము అనవచ్చు. అందుచేత, ఖచ్చితంగా యిన్నిగంటల కంటే ఎక్కువ చేయకూడదు అని పెట్టాలి. వడగరోజులకు సంబంధించి మినహాయింపులు యిస్తున్నారు. అటువంటి మినహాయింపు లేకుండా, దీనిని ఖచ్చితంగా అమలుజరపాలి. ఇది కాగితంపై వున్నది తప్ప అమల్లో లేదు.

ఇంక ఎన్.ఎం.ఆర్, గురించి మంత్రిగారికి తెలుసు, ఎన్.ఎం.ఆర్, వర్క్ చార్జ్డ్ పదిలక్షల మందికిపైగా వున్నారు. పదేపదే యీ విషయం తీసుకు వస్తున్నాం, ఫైనాన్స్ మినిస్టరు కాదు అంటున్నారు అయిదేళ్లు పదేళ్లు పెట్టుకుని, పని చేయించుకుని సరియైన జీతాలు, పెన్షను యితరత్రా ఏమీ లేకుండా చేయడం ఏమి న్యాయం? మన ఫైనాన్స్ మినిస్టర్ ఒప్పుకోరు అంటారు. ఇదేనా గవర్నమెంటు విధానం? అట్లా అయినప్పుడు ఫైనాన్స్ మినిస్టర్‌ను మార్చి. మీకు అనుకూలమైన ఫైనాన్స్ మినిస్టర్‌ను పెట్టుకోండి. మంత్రిలంతా కూర్చుంటారు, న్యాయమేనంటారు, మా ఫైనాన్స్ మినిస్టర్ అడ్డం పెడుతున్నారు అంటారు, ఆయన్ని ఒప్పించండి, లేకపోతే ఆయన్ని మార్చండి. తక్కినవారితో పాటుగా అదే పనిచేస్తున్న యీ కార్మికులు–ఆఖరికి వారు ఉద్యోగం పోయి, మునిసిపాలిటీ అయినప్పుడు నానా యాతనలూపడే వారి గురించి యీవిధంగా చెయ్యడం మంచిది కాదు, జీవితాంతం వారిని రోజు కూలీగానే పరిగణించడం మంచి పద్ధతికాదు.

అలాగే కాంటాక్టు లేబర్ అబాలిష్ చెయ్యాలని మీరు పెట్టారు, ఎన్ని స్థలాలలో యీ కాంటాక్టు పద్ధతి వుంది? చివరికి అసెంబ్లీలో కూడా పెట్టుకున్నారు. పని వచ్చినప్పుడు పిలుస్తారు, మళ్ళీ అసెంబ్లీ సమావేశం వచ్చేవరకూ వారికి దిక్కూమొక్కూ వుండదు. శిక్షణ రోజులూ యీ సమావేశాలు పాగినే కనీసం వారికి కూడా రోజుకు పది రూపాయలు జీతం వస్తుందనుకుంటే మనకు కూడా వస్తుందనుకోండి 45 రూపాయిలు, కాబట్టి, యీ కాంట్రాక్టు లేబర్ పరిస్థితి యీవిధంగా వుంది.

మరో విషయం. కెంపరరీ ఎంప్లాయీస్, ప్రతి గవర్నమెంటు డిపార్టుమెంటులోనూ యీనాడు–నావద్ద లేకెస్ట్ లెక్కలు లేవుగాని–మూడవ వంతుకు పైగా కెంపొరరీ ఎంప్లాయీస్. అయిదేళ్ళు, పదేళ్ళు, ఇరవయ్యేళ్ళు కెంపొరరీ ఎంప్లాయీస్‌గా వుంటున్నారు. వారి సర్వీసెస్ ఎందుకు రెగ్యులరైజ్ చెయ్యరు? ఈ విషయంలో లేబర్ మంత్రిగారు–మీరు, మీ పార్టీ తరపున మంత్రిగానే గాక; కార్మిక తరపున కూడా నిలబడి మీ ప్రభుత్వంతో దెబ్బలాడి అవసరమైనప్పుడు–మా సహకారం కూడా తీసుకోండి. ఈ విషయాలన్ని మీరు జాగ్రత్తగా ఆలోచించి సాధ్యమైనంత వరకూ కార్మికులకు న్యాయం చేకూర్చడానికి కృషి చెయ్యాలి లేకపోతే వారు రోజూ సమ్మెలు చేయవలసివస్తుంది. అణచడానికి మా నాయకురాలు యింతకుముందు మార్గం చూపించారు అంచే కదరదు. ప్రజలకిచ్చిన వాగ్దానాలు భంగం చేయకండి, సెలవు.

శ్రీ జి.వి. ఆంజనేయ శర్మ :—అధ్యక్షా, కార్మిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన పద్దును బలపరుస్తూ కొన్ని అంశాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మొత్తంమీద ప్రభుత్వం తాను అనుకున్నంతగా కార్మికులకు మేలు చేయలేదనే పరిస్థితి వున్నదనే మాట వాస్తవం. మనకు శాసనాలు చాలా వున్నాయి. కాని, ఆ శాసనాలను అమలు చేయడానికి కావలసిన యంత్రాంగం లేదనే విషయం మనకు 1947 వ సంవత్సరం నుంచి యీ రోజు వరకు జరిగిన చరిత్ర రుజువు చేస్తున్నది. ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్స్ యాక్టు 1947 లో పుట్టినప్పటినుంచి యింతవరకూ కూడా చానిలోక అమాంబాపతు డిపార్టుమెంటుగా చూస్తున్నారు తప్ప నేషన్ బిల్డింగుకు సంబంధించిన డిపార్టుమెంటుగా దీనిని ప్రభుత్వంవారు, వారి ఫైనాన్స్ మినిస్ట్రీ చూడడం లేదనేది చాలా నిజం. ఒకటిన్నర కోటి శ్రామికులు మన రాష్ట్రంలో వున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నవి. ఇందులో వ్యవసాయ కార్మికులు చాలా ఎక్కువమంది వున్నారు. 20–30 లక్షల మంది పారిశ్రామిక కార్మికులు, చిన్నచిన్న పరిశ్రమలలోగాని, పెద్ద పెద్ద పరిశ్రమలలో గాని, ప్రభుత్వ పరిశ్రమలలో గాని–పనిచేస్తున్న కార్మికులు వున్నారు. వీరికీ, వీరి యాజమాన్యానికి సత్సంబంధాలు నెలకొల్పడానికి యీ శాఖ ఏర్పడిన దృష్ట్యా, యీ శాఖకు యిచ్చిన కేబాయింపుగాని, యీ శాఖకు వున్న పనరులుగాని యీ పనులకు సరిపోతాయా? అంచే చాల తక్కువగ వున్నదని చెప్పక తప్పదు. కనీసం, పదిహేను సంవత్సరాల క్రిందట ఆలిండియా లేబర్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్‌లో–యిది రెవిన్యూ ఎర్నింగ్ డిపార్టుమెంటు కానప్పటికీ, దీనికి లైసెన్సింగ్ ఫీజు అనే పేరుతో చానికి కొంత ఆదాయం తప్పిశే, యింకేమీ లేదు కాబట్టి, ఆ కనీస ఆదాయంతోనయినా, పూర్తిగా యీ శాఖను స్ట్రెంగెన్తు చేసి, కార్మిక శాసనాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తే అప్పుడు ఎక్కువ అవకాశాలుంటాయని ఆ సమావేశం తీర్మానించింది, పదిహేను సంవత్సరాల క్రిందట ప్రభుత్వం యీ విధంగా వీటి ఆదాయాన్ని ఆ శాఖ పనికి, ఎక్కువ సమర్థవంతంగా పని చేయించడానికి, కేటాయించాలని సర్క్యులర్

పంపించారు. ఇదివరకు శాసనసభలో యీ విషయం అనేక పర్యాయాలు చెప్పినప్పటికి, ప్రభుత్వం దీనిని అమలు చేయలేకపోయింది.

6-30 p. m. పోయిన సంవత్సరం ఒక్క ఫాక్టరీల చట్టం క్రిందనే రూ. 45 లక్షలు ఫీజు, షాప్స్ చట్టం క్రింద రూ. 20 లక్షలు వసూలైనట్లు ప్రభుత్వంవారి నివేదిక వల్ల తెలుస్తున్నది. ఈ డిపార్టుమెంటును స్ట్రెంథెన్ చేయడానికి తాలూకాకు ఒక లేబరు ఇన్‌స్పెక్టరు లేకపోతే 84 పరిశ్రమలలోను, ఇది కాక వ్యవసాయ కూలీలకు కనీన వేతనాలను నిర్ణయించినప్పుడు ఏ విధంగా అమలు చేస్తారని అడుగుతున్నాను. మన రాష్ట్రం కంటె పశ్చిమ బెంగాల్ చిన్నది. మనకంటె మూడు రెట్లు ఫీల్డు స్టాఫ్ ఉంది. అట్లాగే కేరళలో ఉంది. అట్లాగే మిగితా రాష్ట్రాలలో కూడా ఉంది. మనకు కర్నూలులో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు ఎంత స్టాఫ్ ఉందో అంతే ఇప్పుడూ ఉంది. మనుష్యులు లేరు. వాహనాలు లేవు. సమ్మె జరుగుతుంటే బస్సులు ఎక్కి వెళ్లేవరికి గందరగోళం జరిగిపోతుంది. కదలడానికి వీలులేదు. మేనేజిమెంట్సును అడిగి ఏ కార్ అయినా తీసుకు వెళ్ళవలసి ఉంటుంది. ఏ రకమైన పని చేయలేని స్థితిలో ఈశాఖను ప్రభుత్వం పెట్టిందని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ విషయమై వెనుకటి శాసన సభలో చర్చ జరిగింది. సంక్షేమ శాఖ వారికి మొబిలిటీ ఉన్నాయి. కాని పోలీసు డిపార్టుమెంటు మాదిరి పనిచేయవలసిన లేబరు డిపార్టుమెంటుకు మొబిలిటీ లేక ఎఫెక్టివ్‌నెస్ లేకుండా పోయిందని చెప్పాం. ఈ శాఖకు చెందిన లెజిస్లేటివ్ ఎడ్వైజరీ కమిటీ ఈ విషయం పరిశీలించి డిఫినెట్ ప్రపోజల్స్‌తో ప్రభుత్వం ముందుకు వచ్చాను. ఎష్యూరెన్సెస్ ఇచ్చారు కాని ఏ విధంగాను అమలు జరుగ లేదు. చేసిన శాసనాలనైనా సక్రమంగా అమలు జరగాలంటే అందుకు తగిన సిబ్బంది, వారికి తగిన సౌకర్యాలు అవసరమని వాటిని ఏర్పాటు చేయవలసిందిగా లేబరు మంత్రి గారిని కోరుతున్నాను లీఫ్ టొబాకో వేజ్ బోర్డు ఉంది. వారు యునానిమస్‌గా రికమెండేషన్లు చేసారు. యాజమాన్యం, కార్మికులు, ప్రభుత్వంతో కూడిన త్రైపాక్షిక కమిటీలో ఏకగ్రీవంగా సిఫార్సు చేసారు. ఏకగ్రీవంగా చేసిన సిఫార్సులను ముఖ్యమైన భాగాలు కంపెనీలు అమలు చేసాయి. 1971-74ల మధ్య అమలు చేసి 1975లో ఏక పక్షంగా అమలు చేయకుండా, ముఖ్యమైన డీ సూత్రాన్ని అమలు చేయకుండా, నిరంకుశంగా ఆపివేసారు. దీనిని ఎట్లా అమలు చేయాలనే దానిపై ప్రభుత్వం ఇంతవరకు తీవ్రమైన చర్య తీసుకోలేదు. నేషనల్ లేబర్ కమిషను గజేంద్రగడ్కర్ కమిషను వారు ఏకగ్రీవమైన రికమెండేషన్లు వర్కింగ్ జర్నలిస్టులకు మాదిరి జనరల్‌గా కోరారు. విజ్ఞప్తులు చేసాం కాని ఇంతవరకు ఫలించలేదు. దీనిని యోచించాలని ప్రార్థిస్తున్నాను. ఎడ్జుడికేషను విషయం లోపభూయిష్టంగా ఉందనే విషయం అనుభవం ఉన్నవారందరికి తెలిసినదే. జిల్లా జడ్జిల వంటి సివిల్ కోర్టు జడ్జిలను ఎడ్జుడికేటర్సుగా తీసుకువస్తే అంతకు ముందున్న ట్రైనింగ్ వల్ల ఈ ఎడ్జుడికేషనుకు వీలుగా ఉండదని కనుక ప్రత్యేకంగా ఈ ఎడ్జుడికేషనుకు వీలుగా ఉండే వారిని ఇందుకు తీసుకోవాలని ఇండస్ట్రియల్ రిలేషన్స్ కమిషను ఏర్పాటుచేస్తే బాగుంటుందని గజేంద్రగడ్కర్ కమిషను సూచించింది. ఇంతవరకు ప్రభుత్వం ఏ చర్యా తీసుకోలేదు. ప్రస్తు

లోపభూయిష్టంగా ఉన్న ఎడ్జ్యుడికేషను విధానాన్ని తొలగించి ఇండస్ట్రియల్ రిలేషన్సు కమిటీని వేస్తే పారిశ్రామిక శాంతి సక్రమంగా ఉండడానికి అవకాశం ఉంటుంది. సమ్మెలు లాకౌట్లు వంటి వివాదం ఉత్పన్నంకాగానే పార్టీలు ఇండస్ట్రియల్ రిలేషన్సు కమిటీకి పోయి తీర్పుతెచ్చుకుని దానికి బద్ధులై ఉండడానికి అవకాశం ఉంటుంది కనుక దానిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇందుకు చట్టాన్ని సవరించ వలసిన అవసరంలేదు. సెం. 10 (1) ను సవరించి ఇండస్ట్రియల్ రిలేషన్సు కమిటీని వేయవచ్చును. మరొక ముఖ్యమైన విషయం తమ దృష్టికి తెస్తున్నాను. కార్మిక వివాదాల విషయంలో హోం డిపార్టుమెంటుతో ఎక్కువ సంబంధం ఉంటుంది. కార్మికులకు యజమానులకు మధ్య వివాదం వచ్చినప్పుడు పోలీసులు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారనేది ముఖ్యమైన అంశము. పోలీసులకు సంబంధించిన లా అండ్ ఆర్డరును ఆధారంగా చేసుకుని యజమానులు పోలీసులను పిలిచి సమ్మెలను బ్రేక్ చేయడానికి ఎక్కువగా పోలీసు సహాయం పొందుతున్నారు కనుక కార్మిక అశాంతి కలిగినప్పుడు పోలీసులు ఏ సందర్భాలలో ఎటా ప్రవర్తించాలనే దానిపై మార్గదర్శక సూత్రాలను కొన్ని తయారు చేసి ఆ సందర్భంలో లేబరు డిపార్టుమెంటు ఆఫీసర్లను కన్సల్ట్ చేయకుండా ఏ విధమైన చర్య పోలీసులు తీసుకోకూడదని అంటున్నారు. వీటిని కార్మిక శాఖామంత్రి, హోం శాఖామాత్యులు కలిసి నిర్ధారణ చేస్తే బాగుంటుందని నా మనవి. వ్యవసాయ కార్మికులకు సంబంధించి ప్రస్తుతం నిర్ణయిస్తున్న మినిమం వేజ్ పద్ధతి ఉచితమైనదికాదు. దీనికి ఒక స్టాండింగు బోర్డు పెట్టడం మంచిది. దీనికి వివిధ శాఖలుండడం మంచిది. తద్వారాను, ప్రాంతీయ భేధాలను బట్టి ఎక్కువ ఫలసాయం వచ్చే భూమి ఉన్న చోట వ్యవసాయ కూలి ఒక రకంగా నిర్ణయించాలి. లేనిచోట మరొక రకంగా నిర్ణయించాలి. దీనికి ఒక స్టాండింగు కమిటీ ఉండాలేకాని ఎప్పుడో శివరాత్రికి ఒకసారి అన్నట్లు జరగడం మంచిదికాదు. దీని విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. మరొక ముఖ్యమైన అంశం ఉంది. ప్రభుత్వం తన లీగల్ ఫంక్షన్సు మాత్రమే కాకుండా అనేక నాన్-లీగల్ ఫంక్షన్సు కూడా చేస్తూంటుంది. మామూలు వ్యాపారం వనులు కూడా చేస్తుంది. ప్రభుత్వం తాను ఒక మోడల్ ఎంప్లాయిర్ గా ఉండాలి. అప్పుడే ఇతర మేనేజిమెంట్లను కార్మిక శాసనాలను సక్రమంగా అమలుచేయాలని అడగడానికి మనోధైర్యం ఉంటుంది. చిత్తశుద్ధి కూడా ఉంటుంది. సుందరయ్యగారు చెప్పారు. ప్రభుత్వం తన వద్ద పని చేసే వారిలో ఎక్.ఎమ్.ఆర్, వర్క్-చార్జిడ్, ప్రొవిన్షియల్ అని మూడు రకాలుగా పెట్టుకున్నారు. దేనిని బట్టి పెట్టుకున్నారు? క్వాలిఫికేషన్స్ బట్టి పెట్టుకున్నారా, సర్వీసు బట్టి పెట్టుకున్నారా అంటే కాదు. ఒక క్లైమిస్టు వాయ్యరు క్వాలిఫికేషన్ కలవాడున్నాడు అనుకుందాము. ఉద్యోగం ఇచ్చిన వాడు ప్రొవిన్షియల్ అన్నంత మాత్రంచేత ఒక రకమైన కథ, అదే ఉద్యోగం ఇచ్చిన వాడు వర్క్-చార్జిడ్ అంటే మరొకకథ. ఎక్.ఎమ్.ఆర్. అంటే వేరొకటి. క్వాలిఫికేషన్సుతో నిమిత్తంలేదు. చేసే పనితో నిమిత్తంలేదు, సర్వీసుతో

నిమిత్తంలేదు. ప్రభుత్వానికి ఒక అధికారం ఉంది. ప్రభుత్వ పరిశ్రమలలోకాని ఏ పరిశ్రమలలోకాని 500 మంది వర్కర్లు మించి ఉంటే లేబర్ వెల్ఫేర్ ఆఫీసరును అప్పాయింటు చేయాలని ఒత్తిడి చేయవచ్చును. పి. డబ్ల్యు. డి. లోకాని ప్రాజెక్టులలోకాని ఇటువంటి వాటిలో ఇండిపెండెంటుగా లేబరు ఆఫీసరును అప్పాయంట్ చేసే అధికారం కార్మికశాఖకు ఉంది దీనిని వినియోగించి అక్కడ ఉండే సూపర్వైజరునో, ఇంజనీరునో వేయడం కాకుండా స్టాండింగ్ ఆర్డర్సు ప్రకారం వేరేవేయాలని అనవచ్చును. మెటర్నిటీ అంటే ఏమిటి, పర్మనెంటు అంటే ఏమిటి అనేది కూడా నిర్ణయించాలి 20 సంవత్సరాలు చేస్తే పర్మనెంటు, 10 సంవత్సరాలు చేస్తే పెన్షనరీ అవుతాడా? సంవత్సరము లోపల ఎన్.ఎమ్.ఆర్. అవుతాడా? కాజువల్, పెన్షనరీ, పర్మనెంటు అనే పదాలుండాలి. తనకున్న అధికారాన్ని వినియోగించి లేబరు డిపార్టుమెంటు ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలలో ఈరకమైన అధికారులను ఆపాయింటు చెయ్యాలి స్టాండింగ్ ఆర్డర్లు సర్టిఫై చేయాలని ఒత్తిడి చేయాలి. ఇది చేస్తే ఈ సమస్య తగ్గుతుందని మనవిచేస్తున్నాను. మినిమం బోనసు విషయం ప్రతి సంవత్సరము వస్తున్నది. ఈ సంవత్సరం కూడా 8.33 శాతం బోనసు ఇవ్వాలి అన్నారు. ప్రభుత్వ రంగంలోని పారిశ్రామిక సంస్థలలో దీనిని ఎక్స్-గ్రేషియా అని ఇమ్మన్నారు. ఈ బోనసును ప్రభుత్వం వారికిస్తే ఇతర ప్రయివేటు సంస్థలచేత కూడా సులభంగా ఇప్పించడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మిమ్మలను అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

6-40 p. m.

శ్రీ యన్. వెంకటరత్నంనాయుడు (రాజాం):—అధ్యక్షా, గృహవసతి, పట్టణాభివృద్ధి, సహకార పునరావాసము, సమాజాభివృద్ధి, కార్మిక ఉపాధిశాఖల మంత్రులు ప్రవేశపెట్టిన పద్దు ను ఒలపరుస్తూ పురోగమనంలో వుండవలసిన ఈ బడ్జెటు చూస్తే తిరోగమనంలో వున్నట్లు కన్పిస్తున్నది. 512 బస్ రూట్లను శాంక్షన్ చేశారు. ఈ బస్‌లు ఎంతవరకు పనిచేస్తాయో, ఎంతవరకూ వెడతాయో చూడవలసివుంది. 2, 3 మాసాలకంటె తిరగవేమో. నష్టదాయకమని తోస్తే ఓనర్స్ ఆపివేసే పరిస్థితివస్తుందేమో! అన్నీ అనుకూలముగా వుంటే ప్రైవేటు ఆపరేటర్సు బస్‌లను నడుపుతారు. రోడ్లకు 178 కోట్లు కావాలని ఈ డిమాండులో చూపించారు. ఫేజ్డు ప్రోగ్రామ్‌గా చేయడానికి పథకము వేసినట్లు వుంది. ఈ సంవత్సరం 50 లక్షలు యిచ్చారు. సంవత్సరానికి 10 లక్షలు యిస్తే 178 కోట్ల మొత్తమును ఎప్పటికి రీచ్ అవుతాము? 2, 3 తరాలకయినా రోడ్స్ అన్ని గ్రామాలకు పూర్తి అవుతాయా అనే అనుమానం కల్గుతున్నది. అందువల్ల రోడ్స్ నిర్మాణానికి హెచ్చు మొత్తాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. లేకపోతే ఏమీ లాభము లేదు. గోధుమ కార్యక్రమము క్రింద 6 కోట్లు దీనికి కేటాయించడం జరిగింది. సిమెంట్ కొనుక్కోవాలంటే వేరే డబ్బు కావాలి. సి.డి. వర్క్స్ గోధుమల కార్యక్రమము క్రింద ఏమీ చేయలేదు. ఇదివరకు 1947 ప్రాంతములో బియ్యము తీసుకుంటే, మైదా కూడా తీసుకోవాలని పెట్టారు. అందువల్ల యింత డబ్బు, యింత గోధుమలు అని

పెడితే బాగుండేది. ఇక మంచినీటి వసతి గురించి చాల నిరాదరణ చూపించిన పరిస్థితి వుంది. 12 వేల గ్రామాలలో అయితేనేమి, పట్టణాలలో అయితేనేమి మంచి నీటి వసతి లేని పరిస్థితి వుంది. దీనికి పెచ్చు మొత్తాలను కేటాయించాలి. అత్యవసర పరిస్థితిగా తీసుకోవాలి. మైనరు ఇరిగేషన్ చెరువులు 72804 వున్నాయి అని లెక్కలు చూపించారు. జోన్ సిస్టమ్‌లో 5 సం త్సరాలకొకసారి రిపేరు చేసే పద్ధతి పెట్టాము అన్నారు. అంటే ప్రతి సంవత్సరం 14,600 చెరువులను రిపేరు చేయవలసిన పరిస్థితి వుంది. ఈ సంవత్సరం 162 లక్షల రూపాయలు కేటాయించారు అంటే ఒక్కొక్క చెరువుకు 1500 రూపాయలు లోపల వుంటుంది. 200 మంది కూలీలు పనిచేసే పరిస్థితి వుంటుంది. 200 మందితో ఆ చెరువు ఎంతవరకు రిపేరు చేయగలరు? తెగిపోయిన చెరువులకు, అలక్ష్యముచేసిన చెరువులకు 15 లక్షలు కేటాయించారు. దీనితో 2, 3 చెరువులకన్న రిపేరు చేయలేరు. ఎన్నో చెరువులు దెబ్బ తిన్న పరిస్థితి వుంది. సరియైన లెక్కలు తెప్పించుకుని దానినిబట్టి కేటాయింపు చేస్తే తప్ప తెగిపోయిన చెరువులు రిపేరు చేయలేరు. రైతులు పంట నష్టపోతారు. అందువల్ల ఎక్కువ మొత్తాను కేటాయించాలని పంచాయతీరాజ్ శాఖామాత్యులను కోరుతున్నాను. కార్మిక, ఉపాధి శాఖకు సంబంధించి రెండు ముక్కలు చెబుతాను. ఈ శాఖలో అనేక బస్ కార్మికులు, మా ఏరియాలో మైకా కార్మికులువున్నారు. ఇటీవల నేషనలైజేషన్ ప్రోగ్రాములో చాలమంది బస్ కార్మికులు ఉద్యోగాలు కోల్పోయినస్థితి తటస్థించినది. పెర్మనెంటు లేబరు లిస్టు లేబరు ఆఫీసరు దగ్గరవుంటుంది. బస్ కార్మికులను పెర్మనెంటు లిస్టులో పెడితే బెనిఫిట్స్ యివ్వవలసివస్తుంది, అందువల్ల ఎప్పటికపుడు తీసుకోవడం, ఊస్టు చేయడం జరుగుతూ వుంటుంది. నేషనలైజేషన్ జరిగిన తరువాత పెర్మనెంటు లేబరు లిస్టులో వున్నవారికి ఉద్యోగాలు యిస్తున్నారు. మిగతా వారు ఆ లిస్టులో లేరని ఉద్యోగాలు యివ్వడం లేదు. నిరుద్యోగ పరిస్థితులు ఏర్పడినాయి. ఒక బస్ నడపడానికి ఇద్దరు కండక్టర్లు, ఇద్దరు డ్రైవర్స్, ఇద్దరు క్లీనర్స్ వుండాలనే మినిమమ్ లేబరు వుండాలన్నప్పుడు మిగతావారిని ఎందుకు తగ్గించారని అడగవచ్చు. తీసుకొనడములో కూడ తీసుకున్నవారినుంచి అదనంగా పని చేయిస్తున్నారు. సంజాయిషి అడిగే అవకాశం వుండాలి. ఖచ్చితమైన పద్ధతిలో లెక్కలు యివ్వాలి. ఆ ప్రకారం ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

మైకా లేబరుకు అన్యాయం జరుగుతున్నది. పెర్మనెంటు లేబరు లిస్టు కన్పించదు, ప్రొద్దున పోయి సాయంత్రం వరకు పని చేసి వస్తారు. మైకా మైన్స్‌లో పని చేసే కార్మికులకు సిలికాసిస్ అనే జబ్బు వస్తుంది. ఆ జబ్బును నయము చేసుకోవడానికి వెల్‌ఫేర్ హాస్పిటల్స్ వున్నాయి అక్కడ పెర్మనెంటు లిస్టులో నిరోల్ అయిన వారికే ట్రీట్‌మెంటు దొరుకుతుంది. ఇతర లేబరుకు ట్రీట్‌మెంటు యివ్వడం లేదు. దీనిలో చాల అన్యాయం జరుగుతోంది. లేబరు ఎన్‌రోల్‌మెంటును ఖరారు చేయడం ఒక పద్ధతిలో పెట్టాలి. దీన్నిగురించి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి.

ఉపాధి విషయములో ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజెస్ సక్రమముగా పని చేస్తున్నాయి. రెవ్యూ కమిటీలు వున్నాయి. రెవ్యూ కమిటీ సమావేశాలు జరుపుతున్నాము. నిర్దిష్టమైన విషయం మా దృష్టికి వస్తే తప్పకుండా సవరిస్తున్నాము. అప్లికేషన్స్ మీద ఉద్యోగం యిచ్చే పరిస్థితి వుంటే అన్యాయం జరుగుతుంది. ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజెస్ ద్వారానే తీసుకోవాలి. ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజెస్ నుంచి పంపించే టపుడు వయస్సు రిలాక్సు చేసి పంపించే పవరు ఎంప్లాయిమెంటు ఆఫీసరుకు యివ్వాలి. అంతకన్న ఎక్కువ పవరు యివ్వడం మంచిది కాదు.

గృహ వసతి పట్టణ ప్రాంతాలలోనే చేస్తున్నారు. పల్లెలను పట్టించుకోవడం లేదు. తాలూకా హెడ్ క్వార్టర్స్‌లోను, 5000 పైన జనాభా వున్న పట్టణ ప్రాంతాలలోను రెంటల్ కాలనీస్ నిర్మించకపోతే ఉద్యోగులు చాల బాధ పడుతున్నారు. లేబరు కాలనీలు కొన్ని కట్టించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

* శ్రీ బి. మచ్చీంద్రరావు :—అధ్యక్షా, ఈ డిమాండ్ మీద మీ ద్వారా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. పట్టణ సమస్యలు బహు సంక్లిష్టమైనవి. పెద్ద పెద్ద పట్టణాలలోను, నగరాలలోను, చిన్న తరహా పట్టణప్రాంతాలలోను పౌర సౌకర్యాలు సరిపోయినట్లు కల్పించడములేదు. పట్టణ ప్రాంతాలు పెరుగుతున్నాయి. ప్రజా సౌకర్యాలు సరియైన పద్ధతిలో నెలకొల్పడము లేదు. రోడ్ల నిర్మాణము కాని, గృహ నిర్మాణము కాని, నీటి సరఫరా గాని తగిన విధంగా లభించడం లేదు. మునిసిపల్ కార్పొరేషను, పట్టణాభివృద్ధి సంస్థ, రోడ్డు రవాణా సంస్థ పరస్పర సమన్వయము లేకుండా ఒక బృహత్తర ప్రణాళికను రూపొందిస్తే పట్టణాలకు సౌకర్యాలు లభిస్తాయి. హైదరాబాదు నగరములో అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీని ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వము కొంత మంది నాయకుల స్వలాభము కోసము డాప్టింగ్ ఆర్టు సక్రమ పద్ధతిలో చేయలేదు. అయినా కేంద్రప్రభుత్వము 10 కోట్లు యిస్తుందని వారు చెప్పిన తరువాత రివైజ్డ్ ప్లాను 17 కోట్లకు తయారుచేశారు. దానిలో రింగ్ రోడ్స్, అండర్ గ్రౌండు డ్రెయినేజి, రోడ్సు, కమ్యూనిటీ ప్రాజక్టుగా తీసుకున్నారు. వారికి డబ్బు సరిపోవడం లేదు. 78-79 లో 29 లక్షలు యిచ్చారు. అర్బన్ డెవలప్ మెంటు అథారిటీ మురికివాడలలో బలహీనవర్గాలకు కొన్ని ఇండ్లు కట్టడానికి ప్రణాళికను రూపొందించారు. కాని డబ్బు సరిపోదు. హడ్‌కో నుంచి కాని, బ్యాంక్స్ నుంచి ఋణము తీసుకుని ఈ పథకాలను పూర్తి చేయించాలి. అట్లా కాకుండా బడ్జెటు డిమాండ్స్‌లో పురపాలక సంఘాలకు ఎట్లా కేటాయించారో అట్లాగే అర్బన్ డెవలప్ మెంటు అథారిటీకి కూడా డబ్బును కేటాయించాలని నా మనవి.

ఇక, పురపాలక సంఘాలు వేస్తున్న రోడ్లు చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉంటున్నాయి. సికింద్రాబాదు రైల్వే స్టేషన్ నుండి క్లాక్ టవర్ కు వేసి

రోడ్డుకు దాదాపు 8 లక్షలు ఖర్చు పెట్టారు. కాని అది ఎందుకూ పనికిరాని పరిస్థితిలోవుంది. మహాత్మాగాంధి రోడ్డు కూడా అదేపరిస్థితి వుంది. ఈ రోడ్లు సక్రమ పద్ధతిలో వేయబడలేదు. తమకు ఇష్టమైనవారికి కంట్రాక్టు ఇవ్వడంవల్ల సరిగా నిర్మాణం కాలేదు. ప్రతి గ్రామానికి బస్ సౌకర్యం కలుగజేస్తామని మన ప్రభుత్వంవారు చెబుతున్నారు. గ్రామాల నుండి జిల్లాకు, జిల్లా నుండి రాజధానికి, రాజధాని నుండి ఇతర రాష్ట్రాలకు వెళ్ళాలంటే సరైన రోడ్లు లేవు. ఇక సౌకర్యాల సంగతి చూసినా అలాగే వుంది. వుండడానికి సౌకర్యాలులేవు. బెంగుళూరులో ఫైవ్ స్టార్ హోటళ్ళు, మంచి సినిమా హాలులు, మొదలైన సౌకర్యాలు వున్నాయి. మన వద్ద చెప్పుకోదగ్గ హోటల్స్ లేవు. కేవలం ఫైవ్ స్టార్ హోటల్ అంటే సామాన్యుడికి అందుబాటులో వుండవు. జనతా హోటళ్ళు కూడా నిర్మించి టూరిస్టులకు ఉపయోగకరంగా వుండేలా చూడాలి. 6-50 a m

(మిస్టర్ డెప్యూటి స్పీకర్ ఇన్ ది చైర్)

ఇక నీటి సదుపాయం చూస్తే మంజీరా ప్రాజెక్టుకు ఎన్నో లక్షలు ఖర్చు చేశారు. ఇప్పుడది రెండవదశలో వుంది. ఇంటి నగరాలలో నీటి కొరత ఎక్కువగా వుంది. ఒక పూట నీరు వస్తే ఇంకోపూట రావడంలేదు. వర్షాకాలంలో కూడా నీరు సరిగా రావడంలేదు. మంజీరా నీటిని సత్వరమే సప్లయి చేయించి జంటనగరాలలో నీటి కొరతను తీర్చాలని కోరుతున్నాను మురుగు పారుదల సౌకర్యాల విషయం చూస్తే భూగర్భ మురుగుపారుదల సౌకర్యాలు విశాఖపట్టణం, విజయవాడ వరంగల్లు మొదలైన ముఖ్యపట్టణాలలో ఏర్పాటు చేయాలి. నేషనల్ హైవేస్ రోడ్లు స్టేట్ హైవేస్ రోడ్లను ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో తృప్తికరముగాలేవు. అర్బన్ డెవలప్‌మెంటు కార్పొరేషనుకు, ప్రజారోగ్యశాఖకు కోఆర్డినేషన్ వుండటం అవసరం. ఒక కమిటీని వేసి పనులు సరిగా జరిగేటట్లు చూడాలి.

కార్మికుల గృహ వసతి సౌకర్యం విషయం చూస్తే చిక్కడపల్లి వద్ద అజమాబాద్, సనత్‌నగర్, మౌలాలి ఇవన్నీ ఇండస్ట్రియల్ ఏరియాలు, కాని అక్కడ పని చేసే కార్మికులకు గృహ వసతి లేదు. చర్లపల్లి, నాచారం ప్రాంతాలలో చాలా ఖాళీ స్థలం వుంది. వాటిని ఎక్వైర్ చేసుకొని కార్మికులకు ఇండ్లు నిర్మించి వారికిఇవ్వాలి.మునిసిపల్ వర్కర్సు తమ డిమాండులు తీర్చాలని హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారు. వారి సమస్యలను ఇంతవరకు పరిష్కరించలేదు. వారితో సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించాలి. అర్బన్ డెవలప్ అథారిటి వారు కొందరు వర్కర్సును అప్పాయింట్ చేశారు. వారు మెట్రిక్ పాస్ అయివున్నారు. వారిని ఇంతవరకు రెగ్యులర్ చెయ్యలేదు. వారికి సరైన జీతాలు ఇవ్వడంలేదు. వారిని వెంటనే పర్మినెంట్ చేసి కన్వాలిడేటెడ్ శాలరీస్ ఇవ్వాలని కోరుతున్నాను. Compared to the other employees of the Municipal Corporation their position is bad. We should not ill-treat them. They are eligible for the salaries which the other employees are getting. When they have passed matriculation and they are graduates it is not the duty of the Government to consider

their grievances ? They are serving in the department since 10 years. They are working in different categories. They are working as social workers as teachers in the adult schools (night schools) and as urban development community projects teachers. It is the duty of the Governmhnt, the Municipal Corporation and the Local Self Government Secretary to take into consideration their demands and provide more amenities to them.

I also request the Minister for Urban Development Authority to see that more funds are allotted to the Urban Development Authority. The Friends now provided are not sufficient. Why are you sanctioning more funds to the Corporation? Why not more funds are not provided to the Urban Development Authority? Urban Development Authority is taking up many schemes in several places like Vanasthalipuram, Ramachandrapuram and Moulali. As a Member of that Committee I know that we are developing the area. Now, there are no ring roads. We are not having the systems which are now prevailing in places like Calcutta, Bombay or Delhi. Within the city there are forest gardens, rock gardens, but here nothing is provided. As the Minister for Forests has rightly said that it is essential that there should be a forest near the city. Through these forests, we will get good rain.

There is the problem of air pollution. We should develop the city by having a forrest garden. There are so many resources. There are rocks not only in my constituency but in Banjara hills, Moulali area, Rifle range. Those areas can be developed as beautiful gardens and they can also solve the air pollution problem.

My humble request to the Hon. Minister for Municipal Administration is that he should consider the grievances of the employees of the Municipal Corporation and settle them with negotiations. They should not come with a protest. They shou'd not launch hunger strike This is my request. I thank the Deputy Speaker for giving me this time.

Mr. Deputy Speaker ; — Tomorrow we will continue the discussion on the Demand. Now I request the Minister for Roads & Buildings to move the Bill on behalf of the Municipal Administration Minister for consideration.

Government Bill

The Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1978.

Sri M, Manik Rao :—Sir, on behalf of the Minister for Municipal Administration I beg to move:

That the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1978 be taken into consideration,

Mr. Deputy Speaker :—Motion moved.

అధ్యక్షా, యీ బిల్లు గురించి ముఖ్యమంత్రిగారు అన్నిపార్టీల నాయకులతో 7-00 p.m.
చర్చించినప్పుడు గౌరవసభ్యులు ప్రత్యేకంగా సలహాలు యిచ్చారు. 21 బదులు 18 ఏండ్లు ఓటింగ్ హక్కు పంచాయతీరాజ్ మున్సిపల్ వ్యవస్థలలో వుండాలని గౌరవసభ్యులు చెప్పారు. దానిని ప్రభుత్వం ఒప్పుకొని 1965 మున్సిపాలిటీలు యాక్టుకు అమెండుమెంటును పోయిన సెషన్‌లో బిల్లు మూవ్ చేశాము. అది గౌరవసభ్యులకు తెలుసు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడ పాత పద్ధతుల లోనే కౌన్సిలర్‌ను ఎన్నుకోవడం, మున్సిపల్ చైర్మన్‌ను ఎన్నుకోవడం, 15, 20 సంవత్సరాలు ఆ చైర్మనే వుండడం మాల్‌ప్రాక్టీసెస్ జరపడం తద్వారా ప్రజలకు కష్టాలు కలగడం, ఆ పద్ధతి బాగా లేదని గౌరవ సభ్యులు ఎన్నోసార్లు ఈ సభలో చెప్పడం జరిగింది. ప్రభుత్వం ఆలోచన చేసి ప్రప్రథమంగా మున్సిపాలిటీలలో చైర్మన్‌కు డైరెక్ట్ ఎలక్షను పెట్టాలని విచారణ చేసినప్పుడు అన్నిపార్టీలు ఒప్పుకున్నాయి. అందుకని డైరక్టు ఎలక్షను పెట్టుకున్నాం విశాఖపట్టణం, విజయవాడ, గుంటూరు, వరంగల్ మున్సిపాలిటీలను విచిడిపెట్టి వేరే మున్సిపాలిటీలలో మొదట వున్న రిజర్వేషన్సు గాక ఎస్. సి ఎస్. టి. లకు యింకా రిజర్వేషను పెంచాలనే వుద్దేశము ప్రభుత్వానికి వుంది. పాపులేషను బేసిస్ మీద ఆ పై నాలుగు మున్సిపాలిటీలలో తప్ప మిగతా వాటిలో ఎస్. సి., ఎస్. టి, శాతం, మున్సిపల్ చైర్మన్ రిజర్వేషను యివ్వాలనేది కొత్తఆలోచన. మొత్తం భారతదేశములో అన్నిటికంటే Andhra Pradesh is proud to say that this is the only State which is giving reservations for Schedule Castes and Schedule Tribes. అని చెప్పి గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మున్సిపాలిటీలలో యిదివరకు రెండు కమిటీస్ ఒకటి ఎంప్లాయిమెంటు కమిటీ, రెండు కాంట్రాక్టు కమిటీ వుండేవి దానితో చైర్మన్, కమీషనరు, ముగ్గురు మెంబర్సు వుండేవారు ఇంకొక కమిటీ ఎక్కువ చేయడం అయింది. సానిటేషను, హెల్త్, వాటరు సప్లయి, డ్రైనేజి ఆండ్ వెల్ఫేర్ ఆఫ్ ది షెడ్యూల్డ్ కాస్ట్స్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ మిగతా వాటికి కలిపి ప్రత్యేకంగా ఎస్. సి. ఎస్. టి. మెంబరు వుండే విధంగా కేటగరైజ్‌గా పెట్టి We have inceseased from 3 to 7 each Committe. This is the new amendment which we have brought. మనము డైరక్టు ఎలక్షన్సు అనుకుంటున్నాం. 1965 యాక్టు ప్రకారం 25 వేల పాపులేషను వుంటే మున్సిపాలిటి 15 వేలు, 18 వేలు, 18 వేలు వున్నా మున్సిపాలిటీలు వయబులిటి వుండి ఖర్చులు భరిస్తున్నవా లేదా మనం చూస్తున్నాం,

అంత పావులేషను వున్న మున్సిపాలిటీస్ టాక్సెస్ వసూలు చేసుకొని సింపుల్ ఎమినిటీస్ ప్రొవైడ్ చేయలేక పోతున్నాయి. చిన్న చిన్న మున్సిపాలిటీస్ మనకు తెలుసు.

Collection of tax is a very hard and difficult job.

చిన్న మున్సిపాలిటీలు చాలా బాధపడుతున్నాయని గౌరవ సభ్యులు చెబుతూ వుంటారు. అందుకని 1971 సెన్సస్ ప్రకారం 25 వేలు కంటే తక్కువ వున్నదానిని స్పెషల్ గ్రేడు పంచాయతిగా కన్వర్టు చేసి యిస్తే బాగుంటుందని ఆ మార్పు తెచ్చాము. ఇవి అన్ని గౌరవ సభ్యులతో చర్చించి తెచ్చాము. దేశములో మొదట ఆంధ్రప్రదేశ్‌లోనే డైరక్టు ఎలక్షన్సు తెచ్చాము. ఎస్.సి, ఎస్.టి.లకు ఏ ప్రాంతములోను యీ విధంగా మున్సిపాలిటీలలో రిప్రజంటేషను యిచ్చి వుండరు.

This is one of the model and best example and we are showing example to other states also.

అందుకని గౌరవ సభ్యులందరు ఏకగ్రీవంగా దీనిని ఆమోదించాలి అని కోరుతున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— అధ్యక్షా, మాణిక్ రావుగారు మున్సిపల్ శాఖ గురించి గత చరిత్రను పునరావృత్తం చేశారు. బాగా నడుస్తుందని ఆశాభావాన్ని ప్రకటించారు. ఒకసారి ఆలోచించాలి. ఎస్. సి. ఎస్. టిలకు రిజర్వేషను ఏర్పాటు చేశారు ఇక్కడే గాదు, పంచాయతీలలో, సమితులలో, పరిషత్తులలో అన్ని చోట్ల ఏర్పాటు చేస్తున్నారు. వారికి పదవీ స్థానము కల్పిస్తున్నారు. కాని వారికి పనులు ఏమైనా జరుగుతున్నాయా ? వేదవారు నివసించే వీధుల్లో ఏమైన జరుగుతున్నాయా ? హరిజనులు, సామాన్య ప్రజలు మురికి కూపాలలో వుంటున్నారు. అక్కడ వారికి చేస్తున్న సౌకర్యాలు ఏమిటో చెప్పమనండి. కనీసము రోజూ వీధులను తుడచడం, దీపాలను వెలిగించడం జరుగుతున్నదా ? చెత్తా, చెదారం, మురికి కూపాలలో వుంటున్నారు, దుర్గంధం భరించరానటువంటి పరిస్థితులలో వారు జీవిస్తున్నారు. దానికి అంతులేదా ? అది ఆలోచించారా ? ఎదో కొంత మందికి పదవులు యిచ్చినంతమాత్రాన వారి పరిస్థితులు మారుతాయాను కోవాలా ? అది ప్రధానం కాదు. పోతే అప్పుడు ఎక్స్‌కర్షన్‌లాగా వెళ్ళినప్పుడు, పెద్దలు పాదయాత్రలు చేసినప్పుడు ఆ సందర్భములో మాత్రం వేదలు ఎంతో యిబ్బంది పడుతున్నారు. వీధి దీపాలు వెలగడం లేదు, లైట్స్ వేయడం లేదు అని చెప్పడం జరుగుతుంది. ఆచరణలో ఏమి జరుగుతుంది ? మార్పు జరుగుతుందా ? ఏమీ కనబడడం లేదు. మొట్ట మొదట మంత్రిగారు ఒక విషయం ఆలోచించాలి. మురికివాడలలో వేదవారు, సామాన్యులు, వెనుకపడినవారు, హరిజనులు, గిరిజనులు నరక యాతన అనుభవిస్తున్నారు. వారందరు నాగరికత అందించిన ఏ సదుపాయం లేకుండా జీవిస్తున్నారు. దాని గురించి ఏమి చేస్తున్నారు ? రిజర్వేషను యిచ్చాము, పదవులు

యిచ్చాము అనిఅంటే సరిపోయే విషయం కాదని మనవిచేస్తున్నాను, అంతేగాదు, ఒకప్పుడు ఒకనిర్ణయం చేశాము.మాటికి 15 వంతులుసమితిలోగాని, పరిషత్తులోగాని వారి కొరకు ఖర్చు పెట్టాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. వారికి సివిల్ ఎమినిటీస్ కల్పించే నిమిత్తం ఖర్చు చేయాలని ప్రాశాము. ఆదేశాలు యివ్వడం జరిగింది. ఖర్చు చేస్తున్నారా ? ఒక్కచోట జరుగుతోందా ? ఏమి జరుగకపోతే ఏమి చేయాలి. ఏమి లాభం దానివల్ల ? డబ్బు ఖర్చుపెట్టకుండా ఆదాయం పెంచకుండా పదవులు యిచ్చామంటే ప్రయోజనం ఏమిటి ? అందుకే నేను అడుగుతున్నాను. ప్రతి మునిసిపాలిటీలో హరిజనులకు కాని, గిరిజనులకు కాని ప్రభుత్వం నిర్ణయించినటువంటి ఆ పర్సంటేజి శాతాలకు రెవిన్యూ నుంచి విధిగా 7-10 p.m.
ఖర్చుచేసి తీరాలి. ఎవరైనా అది ఖర్చు చేయకపోతే డిస్‌క్వాలిఫై చేయండి. పదవినుంచి తొలగించండి, అనర్హులుగా వారిని నిర్ధారణ చేయండి. ఏమీ లేకపోతే ఉత్తర్వులు జారీచేసి ప్రయోజనం ఏమిటి ? కేవలం మునిసిపాలిటీలలో ఉన్నటువంటి పెద్దల మీద ఆరోపణలు చేస్తే ప్రయోజనం లేదు. వారి కున్నటువంటి ఆదాయం ఎంత. వనరులు ఏమిటి, అవకాశాలు ఏమిటి, ఆర్థికస్థోమత ఏమిటి అనేది ఆలోచించండి. కొన్నికొన్ని మునిసిపాలిటీలలో వారికి వచ్చింది అచ్చటి ఉద్యోగస్థుల జీతాలకే సరిపోతున్నది, ఇది మరీ దారుణం. వారు ఏమి అభివృద్ధి కార్యక్రమం చేస్తారు, ఎలాగ చేస్తారు, ఎక్కడినుంచి చేస్తారు ? కష్టం అవుతున్నది. కొన్ని సందర్భాలలో అక్కడ పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్థులను, ఆ మునిసిపాలిటీలో ఎంత రాబడి వస్తుందో అది మీరు తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలకు ఏమైనా ఇస్తారా అంటే వారు ఇచ్చే భాగం మనం ఖర్చుపెట్టుకుంటే సరిపోతుందనిపిస్తుంది. వారికే చాలదు. వారు ఇంకేమి చేస్తారు, రాబడి పెంచడానికి వనరులు ఇతోధికం చేయడానికి ఏమైనా ఒక మార్పు తీసుకొనివస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. అటువంటి సూచన లేదు, ఆ జోలికి పోరు.

పాఠశాలల సంగతి చూద్దాము. ఒక్క పాఠశాల సమానంగా నడుస్తున్నదా ? బెంచీలు ఉన్నాయా' కుర్చీలు ఉన్నాయా, ఆటస్థలం ఉందా ? బడి భవనాలు కూలిపోతున్నాయి. అప్పుడప్పుడు జీతాలు కూడా దొరకని పరిస్థితి ఉంటున్నది. అందుచేత ఏ రకంగా చూద్దామని అనుకున్నా ఈ మునిసిపాలిటీలు అభివృద్ధి చెందే అవకాశాలు లేవు. వాటికి ఏ రకంగాను వనరులు లేవు. అది ముఖ్యమైనది, ఆ విషయం మీరు విస్మరిస్తే లాభం లేదు. Municipality can take care of itself provided there are funds. మీరే వారికి వనరులు కల్పించాలి. అవసరమైతే ప్రభుత్వం వారికి కొంత మొత్తం కేటాయించాలి. అక్కడ ఉన్నవారు ప్రజలు కారా ? ఇతర్రాష్ట్రాలలో వచ్చే రాబడిలో వారికి వాటా ఎందుకు ఇవ్వకూడదు. విశాఖపట్టణం ఎంతో ప్రాముఖ్యత వహించినటువంటి పట్టణం. అంతర్జాతీయంగా కీర్తి పొందిన పట్టణం, పొందవలసిన పట్టణం. ఎక్కడ చూద్దామన్నా చెత్తా, చెదారం. అభివృద్ధి చేసుకోవడానికి అవకాశాలు లేవు. అటువంటి ముఖ్యమయిన పట్టణాలలో ఆయినా వాటి అభివృద్ధికి, సుందరంగా వుంచేందుకు

ఈ ప్రభుత్వం కొంత పూచీ తీసుకోవాలా, వద్దా? ఏమిటి అది, ఏమీ లేదు. దీని వల్ల జరిగేది లేదు. ఒరిగేది లేదు, చట్టం చేయడం వాటిని గాలికి వదలడం. మంత్రులు వచ్చినప్పుడు, పెద్దలు వచ్చినప్పుడు వారికి స్వాగతం చెప్పడం జరుగుతున్నది. 84 మునిసిపాలిటీలకు స్పెషల్ ఆఫీసర్లను పేస్తే అతను యివన్నీ నడుపుతాడా? అతను వ్యవహారం చేయడు. పునాదిరాయి వేయడం, అక్కడ మార్కెట్లకు తన పేరు లేక ఇంకొకరి పేరు పెట్టుకొనడం జరుగుతున్నది. ఈరోజున మునిసిపాలిటీలపట్ల ప్రభుత్వానికి ఉండవలసిన బాధ్యత ఏమిటి? ఈ రెండింటిమధ్య ఉండవలసిన సంబంధం ఏమిటి? వాటి వనరులను పెంచడానికి ప్రభుత్వంతాలూకు కర్తవ్యం ఏమిటి? ఏమేరకు వారి పూచీ తీసుకోవాలి. ఆ విషయంలో ఒక మార్పు తెస్తే తప్ప, ఒక వద్ధతి ఏర్పాటు చేస్తే తప్ప ప్రయోజనం లేదని మనవి చేస్తున్నాను. అర్బన్ జేషనుగురించి, ఇండస్ట్రియల్ జేషనువల్ల వచ్చేటటువంటి అనర్థకాలగురించి ఈతిబాధల గురించి, దుర్గంధం గురించి నేను పోవడంలేదు. ప్రతీగే నీరు కలుషితం అయిపోయింది, పీల్చే గాలి కలుషితం అయిపోయింది. ఏరకంగా చూద్దామన్నా సుఖం లేదు, శాంతి లేదు. మొత్తం పరిస్థితి అంతా యీ విధంగా దాపురించింది, అవతరించింది. ఎక్కడ చూద్దామన్నా దోమలు. దోమల నిర్మూలన గురించి మంత్రిగారు మీటింగు పెడుతున్నామని అన్నారు. అంతా కలసి కుస్తీ పట్టడానికి యీమధ్యన ఏమైనా తయారై ఎక్సర్ సైజు చేయడం ప్రారంభించారేమో తెలియదు. పరిస్థితి అరకరంగా ఉంది. మన పట్టణాల చరిత్ర చూస్తే, ఈ మునిసిపాలటీల చరిత్ర చూస్తే సమస్తం దుర్గంధమయం అయిపోయింది. ఈరకంగా వుంది. మీరుకేవలము రిజర్వేషన్సుచేయడంతో చాకలు ఏగరవేసుకుంటే లాభంలేదు, వారికి సహాయం లభించేట్లు చేయాలి. పాకీవారు ఊరందరికీ వీధులు తుడుస్తారు, దొడ్డి ఊడుస్తారు. కాని వారి వీధికి వెళితే కుళ్ళుతో ఉంటుంది. వారు 24 గంటలు ఆ కుళ్లులో ఉండాలి. ఇది మార్చుటకు కవిథం తీసుకోవాలి, దానికి ఒక వద్ధతి ఏర్పాటు చేసుకోవాలి. మీరు షెడ్యూల్డు కాస్ట్ వారికి రిజర్వేషను పెట్టారు, సంతోషం. అలాగే షేడ్యూల్డు ట్రైబ్స్‌కు పెట్టారు, సంతోషం. మీరు బ్యాక్‌వర్డు క్లాసును ఎందుకు మరచిపోతారు? దీనికి మాణిక్‌రావుగారిని జవాబు చెప్పమంటే కొంచెము ఇరుకులో పడతారు; అక్కరలేదని చెబితే కష్టం, కావాలి అంటే ఇందులో ప్రోవిజను లేదు. వారి తరపున తద్దినం పెట్టినట్లు ఈ కార్యక్రమం నడిపిస్తున్నారు. అందుచేత వారిని అడగడానికి కాదు అసలు ప్రభుత్వ విధానము ఎమిటని అడుగుతున్నాను. పెరుకబడినవర్గాలను మనం మరచిపోతున్నటువంటి విషయాన్ని ఈ రూపంలో ఇంకొకసారి గుర్తుచేస్తున్నాను. వారి గురించి తగు యోచన చేయాలని మనవి చేస్తున్నాను. ఈ రిజర్వేషను చేసేప్పుడు, రోస్టరును చూపించేప్పుడు కొన్ని మునిసిపాలిటీలను మినహాయించారు. గుంటూరు, విజయవాడ, వరంగల్, విశాఖపట్టణం, ఇంకా కొన్ని మునిసిపాలిటీలను మినహాయించారు. నాకు ఆక్షేపణ లేదు. మంచిదే. దీనికి అసలు బేసిస్ ఏమిటి? మిగిలినచోట్ల హరిజనులు ఉండవచ్చా, ఇక్కడ ఎందుకు హరిజనులతో రాకూడదు? స్పెషల్ గ్రేడు మునిసిపాలిటీ అయితే దానీ జోలికి పోకూడదా

ఏమిటి ? ఎందుకు ఈ రకంగా చేస్తున్నారు ? వారు చిన్నదానిలో ఉండాలా ఏమిటి ? ఎందుకు వివక్షత చూపిస్తున్నారు ? అది బాగులేదని మనవిచేస్తున్నాను. మంచికాదని మనవిచేస్తున్నాను. డైరక్టు ఎలక్షను అన్నారు, సంతోషం. కాని ఆ డైరక్టు ఎలక్షనులో కూడా విచక్షణ ఏమిటి ? లక్షలోపు జనాభా ఉంటే అక్కడ డైరక్టు ఎలక్షను ఆట. మిగిలిన చానికి అక్కరలేదా, ఏమిటి ? అక్కడ ఇండైరక్టు ఎలక్షను ఏమిటి ? చానికి శాన్టిటీ ఏమిటి ? ఎమ్.పి.కి డైరక్టు ఎలక్షను ఇరగడం లేదా ? డైరక్టు ఎలక్షన్సు పెట్టాలి అనుకుంటే మొత్తం మునిసిపాలిటిల కొన్నిటికి డైరెక్ట ఎలక్షన్సు పెట్టండి, వద్దు అనుకున్నచెు మొత్తంమానివేయండి. అందులో రెండు కాంగిరీలు ఎందుకు ? కొన్నింటికి డైరక్టు ఎలక్షన్సు, కొన్నింటికి ఇన్‌డైరక్టు ఎలక్షన్సు ఏమిటి, పెట్టాలనుకుంటే మొత్తం పెట్టండి. హాఫ్ హార్టెడ్ మెజర్సు వద్దు, స్టెప్ మదర్లీ యాటిట్యూడ్ వద్దు. వెళితే మొత్తం వెళ్ళండి లేకపోతే ఆగిపోండి. కేవలం మాట వరుసకు చేసే పద్ధతి, కేవలం మొఖ మాటానికి చేసే పద్ధతి మంచిదికాదని మనవిచేస్తున్నాను. ఎవో కమిటిలు వేస్తాటు చేస్తామని అన్నారు, చేయండి సంతోషం, ఈ కమిటిలు ఏమి పని చేస్తాయో, ఎంతవరకు పనిచేస్తాయో చూడవలసి ఉంటుంది. అనుకున్నటువంటి ఆదర్శాలు, ఆశయాలు ఇవి ఎంతవరకు అమలుచేస్తాయో చూడవలసి ఉంటుంది. ఆ ఆదర్శాల కోసం, ఆ ఆశయాల కోసం పనిచేసెట్లు చేయండి.

నేను విరమించే ముందు ఆఖరికి చెప్పేది ఏమిటంటే ఏ రకమైనటువంటి మార్పు తెచ్చినప్పటికి మొత్తం ఈ మునిసిపాలిటిస్ ఏ రకంగా ఐడియల్‌గా ఉండాలో ఆదర్శవంతంగా ఉండాలో, ప్రజా సౌకర్యాన్ని సమకూర్చాలో సివిక్ ఎమినిటిస్ సమకూర్చాలో వాటిని ఆ విధంగా సమకూర్చ గలిగినటువ టి స్థితిలో అవి ఉంటాయి అని చెప్పి ఇవి చేసిన తరువాత ఏదైనా అనుకోగలిగితే గుండెల మీద చేయి వేసుకొని ఆ జవాబు చెప్పవచ్చు. అది లేనప్పుడు, బలము ఉంది, కొన్ని పెట్టారు. మేము కాదు అన్నా జరుగుతాయి. కాదా అంటే కొన్ని మేము కూడా అంగీకరించడానికి సిద్ధముగా ఉన్నాము. ఆ రకముగా పోతుంది రోజు. గడిచిపోతుంది రోజు. ఆ రకముగా రోజు గడుపుకోవాలి అనుకుంటే, పబ్బము గడుపుకోవాలి అనుకుంటే మాకు అభ్యంతరము లేదని మనవి చేస్తున్నాను. 7-20 p.m.

శ్రీ వి. రంగారావు (బందరు) :—అధ్యక్షా, మరి ఈవేళ ఏ కారణంమీదనో గాని అనుభవం ఉన్నటువంటి మున్సిపల్ శాఖామాత్యులు లేరు. వారికి చాల అనుభవం వుంది. వారిముందు కొన్ని విషయాలు నేను తీసుకురావాలనుకున్నాను. నేను ముఖ్యంగా మనవి చేసేది ఏమిటంటే ఈ మున్సిపాలిటీ చట్టము అనేది బ్రిటిష్ వాళ్ళు ఏర్పాటు చేసిన చట్టము. చాని తరువాత మనం అనేక మార్పులు తీసుకు వస్తున్నాము మదరాసు స్టేటులో ఉన్నప్పుడు దీనికి మార్పు వచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటు వచ్చిన తరువాత కొద్దిగా సవరణలు జరిగాయి. ఎప్పుడైనా ఒక సవరణ తెచ్చినపుడు మునిసిపాలిటీలలో యింతవరకు జరుగుతున్నది ఏమిటి. ఉన్నటువంటి యిబ్బందులు ఏమిటి, ఏవిధంగా అభివృద్ధి చేయాలి అనేటటువంటి ఒక సమగ్రమైన మార్పు, ఒక అలోచన ఒక దూరదృష్ట తీసుకొని మార్పులు

తీసుకురావడం మంచిది, కాని నిమిష నిమిషానికి ఏదో ఒకటి అనుకొని చిన్న చిన్న మార్పులు తీసుకురావడంవల్ల యిది వివాదగ్రస్తం అవుతోంది తప్ప ఒక ప్రశాంతమైనటువంటి వాతావరణంగాని ఒక ప్రశాంతమైనటువంటి పరిపాలన యొక్క ప్రతిష్టగాని కలుగజేయలేక పోతున్నాము. ఇప్పుడుకూడా యీ మార్పులోకూడా అదే యేర్పడింది అని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ముందు ముందు ఆ సవరణల విషయం నేను మనవి చేస్తాను. మున్సిపాలిటీలో ఉన్నటువంటి స్థితిని ముందుకు తమ దృష్టికి తీసుకువస్తాను.మరి ఈ మున్సిపాలిటీలో వంద సంవత్సరాలు నుంచి గాపరిపాలించిన మున్సిపాలిటీలో గాని లేదా ఈ మధ్యన వచ్చిన మున్సిపాలిటీలలో గాని లేదా మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లోనే గాని ఎక్కడా కూడా మనం మంచి నీటిని సప్లయి చేయలేక పోయినాము. మంచి నీటి కొరత చాల ఎక్కువగా ఉంది ఇది అందరూ గుర్తించినటువంటి విషయమే. దీనికి ఇప్పుడు వచ్చినటువంటి కొత్త మార్పులో గాని లేదా ఈ ప్రభుత్వ దృష్టిలో గాని దీనికి ఒక ప్రధానమైన మార్గం ఒక ప్రణాళిక, ఒక నిర్దుష్టమైనటువంటి విధానాన్ని మీరు సృష్టించలేకపోయారు ; ఈ రోజుకి కూడా. ఇది చాల అపభ్రంశమైనటువంటి విషయము అని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ సందర్భంలో నేను ఒక సలహా చెప్పదలచుకున్నాను. అది ఏమిటంటే ఏ మున్సిపాలిటీకి ఆ మున్సిపాలిటీ గాని, ఏ పంచాయతికి ఆ పంచాయతి గాని ఈ మంచి నీటి కొరతను తీర్చేటువంటి ఆర్థిక స్థోమత లేదు. అందువల్ల స్టేటు ప్రధానంగా తీసుకొని మనం ఎలక్ట్రిసిటీ బోర్డును ఎట్లా పెట్టుకున్నామో, అట్లా ఒక బోర్డును పెట్టుకొని ఒక కార్యక్రమం ప్రకారంగా మొత్తం ఆంధ్ర దేశానికి ఎట్లా ఎలక్ట్రిసిటీ తీసుకోగలిగామో అదే విధంగా ఈ మంచి నీటి పథకానికి కూడా ఒక బోర్డును పెట్టుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఒక విలేజికి సెపరేటుగా పెట్టినా, మున్సిపాలిటీకి సెపరేటుగా పెట్టినా కూడా నాకు అభ్యంతరము లేదు. అలా కాకపోయినా మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌కి ఈ మంచినీటి విధానానికి ప్రతి గ్రామానికి ప్రతి వార్డుకి ప్రతి కాలనీకి ప్రతి పేదవాడు నివసించే ప్రాంతానికి పంపు వేసి వారికి మంచి నీరు సప్లయి చేయడం, మీరు ఒక ఏర్పాటు చేయడానికి ఒక మార్గాన్ని, ఒక విధానాన్ని అనుసరించాలని ఒక నిర్దుష్టమైన మార్గాన్ని అనుసరించాలని ఈ ప్రభుత్వానికి

(Sri A. Eswara Reddy in the Chair)

నేను మనవి చేస్తున్నాను ఎందువల్లనంటే మరి 30 సంవత్సరాలు మనం స్వతంత్రంగా పరిపాలించుకున్నా మంచి నీటిని కూడా సప్లయి చేయలేనటువంటి హీన స్థితిలో ఉన్నాము అంటే ఈ నాగరిక ప్రపంచ లో కూడా మన ప్రభుత్వాలు ఇంకా అసమగ్రతగా పరిపాలన చేసినవిగా మనకు నిర్దుష్టముగా కనబడుతున్నాయి. నేను ఒకరి మీద ప్రత్యేకంగా ఆ గవర్నమెంటు, ఈ గవర్నమెంటు అని చెప్పి రిమార్కు చేయడం కాదు ఏ పార్టీ అయినా మనమే మన 30 సంవత్సరాల పరిపాలనలో కనీసం మంచి నీటి సౌకర్యాన్ని కలిగించలేని స్థితిలో మనం ఉన్నాం అంటే మన పరిపాలన ఎంత లోపభూయిష్టముగా ఉందో దీనిబట్టి మనకు రుజువు

అవుతోంది. ఇంకో విషయం కూడా చెబుతాను. ఈరోజు మా బందరు మున్సిపాలిటీ అయి 110 సంవత్సరాలు అయింది. ఈ మున్సిపాలిటీకి మురుగు పారుదల చేయడానికి సౌకర్యం లేదు. పేరు మచిలీపట్టణం అని పేరు ఉందని పోరాటాలు పడనక్కరలేదు అది నేడు గ్రామంగా మారింది అనుకోండి. సూటికి 25 మందికి బోదకాళ్లు వున్నాయి. ఎందుకు వచ్చింది ఇది? దీనికి మనం ఇచ్చే రక్షణ ఏమిటి? దీనికి కారణం ఏమిటి, ఈ మురుగుపారుదల విషయంలో మనం తీసుకున్నటువంటి శ్రద్ధ ఏమిటి అనేది కనుక మనం చూచినట్లయితే ఏ విధమైన ప్లాన్ ఈ గవర్నమెంటులో లేదు. మరి ఎట్లా? వారి అందరినీ కూడా మనం వ్యాధి గ్రస్తులను చేసిన వాళ్ల మీద మనం పరిపాలన చేస్తామా మనం అన్ని సౌకర్యాలు ఇచ్చి వారికి సుఖ సౌకర్యంగా పరిపాలన చేసి ప్రజలందరినీ కాపాడతామా అనేది మనం ముఖ్యంగా తీసుకోవలసిన విషయం. అందువల్ల నేను మనవి చేసేది, ఏ మున్సిపాలిటీ తన స్వంత ఆర్థిక స్థోమతతో మురుగు పారుదల నిర్మించుకోలేదు, డ్రెయినేజి సిస్టమ్ పూర్తిగా చేసుకోలేదు. అందువల్ల ఈ డ్రెయినేజి సిసమ్ కొక రేటు బోర్డు నిర్ణయించి మొత్తము ప్లాటు రేటు గవర్నమెంటు పెట్టి ఈ ప్రకారం వారి కిస్తు అంతా కూడా వారి జీతాలకు జమకట్టుకొని ఈ మొత్తము భాధ్యతను తీసుకుంటే బాగుంటుందని నేను సలహా ఇస్తున్నాను. అధ్యక్షా. మనం ఎవరము మాట్లాడినా బ్యాక్‌వర్డు క్లాసెస్, షెడ్యూల్డు క్లాసెస్, హరిజనులు అని చెబుతున్నాము. ఎంత చేస్తున్నాము అనేది తరువాత. చెప్పుకోకుండా అట్టడుగున ఉండి సర్వనాశనము అయి ఏమి సౌకర్యము లేకపోయినా మానవుడిగా కూడా గుర్తింపబడిన జాతి ఇంకొకటి వుంది. అదే హరిజన్ వాళ్ల జాతి. వాళ్ల నికృష్టమైన జీవితాన్ని మనం చూసినట్లయితే వాడిని మానవుడిగా కూడా మనం గుర్తించడం లేదు. ఎంత దురదృష్టకరమో: ఈ నాగరికత ప్రపంచంలో ఈ కెట్లు మనం పంపిస్తున్నాము. అన్ని సౌకర్యములు మనం అనుభవిస్తున్నాము. కనీస సౌకర్యాలు వాళ్లకు మనం కలుగ జేయడం లేదు. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. మరి ప్రభుత్వములో ఎవరు ఉన్నారు అనేదే సమస్య కాదు. ప్రభుత్వాలు ఎందుకు ఏర్పడుతున్నాయి, పరిపాలనా అధికారాలు పీఠంకు ఇస్తున్నాము అనేది ఇక్కడ సమస్య. మనం ప్రజలకు సౌకర్యం చేయడానికి ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడడానికి మనం ఏమి చెబుతున్నామో అదే అమలు చేయడానికి మనం ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నాము. అటువంటి లోపాలు ఉన్నాయా లేదా అని ఆత్మ విమర్శన చేసుకోవలసిన బాధ్యత అవసరం ఎంతో ఉన్నదని కూడా మనవిచేస్తున్నాను. కిందటి సారి చెప్పాము. ఈరోజుకి కూడా అమలు జరగని విషయాలు చాలా ఉన్నాయి. చాలా చిన్నతీరియోలు ఉన్నాయి. ఒకప్పుడు పాకీవారికి మలినం ఎత్తడానికి కొన్నాళ్ళు పేరీకాలు ఇవ్వాలని ప్రభుత్వం ఒక జి. ఓ. ఊరీ చేసింది. కానీ ఇప్పటివరకు ఏ మునిసిపాలిటీవారు కూడా వారికి ఆ పరికరాలు అందచేయలేదు. వారిలో 25 శాతం కుష్టు వ్యాధి వ్యాపించి వున్నారు. మీరు కావాలంటే ఒక కమిటీ వేసి ఎంక్వయిరీ చేయించండి. 7-30 p. m.

వారికి ఏ పరికరాలు ఇస్తాము అంటున్నామో ఇంత వరకు అవి ఇవ్వలేదు. ఇది చాలా అన్యాయం. పాకివారిని పరికించేవారు గాని, వారి సమస్యలు తీసుకున్న వారు గాని ఇంతవరకు ఎవ్వరూ లేరు. అందువల్ల ఈ నాగరిక ప్రపంచంలో వారికి కనీస సౌకర్యాలు కలిగించాలని కోరుతున్నాను. వారు ఈనాటికి చంకన బుట్ట పెట్టుకొని పెళుతుంటే మనం కళ్ళతో చూస్తున్నామంటే మనం ఎంత అనాగరిక పరిపాలనలో ఉన్నామో ఆలోచించండి. మీరు ఇవ్వమన్న పరికరాలు ప్రతి మునిసిపాలిటీ కూడా ఒక కాలపరిమితిలోగా ఇవ్వకపోతే ఆ ఆఫీసర్ల మీద చర్య తీసుకోవాలి. మీరు ఇంత డబ్బు ఇవ్వండి అని నేను చెప్పను. మీకు ఎంత టోపిక ఉందో అంత ఇవ్వండి. కానీ సక్రమమైన పరిపాలన చేయండి. దానిని అమలు పరిచి తీరాలని మనవి చేస్తున్నాను. ఈ పాకివారు చిన్నచిన్న గుడిసెలలో ఊరిబయట ఉంటున్నారు. వారికి ఎక్కడా ఇళ్ల స్థలాలు ఇవ్వడం గానీ, ఇళ్ళు కట్టి ఇవ్వడం గాని ఏ విధమైన సౌకర్యం కలిగించలేదు. ఆ విషయం మన చర్చలలోకి కూడా రాలేదు. ఎందువల్ల అంటే వారి తరపున అడిగేవారు గానీ, వారి తరపున వచ్చిన శాసనసభ్యులు గానీ ఎవరూ లేరు అది కూడా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పుడు 20 వేలు 80 వేలు వుండాలి. 20 వేలకు తక్కువ ఉండకూడదు అని బిల్లులో ఒక సవరణ తీసుకువస్తున్నారు. నాకు అభ్యంతరం లేదు. మీరు 80 వేలు టార్గెట్ పెట్టుకోండి. పెట్టిన టార్గెట్ ఈ బిల్లు అయిన నాటి నుంచి అమలు కావాలి గానీ ఇప్పటివరకు ఏ మునిసిపాలిటీలు అయితే ప్రవేశ పెట్టారో వాటిని తిరిగి పంచాయితీలుగా చేయడం అనేది చాలా అన్యాయం. ఎందువల్ల నంటే మనిషి ప్రమోషన్ కోరుకుంటాడు తప్ప క్రిందికి రావడానికి కోరుకోడు. మీరు బలవంతంగా ఇదివరకటి మునిసిపాలిటీలను తిరిగి పంచాయితీలు చేస్తే మీకు వచ్చే కాంప్లికేషన్సు చాలా ఎక్కువగా ఉంటాయి. మనం చేసే బిల్లు వల్ల పరిపాలన సౌలభ్యం కావాలి తప్ప తగాదాలకు దారితీయకూడదు. మీరు కనుక ఇలా చేస్తే తగాదాలకు దారి తీస్తుంది అని మనవిచేస్తున్నాను. ఆ మునిసిపాలిటీలను మునిసిపాలిటీలుగానే ఉంచండి. అది నా సవరణ. ఇకముందు వచ్చే మునిసిపాలిటీలకు 80 వేలు పెట్టుకోండి. ఇప్పుడు లక్ష లోపు వున్న జనాభాలో డైరెక్టు ఎలక్షను పెట్టరు, డైరెక్టుఎలక్షను కావాలనేది ప్రజావాణి. దానిలో ఎవరికి బేధాభిప్రాయము లేదు. అయినప్పుడు ఈ త్రీ టైర్ సిస్టం ఎందుకు? మీరు చేసే ఏ విధానం ఉందో ఏ మార్పు తేవాలనుకుంటున్నారో ఆ సౌకర్యం అందరికి వర్తించాలి. అంతేగాని లక్షలోపు వారికి డైరక్టు ఎలక్షను లక్ష పైనవారికి కౌన్సిలర్సు ఈ పద్ధతి మంచిది కాదు. అందువల్ల అన్ని మున్సిపాలిటీలకు ఒకే విధానం ఉండాలనేది మా సవరణ. మీరు దీనిని సధ్భావంతో తీసుకుంటారని ఆశిస్తున్నాను. మునిసిపాలిటీలలోని విద్యాలయాల పరిస్థితి చూస్తే పంద నంవత్సరాలు పరిపాలన చేసిన మునిసిపాలిటీలలో కూడా పాఠశాలకు భవనాలు లేవు. అద్దె కొంపలలో ఉంటున్నాయి. వాటికి సరైన అద్దెలు ఇవ్వకపోవడం వల్ల యజమానులు వాటిని మరమ్మత్తు చేయడం లేదు. మరమ్మత్తు చేయక పోవడం వల్ల పిల్లలు పడిపోయే ఇళ్లలోనూ లేక పై కప్పు లేని ఇళ్లలోనూ ఏమీ

సౌకర్యాలు లేని ఇళ్లలోనూ ఉంటున్న పాఠశాలలలో చదువుకుంటున్నారు. ముఖ్యంగా ఎంతో ప్రాధాన్యత ఇవ్వవలసిన ప్రాథమిక విద్యకు మనం ఇస్తున్న గౌరవం ఏమిటి? ఒక పైము పెట్టుకొని అన్నిచోట్ల ప్రాథమిక పాఠశాలలకు తప్పనిసరిగా భవనాలు నిర్మించాలి. దానికి తగిన కేటాయింపులు ఇవ్వాలి. సభ్యులలో స్త్రీలకు షెడ్యూల్డు కేస్టుకు రిజర్వేషను ఇచ్చారు. దానిని పూర్తిగా వప్పుకుంటున్నాము. ఇంకా ఎక్కువ ఇవ్వాలని కోరుకుంటున్నాము. స్త్రీలకు ఇచ్చిన సీట్లకు సెపరేట్ ఎలక్షను కాకుండా ఏదో ఇంకో వార్డులో పెట్టి డబుల్ వార్డుగా చేస్తున్నారు. డబుల్ వార్డుగా కలిపి ఎలక్షను జరుగుతున్నందువల్ల చాలా కష్టంగా ఉంది. అందువల్ల సింగిల్ వార్డు చేసి ఎన్ని సీట్లు ఇవ్వదలచుకున్నారో అన్నీ ఇస్తే బాగుంటుంది. సింగిల్ వార్డు ఎలక్షను జరగాలి తప్ప డబుల్ వార్డు ఎలక్షను జరిగితే చాలా చిక్కులు వస్తున్నాయి. వాటర్ స్కీము విషయంలో మా బందరు మునిసిపాలిటీ సంగతి ఒకటి చెబుతాను. 111 లక్షల స్కీము పెట్టి 21 లక్షలు ప్రభుత్వానికి కట్టాము. ఎందుకంటే మునిసిపాలిటీకి చేసే వాళ్కు లేదు. 21 లక్షలు కట్టిన తరువాత మూడు సవత్సరాల వరకు కూడా ఆ స్కీము తీసుకోలేదు. తీసుకున్న తరువాత ఒక కంట్రాక్టరుకు ఇచ్చారు. అయన వైపులు వేశారు. రెండు టాంకును కట్టాడు. అవి ఫైల్ అయిపోయాయి. ఆయన వదిలిపెట్టి వెళ్లిపోయాడు. రెండు సంవత్సరాల వరకు ప్రభుత్వం దీని విషయం చూడనే చూడ లేదు. ఒక చిన్న మునిసిపాలిటీ 21 లక్షలు కడతే దాంట్లో 14 లక్షలు అప్పు తీసుకొని, ఏడు లక్షలు స్వంత డబ్బు కడితే దానికి వడ్డీ ఎంత భరించాలి? దాని స్థితి ఏమిటి? దానిమీద ప్రభుత్వం చేసిన సూపర్ విజన్ ఏమిటి? డబ్బు కట్టాము అంటే మన అధికారులు చేసే కార్యక్రమమును మనం ఏవిధంగా సరిచేస్తున్నాము? పని జరుగుతున్నదా లేదా, దాని మీద ఏక్షను ఏమిటి? ఏమీ బాధ్యత లేకుండా అవిధంగా గాలికి వదిలిపెడితే ఎంతో డబ్బు నష్టపడుతున్నాము. మునిసిపాలిటీలు భరించలేని బరువును మోయవలసి వస్తున్నది. ఇది ఊరికే చేయడం లేదు. ఖర్చు క్రింద పదిహేనున్నర శాతము మునిసిపాలిటీల నుంచి తీసుకుంటున్నారు. ఎంత పెచ్చించవలసి వస్తున్నదో ఆలోచించండి. అందువల్ల ఈ మంచినీటి స్కీములకు ఒక బోర్డును సెపరేటుగా చేయవలసిందిగా కోరుతున్నాను, ఇప్పుడు రెండు విధాలుగా బోర్డులు నిర్ణయిస్తారు. ఇప్పుడు ఏదో కొత్త మునిసిల్ కౌన్సిల్సు ఏర్పాటు చేస్తాము అంటున్నారు. ఇంతకుముందు కమిటీలు ఉన్నాయి. 7-40 p.m.
ఉన్న కమిటీలు రద్దు అయినాయి. ఒక మార్పులో తిరిగి ప్రవేశ పెట్టారు, మాకు అభ్యంతరం లేదు. చాల బాగా వున్నది. మూడు వేలు. ఆయిదు వేలు, పది వేల రూపాయలవరకు అధికారాలు యిచ్చారు. పూర్వం ఉన్న పరిపోజల్స్ మాత్రం కౌన్సిల్ పాస్ చేయాలి అన్నారు. ఆడబ్బును ఖర్చు పెట్టవలసిందికదటి. ప్రపోజల్స్ కమిటి చేయడానికి వీలు లేదు. అట్లా చేసినట్లయితే యిష్టం వచ్చిన వాళ్లు ఆ డబ్బును విభజించి మొత్తం ఖర్చు పెట్టేస్తారు. కౌన్సిలు దృష్టికి రాదు. ఒక సవరణ చెబుతున్నాను. ప్రపోజల్సు అన్నీ ఫుల్ కౌన్సిల్ చేయాలి.

డబ్బును శాంక్షన్ చేయడం కమిటిలో చేయవచ్చు తరువాత చైర్మన్ ఒక సభ్యుడు అసభ్యంగా ప్రవర్తించినా రూల్‌కు వ్యతిరేకంచేసినా మూడు నెలలవరకు డిబార్ చేయవచ్చునని వున్నది. కాని 15 రోజులు పెడితే సరిపోతుందేమో ననుకుంటాను. అది కూడ ఒక సవరణ చెబుతున్నాను. ఒక సభ్యుడు అసభ్యంగా ప్రవర్తించినా అతనిని బైటకు పంపించడం కోసం మూడు నెలలు సస్పెండ్ చేయవచ్చునని బిల్లులో వున్నది. అతనిని అమర్యాద పరచడానికి 15 రోజులు చాలు. అందుచేత మూడు నెలలను 15 రోజులకు తగ్గించమంటున్నాను. మూడు నెలలు అక్కర లేదు, 15 రోజులు చాలు శిక్ష; డిగ్నిటి గురించి, ఒక్క రోజు తప్పించినా కూడ. ...

(శ్రీ ఎమ్. మాణిక్‌రావు:— లిమిట్ పెట్టారు. మూడు నెలలు చేయాలని కాదు. అప్ టు త్రీ మన్స్. వారు నిర్ణయం చేసుకొని ఒక నెల రెండు నెలలు— డిస్‌క్రిషన్ ఆఫ్ దికమిటి మెంబర్స్.

(శ్రీ వి. రంగారావు — చైర్మన్‌కు వ్యతిరేకం అయినప్పుడు పుల్ పవర్స్ ఉన్నప్పుడు తప్పకుండా మూడు నెలలు ఉపయోగించుకుంటారు. తప్పు తక్కువ చేయవలసిన అవసరం ఉండదు. అందుచేత 15 రోజులు పెడితే సరిపోతుందేమోనని సూచన చేస్తున్నాను. మొత్తం ఎత్తి వేయమని చెప్పడం లేదు. 15 రోజులు పెడితే బాగా ఉంటుంది. డైరక్ట్‌గా ఎన్ను కొన్నటువంటి చైర్మన్‌ను దింపడానికి పవర్సు కౌన్సిల్‌కు ఇవ్వడములేదు మునిసిపల్ చైర్మన్ పై అవిశ్వాసము కలిగినప్పుడు కనీసం మూడు వంతులు మెజారిటీ సభ్యులు కోరితే ఆతను దిగిపోవాలని నా సవరణ, ఉన్న యిబ్బందులను గమనించి నేను చెప్పిన సవరణలను ప్రభుత్వం ఆమోదిస్తుందని ఆశిస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ ఎన్. ఆళ్వార్ దాస్:— అధ్యక్షా, పురపాలక సంఘాలు, పంచాయితి సమితులు ప్రజాస్వామ్యంలో శిఖ యిచ్చే కేంద్రాలుగా మలచుకోవాలి. అంతే కాదు. సామాన్య ప్రజల జీవితం వీటి కార్యకలాపాలతో ముడిపడి వున్నది. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకొనే నిటికి, పరిసరాల శుభ్రతకు, పిల్లలు చదువు కొనే బడికి, యిల్లు కట్టుకోవాలంటె పర్మిషన్‌కు, రాత్రి దీపాలకు, ఆఖరుకు చనిపోయినప్పుడు కావలసిన శ్మశానం కూడ వీరే మెయిన్ టెయిన్ చేస్తారు. మునిసిపాలిటీ ఆఫీసులు ప్రజలకు దగ్గరగా ఉంటాయి. నిజమైన ప్రజాస్వామ్యం మన దేశంలో నెలకొల్పాలంటే అధికారాలు పురపాలక సంఘాలకు బదిలీ చేసినప్పుడే యిది సాధ్యం అవుతుంది. అందుచేత బాపూజి చెప్పినట్లు ఈ అధికారాలు బదిలీ చేయాలి. కేంద్రం యొక్క అధికారాలు, రాష్ట్రాల అధికారాలు ఎలా ఆయితే మన కాన్ స్టిట్యూషన్‌లో పొందుపరచారో అలాగే యివి కూడ పొందు పరచిన నాడే వీటికి భద్రత ఉంటుంది. గత 25 సంవత్సరాల నుంచి మునిసిపాలిటీలు స్పెషల్ ఆఫీసర్స్ క్రింద ఉన్నాయి. సూపర్ సీడ్ చేశారు. సూపర్ సీడ్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది. కౌన్సిలర్ అయితే, చైర్మన్ అయితే వాళ్లు

లంచగొండి అయిపోతాడా? ఎమ్.ఎల్.ఎ. అయితే, మినిస్టర్ అయితే పెద్దమనిషి అవుతాడా? ఎందువల్ల డెమొక్రసికి యిట్లాంటి హాని కలుగచేస్తున్నాము అని అడుగుతున్నాను. సూపర్ సీడ్ చేసే ప్రొవిజన్ తీసి పారేయాలి. అవసరమైనది అంటే ఎలక్షన్ పెట్టండి. నెల రోజులలో క్రొత్త ఛెర్మన్ వస్తాడు. క్రొత్త కౌన్సిల్ వస్తుంది. సూపర్ సెషన్ అనేది యాక్టులో ఉండడానికి వీలు లేదు. ఇటువంటి ప్రొగ్రెసివ్ మెజర్స్ లార్జ్ స్కేల్‌లో జరగాలి. కాని ఈ నాడు కొన్ని అభివృద్ధికరమైన సూచనలు చేశారు. అమెండ్ మెంట్స్ తీసుకు వచ్చారు డైరక్టు ఎలక్షన్స్ పెట్టారు. దీనినుండి మునిసిపాలిటీలు చాలా ఆరోగ్యంగా ఉంటాయి. శ్రీ రామమూర్తిగారు చెప్పినట్లు లక్ష జనాభా ఉన్న మునిసిపాలిటీల వరకే ఈ డైరక్టు ఎలక్షన్ పద్ధతి? అంతకన్న ఎక్కువ ఉంటే వారికి ఎందుకు లేదు. 7 లక్షల జనాభా ఉండే కాన్‌స్టిట్యూయన్సికి పార్లమెంట్ ఎలక్షన్ చేసుకుంటున్నాము. అసెంబ్లి ఎలక్షన్ చేసుకుంటున్నాము. రెండున్నర లక్షల జనాభా ఉండే విశాఖపట్టణం వంటి మునిసిపాలిటికి డైరక్టు ఎలక్షన్ ఎందుకు ఉండ కూడదు? అది తప్పకుండా మినిస్టర్ గారు కన్‌సిడర్ చేస్తారని అనుకుంటున్నాను. ఎమ్.ఎల్.ఎ. లు జిల్లా పరిషత్‌లో ఎక్స్‌అఫిషియో మెంబర్స్. వారు అక్కడ జిల్లా పరిషత్ ఛెర్మన్, వైస్ ఛైర్మన్ యిద్దరిని ఎలక్ట్ చేసుకోడానికి ఓటర్స్‌గా ఉన్నారు. ఛైర్మన్‌గా నిలబడడానికి, వైస్ ఛైర్మన్‌గా నిలబడడానికి వాళ్ళకు వున్నది. ఆ ఎమ్.ఎల్.ఎ లే మునిసిపాలిటీలో ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా ఉన్నప్పుడు వారు ఓటు వేయడానికి, ఛైర్మన్‌గా నిలబడడానికి వీలు లేదు, ఎందుకు ఈ వారతమ్యం ఒక వార్డ్‌లో 720 ఓటర్స్ యొక్క కౌన్సిలర్‌గా ఛైర్మన్‌గా నిలబడకూడదా అని అడుగుతున్నాను. ఇది కూడ మంత్రిగారు తప్పకుండా చూసి తగిన ఎమెండ్‌మెంట్ తెస్తే చాలా సంతోషిస్తాము, వైస్ ఛైర్మన్ అనేది నేతిబీరకాయలాంటిది. పేరుకు వైస్ ఛైర్మన్‌గాని వీరూ కౌన్సిలర్ లాగానే తప్ప ప్రత్యేక అధికారాలు లేవు. వారిని మనం ఉపయోగించుకోవటం లేదు. ప్రత్యేక అధికారాలు యిచ్చి కొంత బాధ్యత అప్పజెప్పినట్లయితే బాగా ఉంటుంది. కమిటీస్ వేశ్తున్నారు. కమిటీస్ పూర్వంకూడ ఉంటూ ఉన్నాయి. ఈ కమిటీస్ వల్ల లాభం లేదు. డైరక్టు ఎలక్షన్ పెట్టినట్లయితే Committee of the Experts. Let Chairman choose any expert, కాలమంది డిపార్ట్‌మెంట్ ఆఫిషియల్స్ ఉంటారు. అటువంటి వారితో కమిటీ వేసి బ్లాక్‌లక్క శాఖ వారికి అప్పజెప్పినట్లయితే ఛైర్మన్‌కు అసిస్టెన్స్ ఉంటుంది, డెమొక్రసితో ఎవరైనా ఛైర్మన్ కాకపోవచ్చు, పనులు సక్రమంగా జరుగుతాయి, ఈ కమిటీస్ బదులు ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేయడానికి ప్రొవిజన్ చూపించినట్లయితే

రిజర్వేషన్స్ పెట్టారు. రిజర్వేషన్స్‌మీద less talk better. అంబేద్కర్ 7-50 p.m. మహాశయుడు 10 సంవత్సరాలు రిజర్వేషన్స్ కావాలి అన్నారు, 10 సంవత్సరాల్లో వారిని ఒక స్థాయికి తీసుకువస్తాము, రిజర్వేషన్స్ అవసరం లేదు అన్నారు. కాని యిప్పటి పరిస్థితులు చూస్తుంటే భయమౌతుంది. వారిని మనం పట్టుదలగా ఉంచు

తున్నాము, రిజర్వేషన్స్ అనే గార్బ్ వేస్తున్నాము, వోట్స్ సంపాదిస్తున్నాము. I some times feel that there is conspiracy to keep this permanently in the same deplorable situation. అందుచేత రిజర్వేషన్స్ వల్ల వారికే ఎక్కువ హాని కలుగుతుంది. అయితే రిజర్వేషన్స్ తీసివేసే స్థితి యింకా తీసుకు రాలేదు. వారికి కావలసిన విద్య, ఎంప్లాయిమెంట్, ఉండేదానికి ఇల్లు, బిడ్డలు చదువుకునే దానికి చదువు ఇట్లాంటివి కావాలి. అవి వారికి సమకూర్చిన నాడు వారు రిజర్వేషన్స్ అడగరు. ఆ పరిస్థితులు తీసుకురాలేదు కాబట్టి రిజర్వేషన్స్ తప్పవు. మునిసిపాలిటీలో, పంచాయితీలలో రిజర్వేషన్స్ కలుగజేసి కొంత మేలు చేశారని చెప్పాలి. They are very rigid and not flexilble వారుఎప్పుడూ ఇంటి టాక్స్ మీద పడతారు. They are killing the goose that is laying the golden eggs రిప్రెజెర్డు అయిన అఫిషియల్స్ ఎక్కడో జాగా సంపాదించుకొని వారి ప్రావిడెంట్ ఫండ్‌తో ఇళ్ళు కట్టుకుంటే భరించలేని టాక్సు వేస్తారు. సుబ్బారాయుడిగారి లాంటి మినిష్టరును అడిగితే ఆంత పెద్ద యిల్లు ఎందుకు ఉండాలి అంటారు. హౌస్ టాక్స్ మీద మునిసిపాలిటి నడవాలి అంటే కాదు. హౌస్ బిల్డింగ్ యాక్టివిటి దీనివల్ల దెబ్బతింటుంది. సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీసెస్ ఎన్ని ఉన్నాయి విశాఖపట్టణంలో? స్టేట్ గవర్నమెంట్‌వి ఎన్ని ఉన్నాయి? వాటికి ఎగ్జంప్షన్స్ ఉన్నాయి. మునిసిపాలిటీలో ఉన్న సకల సౌకర్యాలు అవి కూడ అనుభవిస్తున్నాయి. వారు ఎందుకు మునిసిపాలిటికి టాక్స్ కట్టకూడదు? ఎందుకు హెల్ప్ చేయకూడదు? విశాఖపట్టణంలో ఎన్నో యిండస్ట్రీస్ ఉన్నాయి 250 కోట్ల రూపాయలు సెంట్రల్ గవర్నమెంట్‌కు వస్తుంది. అందులో సర్టెన్ పర్సంటేజ్ మునిసిపాలిటికి యిచ్చినట్లయితే హౌస్‌టాక్స్ తగ్గించడానికి వీలు ఉంటుంది. ఈ హౌస్ టాక్స్ రెంటల్ బేసిస్ మీద కాదు. కాపిటల్ వాల్యూలో సర్టెన్ పర్సంటేజ్ తీసుకొన్నట్లయితే భావ్యంగా ఉంటుంది. ఇది చాల యాజిటేజ్ చేస్తున్న సమస్య వెంటనే గవర్నమెంటు తీసుకోవాలి. మునిసిపల్ చైర్మన్‌కు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉంటాయి. వారే కార్యకలాపాలు చేస్తూ ఉండాలి. మీటింగ్‌కి వచ్చినప్పుడు వారే ప్రిసైడ్ చేస్తారు. అందుచేత ఆపోజిషన్ వారి మీద నమ్మకం ఉండదు. సరైన న్యాయం జరగడం లేదు. ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉన్న చైర్మన్ ప్రిసైడ్ చేసే కన్న వేరే ప్రిసైడింగ్ ఆఫీసర్‌ను ఎన్నుకొన్నట్లయితే ఈ గందరగోళం ఉండదు. క్రిందటి సారి విశాఖపట్టణం మునిసిపాలిటీలో రాత్రి 9 గంటల దాకా కూర్చున్నా 8 నెలలు కార్యకలాపాలు జరగలేదు. అందుచేత యిది కూడ ఆలోచించాలి. ఎలక్షన్స్ క్రొత్త మునిసిపాలిటీలలో ఆరు నెలలు, సంవత్సరం లోపల జరగాలి, అన్నారు. ఇదేమి అన్యాయం? క్రొత్త మునిసిపాలిటీ వచ్చిన ఆరు నెలల్లో జరిపే ప్రొవిజన్ ఉంటే బాగా ఉంటుంది. ఆరు సంవత్సరాల వరకు స్పెషల్ ఆఫీసర్ క్రింద ఉంచడం బాగా లేదు. 25 వేల జనాభా లోపల ఉన్నవి మునిసిపాలిటి కావాలి అన్నారు. ఎన్నాళ్ళ నుంచి మునిసిపాలిటీలు ఉన్నాయి? క్రొత్త మునిసిపాలిటీలు చేసినప్పుడు 25 వేల పైన జనాభావున్నవి చేస్తే బాగా ఉంటుంది.

This should not apply to the old municipalities, because our country is progressing and every towu is progressing and within a short-time they will exceed. One third of the population in Visakhapatnam is living in slums. ఇప్పుడున్నని తీసివేసి 1981 సెన్సెస్ ప్రకారం అవి ముసిసిపాలిటీ చేస్తాము అంటే వేస్టేజ్. ఇవ్వాళ టాక్స్ తగ్గించిన తరువాత ఎక్కించడం అంటే బోలెడంత ప్రొసెస్టు వస్తుంది. తెలంగాణాలో ఎక్కువ మునిసిపాలిటీలు పోతున్నాయి. వారికి కడుపు మంటగా ఉంటుంది. అందుచేత క్రొత్త మునిసిపాలిటీలు అట్లా పెట్టుకుంటే బాగా ఉంటుంది గాని ఎగ్జిస్టింగ్ మునిసిపాలిటీస్‌కు యిది ఎగ్జంప్ట్ చేస్తే బాగా ఉంటుంది. ఎలక్షన్ అయిన తరువాత ఫస్టు జూలై నుంచి రావాలి అంటారు. జూన్‌లో ఎలక్షన్ కావాలి. జూన్‌లో వర్షాలు పడతాయి. ఎలక్షన్సుకు అనువైన టైమ్ కాదు. మార్చి వరకు స్పెషల్ ఆఫీసర్స్ టరమ్ ఉంది. ఫస్టు జూలై బదులు ఫస్టు ఏప్రిల్ అని పెట్టినట్లయితే మార్చిలోపల ఎలక్షన్స్ పెట్టుకోవచ్చు. ఫస్టు ఏప్రిల్ నుంచి క్రొత్త కౌన్సిల్ రావడానికి అవకాశం ఉంటుంది.

మునిసిపాలిటీస్ వర్కింగ్ గురించి చాల మంది మాట్లాడారు. మూడవ వంతు జనాభా స్లమ్స్‌లో నివసిస్తున్నారు. ఆ స్లమ్స్ నోటిఫై చేయడం గాని, ఎక్వయిర్ చేయడం గాని మా బాధ్యత కాదు అని మునిసిపాలిటీస్ అనడం భావ్యం కాదు. నోటిఫై చేయాలి, ఎక్వయిర్ చేయాలి. పట్టాలు యివ్వాలి. వారు ఇళ్లు కట్టుకోడానికి సహాయ చేయాలి. టాప్స్, వాటర్, లైట్ మొదలైన ప్రొవిజన్సు అన్నీ ఏర్పాటు చేయాలి. పెద్ద పెద్ద మునిసిపాలిటీలలో గవర్నమెంటు ప్రత్యేక శ్రద్ధతో అండర్ గ్రౌండ్ వాటర్ డ్రైనేజ్, వాటర్ సప్లయి స్కీమ్స్ మొదలైన వాటికి సహాయం చేసి తీసుకొనేటట్లు చూడాలి. ఆనాడు చదువుకొన్న వారుగాని, ఆనెస్ట్ పీపుల్ గాని వీరందరు మునిసిపాలిటీల వర్కింగ్ చూసే వారు. ఆ కార్యక్రమంలో పార్టిసిపేట్ చేయడానికే చూశారు. ఈ నాడు మునిసిపాలిటీలలో ఏమి ఉన్నాయి. అసెంబ్లికి పోదాము; పార్లమెంట్‌కు పోదాము. అసెంబ్లికి, పార్లమెంట్‌కు పోతే మనం ఏదైనా కార్యం చేయడానికి అవకాశం ఉంటుంది; మునిసిపాలిటీలలో ఏమి ఉన్నదని అంటున్నారు. ప్రభుత్వం ఈ విషయమై ఆలోచించి మళ్ళి వచ్చే సంవత్సరం తప్పకుండా సమగ్రమైన అమెండ్‌మెంట్ తీసుకువచ్చి వారికి పవర్స్ బదిలి చేసి వారి కాళ్ళమీద వారు నిలబడేటట్లు, వారికి ఉపయుక్త మయ్యేటట్లు చేయాలని మనవి చేస్తూ ఈ అమెండ్‌మెంట్స్‌ను సపోర్ట్ చేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య :— అధ్యక్షా, ఇప్పుడు ఏ పట్టణ చరిత్ర చూసినా గాని కాలుష్యం, నీటి కాలుష్యం ఎక్కువగా వున్నది. ఈ కాలుష్యాన్ని పరిష్కారం చేసేదానికి ఆయా మునిసిపాలిటీలలో తీసుకున్నటువంటి చర్యలు ఏమిటి? లేదా ప్రభుత్వం మొత్తంగా పాఠశుద్ధ్యాన్ని కాపాడేదానికోసం తీసుకున్న చర్యలు ఏమిటి ? అని ఆలోచిస్తే కాలుష్యం పెరుగుతూనే వున్నది. కాని వాటిని పరిష్కారం చేసే పద్ధతిలో ప్రభుత్వ కేటాయింపులు చేయడం గాని,

పకడ్బందీ అయిన చర్యలు తీసుకోవడం గాని లేదు అనేది మనం రోజూ చూస్తున్నటువంటిదే. ప్రశ్నల సమయంలో మనం దీనిని పరిశీలి రోజూ చర్చించుకుంటున్నాము. గ్రామాల నుంచి పట్టణాలకు జనం రావడం ఎక్కువ అయింది. గ్రామాలలో జీవనోపాధులు లేవు. వచ్చినటువంటి వారు ఎక్కడ ఉంటున్నారు? స్లమ్స్‌లో ఉంటున్నారు. ఆ స్లమ్స్ వల్ల వారి ఆరోగ్యం చెడిపోవడం అనేది మనం చూస్తున్నాము. స్లమ్స్ నోటిఫై చేసి ఎక్కడైతే వేద జనం ఉన్నారో అక్కడ మురుగు నివారణ పథకాలు అమలు జరిపి ఆ మురుగు నుంచి బైటవేయాలి దీనికి ఆయా మునిసిపాలిటీల దగ్గర డబ్బులేకపోయినా మునిసిపల్ మంత్రిగారు ఫైనాన్స్ మంత్రిగారు యిక్కడ ఉన్నారు. కాబినెట్‌లో డెసిషన్ తీసుకొని తప్పనిసరిగా వాటిపైన డబ్బు కేటాయిస్తామని, వారి ఆరోగ్యం కాపాడుతామనే హామీ ఈ హౌస్‌లో వారు యివ్వాలి. స్కావెంజర్స్ ఉన్నారు. దాదాపు 60 సంవత్సరాల వాడు ఉన్న స్కావెంజర్స్ వద్దే యిప్పుడు కూడ ఉంటే పట్టణాల పారిశుధ్య పరిస్థితి ఏమిటి? పట్టణాల జనాభా పెరిగే కొలది స్కావెంజర్స్ సంఖ్య పెరగాలి. ఆ దామాషాలో ఉన్నారా ఆలోచన చేయండి. ఆ దామాషా ప్రకారం స్కావెంజర్స్‌ను ఏర్పాటు చేయాలి. పారిశుధ్యం ముఖ్యం అయినప్పుడు వారి సంఖ్య పెరగాలి. వారికి ఎక్కువ పని యిచ్చినప్పుడు వారు శ్రమ చేస్తారు? మరి అందరికి తెలిసినదే. పని భారం ఎక్కువ పెడుతున్నారు వారికి వేతనాల విషయం వచ్చినప్పుడు వాలుగవ తరగతి ఉద్యోగులుగా పరిగనిస్తాము అంటూ నాలుగవ తరగతి ఉద్యోగుల వేతనాలు యివ్వకపోవడం శోచనీయంగా వున్నది. అన్యాయంగా వున్నది. 165 రూపాయలు నాలుగవ తరగతి ఉద్యోగికి జీతం అయితే ఆ జీతాన్ని పీకికూడా యివ్వడం న్యాయం. సబబు, వారు చేసే పని నాగరికతా ప్రపంచానికి ఒక మచ్చ అని మనవి చేస్తున్నాను. అయితే మన దేశంలో అది తప్పనిసరి అవుతున్నది. వారి పరికరాలలో మార్పు లేదు, వారి జీవితాలలో మార్పు లేదు, వారికి వేతనాలు కూడ పెంచకపోవడం కడు అన్యాయం అని మనవి చేస్తున్నాను.

8-00 p.m. అధ్యక్షా, మీరు వారికి హౌసింగ్ ఫెసిలిటీస్ కలగజేస్తున్నారా? లేదే. మునిసిపల్ వర్కర్సుకు కాలనీస్ కట్టించే పథకం ఏ ప్రకారం అమలు జరుపుతున్నారో మీరొకసారి చూడండి. మీరు చేపడి సముద్రంలో వేటిబొట్టు. ఎక్కడయినా కాలనీస్ వుంటే హయర్ పర్‌చేజ్ సిస్టమ్‌పై యిచ్చారు. వీరయితే అద్దె యిస్తున్నారు. అద్దెకింద కాకుండా, దానికింద దానిని జమకట్టి, ఆ తరువాత ఆ మొత్తం ఎప్పుడు అవుతుందో అప్పుడు వారికి ఆ యింటిని యివ్వడం ధర్మం. అంతేగాని, ఆ విధంగా వారినుండి వసూలు చేయడం సరికాదు. దీనిగూర్చి ఆలోచన చేయవలసిందిగా వారికి హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంక, పట్టణాలలో పేదలు వుంటున్నారు. లేయిదువేలు కిమ్మతుచేసే వాటివరకు - ఆ గుడిసెలను, పూరిపాకలను వీళ్ళలనుంచి మినహాయించాలి

మీరు వేసే పన్నులు ఎక్కడ రాబట్టాలో అక్కడ రాబట్టండి. అక్కడ వేదలు వున్నారు. వారివి అయిదువేలు కిమ్మత్తుచేస్తే, ఆ యింటిని పన్ననుంచి మినహా యించడం చాలా న్యాయం.

ఇంక, ప్రొటెక్టెడ్ వాటర్ స్కీము వుంది. ఎల్. ఐ. సి. లోన్సుతో చేస్తున్నాం. ఒకసారి ఆ పథకం ఫెయిల్ అయితే, దాని స్పేర్ పార్టు కొరకు అహమ్మదాబాదుకో మరొకచోటుకో పరిగెత్తవలసి వస్తున్నది. ఇది చాలా ఘోరమైన విషయం. మార్కాపూర్‌లో యీ విధంగా జరిగింది. స్పేర్ పార్టు మన రాష్ట్రంలో దొరకక పోవడంవలన గుజరాత్‌కుపోయి తెచ్చుకోవలసి వచ్చింది. ఎల్. ఐ. సి. రహిత మంచినీటి సరఫరా పథకం చేపట్టింది. అయితే దానికి సంబంధించిన స్పేర్ పార్టు కలిగి వుండాలి. ఒక టెక్నికల్ ఇంజనీరు, సెల్ వుండాలి. ఎక్కడయితే యీ స్కీముకు సంబంధించి ఘటంకం ఏర్పడుతుందో అక్కడికి హుటా హుటిని పోయి వార్ వుటింగుపై ఆ కార్యక్రమాన్ని తీసుకోవాలి, అదీ పద్ధతి.

ఇకపోతే, నేను మరో రెండు విషయాలు చెప్పాలి. ఈ బిల్లులో కొన్ని మంచివి వున్నాయి, కొన్ని చెడువి వున్నాయి. మంచివి - ప్రజలను ఇన్‌వాల్వ్ చెయ్యడం, వేదలను అధికారంలో ఇన్‌వాల్వ్ చెయ్యడం - సేలియంట్ ఫీచర్. గిరిజనులు, హరిజనులు వారు కూడా అధికారంలో పాలు పంచుకోవడానికి అవకాశం యిచ్చారు, స్త్రీలకు కూడా అలాగే బాక్‌వర్డ్ క్లాసెస్ వారినుంచి కూడా తీసుకుంటే బాగుంటుంది. అప్పుడు యీ వేదవర్గాలు గ్రామసీమలలో జరిగే కార్యక్రమాలలో పాలుపంచుకుని, అక్కడ జరిగే పరిపాలనా కార్యక్రమాలలో వారుకూడా భాగస్వాములు కావడానికి వీలుగా వుంటుంది. కాబట్టి, ఆ రిజర్వేషన్‌ను విస్తరింపజేసి బాక్‌వర్డ్‌క్లాసెస్ వారికి కూడా యివ్వండని నా మనవి.

మరొక విషయం. 1971 లో 25 వేల జనాభా వుంటే, మేము మునిసిపాలిటీగా పరిగణిస్తామని అంటున్నారు—ఇరెస్పెక్టివ్ ఆఫ్ ఇన్‌కం. ఇక్కడ బాగా ఆలోచించాలి. 1971లో 25 లేకపోవచ్చు, కాని ఇన్‌కం వుండవచ్చు. ఈ రోజున 74 వేలు వుండవచ్చు. మార్కాపూర్ విషయం చూడండి. ఈ రోజున 74 వున్నది ఇన్‌కం. కాబట్టి, ఇన్‌కం కాకుండా కేవలం 25 వేల జనాభా అనేది ప్రాతిపదికగా పెట్టుకుంటే అక్కడ జరగవలసిన కార్యక్రమాల సంగతేమిటి? జనాభా మాత్రం వుంటే సరిపోతుందా? అందువలన ఆ విషయం ఆలోచించాలి. ఈ రోజున యీ చట్టాన్ని అమలు జరిపేటప్పుడు, యీ రోజున వున్న జనాభాను ప్రాతిపదికగా తీసుకోండి. పైన అయిదు అంశాలలో ఎంతో ఇన్‌కం పెట్టండి. జనాభా, ఇన్‌కం రెండూ వుండాలి. అప్పుడే మీరు సమగ్రమైన మునిసిపాలిటీని చూస్తారు. అందువలన, మీరు వెనక్కుపోవడం, మరల ముందుకు పోవడం, స్టాఫ్‌ను తగ్గించడం యిలాంటి కార్యక్రమాలు కాకుండా, ఇప్పుడు ఎక్కడయితే అయిదు అంశాలు ఇన్‌కం వుందో అక్కడ చాటివి మునిసిపాలిటీగా పరిగణించడం మంచిదని భావిస్తున్నాను. ఇంక, మునిసిపల్ చైర్మన్‌ని నియమించడం ఆర్ బిట్రరీ ప్రొవిజన్; నేమ్ చెయ్యడం — ప్రజాస్వామ్యంలో

పోటీ తప్పదు. ఒకరు ప్రతిపక్షం, ఒకరు ప్రభుత్వ పక్షంగా వుండక తప్పదు. అలాంటప్పుడు ప్రతిపక్షంపై సవాల్ చేయడానికి చైర్మన్‌కు యిది వుపయోగ పడుతుంది కాబట్టి మీరు నేమ్ చేయడం పెట్టకూడదు. ప్రజాస్వామ్యంలో—ఉదా హరణకు మీరు వున్నారు, మేము వున్నాము— కొన్ని విషయాలలో ఘర్షణ తప్పదు. అందువలన నేమ్ చేయడం హర్షించదగిన పద్ధతి కాదు. ఈఆర్ బిట్రరీ ప్రొవిజన్ గూర్చి తిరిగి ఆలోచించాలి. డెమొక్రసీలో అది అనుసరణీయము కాదని నేను మనవిజేస్తున్నాను.

*శ్రీ కె. వెంకటరామయ్య :— అధ్యక్షా, ఈ మునిసిపాలిటీస్ బిల్లు, తరు వాత పట్టణ అభివృద్ధి డిమాండులను సపోర్టు చేస్తూ నా అభిప్రాయాలు తెలియ జేస్తాను. ఇది డెమొక్రటిక్ అండ్ ప్రోగ్రెసివ్ లెజిస్లేషన్. ఇందులో ప్రభుత్వం వారు షెడ్యూల్డు కాస్టులకు, షెడ్యూల్డు ట్రైబ్స్‌కు, వుమెన్‌కు, రిప్రజెంటేషన్ యిస్తూ ప్రోగ్రెసివ్ స్టెప్స్‌తో లెజిస్లేషన్ తీసుకొచ్చినందుకు మంత్రివర్యులను, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను, కాని, మిత్రులు భాట్టం శ్రీరామమూర్తి గారు మాట్లాడుతూ, చాలా దీనావస్థలో వున్నదని, చాలా దిగజారిపోయిందని, బాధ పడుతూ, డిస్కరేజింగ్‌గా మాట్లాడారు. ఏ సమస్యపై మాట్లాడినప్పటికి, ప్రతి పక్షసభ్యులు ప్రతిదీ యిదే ధోరణిలో మాట్లాడుతున్నారు. అది సమంజసంకాదని నా అభిప్రాయం. కొన్ని లోపాలు వుంటాయి, తప్పదు. లోపాలు వున్నంత మాత్రంచేత, ప్రోగ్రెసివ్ లెజిస్లేషన్ అయినప్పుడు, డెమొక్రటిక్ సెంటిమెంట్స్ తో కూడివున్నప్పుడు దానిని అభినందించకతప్పదు. నేను దీనిని అభినందిస్తు న్నాను.

ముఖ్యంగా యీ రోజున మునిసిపాలిటీస్ విషయంలో, పట్టణాభివృద్ధి విషయంలో రెండు మూడు సలహాలు మాత్రం నేను చేయదలచుకున్నాను.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :— అన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. ఇప్పుడు మనం మునిసిపల్ బిల్లుపై డిస్కస్ చేస్తున్నాం గదా. పట్టణాభివృద్ధి రేపటికి వాయిదా వేశారు గదా.

మిస్టర్ చైర్మన్ :— ఇది మునిసిపాలిటీస్ ఫోర్తు అమెండ్‌మెంట్ బిల్లు.

శ్రీ కె. వెంకటరామయ్య :— ఈ బిల్లు విషయంలో నా అభిప్రాయాలు తెలియజేస్తాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— అధ్యక్షా, వారికి మేము మాట్లాడిన దానిని విమర్శించాలనే వున్నది తప్ప యింకొకటి వున్నట్లు కనబడడం లేదు. బిల్లు ఏమిటో, సబ్జెక్టు ఏమిటో.....

శ్రీ కె. వెంకటరామయ్య :— భాట్టం శ్రీరామమూర్తి గారు కూడా మాట్లాడవచ్చునని నా నే. అసలు బిల్లుపై ఆయన మాట్లాడనే లేదు.

మిస్టర్ చైర్మన్ :— మీ సూచనలు చెయ్యండి

(శ్రీ) కె. వెంకటరామయ్య :— కాబట్టి యీ బిల్లు విషయంలో నేను ప్రభుత్వాన్ని.....

(శ్రీ) భాట్టం (శ్రీరామమూర్తి : — ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. ట్రెజరీ బెంచెస్‌లో కూర్చుని, సభ్యులు ప్రసంగాలు చేయవచ్చునా? ఆయన ట్రెజరీ బెంచెస్‌లో భాగస్తుడా? ఆయన వారికి తోడపెళ్ళికొడుకా?

(శ్రీ) కె వెంకటరామయ్య :—కనీ, వినీ ఎరుగని మార్పులు తీసుకొచ్చారు; ప్రభుత్వంవారు, ఎప్పుడూ కూడా బాక్‌వర్డ్ క్లాసెస్‌కుగాని, షెడ్యూల్డ్ కాస్ట్స్‌కు గాని, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కుగాని, వుమెన్‌కుగాని రిప్రజెంటేషన్ లేదు. ఇప్పుడు కలుగజేసినందుకు.....

(శ్రీ) కె. సత్యనారాయణ : — ఈ బిల్లులో బాక్‌వర్డ్ క్లాసెస్‌కు రిప్రజెంటేషన్ లేదు.

(శ్రీ) కె. వెంకటరామయ్య :— అలవాటుగా వచ్చేసింది. షెడ్యూల్డ్ 8-10 p. m.
కాస్ట్స్‌కు, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు అని నేను సర్దుకుంటాను. కొన్ని మునిసిపాలిటీలకు మాత్రమే ప్రత్యక్ష ఎన్నికలు పెట్టి మిగతా వాటికి ప్రత్యక్ష ఎన్నికలులేకుండా చేయడం యోచించవలసిన విషయం. అళ్వారుదాసుగారు మిగతా సభ్యులు కూడా చెప్పారు. ప్రత్యక్ష ఎన్నికలు అని మునిసిపాలిటీలకు పెడితే బాగుంటుందని నా అభిప్రాయం. దీనిని ఆలోచించాలని కోరుతున్నాను. టాక్సేషను విషయములో కూడా కొన్ని మార్పులు రావలసిఉంది. టాక్సేషను వేసేటప్పుడు మునిసిపాలిటీవారు ఒక్కొక్కరిని దిక్కుతోచకుండా రెంటల్ వాల్యూ, స్ట్రక్చరల్ బాడిషను దృష్టిలో పెట్టుకోకుండా అడ్డదిడ్డంగా హోల్సేలుగా భవనాలపై వేయడం జరుగుతుంది. అట్లాకాకుండా కొన్ని గైడ్ లైన్స్, యార్డ్ స్టిక్స్ వారికి పెట్టాలని కోరుతున్నాను. ఎక్కడైనా భవనాలు కట్టాలంటే డైరక్టరు, టౌన్ ప్లానింగు తలనొప్పిగా తయారైనాడు. ఏ ప్లాను ఇచ్చినప్పటికి క్రిందినుంచి పైకి పైనుంచి క్రిందకు తిరిగే పరిస్థితులు. భవనాలు కట్టుకునేటప్పుడు ఎక్కడికక్కడే ప్లాను అప్రూవ్ చేయించే విషయం జరగాలని అభిప్రాయపడుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

(శ్రీ) ఎం. ఓంకార్ :—అధ్యక్షా, ఇంత హడావిడిగా, సమగ్రమైన చర్చకు అవకాశం లేకుండా, తొందర తొందరగా పాస్ చేయించి తీసుకుపోవాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం న్యాయమైనది కాదని మొట్ట మొదట చెప్పవలసి ఉంది సమగ్రమైన చర్చ జరగనివ్వండి. అ సరమైతే రెండు మూడు రోజులు పొడిగించండి. ఇది మంచిది కాదు. ఈ సవరణ బిల్లులో వచ్చిన క్లాజులకు సంబంధించి కొన్ని ముఖ్యమైన సవరణలను మేము సూచించాము. వాటికి ముందుగా జనరల్‌గా కొంత చెప్పవలసి ఉంది ఈనాడు మునిసిపాలిటీ పరిపాలనా వ్యవస్థలో కొంత మంది నిజాయితీపరులున్నప్పటికి జనరల్‌గా చూసినప్పుడు ఈ వ్యవస్థ తీవ్రమైన అంచగొండితనంతోను అసమర్థతతోను, పక్షపాతంతోను, మిస్ యూజ్ ఆఫ్ ప్రాపర్టీయేషనుతోను నిండి కుళ్ళి కంపు కొడుతున్నదని చెప్పవలసి ఉంది. పాలక పక్షంవారు తమ

అవసరాల నిమిత్తం ఎన్నికలు సకాలంలో జరుపకుండా ఎప్పటికప్పుడు స్పెషల్ ఆఫీసర్లను వేస్తూ నడపడం మూలంగా ఈ రుగ్మత మరింత ఎక్కువగా పెరిగి పోయింది. చివరకు పాలకవర్గం పార్టీవారు వీటిని తమ రాజకీయ కేంద్రాలుగా జేబు సంస్థలుగా మార్చుకున్నారు. ప్రజలకు చేయవలసిన సేవల విషయం కాని, పట్టణాభివృద్ధి గురించి కాని ఆలోచించకుండా అధికారం తమ చేతులలోకి తెచ్చుకుని కేంద్రీకరణ చేసుకొనడమే ప్రధాన కార్యక్రమముగా తయారైనది. ప్రజా హిత కార్యక్రమాల గురించి చూచినప్పుడు, అన్నిటికంటే మొట్టమొదటిదిగా ప్రతి పట్టణంలోను ఎదురవుతున్న సమస్య మంచినీటి సమస్య. వరంగల్లు గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. ప్రతి సమావేశంలోను ఐదారు సార్లయినా వస్తుంటుంది. క్రొత్త మంత్రులు వచ్చినప్పుడల్లా పథకాలు మంజూరవుతున్నాయి అంటారు. కాని కావు. పరిస్థితి అట్లాగే ఉంటుంది. మునిసిపాలిటీలలో అన్నిటికంటే ప్రధాన సమస్య మంచినీటి సమస్య అని దీనిని తీర్చాలని కోరుతున్నాను. తరువాత చెప్పుకోవలసింది, పెరుగుతున్న పట్టణ అవసరాల దృష్ట్యా పారిశ్రామికాభివృద్ధి దృష్ట్యా, ఆరోగ్య వైద్య సౌకర్యాలను ఎక్కువ చేయవలసి ఉంది. టాక్సేషను విపరీతంగా పెరిగిపోతున్నది. చాలా అశాస్త్రీయంగా వేస్తున్నారు. పక్షపాతం బాగా పెరిగిపోయింది. డబ్బు ఇస్తే ఒక రకంగా అంచనా, లేకపోతే మరొక రకంగా అంచనా. వేదవారికి మీరు సహాయం చేయదలచుకుంటే రూ. 800 లు కిరాయి వచ్చే ఆస్థులను పన్నుల నుంచి మినహాయించండి. అప్పుడు వేదవారికి మినహాయింపు ఇచ్చినట్లు అవుతుంది. హెల్త్ ఇనస్పెక్టర్లు పెద్ద పెద్ద ఎత్తున కలిగి చేస్తుంటే కలుగచేసుకోరు. బజారులో పాల చెంబుల వారిని, నెయ్యి సీసాల వారిని పట్టుకుని ఏడిపించుకుని తింటూంటారు. ఆ రకంగా కాకుండా ఎడల్టరేషను జరిగే ప్రధాన కేంద్రాలపై నిఘా పెట్టి పెద్ద మావుకార్లపై చర్య తీసుకోవాలి. మునిసిపాలిటీ వ్యవహారాలలో పైనుంచి ప్రతి చిన్న విషయంలోను జోక్యం కలిగించుకోడమే. స్కావెంజరును వేసుకోడం దగ్గరనుంచి ఏ గల్లిలో రోడ్డు వేయాలనే దాని వరకు పైనుంచి ఇంటర్ ఫియరెన్సు ఉంటుంది. చట్టంలో పరిమితులున్నా అదిజరుగుతూనే ఉంటుంది.అది చాలా అనర్థదాయకమైన విధానం. మార్కెటు వసతి సరిగా ఉండదు.

మిస్టర్ చైర్మన్ :—ఈ సవరణ బిల్లు వార్డుల విభజన, రిజర్వేషన్లకు మాత్రమే పరిమితమైనది.

శ్రీ ఎమ్. ఓంకార్ :—మేము ఇచ్చిన సవరణలు వాటికే పరిమితమై ఉన్నాయి. కాని సవరణ బిల్లుపై సాధారణ చర్చ జరిగేటప్పుడు మొత్తము మునిసిపల్ వ్యవస్థ అంతా కూడా చర్చలోనికి వస్తుంది. సభ దృష్టికి వస్తుంది. ఆ విధంగా తీసుకురావడం మా బాధ్యత కూడా.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (ముంగోడు) :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్—సవరణ బిల్లులో లేని సెక్షన్లకు సంబంధించి వారు మాట్లాడుతున్నారు. బిల్లు

స్కోపును మించి మాట్లాడుతున్నారు, జనరల్ విషయాలంటే సాధారణ చర్చ డిమాండుపై వచ్చినప్పుడు వారు చెప్పవచ్చును.

(శ్రీ ఎమ్. ఓంకార్ :— దీనికి నేను సమాధానం చెప్పాను. మునిసిపల్ 8-20 p. m.
పాలనలో పైనుంచి జోక్యం చేసుకోడం తగ్గించుకోవాలి. దీనివల్ల కొన్ని అనర్థకాలు వస్తున్నాయి హైదరాబాదులో హిమాయత్ సాగరు చెరువు కట్టపు రోడ్డు వెంబడే ఎలక్ట్రికల్ టి.వి. ఎడ్వర్టయిజ్‌మెంటు భవనం ఇప్పుడు మూడంతస్థులుంది. ఇంకా రెండు అంతస్థులు మంజూరు ఇస్తున్నారు. వరంగల్లులో కాకతీయ పాలెస్ వద్ద మరొక సినీమా హాలుకు పర్మిషను ఇస్తున్నారు. ఇంటర్ ఫియరెన్స్ పైనుంచి ఉండడం వల్లనే ట్రాఫిక్ సమస్యలనేకం వస్తున్నాయి. మునిసిపాలిటీల ప్లాన్డ్ డెవలప్‌మెంటు క్రింద ఎన్ని పథకాలున్నప్పటికి అవి ప్రక్కకు పోతున్నాయి. మునిసిపాలిటీ భూములను ధనికులు, స్వార్థపరులు, లంచగొండులు ఆక్రమించుకుంటున్నారు. వేదవారికి ఇవ్వాలంటే లేదు. క్లాజులు వచ్చినప్పుడు మేము ఇచ్చిన సవరణల విషయమై వివరంగా చెబుతాను. లక్ష లోపు జనాభా ఉన్న వారికి డైరక్టుగా చైర్మెన్ ఎన్నిక చేసుకునే అవకాశం ఇచ్చి అంతకు పైన జనాభా ఉన్న మునిసిపాలిటీలకు పరోక్ష ఎన్నికలని చెప్పడం న్యాయంకాదు. అందరికి ప్రత్యక్ష ఎన్నిక పద్ధతియే ఉండాలి. ఎస్.సి, ఎస్.టి. లకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో తిరిగి మా పూర్వపు విధానాన్ని మరొకసారి పునరుద్ఘాటన చేయకతప్పదు. మత తత్వం ఎంత ప్రమాదకరమైనదో కుల తత్వం కూడా అంతే ప్రమాదకరమైనది. మునిసిపాలిటీలను కులాల బేసిస్ మీద చీల్చవద్దని చెబుతున్నాను. అన్ని కులాలు సమాన స్థాయికి రావాలంటే ఒకే చైర్మెన్‌కు బదులుగా ముగ్గురితో కూడిన ఎగ్జిక్యూటివ్ కమిటీని ఎన్నుకోనండి. అందులో ఒకరు హరిజనుడు కాని గిరిజనుడు కాని అయి ఉంటాడు. ఆ మునిసిపాలిటీలో హరిజను లెక్కున ఉంచే హరిజనుడు, గిరిజనులు ఎక్కువగా ఉంచే గిరిజనుడు ఒకడు ఉంటాడు. మొత్తం ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని ఆ ముగ్గురు 20 నెలల చొప్పున పంచుకుని కార్యనిర్వహణ చేస్తారు. ముగ్గురు కలిసి పట్టణ సౌభాగ్యానికి పలసిన నిర్ణయాలు చేస్తారు. ప్రతివాడు 20 నెలలు తప్పక పదవిలో ఉంటాడు. అన్ని కులాలవారు రావడానికి వీలుంటుంది.

ఎగ్జిక్యూటివ్ సిస్టమ్ ఒప్పుకొనవలసిన అవసరం వుంది. అనేక సబ్ కమిటీలు వేశారు. వాటిలో కొన్ని ముఖ్యమైన వాటికి చైర్‌మన్‌కి అధికారము యిచ్చారు. అట్లా కాకుండా మునిసిపాలిటీ నిర్వహించవలసిన వస్తున్నీ కమిటీలకు మాత్రమే వుండవలసిన అవసరం వుంది. బలమైన రాజకీయ పక్షాలు, ప్రజాసంస్థలు గెలవడానికి క్యుములేటివ్ ఓటింగ్ పద్ధతి వుండడం అవసరం. అన్ని పార్టీలు తమ గుర్తింపుమీద పోటీ చేయడానికి అవకాశం వుండాలి.

(శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :— అధ్యక్షా, క్లాజు 2లో అకూనా చూపించాను. ఆ తేదీ నోట్‌లో ఉన్నదేకపోయాము, పొరపాటు. 21-8-79 తేదీకి ఎన్నికలు జరపడానికి ఏర్పాటు అని సెక్రటరీగారు సమాధానము చెప్పారు.

సంతోషము. ఈ ప్రొవిజన్స్‌ని చదివితే ఒక డిక్టేటర్‌ని తయారుచేసినట్లు వుంది. కమీషనరును పొలిటీషియన్ చేశారు. చైర్మన్‌ని ఒక డిక్టేటర్‌గా చేశారు. డిస్క్వాలిఫికేటరీ ప్రొవిజన్స్ వున్నాయి 3 మీటింగులకు వెళ్లకపోతే మెంబర్ షిప్ పోతుంది. ఆర్డినరీ కౌన్సిలర్ 3 మీటింగులకు వెళ్లకపోతే మెంబర్‌షిప్ పోతుంది. కావాలంటే కౌన్సిల్ వారు రెస్టోర్ చేయవచ్చు. చేయకపోవచ్చునట. కౌన్సిల్‌కి రిపోర్టు కావాలి. చైర్మన్‌కి యిష్టమయినవారు రెస్టోర్ అవుతారు లేనివాడు కాడు. పరిపాలనలో బాధ్యులుగా వుండవలసినవారు 3 మీటింగులకు వెళ్ళకపోయినందువల్ల సభ్యత్వము పోయినా నేను చైర్మన్‌గా వుండబోతున్నాను అని కమీషనరుకు ఒక కాగితము పంపిస్తే చాలు ఆయన యొక్క చైర్మన్‌షిప్ వస్తుంది. అని చెప్పడము చాలా హాస్యాస్పదము చైర్మన్‌కి అడ్మినిస్ట్రేషన్ అంతా అప్పగిస్తున్నారు. ప్రజలచేత ఎన్నుకోబడినవారు అయి వుండి, బాధ్యతారహితముగా 3 మీటింగులకు వెళ్ళనందువల్ల సభ్యత్వము పోతుంది అనేది తనయిష్టము ప్రకారము కాగితము పంపిస్తే రెస్టోర్ అవుతుంది. కౌన్సిల్ యిష్టము ప్రకారము సభ్యత్వాన్ని తీసిపారవేయడానికి ఎక్కువ అవకాశము ఏర్పాటు చేయడం సబబైన విషయంకాదు. ఈ ప్రొవిజన్ వాలిడ్ కాదు. నిలబడదు. వైస్ చైర్మన్ ఎలక్షన్‌ని చైర్మన్ ఏర్పాటు చేయాలి. చైర్మన్ ఎలక్ట్ అయిన 15 రోజులలోగా వైస్‌చైర్మన్ ఎలక్షనుకు పిలవాలి. పిలువకపోతే మరికొంత కాలములో పిలవాలి. ఎప్పటికీ పిలువకపోతే ఏమిటి పొటిషన్? సమితి విధానములో కూడ ఇదే ప్రొవిజన్ వుంది. ప్రెసిడెంటు తనకు యిష్టములేని వైస్ ప్రెసిడెంటు ఎలక్ట్ అవుతాడు అనుకొంటే ఎప్పటికి పిలువరు. నెలరోజులలో పిలువకపోతే వైస్ చైర్మన్ ఎలక్షనుకు పిలిచే అధికారము ఆర్.డి.ఓ.కు యివ్వాలి. ఎలక్షనును పిలువకపోతే పెనాల్టీ వుండాలి. అటు వంటిదేమో చైర్మన్‌పైన లేదు. చైర్మన్‌ని ప్రజలు ఎన్నుకుంటారు. కౌన్సిల్‌లో వీరికి మెజారిటీ వుండవచ్చు, వుండకపోవచ్చు. వైస్ చైర్మన్ ఎలక్షను కండక్ట్ చేశామని చెప్పడానికి అవకాశము లేదు. అందువల్ల ఆ ప్రొవిజను పెట్టాలని మనవిచేస్తున్నాను. కమిటీలను కాన్‌స్టిట్యూట్ చేయడంపెట్టారు. దానిలో చైర్మన్, కమీషనరు ఆటోమెటిక్‌గా మెంబర్సు. మిగతావారిని ఇంకొక ముగ్గురిని పెట్టారు. కమీషనరును కమిటీలో మెంబరుగా పెట్టారు. అది ఎలక్టెడ్ కమిటీలో ఓటు తీసుకోవడం వుటుంది. ఎస్టిమేటును గ్రాంట్ చేయవలసివుంటుంది. ఎంతసేపూ కౌన్సిల్‌ని ఫ్రేడ్ చేయవలసిన పనికీ, కమీషనరుగా వున్న వీరు కమిటీ మెంబరు అవడం చాల హాస్యాస్పదమైన విషయం. మనము వాని పొలిటీషియన్ చేస్తున్నాం. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా వున్నవారిని తీసుకువచ్చి కమిటీ మెంబరు చేసి కమిటీ పాస్ చేయవలసిన అంశాలలో భాగస్వామ్యము కలుగజేయడం చాల తప్పు. దీనిని దిద్దుకొనవలసిన అవసరం ఎంతైనా వుంది. కాంట్రాక్చువల్ పవర్. చైర్మన్‌కు 8000 రూ॥ ల వరకు కంట్రాక్చువల్ పవర్ అప్పగించారు కమిటీ ఎదుట పెట్టవలసిన అవసరం లేకుండా చైర్మన్‌కి పవరు యిచ్చారు. పార్వతీపురం

32 వేల జనాభాకలిన పట్టణం. ఆక్కడ 8000 రూపాయల కంట్రాక్టులే రావు, చైర్మన్‌కు కౌన్సిల్‌తో సంబంధము లేదు, కమీషనరుతో సంబంధము లేదు. చైర్మన్‌కి కంట్రాక్చువల్ పవరు అప్పగించినట్లు కన్పిస్తున్నది. కంటింజెంట్ ఎక్స్‌పెండిచర్ క్రింద 1500 రూపాయలు శాంక్షన్ చేయడానికి చైర్మన్‌కి అధికారం వుంది. 20,000 ఎస్టిమేటు వుంటే 8 వేల చొప్పున విడదీసి వారికి, వీరికి పంచుతారు.

(శ్రీ యం. మాణిక్‌రావు:—8 వేలు, 1500 రూపాయలు ఎమర్జెన్సీ 8-30 p. m. పరిస్థితులలోనే తీసుకొనడం జరుగుతుంది, రెగ్యులర్ కమిటీ వుంది, ఎస్టిమేట్స్, పెండర్సు, ప్రొసీజరు అంతా ఫాలో అవవలసివుంటుంది. ఒక మునిసిపాలిటీలో 40,000 వర్క్ వున్నపుడు Some of the items immediately we have to purchase. తక్కువ వుందని ఎక్కువ చేయాలని సభ్యులు ఎన్నోసార్లు యిక్కడ చెప్పారు. That is the only provision. It is not that every time we purchase.

(శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :—ఆక్టు చదిని మాట్లాడాలని అంటున్నాను. చదువకుండా మాట్లాడితే ఎట్లా ? అటువంటి లిమిటేషన్ ఏమీ లేదు.

(శ్రీ యం. మాణిక్‌రావు :—నేను 1972 లో మునిసిపల్ శాఖామంత్రిగా వున్నాను. అన్ని విషయాలు తెలుసు.....

(డెప్యూటి స్పీకర్ ఇన్ ది చైర్)

ఈ రోజున మునిసిపల్ కౌన్సిల్స్‌లో డబ్బు చాల తక్కువ వుంది. పెంచాలని కోరారు. మునిసిపల్ చైర్మన్స్ కాన్ఫరెన్స్ వరంగల్లులోను, తిరుపతిలోను జరిగినపుడు శాంక్షను కోసము అడిగారు.

Sri Ch. Parasurama Naidu :—I have the greatest respect for our Hon'ble Minister. still I have regard for the wording of the Act. The wording of the Act is superior to what is said by the Minister. చైర్మన్ నేను చేయవచ్చునని అన్నారు. దిగువ లెవెల్‌లో ఆలోచించాలి అని చాల చిక్కు అయిన విషయము చైర్మన్ ప్రజలచేత ఎన్నుకొనబడినవారు, But as per the amendment given here, the Chairman may name a councillor who disregards the autority of the Chair or abuses the rules, bye-laws or regulations of the council by persistently and wilfully obstructing the business thereof, మెజారిటు చైర్మన్‌కు అడ్డు తగులుతూ వుంటే తనకు వున్న మెజారిటీ బలముతో 3 మాసాలు బయటకు వెళ్ళిపొమ్మని చెప్పే అధికారము చైర్మన్‌కి యిచ్చాము అంటే ఈపవరు అబ్యూజ్ అవుతుంది. కౌన్సిలు లోపల వుండి స్పీకరుగా అబ్యూజ్ చేస్తారు అంటే బయటకు వెళ్ళిపొమ్మని చెప్పే అధికారము చైర్మన్‌కి యిచ్చారు. వునమే యిప్పుడు కేకలు పెట్టుకుంటున్నాము. అక్కడున్న మునిసిపల్ చైర్మన్‌కి ఇటువంటి నియంత్రత్వ అధికారాన్ని యివ్వడం అంటే డెమక్రసీని చంపిన వారవుతారు. డెమక్రటిక్ ఇనిస్టిట్యూషన్స్‌లో యిప్పుడు నియంతలను తయారు చేయడం తగదు. పేజి 22

చదువుతూవుంటే కమీషనరుకు అన్ని పవర్స్ అప్పగించినట్లు అర్థమవుతున్నది చైర్మన్ ఎందుకు, ఎలక్షన్ ను ఎందుకు ? ఈ ఏర్పాటు అంతా ఎందుకు ? As per (5) (a).the Chaiman was given absolute power to name the Councillors also It reads like this:—

(5) (a) The Chairman, may if he deems it necessary, name a councillor who disregards the authority of the Chair or abuses the rules, bye-laws or regulations of the council by persistently and wilfully obstructing the business thereof.." రిజల్యూషన్ పాస్ చేసే వరకు కౌన్సిల్. అక్కడనుంచి ఏమీ అధికారము లేదు. రిపోర్టులు యిస్తే చాలు. The Powers and functions of the Commissioner are as follows:

